


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM ,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 275, పేజీలు : 10+6 వెల : 6.50


**జీతాలివ్వలేదని రష్యా సైనికుల తిరుగుబాటు**

15లో

**పదమూడున్నరేళ్ల తర్వాత ఇస్రో రిశాట్-2 ఉపగ్రహం**

# రైతు ప్రయోజనాలే లక్ష్యం



శుక్రవారం గుమ్మళ్లదొడ్డిలో బయో ఇథనాల్ యూనిట్‌కు శంకుస్థాపన చేస్తున్న సీఎం జగన్, తదితరులు

## ఇథనాల్ ప్లాంటుతో రైతులకు ఆర్థిక లబ్ధి

## రూ.270 కోట్లతో మహీంద్రా గ్రూప్ ఇథనాల్ ప్లాంట్‌కు శంకుస్థాపన

## 500మందికి ఉపాధి అవకాశాలు: సీఎం జగన్

**రాజమహేంద్రవరం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో:** ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల వర్షాలకు తడిచిన పంటలతో నష్టపోతున్న రైతులకు సరైన దజర అందించాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. వాతావరణ పరిస్థితుల కారణంగా బియ్యం విరిగిపోయినా, చెడిపోయినా కూడా రైతు నష్టపోకుండా చూడడమే ప్రభుత్వ అంతిమ ధ్యేయమన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని గోకవరం మండలం గుమ్మళ్లదొడ్డి వద్ద రూ.270 కోట్లతో టెక్ మహీంద్ర గ్రూప్‌కు చెందిన అసాగో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తున్న బయో ఇథనాల్ యూనిట్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి జగన్ శుక్రకవారం శంకుస్థాపన చేశారు. భూమి పూజ అనంతరం టెక్ మహీంద్ర సీఈవో సీపీ గుర్నానీతో కలిసి బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. దేవుడి దయతో రైతులు, పర్యావరణ సమతుల్యత సాధించే ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. రూ.270 కోట్లతో టెక్ మహీంద్ర గ్రూపు ఇథనాల్ ఫ్లాంట్‌తో రైతులు, నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుందని, రెండు లక్షల లీటర్లు సామర్థ్యంతో ఏర్పాటయ్యే ఈ ఫ్లాంట్‌లో బ్రోకెన్‌రైస్‌తో ఇథనాల్ తయారీచేస్తారన్నారు. పాడైపోయిన అహార ధాన్యాలు, నూకలు,వ్యవసాయ ఉత్పత్తుల అవశేషాలు విని యోగించి ఇథనాల్‌ను తయారు చేయడంతో రైతులకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని సీఎం స్పష్టం చేశారు. ఇథనాల్‌తోపాటు పశువుల దాణా, చేపలమేతకు ఉపయోగపడే ప్రొటీన్ ఫీడ్‌ను బై ప్రొడక్ట్స్ కింద ఉత్పత్తి చేస్తారని తెలిపారు. దీంతో వర్షాల కారణంగా రంగు మారిన ధాన్యానికి కూడా మంచి ధర లభిస్తుందని సీఎం జగన్ తెలిపారు.

**రూ.50కోట్లుతో ఏలేరు కుడికాలువ నిర్మాణంకు నిధులు:** స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలేరు కుడి కాలువ నిర్మాణం కోసం రూ. 50 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఏలేరు కుడికాలువ పనులతో 15 వేలఎకరాల ఆయకట్టుకు నీళ్లంది రైతులకు మంచి జరుగుతుందన్నారు.

**రోజుకు 200 కిలో లీటర్లు ఇథనాల్ ఉత్పత్తి:** రాజమహేంద్రవరానికి సమీపంలోని ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్‌లోని 20 ఎకరాల్లో ఏర్పాటుచేస్తున్న గ్రీన్ ఫీల్డ్ ప్లాంట్ ద్వారా రోజుకు 200 కిలోలీటర్లు బయో ఇథనాల్ ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ వివరించారు. ఈ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా 500 మందికి ఉపాధి లభించనుందని, ఈ ఫ్లాంట్‌ను జీరో లిక్విడ్ డిశ్చార్జ్ పద్ధతిలో కట్టడం వల్ల కాలుష్యానికి కూడా అవకాశాలు చాలా తక్కువ ఉంటుందన్నారు. దేశంలో ముడిచమురు దిగుమతుల బిల్లును తగ్గించుకోవడంతోపాటు హరితఇంధన వినియోగాన్ని పెంచడం ద్వారా కర్బన ఉ

≫2

# అమరావతి పిటిషన్లపై విచారణ 14కు వాయిదా



**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని కొనసాగించే విషయంపై దాఖలైన పిటిషన్లుపై సుప్రీం కోర్టు శుక్రవారం విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్ వ్ం,రైతులు తరపున వాదనలు విన్న సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణను ఈ నెల 14వ తేదికి వాయిదా వేసింది.ఏపీ హైకోర్టు అమరావతి రాజధానిపై ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. రైతులు సుప్రీం కోర్టులో కెవియట్ పిటిషన్‌ను వేసారు.నేడు ధర్మాసనం కార్యకలపాలు ముగియనుండంతో పిటిషన్లుపై విచారణ చేపట్టే విషయాన్ని రైతుల తరపు న్యాయవాదులు ప్రస్తావించారు.అయితే ఈ పిటిషన్లు పరిశీలించకుండా, కేసు వివరాలు తెలుసుకోకుండా విచారణచేపట్టలేమని జస్టిస్ కేఎం జోసెప్, జస్టిస్ హృషీకేష్‌రాయ్‌లు ధర్మాసనం పేర్కొంది. తమ వద్దకు వచ్చిన పిటిషన్లు పరిశీలించిన తరువాతే వాదనలు వింటామని అప్పటి వరకు వేచి ఉండాలని ధర్మాసనం సూచించింది.ఈ పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని, వాయిదా వేయకుండా కొనసాగించాలని ప్రభుత్వం తరపు న్యాయవాది కోరారు.ఈ కేసులో ఉన్న అత్యవసరంఏమిటో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. ఈ కేసులో హైకోర్టు తీర్పును అమలు చేయడం లేదని,ప్రభుత్వంపై ఉల్లంఘన పిటిషన్ దాఖలు చేసారని న్యాయస్థానానికి వివరించారు.ఈ వ్యవహారంలో రాష్ట్రహైకోర్టు మార్చిలోతీర్పును ఇస్తే సెప్టెంబరులో సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసారని రైతుల తరపు న్యాయవాదులు ధర్మాసనం దృష్టికి తీసుకుని వెళ్ళారు.తమకు కొంత సమయం ఇస్తే పిటిషనులపై అధ్యయనం చేస్తామని తదుపరి విచారణను ఈ నెల 7వ తేదిన చేపడతామని జస్టిస్ కేఎం జోసెప్, జస్టిస్ హృషీకేష్‌రాయ్ తెలిపారు.ఈ క్రమంలో తమకు వారం రోజులు సమయం ఇవ్వాలని రైతుల తరుపున సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ ధర్మాసనాన్ని కోరారు. అంత సమయం కాకుండా 7వతేదీననే విచారణ జరపాలని ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనాన్ని కోరారు.ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం కేసు విచారణను ఈ నెల 14వ తేదీకి వాయిదా వేసారు.

# జగనన్న కాలనీల్లో ఇళ్లకు ఉచిత విద్యుత్

## ఇంటింటికి మంచినీటి కుళాయి

## అన్నిచోట్ల మురుగునీటి పారుదల వ్యవస్థ: సీఎం జగన్



**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్న కాలనీల్లో ప్రతి ఇంటికి ఉచిత విద్యుత్తు అంది స్తున్నట్లు ఏపీ సీఎం జగన్ స్పష్టం చేసారు.ఈ విషయంలో అధికారులు అత్యంత శ్రద్ధ పెట్టాలన్నారు. ఇంటింటికి మంచి నీటి కుళాయిలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర సమాచార. పౌరసంబంధాల శాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి నిర్దేశిత వ్యవధిలోనే జగనన్న కాలనీల మొదటి విడుతలో 15లక్షలకుపైగా ఇళ్ళను లబ్దిదారులకు అప్పగించాలని సీఎం జగన్ అధికారులకు ఆదేశించారు. కాలనీల్లో నివాశితులకు మౌలిక సదుపాయాల కల్పనతో పాటుగా రోడ్లు.డ్రైనేజీ వ్యవస్ధ.వీధి లైట్ల వ్యవస్ధ తక్షణ ప్రతిపాదికన అందుబాటులోకి రాఇవాలన్నారు.మనం అనుకున్నట్లుగానే ఇళ్ళను నిర్మిస్తున్న ఆవాశిత ప్రాంతాలైన జగనన్న కాలనీలను ఊళ్ళు మాదిరిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఇళ్ళ నిర్మాణానికి సంబంధించి తొలి విడుతగా 8900 లేఅవుట్లుల్లో 11.26 లక్షల ఇళ్ళ నిర్మాణాలకు మొత్తం 17,005 వైఎస్సాఆర్ జగనన్న కాలనీల్లో రూ.4,128కోట్లు వ్యయంతో మంచినీరు,రూ.22,587కోట్ల వ్యయంతో సిమెంటు రోడ్లు,కాలనీ సైజును బట్టి భూగర్భమురుగునీటి సదుపాయం కల్పిస్తామన్నారు.రూ.4,986కోట్లు వ్యయంతో అండర్ గ్రౌండ్ విద్యుత్తు సౌకర్యం కల్పిస్తామన్న మన కార్యచరణ ప్రణాళికకు అనుగుణంగా పనులు సత్వరం జరగాలన్నారు..రూ.627కోట్ల వ్యయంతో ఇంటర్నెట్ సదుపాయం కల్పిస్తామన్నారు.ఇతర సదుపాయాల కోసం రూ.567కోట్లు వ్యయం చేస్తామనా న్నరు.ఇంటి స్ధలం విలువ ప్రాంతాన్ని బట్టి సగటున కనీసం రూ.రెండులక్షలనుండి రూ.7లక్షలుదాకా ఉంటుందన్నారు.ఇంటినిర్మాణం విలువ రూ.1,80,000, ఇంటి మౌలిక వసతుల విలువ రూ.1,50,00 ప్రతి అక్కచెల్లెమ్మకు కనీస లబ్ది చేకూరుతుందన్నారు. జగనన్న కాలనీల్లో ప్రత్యేక విద్యుత్ లైన్ల ఏర్పాటుకు రూ.6,475.41 కోట్లు ఖర్చు కానుందని అంచనా వేశారు. 500 ఇళ్లకన్నా ఎక్కువ ప్లాట్లు ఉంటే లే అవుట్లలో మినమా పెద్దగా విద్యుత్ పోల్స్ అవసరం ఉండదు. భూగర్భ విద్యుత్ వ్యవస్థ వల్ల ప్రకృతి వైపరీత్యాల సమయాల్లోను అంతరాయాలు చోటు చేసుకునే అవకాశం ఉండదని ఉన్నతాధికారులు తెలిపారు. తక్కువ ఇళ్లు ఉండే లే అవుట్లలో మాత్రం విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోర్టు వివాదాల్లో ఉన్నవి, వ్యక్తిగతంగా ఇంటి స్థలం ఉన్నవారిని మినహాయిస్తే ఇప్పటివరకు 17,005 లేఅవుట్లకు సంబంధించి 17,77,263ఇళ్ల విద్యుదీకరణపై అధికారులు దృష్టి పెట్టారు. 17,92,225ఇళ్లకు సంబంధించి 14,734 లే అవుట్ల పరిధిలో విద్యుధీకరణకు సమగ్ర నివేదికలు

≫2

# చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి

## చీఫ్ సెక్యూరిటీ అధికారి తలకు గాయాలు

## నందిగామలో చంద్రబాబు రోడ్డు షోలో ఘటన

## రౌడీయిజానికి, బెదిరింపులకు భయపడేది లేదన్న చంద్రబాబు

## ఘటనకు బాధ్యుల అంతు చూస్తానని హెచ్చరిక





నందిగామలో చంద్రబాబు రోడ్ షో, (ఇన్‌సెట్)గుర్తు తెలియని వ్యక్తి రాయి విసరడంతో గాయపడిన భద్రతాధికారి

**నందిగామ(విజయవాడ),నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** బాదుడే, బాదుడు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా నందిగామ వచ్చిన టీడీపీ అధినేత,విపక్షనేత నారా చంద్రబాబు కాన్వాయ్‌పై గుర్తు తెలియని వ్యక్తి రాయి విసిరాడు.చంద్రబాబుకు గురిచూసి వేసినట్లుగా చెప్పబడుతున్న రాయి అదుపు తప్పి చీఫ్ సెక్యూరిటీ అధికారి మధుకు తలకు తగిలింది.రాయి ఎటునుంచి వచ్చింది ఎవ్వరు స్పష్టంగా చెప్పలేని పరిస్థితి జడ్ ప్లస్ కేటగిరి భద్రత ఉన్న చంద్రబాబుపై కాన్వాయ్‌పై ఈ దాడి జరగడంతో అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది చంద్రబాబుకు అడ్డుగా నిలిచారు.మధు తలకు తగిలిన గాయంతో రక్త స్రావమవుతుండటంతో వెంటనే అక్కడ వున్న వైద్యసహాయక సిబ్బంది ఆయనకు వైద్యచికిత్సను అందించారు.చంద్రబాబుపై రాయి విసిరారని తెలియడంతో టీడీపీ కార్యకర్తలు తీవ్ర ఆవేశంతో ఊగిపోయారు. క్షణాల్లో ఆప్రాంతాల్లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. టీడీపీ కార్యకర్తలు ప్రభుత్వం,సీఎం జగన్‌కు, పోలీసులకు,స్థానిక వైకాంగ్రెస్ నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు. నందిగామలో బాదుడే,బాదుడు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన చంద్రబాబుకు స్థానిక రైతుపేట సెంటరులో భారీగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు స్వాగతం పలికారు.అక్కడ నుంచి చంద్రబాబు,విజయవాడ ఎంపీ కేశినేని నానితో కలిసి,ప్రత్యేక వాహనంపై రోడ్ షో ప్రారంభించారు.చంద్రబాబుకు టీడీపీ కార్యకర్తలు ఈ దారిలో ఉన్న ఎత్తయిన కట్టడాలపై నుంచి పూలవర్షం కురిపించారు.చంద్రబాబు వాహనాన్ని అనుసరించి కార్యకర్తలు భారీగా తోసుకుని వచ్చారు.పోలీసులు వారిని అదుపు చేసేందుకు ఇరువైపుల రోప్‌లు పట్టుకుని ముందుకు సాగారు,ఈ దశలో కాన్వాయ్ నడుస్తున్న దారిలో కరెంటు సరఫరాను నిలిపివేసారు.కార్యకర్తలు సెల్‌ఫోను లైటు పోకస్ చేసారు.పోలీసులతో టీడీపీ కార్యకర్తలు వాగ్వాదానికి దిగారు. విద్యుత్తు సరఫరా తిరిగి రావడంతో గొడవ సద్దుమణిగిందనుకుంటున్న నేపథ్యంలో కాన్వాయ్‌పై రాయి విసిరిన ఘటన చోటు చేసుకుంది. సెక్యూరిటీ అధికారి మధు గాయం తగిలిన విషయం తెలుసుకున్న చంద్రబాబు కేశినేని నాని వద్ద మైక్ తీసుకుని తీవ్ర స్వరంతో రాయి విసిరిన బాధ్యుడి అంతుచూస్తానని హెచ్చరించారు.భద్రతా చర్యల విషయంలో పోలీసుల అలసత్వాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు, రౌడీయిజాని, బెదిరింపులకు భయపడేది లేదన్నారు.పులివెందుల రాజకీయాలు ఇక్కడ చేయవద్దని జగన్‌కు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. జగన్‌ను నమ్ముకుంటే మీ పిల్లలకు భవిష్యత్తు ఉండదన్నారు,యువతకు మంచి భవిష్యత్తును ఇచ్చేది తమ పార్టీనే అన్నారు. జగన్ అరాచకాలకు కాలం చెల్లిందన్నారు.తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు.జగన్ పాలనలో నిత్యావసర వస్తువులు బాగా పెరిగాయన్నారు.మద్యం,ఇసుక మాఫియాలను ప్రభుత్వమే ప్రోత్సహిస్తుందన్నారు. పేదవారికి తిండి పెట్టే అన్న క్యాంటీన్‌లను మూసివేసిన ఘనత జగన్‌దన్నారు.సాగునీటి మోటార్లుకు మీటర్లు అంటే రైతుల మెడలకు ఉరి తాళ్ళువేయడ మేన్నారు.విద్య,వైద్యం,వ్యవసాయ రంగాలను ప్రభుత్వ నిర్వీర్యం చేసిందన్నారు.రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించిందన్నారు. టీడీపీ నేతలపై దాడులు చేస్తూ,అవినీతి అక్రమాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఈ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనం పడంటూ చంద్రబాబు పిలుపు నిచ్చారు. రైతుభరోసా

≫2

# భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి లైన్ క్లియర్

## హైకోర్టు స్టే ఎత్తివేత, పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణానికి లన్ క్లియర్ అయింది.గతంలో ఎయిర్‌పోర్టు నిర్మాణంపై ఏపీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.ఎయిర్‌పోర్టు నోటిఫికేషన్ చెల్లదంటూ రైతులు గతంలో హైకోర్టును ఆశ్రయించారు.తమకు తగిన నష్ట పరిహారం ఇవ్వలేదని పిటిషన్‌లో ఆరోపించారు.దాంతో హైకోర్టు విమానాశ్రయం నిర్మాణ పనులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులుఇచ్చింది.ఈ పరిణామాల నడుమ రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది.ఈ క్రమంలో పలువురు రైతులు తమ కేసు ఉపసంహారించుకున్నారు. మిగిలిన రైతుల పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.దీంతో భోగాపురం విమానాశ్రయం నిర్మాణానికి ఇప్పటివరకు న్యాయస్థానం పరంగా ఉన్న చిక్కులు తొలిగిపోయాయి. భోగాపురం ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం ఇప్పటికే జీఎంఆర్‌తో ఒప్పందం కుదిరింది.హైకోర్టు తీర్పుతో పనులు ప్రారంభానికి అడ్డంకులు తొలిగిపోవడంతోను, హైకోర్టు స్టేను ఎత్తివేయడంతో ఎయిర్‌పోర్టు పనులు త్వరలో ప్రారంభం అయ్యే అవకాశాలు మెరుగయ్యాయి.

# జగన్ సర్కార్ త్వరలోనే కూలిపోతుంది..

## -జనసేన అధినేత పవన్



**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేతలతో పరిపాలన ప్రారంభించిన సీఎం జగన్ ప్రభుత్వం త్వరలో కూలిపోతుందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనల్లో హెచ్చరించారు. గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామంలో రోడ్ల విస్తరణ పేరుతో పేదల ఇళ్ళు కూల్చివేయడంపై పవన్ కల్యాణ్ తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.జనసేన ఆవిర్భావ సభకు స్థలం ఇచ్చినందుక గ్రామస్తులపై ప్రభుత్వ కక్షకట్టిందని అభియోగించారు.తమకు ఓటు వేయని వారు శత్రువులన్నట్లుగా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. వైకాంగ్రెస్ పార్టీకి ఓట్లేసిరన 49,95 శాతం మందికి మాత్రమే పాలకులమన్నట్లుగా ప్రభుత్వం తీరుందన్నారు,ఇప్పటంలో ఇప్పటికే 70 అడుగుల రోడ్డు ఉందన్నారు.ఆర్టీసీ బస్సులు కూడా రాని గ్రామంలో 120అడుగులమేర రోడ్లు వేస్తామని స్థానిక శాసనసభ్యుడు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.కూల్చివేత నోటీసులపై గ్రామస్తులు ఇప్పటికే కోర్టుకు వెళ్ళారన్నారు.విషయం న్యాయస్థానం పరిధిలో ఉన్నా అధికారులు ఇళ్ళ కూల్చివేత పనులు చేపట్టారన్నారు.ఉదయం నుంచి పోలీసుబలగాల సాయంతో జేసీబీలతో ఇళ్ళను కూల్చివేస్తున్నారని అభియోగించారు. అక్కడ

≫2



# ప్రధాని, సీఎం పర్యటనపై సమీక్ష

**విశాఖపట్నం, నవంబరు 4, ప్రభాతవార్త:** నగరంలో ఈ నెల 11, 12 తేదీల్లో ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై పార్టీ నాయకులతో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 12న ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విజయసాయిరెడ్డి దిశా నిర్దేశం చేశారు. శుక్రవారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డితో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ

≫2

# బస్సు కారు ఢీ: 11 మంది మృతి

15లో

# వాతావరణ సమాచార సేకరణకై 'బెలూన్ ఫ్లైట్లు'

## 1959 నుంచి నిర్వహిస్తున్న హైదరాబాద్ సంస్థ

## నవంబర్-ఏప్రిల్ మధ్య పలు బెలూన్ల ప్రయోగం

## 21-26 తేదీల మధ్య తొలి బెలూన్ విడుదల

**సచివాలయం, నవంబరు 4 ప్రభాతవార్త:** వాతావరణ సమాచారం సేకరణకై కేంద్ర ప్రభుత్వ ఆటమిక్ ఎనర్జీశాఖ మరియు ఇండియన్ స్పేస్ రీసెర్చి ఆర్గనైజేషన్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ఆధ్వర్యంలో నవంబర్ నెల నుంచి వచ్చే ఏడాది ఏప్రిల్ నెలాఖరు మధ్య బెలూన్ ఫ్లైట్స్ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైదరాబాదు టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ సైనిటిస్ట్ బి.సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 1959వ సంవత్సరంనుండి ఈ సంస్థ హైదరాబాదు నుండి బెలూన్ ఫ్లైట్లను విడుదల చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ నెల 21-26 తేదీల మధ్య 800 కిలోల బరువు కలిగిన టెలిస్కోప్‌తో కూడిన మొదటి బెలూన్ అంతరిక్షంలోకి పంపడం జరుగుతుందన్నారు. 50 నుండి 85 మీటర్ల వ్యాసంతో కూడిన ఒక్కొక్క బెలూన్ పాలిధిన్‌తో కూడిన ఫ్లాస్టిక్ ఫిలిమ్‌తో తయారు చేయబడి హైడ్రోజన్ వాయువుతో నింపబడి రాత్రి 8 గంటల నుండి ఉ.6.30 గం.ల మధ్య సమయంలో ఈ బెలూన్ ఫ్లైట్లను ప్రయోగించడం జరుగుతుందన్నారు. టిఐఎఫ్ఆర్ సైనిటి పరిశోదనల నిమిత్తం చేపట్టే ఈ బెలూన్ ఫ్లైట్ల ప్రయోగంలో కొన్ని సైంటిఫిక్ పరికరాలను భూ ఉపరితలం నుండి 30 నుండి 42 కిలో మీటర్ల ఎత్తు వరకూ తీసుకువెళ్లిన తర్వాత అక్కడ నుండి విడుదల చేస్తాయని, అలా విడుదలైన సాంకేతిక పరికరాలు పారాచూట్ల ద్వారా హైదరాబాదుకు 200 నుండి 350 కి.లో మీటర్ల పరిధిలో భూమిపైకి వస్తాయన్నారు. ఈ బెలూన్ల గమనం ముఖ్యంగా విశాఖపట్నం-హైదరాబాదు- షోలాపూర్ లైన్‌లోని ఆంధ్రప్ర దేశ్, ఉత్తరకర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణా రాష్ట్రాల పరిధిలో ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ బెలూన్లు వదిలిన పేలోడ్ ప్రభావం ప్రధానంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, వైయస్సార్ కడప, అనంతపురం జిల్లాల్లో ఉంటుందని సైనిటిస్ట్ ఇన్చార్జి సునీల్ కుమార్ తెలిపారు. ఈ పారాచూట్ ఆయా ప్రాంతాల్లో దిగినపుడువాటి ఆగమన సమాచారాన్ని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు లేదాపోస్టాఫీస్ లేదా గ్రామపరిపాలనాధికారులకుగాని జిల్లా అధికారయంత్రాంగాలకు గాని ప్రజలు తెలియజేయా

≫2



కార్యకర్తల కుటుంబాలకు బీమా చెక్కులు అందజేస్తున్న నాదెండ్ల మనోహర్

## స్పందించే హృదయం లేని వారు అధికారంలో ఉండే అర్హత లేదు

### జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్

**కాకినాడ, నవంబరు 4,ప్రభాతవార్త బ్యూరో:** ప్రజల సమస్యల పట్ల స్పందించే హృదయం లేని వ్యక్తులు అధికారంలో కొనసాగే అర్హత లేదని జనసేన పార్టీ పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. కాకినాడ జిల్లా పర్యటనలో భాగంగా ఇటీవల మృతి చెందిన జనసేన క్రియా శీలక కార్యకర్తల కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కులు కాకినాడ హెలీకాన్ టైమ్స్ క్లబ్‌లో అందించారు. కార్యకర్తలు కత్తిపూడి గ్రామం జీలకర్ర శ్రీను తరపున జీలకర్ర స్వామి, అమలాపురం నియో జకవర్గం పిల్లా శ్రీనివాస్ తరపున పిల్లా రాజామణిలకు ఒక్కొక్కరికి రూ.5లక్షలు, ప్రమాదంలో గాయాలపాలైన అనపర్తికి చెందిన డొల్లంకి వీరబాబు, దేగల సాయిబాబు, గంధం వీర వెంకటరమణ, మోటుపల్లి రామారావు, కొక్కిరి మెట్ల సాయి మనోజ్‌లకు రూ.50 వేలు చొప్పున నాదెండ్ల మనోహర్ చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలను అదుకునే కార్యక్రమంలో భాగంగా ప్రమాద బీమా ఒక్కొక్కరికి రూ.5లక్షల రూపాయల బీమా చెక్కులు అందించామన్నారు. సీఎం కార్యాలయం ప్రజా సమస్యలపై స్పందించడం లేదన్నారు. వైద్య చికిత్సలు కొరకు సామాన్యులు సీఎం ను ఆశ్రయించడం సర్వ సాధారణమని, సీఎంవో కార్యాలయం మహిళ పట్లా ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. సీఎం స్పందిస్తారని ఆశించి భంగపాటు చెంది మహిళ ఆత్మహత్య యత్నం చేశారన్నారు. ఇది గమనించి పవన్ కల్యాన్ జనవాణి కార్యక్రమం ప్రారంభిస్తే అడుగడుగునా అవరోధాలు సృష్టించారన్నారు. సమస్యలు పట్ల స్పందించని ప్రభుత్వం ఎందుకు అని ప్రశ్నించారు. జనవాణి ద్వారా బాధితులకు పవన్ అందించి ఆదుకుంటున్నారన్నారు. ఈనెల 12, 13, 14 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీల్లో లోపాలు, అక్రమాలు, అవినీతి బయటపెట్టేందుకు సందర్శించి సోషల్ అడిట్ చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుల దుర్గేష్, పంతం నానాజీ, ముత్తా శశిధర్, పితాని బాలకృష్ణ, శెట్టిబత్తుల రాజ బాబు, తుమ్మల బాబు, జనసేన కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

## ప్రధాని, సిఎం పర్యటనపై సమీక్ష

≫ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపీ మాధవి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మీ, అదీప్‌రాజ్, శెట్టి పాల్గుణ, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సర్కార్ త్వరలోనే కూలిపోతుంది..

≫ఆందోళనకు దిగిన జనసైనికులు, వీర మహిళలను పోలీసులు అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు.ఇప్పటం వాసుల పోరా టానికి జనసేన అండగా నిలబడుతుందన్నారు. రెండు రోజుల కితం నాదెండ్ల మనోహర్ ఇప్పటం వెళ్ళినప్పుడు గ్రామంలో విద్యుత్తు సరఫరాను నిలిపివేసిన ప్రభుత్వం తన కుసంస్కారాన్ని ప్రదర్శించిందన్నారు,జగన్ ప్రభుత్వం కూలిపోయే రోజు ఎంతో దూరం లేదన్నారు.

# రైతు ప్రయోజనాలే లక్ష్యం

≫ ద్ఘారాలను తగ్గించాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. ప్రస్తుతం లీటరు పెట్రోల్ 8.41 శాతం ఇథనాల్ మిశ్రమం ఉంటుందని, కోటి లీటర్ల ఇథనాల్‌ను వినియోగించడం ద్వారా ౦20 వేల టన్నుల కర్బన ఉద్ఘారాలు తగ్గుతున్నట్లు పలు పరిశీలనల్లో వెల్లడి కావడంతో ఇథనాల్ ఉత్పత్తి రంగంలో ఒక్కసారిగా కేంద్ర ప్రభుత్వం భారీ లక్ష్యాలను నిర్ధేశించినట్లు తెలిపారు. దీంతో అనేక సంస్థలు ఈ రంగంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్నట్లు ముఖ్య మంత్రి జగన్ వివరించారు.

**ఒక్క ఫోన్ కాల్ దూరంలో అందుబాటులో ఉంటా:** అదేవిధంగా పారిశ్రామిక అనుమతులు మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని, అసాగో పరిశ్రమ 6 నెలల కాలంలోనే అనుమతుల నుంచి భూమి పూజ వరకు చేరకుందని సీఎం జగన్ తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు మంచి వాతావరణం, అవకాశాలు ఉన్నాయని, అసాగో సీఈవో గుర్నానీకు విజ్ఞప్తి చేస్తూ ప్రతీ అంశంలో తాము మీకు తోడుగా ఉంటామని, ఏ రకమైన ఇబ్బందులు వచ్చినా కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలోనేఏ ఉంటామన్న విష యాన్ని మనసులో ఉంచుకోవాలని సూచించారు.

**హరిత ఇంధన రంగంలో ఏపీ అగ్రగామి: సీఈవో గుర్నానీ:** పరిశ్రమలకు భూ కేటాయింపుల నుంచి అన్ని అనుమతుల విషయంలోనూ త్వరతి గతిన మంజూరు చేయడం ద్వారా రాష్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిం చదని అస్సాగో ఇండస్ట్రీస్ మేనేజింగ్ డైరెక్టర్ అశీష్ గుర్నానీ అన్నారు. ఈ పెట్టుబడుల ద్వారా హరిత పునరుత్పాదక ఇంధన రం గంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రత్యామ్నాయ ఇంధన కేంద్రంగా ఏపీ నిలుస్తుందని అశాభావం వ్యక్తం చేశారు. ఫ్లాంట్‌లో స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని సీఈవో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గుడివాడ అమర్ నాథ్, తానేటి వనిత, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, ఎంపీలు మార్గాని భరత్‌రామ్, వంగా గీత, చింతా అనురాధ, స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి, జిల్లా కలెక్టర్ మాధవీలత, ఎస్పీ సుధీర్‌కుమార్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి

≫కేంద్రాల పేరుతో ప్రభుత్వం రైతులను మోస గిస్తుందన్నారు.విద్యారంగంలోను ప్రభుత్వం అసమర్ధ విధానాలు పాటిస్తుందన్నారు.అధికార పార్టీ నేతలు దోచుకుని,దాచుకోవడానికి ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు.జగన్ ప్రభుత్వం సాగిస్తున్న అరాచకాలన్నింటికి తగిన రీతిలో తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తరువాత బదులిస్తోందన్నారు. నంది గామలో ప్రజా ప్రతినిధులు చేస్తున్న అరాచకాలు అందరికి తెలుసు నన్నారు,జగన్‌ను నమ్ముకుంటే అంతా శూన్యమేనన్నారు. జగన్‌ను అనుసరిస్తే యువత చెడిపోతుందన్నారు,యువతకు మంచి భవిష్య త్తును ఇచ్చేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనన్నారు,రోడ్‌షోలో పోలీ సులు చంద్రబాబు వాహానానికి ముందు,వెనుకా పెద్ద ఎత్తున రోప్ పార్టీలు ఏర్పాటు చేసారు.చంద్రబా బుతో పాటుగాకాన్వాయ్‌లో మాజీ మంత్రి దేవినేని ఉమా, మాజీ ఎంఎల్‌ఏ తంగిరాల సౌమ్య ఉన్నారు. చంద్రబాబు రోడ్‌షోకు మందు తన వాహనం పూట్‌ప్లేట్‌పై నిలబడి ప్రజలకు అభివాదం చేసారు.ఒక కార్యకర్తకు చెందిన పసిపాపను ఎత్తుకుని ముద్దాడారు.సార్వత్రిక ఎన్నికల తరువాత చంద్రబాబు నంది గామకు రావడంతో అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఆయనకు కంచికచర్ల మండలం పరిటాల నుంచి కార్యకర్తలు భారీగా మోటారు సైకిళ్ళపై వెళ్లి స్వాగతం పలికారు.అక్కడ నుంచి కంచికచర్ల, కీసర, ఐతవరం, అంబారుపేటల మీదుగా 65వ జాతీయ రహదారిపై నందిగామ శివారులకు వచ్చిన ఆయనను కార్యకర్తలు ఘన స్వాగతం పలికి పట్టణంలోకి తీసుకుని వచ్చారు. రోడ్‌షో ముగింపు సందర్భంగా స్ధానిక గాంధీసెంటర్‌లో జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడారు. పార్టీ అజేయమైన శక్తిగా రూపొందుతున్న దశలో కార్యకర్తలంతా సంఘ టితంగా పనిచేయాలన్నారు. చంద్రబాబు రాకతో ఒకప్పుడు టీడీపీకి కంచుకోటగా ఉన్న నందిగామలోని ఆ పార్టీ క్యాడర్‌లో జోష్ నెలకొంది.

## తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా కాసాని జ్ఞానేశ్వర్ నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధిహైదరాబాద్,నవంబరు 4:** తెలుగుదేశం పార్టీ తెలంగాణ శాఖ అధ్యక్షుడిగా సీనియర్ నేత కాసాని జ్ఞానేశ్వర్ నియమితులయ్యారు. ఈ మేరకు టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శుక్రవారం కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం తెలంగాణ టిడిపి అధ్యక్షుడిగా కొనసాగుతున్న బక్కని నర్సింహులును టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమించిన చంద్రబాబు ఆయనకు పార్టీ అత్యున్నత నిర్ణాయక విభాగం పోలిట్‌బ్యూరో స్థానం కల్పించారు. తెలుగునేల ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలో టిడిపిలోనే కొనసాగిన కాసాని రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్‌గా కొనసాగారు. తర్వాత ఆయన ఎమ్మెల్సీగా కొనసాగారు.



శుక్రవారం న్యూఢిల్లీలో 'గంగా ఉత్సవ్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## జగనన్న కాలనీల్లో ఇళ్లకు ఉచిత విద్యుత్

≫(డిపిఆర్) రూపొందించారు.ఇందులో భూగర్భ విద్యుత్ సరఫరా చేసే లేఅవుట్లు 432, ఇళ్ల 8,36,705 ఉన్నాయి. మరో2,271లే అవుట్లకు సంబంధించి 85,038 ఇళ్లకు విద్యుదీకరణ. జగనన్న కాలనీల్లో రూ. 34వేల కోట్లుతో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ వెల్లడించారు.ఇళ్ళ స్థలాలు ఉచితంగా అందించడం,ఇళ్ళు నిర్మించడం ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందన్నారు.ప్రజా సంకల్ప పాదయాత్ర సందర్భంలో ప్రజలకు అనేక వాగ్దానాలను చేసామన్నారు.అవన్ని వారి కష్టనష్టాలను నేరుగా చూసి ఇచ్చిన హామీలన్నారు.అధికారంలోకి వచ్చిన తరువాత గృహ నిర్మాణం, జగనన్న కాలనీల్లో పటిష్టంగా విద్యుత్ పంపిణీకి అని చర్యలు చేపట్టారు. లే అవుట్లలో ఇళ్ల సంఖ్య, వినియోగించే విద్యుత్ ఆధారంగా ముందే లోడ్‌ను అంచనా వేశారు. భవిష్యత్‌లో లోడ్ పెరిగినా తట్టుకునేలా ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక సాంకేతికతకు ఇందులో ప్రాధాన్యమివ్వనున్నారు. ప్రతి వీధిలో రాత్రివేళ అధిక వెలుగులు విరజిమ్మేలా వీధి దీపాలను అమరుస్తారు. ఎట్టి పరిస్థితుల్లోను విద్యుత్ అంతరాయాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పేదవారందరికి ఆయా సంక్షేమ పథకాల ఆర్థిక చేయూతను అందించడంతో పాటుగా ఉచిత నివేశన స్థలాన్నిచ్చి, ఇంటిని నిర్మించి ఇస్తున్నామన్నారు.ఆర్థికంగా తన కంటూ తన సొంత ఇల్లు ఉందనే ధైర్యం వారిలో కలిగిస్తున్నామన్నారు. మొదటి దశలో నిర్మిస్తున్న ఇళ్ళకు 69.70లక్షల టన్నుల సిమెంటు అందిస్తామన్నారు.7.44లక్ష మెట్రిక్ టన్నుల స్టీలును, 310లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తామన్నారు. 232.50కోట్ల సిమెంటు,ఫాల్ జి బ్లాక్ ్రలను,223.10లక్షల మెట్రిక్ టన్నుల మెటల్‌ను వినియోగిస్తామన్నారు. ఇళ్ళ నిర్మాణం వలన సొంత ఊళ్ళలోనే21.70కోట్ల పని దినాలను ఉపాధి కూలీలకు కల్పిస్తున్నట్లు వివరించారు. మొదటి విడుతలో నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా రూ.28.084 కోట్లు వ్యయంతో 15,60,227 లక్షల ఇళ్ళను నిర్మించి ఇస్తామన్నారు,అదే విధంగా రెండవ దశలో 2023 జూన్ నాటికిరూ.50.940 కోట్లు వ్యయంతో 28.30,227 ఇళ్ళు నిర్మించి ఇస్తామన్నారు. కేవలం ఇళ్ళు నిర్మించడమే కాకుండా వాటిలో అనేక వసతులను కల్పిస్తామన్నారు. లబ్దిదారులు సౌకర్యవంతంగా నివసించేందుకు వీలుగా 340 చదరపు అడుగుల ఇంటి నిర్మాణంలో బెడ్‌రూమ్,హాల్,వంటగది,సాన్నాలగది, టాయిలెట్, వరండాతో పాటుగా ప్రతి ఇంటికి రెండు ఫ్యాన్లు ,రెండూ ట్యూబ్‌లైట్లు, నాలుగు బల్బులు, ఒక సిం టెక్స్‌ట్యాంక్ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు.

## 'బెలూన్ ఫ్లైట్లు'

≫ యాలని ఆయన సూచించారు. అవి నేలకు చేరిన ప్రాంతం నుండి ఏ మాత్రం కదపకూడదని, అలా చేస్తే అందుండే సునిశితమైన, విలువైన సాంకేతిక సమాచారాన్ని కోల్పోయే అవకాశం ఉందనా న్నరు. బెలూన్ ప్యాకేజీపై నున్న చిరునామాకి సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికంతో పాటు టెలిగ్రామ్, టెలిఫోన్, రవాణా చార్జీలను చెల్లించడం జరుగుతుందని టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ సైనిటిస్ట్ బి.సునీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

### వారం - వర్జ్యం

**5-11-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి

ద్వాదశి సా.05-02; ఉత్తరాభాద్ర రా.12-37

వర్జ్యం ఉ.10-37 ల 12-10

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

### వార్తాఫలం

**మేషం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. చిరు వ్యాపారులకు పోటీ.

**మిథునం:** ఉద్యోగులకు స్థానచలనం. క్రయ-విక్రయాలు యథాతథం.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. కళాకారులకు ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది.

**సింహం:** పనివత్తిడి ఉంటుంది. సమన్వయంతో వ్యవహరించండి.

**కన్య:** ఉత్సాహంగా గడుస్తుంది. వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**తుల:** సాహితీ సమావేశాల్లో పాల్గొంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.

**వృశ్చికం:** ప్రయాణం లాభిస్తుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**ధనుస్సు:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. వృధా ఖర్చులుంటాయి.

**మకరం:** తీర్థ యాత్రలు చేస్తారు. వ్యాపారులకు స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

**కుంభం:** ముఖ్యమైన పనులు వాయిదా. కుటుంబంలో కలహాలకు అవకాశం.

**మీనం:** సాహస యాత్రలు చేస్తారు. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:04/11/22

| DAY - SINGAM SERIES Dr No:159 | DAY - KUIL SERIES Dr No:159 |
|---|---|
| 1st Prize Rs.100000/- 746176 | 1st Prize Rs.100000/- 938964 |
| 2nd Prize Rs.7000/- 50229 | 2nd Prize Rs.7000/- 28818 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15180 22472 39827 49617 52626 | 08470 18308 22826 31428 42015 |
| 64704 74079 80147 80596 80829 | 65687 66455 78420 82313 94658 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0053 0287 0418 3754 5534 6604 6698 | 0022 1013 1748 4434 5201 5293 6671 |
| 8346 8539 9978 | 7197 9151 9442 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0305 2427 2836 4870 5595 6751 8257 | 0490 4423 5169 6619 7091 7629 8035 |
| 8765 9088 9485 | 8429 9261 9584 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0125 1186 2883 4680 5614 8117 9340 | 0042 1466 2802 3675 5055 7073 8922 |
| 0211 1276 2966 4728 5763 8175 9355 | 0060 1589 2897 3777 5061 7152 9071 |
| 0300 1387 3088 4778 5873 8218 9559 | 0076 1641 3013 3884 5077 7213 9178 |
| 0347 1413 3300 4786 5893 8294 9647 | 0083 1678 3084 3973 5106 7220 9391 |
| 0350 1457 3388 5050 6305 8441 9664 | 0293 1983 3147 3994 5131 7318 9448 |
| 0496 1776 3426 5075 6569 8586 9728 | 0326 2001 3193 4096 5436 7565 9475 |
| 0539 2042 3446 5133 6731 8606 9733 | 0431 2253 3304 4134 5648 7822 9634 |
| 0542 2192 3495 5249 6750 8679 9878 | 0725 2353 3329 4203 5742 8022 9663 |
| 0600 2265 3517 5262 7201 8699 9925 | 0731 2417 3515 4301 5996 8033 9687 |
| 0669 2705 3554 5280 7206 8755 9984 | 0774 2449 3523 4556 6097 8217 9981 |
| 0699 2726 3782 5357 7221 9036 | 0828 2568 3542 4647 6366 8231 |
| 1080 2769 4025 5401 7242 9092 | 1055 2690 3546 4689 6670 8264 |
| 1114 2770 4204 5556 7518 9167 | 1068 2772 3562 4794 6803 8469 |
| 1137 2806 4365 5562 7684 9256 | 1087 2795 3589 4803 6837 8533 |
| 1170 2878 4416 5596 7723 9286 | 1107 2796 3628 4967 6909 8642 |

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:04/11/22

| DAY - ROSA SERIES Dr No:159 | DAY - DEER SERIES Dr No:159 |
|---|---|
| 1st Prize Rs.100000/- 582198 | 1st Prize Rs.100000/- 879652 |
| 2nd Prize Rs.7000/- 07564 | 2nd Prize Rs.7000/- 06157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11958 12791 15601 32234 39315 | 04129 18033 31996 36581 40984 |
| 56327 57537 61454 67800 88584 | 51215 52916 55592 59478 99894 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0318 3126 3954 5426 5476 5660 6143 | 0027 0036 2158 2793 3615 6943 7554 |
| 7793 8507 9587 | 7608 8805 9157 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1120 3365 3440 4776 5364 7460 7829 | 3479 4185 5410 5944 6025 6753 8390 |
| 8045 8185 9194 | 8631 9276 9366 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 0841 2687 3817 5953 7409 9191 | 0007 1203 2399 4200 5638 8024 8846 |
| 0055 0915 2740 3948 6194 7626 9249 | 0061 1218 2533 4228 5659 8101 8963 |
| 0131 1002 2784 3971 6721 8165 9262 | 0212 1297 2641 4462 5990 8196 9033 |
| 0177 1060 2807 3988 6761 8236 9287 | 0213 1526 2784 4520 6253 8255 9050 |
| 0189 1195 2836 4052 6765 8321 9476 | 0319 1571 2952 4728 6510 8423 9127 |
| 0215 1198 2875 4100 6862 8457 9663 | 0363 1681 3019 4879 6633 8430 9212 |
| 0216 1256 3218 4191 6889 8592 9674 | 0415 1691 3052 4922 6773 8488 9233 |
| 0359 1366 3282 4217 6935 8619 9743 | 0503 1740 3217 5189 6876 8538 9458 |
| 0565 1510 3315 4303 6936 8627 9903 | 0523 1913 3411 5242 6910 8561 9566 |
| 0645 1657 3353 4310 6952 8751 9970 | 0614 1961 3590 5292 6924 8620 9791 |
| 0746 1711 3394 4898 6997 8786 | 0655 2017 3595 5329 6994 8647 |
| 0748 1757 3568 5462 7075 8840 | 0821 2164 3909 5431 7031 8652 |
| 0774 2124 3628 5780 7155 8869 | 0868 2182 3935 5477 7424 8762 |
| 0801 2356 3741 5789 7182 9073 | 1071 2186 4066 5568 7431 8772 |
| 0811 2499 3809 5931 7291 9112 | 1073 2320 4158 5571 7473 8796 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:04/11/22

| DAY - THANGAM SERIES Dr No:159 | DAY - VAIRAM SERIES Dr No:18 |
|---|---|
| 1st Prize Rs.100000/- 151327 | 1st Prize Rs.50000/- 697583 |
| 2nd Prize Rs.7000/- 19131 | 2nd Prize Rs.7000/- 12969 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06614 14155 17856 21945 25425 | 17217 27724 32105 38362 50297 |
| 41188 56759 82816 90691 92509 | 53566 58911 62458 68752 98275 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0971 2269 3898 4825 5477 6228 6566 | 0131 0620 1102 3013 4182 4679 4781 |
| 6845 7030 9797 | 4972 6246 8941 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0024 2790 2956 4395 5364 6499 6540 | 0004 1166 1676 2623 2953 5784 6692 |
| 7422 8231 9872 | 6910 7412 8160 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1439 2876 4603 6089 7697 9309 | 0176 1563 2837 4149 5958 7835 9296 |
| 0043 1445 2978 4618 6168 7719 9349 | 0311 1590 2857 4160 5975 8041 9504 |
| 0100 1456 2999 4651 6468 7809 9361 | 0455 1621 3153 4195 6009 8049 9685 |
| 0109 1502 3293 4745 6485 7951 9425 | 0527 1632 3192 4224 6412 8252 9722 |
| 0254 1532 3324 5001 6501 7972 9589 | 0693 1674 3208 4429 6498 8272 9802 |
| 0449 1624 3356 5087 6808 8010 9654 | 0975 1879 3340 4558 6530 8541 9899 |
| 0494 1631 3508 5336 6947 8058 9682 | 0990 1970 3397 4635 6664 8557 9921 |
| 0676 1672 3748 5526 6981 8147 9701 | 0994 2034 3503 4667 6684 8643 9950 |
| 0752 1906 3769 5624 7007 8346 9704 | 1142 2145 3678 4683 6741 8813 9975 |
| 0949 1966 3804 5629 7311 8434 9811 | 1198 2202 3836 4921 6842 8874 9985 |
| 1041 2187 3985 5678 7396 8614 | 1206 2353 3970 5186 6957 9107 |
| 1108 2268 4007 5760 7399 8703 | 1260 2522 3997 5268 7084 9146 |
| 1149 2293 4052 5898 7412 8991 | 1383 2547 4001 5652 7144 9161 |
| 1332 2533 4277 6004 7440 9012 | 1390 2636 4049 5675 7297 9202 |
| 1436 2852 4484 6075 7594 9197 | 1530 2833 4097 5722 7630 9228 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:04/11/22

| DAY - NALLANERAM SERIES Dr No:159 | DAY - MANI SERIES Dr No:18 |
|---|---|
| 1st Prize Rs.50000/- 587922 | 1st Prize Rs.50000/- 788673 |
| 2nd Prize Rs.7000/- 44467 | 2nd Prize Rs.7000/- 37304 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06197 15187 39476 47199 58119 | 03304 34306 39496 44522 47013 |
| 68694 76863 77569 88066 91803 | 47707 64699 69337 82447 89487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0316 1208 1440 1848 2636 4474 5765 | 1175 2090 2105 2141 2969 4246 5817 |
| 8473 9467 9855 | 8835 8940 9469 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0456 1064 2823 3060 5565 6382 7482 | 0871 2742 3644 3971 5178 5505 6165 |
| 7651 7998 8675 | 6992 9060 9739 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0218 1392 3030 4871 6041 7208 8671 | 0020 1675 3101 4782 5984 7481 9407 |
| 0387 1451 3092 4956 6073 7423 8807 | 0098 1704 3130 4975 5998 7499 9472 |
| 0457 1694 3195 5000 6107 7442 8930 | 0271 1707 3255 5125 6104 7779 9513 |
| 0493 1771 3682 5024 6114 7515 9205 | 0315 1750 3290 5190 6216 8199 9599 |
| 0523 1794 3786 5078 6260 7660 9328 | 0700 1771 3312 5281 6256 8203 9604 |
| 0530 1906 3872 5259 6297 7677 9441 | 0725 1966 3321 5336 6293 8246 9696 |
| 0661 2176 4013 5285 6451 7718 9690 | 0759 2052 3332 5346 6297 8543 9757 |
| 0915 2233 4054 5351 6484 7825 9716 | 0768 2189 3391 5415 6512 8552 9792 |
| 1012 2234 4089 5414 6508 7940 9915 | 0850 2471 3564 5499 6836 8678 9827 |
| 1020 2273 4103 5612 6643 8003 9984 | 0897 2605 3786 5584 6841 8763 9859 |
| 1069 2328 4234 5644 6672 8011 | 0955 2895 3856 5689 7045 8796 |
| 1071 2540 4327 5675 6701 8063 | 1035 2937 3964 5723 7117 8800 |
| 1105 2614 4376 5715 6824 8064 | 1131 2968 3977 5768 7149 8866 |
| 1297 2658 4518 5821 7017 8069 | 1159 3021 4284 5832 7271 9203 |
| 1300 2955 4712 5917 7147 8552 | 1546 3092 4348 5927 7385 9297 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:04/11/22

| DAY - KUMARAN SERIES Dr No:159 | DAY - VISHNU SERIES Dr No:159 |
|---|---|
| 1st Prize Rs.50000/- 333852 | 1st Prize Rs.50000/- 642342 |
| 2nd Prize Rs.7000/- 54241 | 2nd Prize Rs.7000/- 72694 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03998 05955 24773 37320 65059 | 09016 24919 30325 34892 63987 |
| 66187 82489 83540 86410 87356 | 86886 87183 91639 94262 96303 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0222 1032 3846 5900 5971 6816 7042 | 0083 1871 2197 2351 2984 3392 3685 |
| 7303 7912 8517 | 7021 9116 9995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0437 0970 1250 3295 5005 5132 5834 | 0861 1422 3649 4074 4248 5638 6163 |
| 6544 9019 9129 | 7264 7996 9076 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1720 2710 4858 6478 7312 8509 | 0193 1013 2665 4649 6530 7853 9214 |
| 0292 1829 2918 5058 6545 7548 8642 | 0208 1076 2698 4821 6603 7881 9373 |
| 0548 1848 2922 5100 6704 7550 8812 | 0217 1243 3231 5160 6648 8091 9546 |
| 0566 1887 3236 5174 6729 7684 8918 | 0304 1301 3234 5212 6674 8094 9588 |
| 0728 1900 3331 5408 6737 7893 9023 | 0308 1671 3395 5241 6750 8323 9676 |
| 0953 1939 3412 5439 6749 7909 9084 | 0477 1730 3444 5607 6813 8486 9878 |
| 0979 1942 3635 5536 6756 7982 9411 | 0515 1843 3739 5842 6823 8732 9885 |
| 1209 1970 3768 5701 6986 8015 9743 | 0557 2019 3746 5854 6928 8758 9902 |
| 1247 2051 3872 5722 7055 8034 9827 | 0778 2115 4010 5864 7052 8761 9945 |
| 1265 2104 4023 5754 7119 8133 9878 | 0787 2163 4055 5903 7138 8976 9969 |
| 1319 2377 4071 5773 7142 8252 | 0852 2469 4076 6265 7292 9017 |
| 1416 2444 4605 5788 7175 8405 | 0922 2490 4197 6302 7362 9030 |
| 1552 2591 4687 5881 7234 8411 | 0936 2568 4305 6405 7427 9040 |
| 1703 2664 4728 6419 7255 8438 | 0986 2592 4475 6509 7577 9081 |
| 1711 2709 4783 6437 7278 8493 | 0989 2651 4548 6517 7747 9147 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:04/11/22

| SWARNALAXMI SERIES Dr No:159 | DAY - LION SERIES Dr No:18 |
|---|---|
| 1st Prize Rs.50000/- 351232 | 1st Prize Rs.50000/- 237693 |
| 2nd Prize Rs.7000/- 27347 | 2nd Prize Rs.7000/- 61994 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16735 27608 38459 49228 51309 | 15450 15983 26673 37560 48137 |
| 62118 62918 73801 84434 95560 | 59472 61270 72579 83437 94647 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0599 1894 3483 4293 5042 5242 6072 | 0059 0609 0863 3384 3423 5410 7798 |
| 8606 8794 9559 | 8539 8950 9657 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1540 2470 2479 2628 4444 4661 5610 | 1323 1343 2493 4912 5170 5862 6873 |
| 7003 9006 9474 | 7710 8281 8677 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0011 1414 2930 4067 5402 7208 9156 | 0185 1287 2303 3861 5056 6510 8685 |
| 0036 1527 3096 4197 5426 7210 9384 | 0191 1397 2322 4064 5085 6558 8801 |
| 0163 1617 3106 4202 5597 7663 9416 | 0193 1684 2399 4212 5106 6624 8946 |
| 0175 1744 3286 4244 5812 7723 9580 | 0269 1691 2421 4231 5194 6680 9049 |
| 0294 1788 3384 4345 6017 7817 9630 | 0278 1723 2445 4289 5223 6922 9214 |
| 0310 1936 3452 4365 6080 8155 9715 | 0296 1744 2489 4379 5334 6987 9265 |
| 0468 2051 3569 4436 6237 8171 9763 | 0370 1848 2979 4462 5361 7580 9268 |
| 0569 2126 3705 4437 6276 8293 9815 | 0425 2007 3027 4485 5451 7591 9382 |
| 0634 2165 3724 4492 6299 8400 9834 | 0661 2039 3035 4546 5656 7629 9497 |
| 0833 2217 3764 4505 6319 8458 9883 | 0671 2047 3184 4608 5660 7633 9597 |
| 0847 2231 3785 4787 6584 8481 | 0761 2111 3200 4741 5690 8001 |
| 1094 2245 3853 4871 6699 8716 | 0833 2145 3340 4793 5691 8197 |
| 1111 2711 3865 5041 6725 8762 | 0843 2157 3467 4859 5728 8399 |
| 1204 2742 3917 5102 6770 8943 | 0905 2245 3539 4970 5930 8411 |
| 1302 2911 3997 5339 7183 9033 | 0996 2269 3785 5047 6108 8626 |



'స్వాతంత్ర్య స్ఫూర్తి- తెలుగు దీప్తి' సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న గవర్నర్ హరిచందన్

# స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో తెలుగువారి తెగువ, ప్రతిభ మరువలేనిది

## గవర్నర్ హరిచందన్


**నందిగామ,డిసెంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో తెలుగువారు చూపిన తెగువ.ప్రతిమ మరువలేనిదని ఏపీ గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్య సమరయోధుల రూప చిత్రాల సమాహారంగా "స్వాతంత్ర్య స్ఫూర్తి- తెలుగు దీప్తి" పేరిట పుస్తకం రూపుదిద్దుకోవడం ముదావహమని అన్నారు. ఆజాదీ కా అమృత్ మహొత్సవ్ వేడుకల నేపథ్యంలో శుక్రవారం రాజ్‌భవన్ వేదికగా ఈ సంకలనాన్ని గవర్నర్ ఆ విష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రాష్ట్రాలకు చెందిన 133 మంది పోరాట యోధుల చిత్రపటాలు, సంక్షిప్త సమాచారంతో ఈ పుస్తకాన్ని తీసుకుని రావడం అభినందనీయులన్నారు.ఆర్ట్స్ అసోషియేషన్ గిల్డ్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగగా గిల్డ్ అధ్యక్షుడు డాక్టర్ బిఎ రెడ్డిని గవర్నర్ అభినందించారు. కార్యక్రమంలో జరగగా గిల్డ్ డాక్టర్ బిఎ రెడ్డిని గవర్నర్ అభినందించారు.



శుక్రవారం చండీఘర్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయంలో ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## తెలంగాణలో కొత్తగా 69 పాజిటివ్ కేసులు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్4:రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 69 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,40,480పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 7265 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,79,57,743మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,35,883మంది కోలుకోగా (99.45శాతం) శుక్రవారం 77 మంది కోలుకున్నారు.



### కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.69కోట్లు

మరణాలు-66.02 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 1201

మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 69

మృతులు -0

# రైల్వే పనుల్లో అధికారులకు భారీ ముడుపులు!

● సిబిఐకి అందిన ఫిర్యాదు ● టిడిపి నేత సవిత భర్త వెంకటేశ్వరరావు వద్ద సాక్ష్యాల కోసం సోదాలు ● పత్రాలు స్వాధీనం చేసుకున్న సిబిఐ అధికారులు ● అండగా ఉంటాం..భయం వద్దు : నారా లోకేష్ ● బిసిల ద్రోహి జగన్‌మోహన్‌రెడ్డి : మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప



పత్రాలను తనిఖీ చేస్తున్న సిబిఐ అధికారులు, సవిత ఇంటి వద్ద తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు

**అనంతపురం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో:** కర్ణాటకలో కేసు నమోదు చేసి ఆంధ్రాలో సిబిఐ సోదాలు చేపట్టారు. రైల్వే కాంట్రాక్టు పనులలో రైల్వే అధికారులకు కాంట్రాక్టర్ల నుంచి పెద్ద మొత్తంలో నగదు ముట్టజెప్పినట్లు సిబిఐకి ఫిర్యాదు అయింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా రైల్వే కాంట్రాక్టర్ల గృహాల్లో సిబిఐ సోదాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత భర్త వెంకటేశ్వరరావు రైల్వే కాంట్రాక్టర్ కావడంతో శుక్రవారం పెనుకొండలో వారి స్వగృహంలో సిబిఐ సోదాలు చేపట్టారు. ఉదయం 6:30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సోదాలు నిర్వహించారు. బ్యాంకు అధికారులను సైతం పిలిపించి వారి నుంచి వివరాలను సేకరించారు. పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సవిత ఇంటి వద్దకు చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాజకీయ కుట్రతోనే సవిత భర్తపై కేసు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేయడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని టిడిపినాయకులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు.

**ఇంటిలో భర్త లేనిసమయంలో:** సవిత భర్త వెంకటేశ్వరరావు ఇంటిలో లేడని చెప్పినప్పటికీ అధికారులు ఇంటిలోపలికి చొచ్చుకు వచ్చి తమ సెల్ ఫోన్లను లాక్కున్నారని సవిత వాపోయింది. మేము అన్ని విధాలుగా విచారణకు సహకరిస్తామన్న వినకుండా ఇంటిలోకి చొచ్చుకు రావడం ఎంతవరకు సబబు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**అండగా ఉంటాం..భయపడొద్దు : నారా లోకేష్** రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని దాడులు చేసిన భయభ్రాంతులకు గురిచేసినా భయపడొద్దని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవితకు ఫోన్లో ధైర్యం చెప్పారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అధైర్య పడొద్దని, ఇలాంటి తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదని, ఎదురు తిరిగి పోరాటం చేయాలని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది.

**రాజకీయ కుట్రతోనే సిబిఐ సోదాలు:సవిత:** వైఎస్ఆర్ సిపిపార్టీ నాయకులు తనపై రాజకీయ కుట్ర తోనే సిబిఐ సోదాలు చేయించారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఆరోపించారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక తనను ఆర్థికంగా దెబ్బతీయాలని కుట్రలు పన్నుతున్నారని ఆమె విమర్శించారు. తన భర్త 30 ఏళ్లుగా రైల్వే కాంట్రాక్టర్గా ఎన్నో పనులు చేశారని ఎలాంటి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అలాంటి వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి సిబిఐతో సోదాలు చేయించడం దుర్మార్గమైన చర్య అని ఆమె ధ్వజమెత్తారు. తనపై కూడా లేనిపోని కేసులు నమోదు చేయించారని తన క్వారీపై విజిలెన్స్ దాడులు చేయించి తనను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని ఆమె విమర్శించారు. అధికార పార్టీ ఎన్ని కుతంత్రాలు పన్నినా తెలుగుదేశం పార్టీ విజయం కోసం శక్తివంచన లేకుండా పని చేస్తామన్నారు. ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని బనాయించిన వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు.

**బిసి నేతలపై దాడులు : బి.కె.పార్థసారథి:** బిసి నేతలపైన దాడులు చేస్తున్న వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అని శ్రీ సత్య సాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె.పార్థసారధి పేర్కొన్నారు. బిసిలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామంటూ కపట ప్రేమ చూపిస్తున్న ముఖ్య మంత్రి జగన్ ఇలాంటి కుట్రలు పని కేసులను నమోదు చేయించడం పద్ధతి కాదన్నారు. మొన్న అచ్చెన్నాయుడు, నిన్న అయ్యన్నపాత్రుడు,నేడు సవితపై అక్రమకేసులు బనాయించి భయపెట్టడం జగన్ మోహన్‌రెడ్డికే చెందుతుంది దన్నారు. ఇలాంటికేసులు ఎన్నిపెట్టినా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తగ్గే ప్రసక్తే లేదని ఆయన పేర్కొన్నారు.

**బిసి ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి : నిమ్మల కిష్టప్ప:** బిసిలను అణగదొక్కడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని బిసి ద్రోహి ముఖ్యమంత్రి అని మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప మండి పడ్డారు. సవిత ఆర్థిక మూలాలను దెబ్బతీయాలనే ఉద్దేశ్యంతోనే ఇలాంటి అక్రమ కేసులు బనాయించినా రన్నారు. రాత్రి కేసు నమోదు చేసి ఉదయం ఆరు గంటలకి పెనుకొండకు వచ్చి సోదాలు నిర్వహించడం రాజకీయ కుట్రలో భాగమే అన్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన బిసినేతలనుటార్గెట్‌చేసి కేసులునమోదు చేస్తున్నారన్నారు.

**సవిత ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం :** సిబిఐ అధికారులు సోదాలు చేస్తున్నారని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున సవిత ఇంటి వద్దకు చేరుకున్నారు. ఏక్షణం ఏం జరుగుతుందోనని ఆతృతతో ఎదురు చూశారు. ఒక సమయంలో సిబిఐ అధికారులపై తిరగబడి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై రమేష్‌బాబు అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దారు.

## బెజవాడ సిఐడి కోర్టు ఎపిపిగా 'బెల్లపు'

**విజయవాడ,నవంబరు 4,ప్రభాతవార్త:** బెజవాడ సిఐడి కోర్టు ఎపిపిగా బెల్లపు సత్యనారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈయన 1993లో ఏలూరులోని సిఆర్ రెడ్డి కళాశాలలో న్యాయశాస్త్రంలో విద్యనభ్యసించారు. అనంతరం బెజవాడ బార్ సభ్యునిగా చేరి సీనియర్ న్యాయవాది వైసి హనుమంతరావు వద్ద జూనియర్‌గా పనిచేసి న్యాయశాస్త్రంలో మెళకువలను ఆకళింపుచేసుకున్నారు. అనంతరం బెజవాడ లోని ఎస్‌సి,ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కేసులను విచారించే కోర్టుకు ఎపిపిగా 2005 నుండి 2012 వరకు పనిచేశారు. ఈయనను బెజవాడ లోని సిఐడి కేసులను విచారించే కోర్టుకు ప్రత్యేక ఎపిపిగా నియామకం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఉత్తర్వుల ప్రకారం ఆయన మూడవ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉన్న సిఐడి కేసులతో పాటు ఎసిబి కోర్టులో ఉన్న సిఐడి కేసులను,ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం క్రింద నమోదైన సిఐడి విభాగం దర్యాప్తు నిర్వహించిన కేసులతో పాటు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ చట్టం క్రింద నమోదైన కేసులకు సంబంధించిన కూడ ఆయన ఎపిపిగా వ్యవహరిస్తారని సదరు ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఉత్తర్వుల మేరకు ఈయన ఇప్పటికే 3వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్,మూడవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు(ఎసిబి) కోర్టులలో భాధ్యత తీసుకున్నట్లు సమాచారం. ఎపిపిగా నియామకం అయిన బెల్లపు సత్యనారాయణను పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు.



నియామక పత్రాలను అందజేస్తున్న ఎస్కేయూ విసి, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

## ఎస్కేయులో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన

### 5000 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్, 2600 మంది హాజరు 530 మంది విద్యార్థులకు ఉద్యోగాలు

**అనంతపురం, నవంబరు 4 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు మంచి స్పందన లభించింది. 5వేల మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2600 మంది విద్యార్థులు హాజరయ్యారు. 530 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. ఇంకా 300 మంది విద్యార్థులు షార్ట్ లిస్ట్ అయినట్లు అధికారులు తెలిపారు. ఉదయం ఎస్కేయూలోని భువన విజయం ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థికి ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. వైస్ ఛాన్స్‌లర్ రామకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ లక్ష్మయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బాల సుబ్రహ్మణ్యం, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర పాల్గొన్నారు.

# ఇప్పటంలో ఇళ్ల తొలగింపు, ఉద్రిక్తత

● నేడు పవన్ కల్యాణ్ పర్యటన ● రోడ్డు విస్తరణ పేరుతో అధికారులు పేదల ఇళ్లుకూల్చివేత ● అధికారులపై స్థానికుల ఆగ్రహం, 10మంది గ్రామస్తుల అరెస్టు

**మంగళగిరి, నవంబరు 4 ప్రభాతవార్త :** మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ పరిధిలోని ఇప్పటం గ్రామంలో అక్రమంగా తమ ఇళ్ళను తొలగిస్తున్నారంటూ స్థానికుల ఆందోళనకు దిగిన పరిస్థితి చోటుచేసుకొంది. పోలీసులు రంగప్రవేశం, ఆందోళన చేస్తున్న పలువురిని అదుపులోనికి తీసుకోవడంతో స్థానికంగా ఉద్రిక్త చోటుచేసుకొంది. ఏపి ప్రభుత్వం రిటర్న్ గిఫ్ట్ ఇస్తోంది. గ్రామంలో 120అడుగుల రోడ్డు నిర్మిస్తామంటూ దారిలో ఉన్న ఇళ్ళనన్నింటిని కూల్చేసింది. కనీస సమయం ఇవ్వకుండా కొత్తగా కట్టిన ఇళ్ళను కూడా నిర్మోహమాటంగా బుల్‌డోజర్లతో కూల్చి వేయించారు. జనసేన ప్లీనరీకి స్థలాలు ఇచ్చినందుకే ఇలా చేస్తున్నారని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇటీవల ఇప్పటం గ్రామస్థులు పవన్ కళ్యాణ్‌ను కలిశారు. ప్రభుత్వానికి భయపడకుండా ప్లీనరీకి స్థలాలు ఇచ్చినందుకు పవన్ కల్యాణ్ గ్రామానికి యాభై లక్షల విరాళం ఇచ్చారు. దాంతో వారు ఓ కమ్యూనిటీ హాల్ నిర్మించుకు న్నారు. అయితే ఆ డబ్బులు సీఆర్డీఏకు జమ చేయాలని, ప్రభుత్వం ఒత్తిడి చేసింది. వారు వినిపించుకోలేదు, పవన్ కల్యాణ్ ఇచ్చిన వాటితోపాటు మరికొంత జమచేసి కమ్యూ నిటీ హాల్ నిర్మించుకున్నారు. అయితే దానికి బలవంతంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు పెట్టేశారు. దీంతో గ్రామ ప్రజలు ఇదేం దౌర్జన్యం అని ముక్కున వేలేసుకోవాల్సి వచ్చింది. సాధారణంగా గ్రామాల్లో 120అడుగుల రోడ్లు ఉండవు, ఆర్ అండ్ బిరోడ్లలో కూడి అతి తక్కువ రోడ్డు అంత స్థాయిలో ఉంటాయి. గ్రామంలో అంతర్గత రహదారులు కూడా 120అడుగులు చేస్తామని చెప్పి ఇలా ఇళ్ళు పగల గొట్టేస్తున్నారు. ఇదంతా రాజకీయ కక్షసాధింపుతప్ప మరోకటి కాదని, జనసేన మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు నాయకులు దాసరి శివ నాగేంద్రం, బేతపూడి విజయ్‌శేఖర్ ఆరోపిస్తున్నారు. ఈ అంశం రాజకీయ దుమారం రేపే అవకాశం కనిపిస్తుంది. ఇవాళ కూల్చివేతలు చేపట్టారు. దీన్ని గ్రామస్థులు తీవ్రంగా ప్రతిఘటించారు. తమకు అవసరం లేని 120 అడుగుల రోడ్డు కోసం ఇళ్ల స్థలాలు పోగోట్టుకోలేమని వారు అడ్డుకున్నారు. అయితే పోలీసుల సాయంతో అధికారులు కూల్చివేతలు సాగించారు. ఈ నేపథ్యంలో మంగళగిరి జనసేన నేత చిల్లపల్లి శ్రీనివాసరావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ జరిపిన న్యాయస్థానం, కూల్చివేతలను ఆపాలని ఆదేశాలు ఇచ్చింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేవరకు కూల్చివేతలు ఆపాల్సిందిగా హైకోర్టు శుక్రవారం ఉత్తర్వులుఇచ్చింది. దీంతో అధికారులు అక్కడి నుండి వెనుదిరిగినట్లు తెలుస్తుంది. కూల్చివేతల కారణంగా ఉదయం నుండి ఇప్పటం గ్రామంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా కాస్త శాంతించాయి. గతంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఇప్పటం గ్రామంలో ప్రజలు స్థలం ఇచ్చారు. దీంతో పవన్ కళ్యాణ్ సభ జరిగింది. ఈ సభలోనే పవన్ ఇప్పటం గ్రామానికి రూ.50లక్షల ఆర్థిక సాయం కూడా ప్రకటించారు. ఈ మొత్తం తమకు జమ చేయాలంటూ సీఆర్డీఏ అధికారులు వింత డిమాండ్ మొదలుపెట్టారు. దీనికి ఇటు జనసేన కానీ, అటు గ్రామస్తులు కానీ అంగీకరించలేదు. ఈ నేపథ్యంలో గ్రామంలో ప్రస్తుతం ఉన్న 70అడుగుల రోడ్డును 120అడుగులకు విస్తరిస్తామంటూ కొత్త ప్రతిపాదన తెరపైకి తెచ్చారు. ఇందుకోసం గ్రామంలో ఇళ్లను కూల్చివేయడం మొదలుపెట్టారు. దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో కూల్చివేతలు ఆగిపోయాయి.



ఇప్పటంలో ఇళ్ల కూల్చివేతను అడ్డుకుంటున్న స్థానికులు, ఇల్లు కూల్చివేసిన దృశ్యం

## భార్యని నరికి చంపిన భర్త



**పొదలకూరు(నెల్లూరు) నవంబరు 4 ప్రభాతవార్త:** పట్టపగలు విద్యార్థులు చూస్తుం డగా భార్యను భర్తే దారుణంగా నరికి చంపిన ఘటన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం విరువూరులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు విరువూరు గ్రామంలో నివశిస్తున్న కొట్టే వెంకటేశ్వర్లు ఆయన భార్య విజయలక్ష్మి వారికి ఇద్దరు పిల్లలు కాగా విజయలక్ష్మి విరు వూరు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం నిర్వాహణలో కార్మికురాలుగా పనిచేస్తుంది. భార్య భర్తల మధ్య కుటుంబసమస్యలు ఉండడంతో గత రెండు సంవత్సరాల నుండి భర్తకి, విజయలక్ష్మికి మనస్పర్థలు చోటు చేసుకున్నాయి. ఈక్రమంలో శుక్రవారం మధ్యాహ్నం విజయలక్ష్మి విద్యార్థులకు బోజనం వడ్డిస్తున్న సమయంలో హఠాత్తుగా భర్తపాఠశాలలోకి ప్రవేశించి విద్యార్థులందరు చూస్తుండగానే కత్తితో నరికాడని రక్తపు మడుగులో పడివున్న విజయలక్ష్మిని విద్యార్థులు చూస్తు భయపడి బయటకు పరుగులు తీశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రామస్తులు పొదల కూరు ఆసుపత్రికి విజయలక్ష్మిని తరలించేలోపు మార్గమధ్యంలోనే ప్రాణాలు పోయా యని పొదలకూరు ఎస్ఐ కరిముల్లా తెలిపారు. చిన్న గ్రామంలో పట్టపగలే భర్తే భార్యను అందరు చూస్తుండగా నరికిచంపడం గ్రామంలో సంచలనం అయింది. ఈవిషయమై పొదలకూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన హారిక

**జగ్గయ్యపేట, నవంబరు 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టిం గ్ పోటీలకు ఎంపికైన హారి కను శుక్రవారం ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామి నేని ఉదయభాను అభినం దిం చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఏపిజె అబ్దుల్‌కలాం ఇండోర్ స్టేడియం లో జరిగిన సెలక్షన్స్‌లో జగ్గ య్యపేట నియో జకవర్గస్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 44 కిలోల కేటగిరి అండర్-17 బాలికల విభాగం లో జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు ఆల్‌సైన్స్ స్కూలుకు చెందిన హారిక ఎంపిక అయ్యింది. ఈసందర్భంగా ఉదయభాను అభినందిస్తూ భవి ష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ ప్రదర్శించి ఖ్యాతి సమపార్జిం చాలని ఆకాంక్షించారు. శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రసంశించారు.

# చంద్రబాబు ఇక ముఖ్యమంత్రి కాలేరు: ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి

**కోవూరు(నెల్లూరు), నవంబరు4 ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార దాహాన్ని మర్చిపోలేక రానున్న ఎన్నికల్లో తానేదో ముఖ్యమంత్రి అవుతానని, అధికారుల తాట తీస్తానని ఊహించుకోవడంతో సరిపోతుందే తప్ప ఇక జీవితంలో ఆయన ముఖ్యమంత్రి అయ్యే పరిస్థితి లేదని ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలు ఇప్పటికే తీర్మానించుకున్నారని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం పాటూరు గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రభుత్వ స్థలాన్ని దొంగ పత్రాలు సృష్టించి స్వాధీనం చేసుకుంటే దానిపై పోలీసులు కేసు నమోదు చేస్తే ఈ విషయంలో ముఖ్యమంత్రిజగన్‌మోహన్‌రెడ్డిని ఖబడ్దార్ అంటూ చంద్రబాబు వ్యాఖ్యానించడం సరైనది కాదన్నారు. వయస్సు మీద పడి మానసిక రోగి లాగా చంద్రబాబు మాట్లాడడం సరికదన్నారు. ముఖ్యమంత్రిపైనా, ప్రభుత్వం తీరుపైన చంద్రబాబునాయుడు అవాక్కులు చవాక్కులు మాట్లాడితే సహించేది లేదన్నారు. మీ దగ్గర 9సంవత్సరాలు ఎమ్మెల్యేగా నేను పనిచేశానని, నీ బాగోతం, నీ పిరికితనం నాకు పూర్తిగా తెలుసంటన్నారు. ఈ నాడు నీకు వేలకోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. ఇప్పటికే ఆంధ్రరాష్ట్ర ప్రజలు నిన్ను ఇంట్లో కూర్చోమని చెప్పి ఎన్నికల్లో తీర్పు ఇచ్చారన్నారు. ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న ఘనత ముఖ్యమంత్రిదే అని కొనియాడారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు పగటి కలలు మాని బుద్ధిగా హైదరాబాద్‌లో కూర్చొని మనవడితో కాలక్షేపం చేసుకోవాలని హితవు చెప్పారు. తమ ప్రభుత్వం పారదర్శకతకు నిలువెత్తు అద్దమని, ఏ పనిచేసినా నేరుగా ప్రజల ఖాతాలోనే పథకాలు వేసేలా ముఖ్యమంత్రి రూపొందించారే తప్ప గత ప్రభుత్వం లాగా దోచుకొనితినలేదని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. ఇప్పటికైనా చంద్రబాబు తన తీరుమార్చుకోవాలని లేనిపక్షంలో ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి.పార్వతి, వైస్‌ఎంపీపీ నరసింహులురెడ్డితదితరులు ఉన్నారు.



శుక్రవారం గడపగడపకు కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసన్నకుమార్‌రెడ్డి

## గంజాయి సాగు నిర్మూలిస్తూ ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

### విశాఖ డి.ఐ.జి. యస్.హరికృష్ణ



**రాజవొమ్మంగి, నవంబరు 4, ప్రభాతవార్త:** గంజాయి పంట సాగును పూర్తిగా నిర్మూలిస్తూ ప్రత్యామ్నాయ పంటలను పండించడానికి 90 శాతంన సబ్సిడీపై పసుపు, సపోటా, రాజమా, కాఫీతోటలతో బాటు వివిధ రకాల పంటసాగుకు తోడ్పాటును ప్రభుత్వం అందిస్తోందని విశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు యస్.హరికృష్ణ అన్నారు. శుక్రవారం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో గల దేవీపట్నం, అడ్డతీగల, రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్లను ఆయన తనిఖీలను నిర్వహించారు. రాజవొమ్మంగి పోలీ స్స్టేషన్‌లో ఎపియస్‌పి 5 బెటాలియన్ ఆర్.యస్.ఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో గౌరవవందనం ఏర్పాటు చేసారు. రాజవొమ్మంగి సిఐ రవికుమార్ డి.ఐ.జి.కి పుష్పగుచ్ఛాలను ఇచ్చి ఆహ్వానించారు. పోలీస్‌స్టేషన్‌లో స్పందన పనితీరు రికార్డులను పరిశీలించారు. పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ 7,500 ఎకరాల్లో సాగు చేసిన గంజాయి తోటలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. గిరిజన యువత చెడు మార్గాలు వైపు వెళ్ళకుండా ప్రేరణ అనే కార్యక్రమంలో ఇటీవల 64 మందికి టాటా ట్రస్టు ఆధ్వర్యంలో తమిళనాడులో ఉపాధి అవకా శాలను కల్పించడం జరిగిందన్నారు. యువతులకు నర్సింగ్ శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మావోయిస్టులు ప్రాబల్యం తగ్గిందన్నారు. కానిస్టేబుల్స్ పోస్టుల నోటిఫికేషన్ వస్తుందన్నారు. జిల్లాల విభజన వల్ల ఈప్రాంతంలో యేళ్ళ తరబడి పనిచేసిన వారికి ఇతర జిల్లాలకు వెళ్ళే అవకాశం లేకుండా పోయిందని పాత్రికేయులు ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళగా ప్రభుత్వం నుండి జిల్లాల బదిలీలకు అనుమతులు రావాల్సి ఉందన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు రెవిన్యూ, అటవీశాఖ, ఉపాదిహామీ, ఉద్యానవనశాఖలు సంయుక్తంగా పనిచేస్తు న్నాయ న్నారు. కాకినాడ జిల్లా నుండి ఇటీవల రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన పి.మీనాకుమారి అనే మహిళా కానిస్టేబుల్ తనకు అదే ప్రాం తానికి బదిలీ అయ్యేలా సహాకారం అందించాలని జిల్లా ఎస్పీ యస్. సతీష్‌కుమార్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఒప్పందం ప్రకారం ఇదే ప్రాంతానికి మరొకరు వచ్చే అవ కాశం ఉంటే బదిలీ చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ యస్. సతీష్‌కుమార్, చింతూరు ఎఎస్పీ మహేశ్వరరెడ్డి, రాజవొమ్మంగి సిఐ ఆర్.రవికుమార్, ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్, పోలీసులు పాల్గొన్నారు.



## వసంతమండపంలో ఆగమోక్తంగా విష్ణుసాలగ్రామపూజ

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** లోకక్షేమాన్ని కాంక్షిస్తూ పవిత్రమైన కార్తీక మాసంలో టిటిడి తలపెట్టిన మొదటి కార్యక్రమం విష్ణుసాలగ్రామపూజ శుక్రవారం తిరుమల వసంతమండపంలో ఆగమోక్తంగా ప్రారంభమైంది. మధ్యాహ్నం 3గంటల నుంచి 4.30గంటల వరకు జరిగిన ఈపూజలో ముందుగా శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారిని, సాలగ్రామాలను వసంత మండపానికి వేంచేపు చేశారు. టిటిడి వైఖానస ఆగమసలహాదారు ఎన్‌వి మోహనరంగాచార్యులు ఈ పూజ చేయడం వల్ల కలిగే ఫలితాలను తెలియజేశారు. 100 అశ్వమేధ యాగాల ఫలితం లభిస్తుందని, జన్మరాహిత్యం కలిగి మోక్షం సిద్దిస్తుందని చెప్పారు. ముందుగా సంకల్పం, ప్రార్ధనా సూక్తంతో విష్ణుసాలగ్రామ పూజను ప్రారంభించారు. వేదపండితులు వేదమంత్రాలు పఠిస్తుండగా అర్చకులు సాలగ్రామాలకు పాలు, పెరుగు, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం, ఉత్సవ మూర్తులకు, సాలగ్రామాలకు పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈకార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంప్రదాయాలకు పెద్దపీట

# 22న స్వర్ణముఖి హారతుల సంబరాలు



**శ్రీకాళహస్తి,నవంబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో పురాతన సంప్రదాయ పద్ధతులకు యువ కులైన ప్రజాప్రతినిధులు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేప ధ్యంలో మూడు సంవత్సరాల క్రితం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వర్ణమ్మ నదీ హారతులకు శ్రీకారం చుట్టారు. అయితేరెండేళ్ళ పాటు కరోనా కార ణంగా నిర్వహించలేకపోయారు. ఈ ఏడాది నిర్వహణకు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు శాసనసభ్యుని ఆదేశాలతో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెల 22న కార్తీక మాస శివరాత్రి' సందర్భంగా నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ధర్మకర్తల మండలి చైర్మెన్ ఆలయ అర్చకులు, వేదపండితులతో చర్చించిన మీదట నిర్ణయించారు.

**సంప్రదాయాలకు పెద్దపీట:** పుణ్యక్షేత్రం దక్షిణ కైలా సంలో వెలసిన భోళాశంకరుని సన్నిధిలో ఎన్నో పురాతన సంప్రదాయాలకు స్వస్తి చెప్పారని అందులో పూర్వ విజయయాత్రలో భాగంగా రాయలసీమను రతనాల సీమ గా పరిపాలించిన శ్రీకృష్ణదేవరాయలు విచ్చేసినపుడు ఇక్కడి స్వర్ణముః నదిలో కార్తీక మాసంలో గంగమ్మ తల్లికి హారతులిచ్చారని' ప్రస్తుతం ఆ మహోన్నత కార్యక్రమాల్ని చేపట్టారు. ఇదో మహా ఉత్సవంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ప్రకటించిన మేరకు స్వర్ణముఖి ఆధునీకరణ పనులు చక చకా సాగుతున్నాయి.

VMRDA VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY

'e' Procurement Tender Notice

VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No. | Tender Notice No | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1. | 18/2022-23/SE/EE-IX/VMRDA, Dt.04-11-2022 (3rd Call) | 8,70,418.00 | 09-11-2022 by 3.30 PM |

For details Logon to www.apeprocurement.gov.in

Sd/-Metropolitan Commissioner, VMRDA

భారత ప్రభుత్వం

ఎరువులు మరియు రసాయనముల మంత్రిత్వ శాఖ

కెమికల్స్ మరియు పెట్రోకెమికల్ విభాగం

కెమికల్స్ మరియు పెట్రోకెమికల్స్ విభాగం ఈ క్రింది ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతోంది.

**జాయింట్ ఇండస్ట్రియల్ అడ్వైజర్**

12 యొక్క పే మేట్రెక్స్ స్థాయిలో రెండు ఉద్యోగాలు (రూ.78,800-2,09,200):

**ఎంపిక విధానం :** ఒక ఉద్యోగం కాంపోజిట్ పద్ధతి ద్వారా (డిప్యూటేషన్ సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని) ప్లస్ (ప్రొమోషన్) మరియు ఒక ఉద్యోగం డిప్యూటేషన్‌చే సంక్షిప్త-టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని.

**డిప్యూటీ ఇండస్ట్రియల్ అడ్వైజర్ :** 11 యొక్క పే మేట్రిక్స్ స్థాయిలో ఒక ఉద్యోగం (రూ. 67,700-2,08,700)

**ఎంపిక విధానం :** కాంపోజిట్ పద్ధతి ద్వారా ఒక ఉద్యోగం (డిప్యూటేషన్ (సంక్షిప్త టెరమ్ కాంట్రాక్టు కలుపుకొని) ప్లస్ (ప్రొమోషన్) మరియు డిప్యూటేషన్ ద్వారా ఒక ఉద్యోగం, సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్ కలుపుకొని.

తేదీ నాటికి ఖాళీ, మార్పుకు అనుగుణంగా

గమనిక: కాంపోజిట్ పద్ధతి క్రింద ఉద్యోగ నియామకానికి, డిపార్ట్‌మెంటల్ అభ్యర్థి ఎంపిక అయితే, ప్రొమోషన్‌చే నింపబడినట్టు గుర్తింపబడుతుంది, లేకపోతే ఆ ఉద్యోగం నిర్ణయిత కాలం కొరకు డిప్యూటేషన్/సంక్షిప్త టెరమ్ కాంట్రాక్ట్‌గా భర్తీ చేయవలసి వుంటుంది. వివరమైన ఉద్యోగ వివరణ, అనుభవం వెబ్‌సైట్ www.chemicals.nic.in పైన ఇవ్వబడ్డాయి. ఆసక్తి గల అభ్యర్థులు వారి CV నిర్ణీత నమూనాలో ప్రోపర్ ఛానల్ ద్వారా ఎంప్లాయ్‌మెంట్ న్యూస్‌లో ఈ ప్రకటన ప్రచురించబడిన తేదీ నుండి 45 రోజులలో ఈ క్రింది చిరునామాకు పంపవచ్చును.

మంజు సింగ్

అండర్ సెక్రటరీ (అడ్మిన్)

కెమికల్స్ మరియు పెట్రోకెమికల్స్ విభాగం

రూమ్ నం. 434, C-వింగ్, 2వ అంతస్తు

శాస్త్రి భవన్, Dr.R.P. రోడ్, న్యూఢిల్లీ 110001.

-CBC-02101/11/0004/2223

5-11Pg4:Layout 1 11/5/22 12:35 AM Page 1



వార్త

అధికారానికి ఎదిగిన ఒక సామాన్యునిలో కన్పించే అహంకారం ప్రపంచంలో మరెక్కడా కన్పించదు.

-ఎసెన్‌బర్గ్

# నకిలీ మందుల చెలగాటం!

ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఆ ఆరోగ్యానికి సమతులాహారం, పరిశుభ్రమైన వాతావరణం, రక్షిత మంచినీరు అవసరం. కానీ ఇవి లోపిస్తుండడంతో ప్రజారోగ్యం ప్రశ్నార్థకంగా మారుతున్నది. మందుల వాడకం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. రకరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడి చేస్తున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని నకిలీ, నాసిరకం మందులు తయారు చేసేవారు అంతకంతకు పెరిగిపోతున్నారు. దేశంలో వస్తున్న వ్యాధులకు వందల సంఖ్యలో మందులు సరిపోతాయని వైద్య నిపుణులే అంగీకరిస్తుంటే మరొకపక్క రోజురోజుకు కొత్త కొత్త పేర్లతో నాసిరకం మందులు మార్కెట్లో చెలామణి అవుతున్నాయి. భారతదేశంలో దాదాపు ఇరవైఐదువేల రకాల మందులు నమోదైతే అనధికారికంగా అరవై, డెబ్బై వేల వరకు చెలామణి అవుతున్నట్లు సమాచారం. ఔషధ నియంత్రణలో పటిష్టమైన విధానాలు నేటికీ రూపొందించకపోవడంతో నకిలీ, నాణ్యతలేని మందులు విస్తరించిపోతున్నాయి. స్వాతంత్ర్య అనంతరం దేశ ఆరోగ్య విధానాలకు దిశానిర్దేశనం చేసిన బోర్‌కమిటీ జనరిక్ మందులను ప్రోత్సహించాలని సిఫారు చేసింది. కానీ నేటికీ అవి పూర్తిగా అమలుకావడం లేదు. నకిలీ నాసిరకం మందులు నియంత్రణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. చాలీచాలని సిబ్బంది, ఉన్న సిబ్బందితో కూడా సమర్థవంతంగా పని చేయించుకోలేకపోవడంతో ఈ పరిస్థితి దాపురిస్తున్నది. భారత పరిశ్రమల సమాఖ్య అంచనాల ప్రకారం దేశంలో నకిలీ, నాసిరకం మందుల వ్యాపారం, పది, పదిహేను వేల కోట్ల రూపాయలు ఉండవచ్చునని అంచనా. గతంలో సిబిఐ చేసిన దాడుల్లో కూడా దేశంలోని అనేకనగరాల్లో పెద్దఎత్తున నకిలీ మందులు పట్టుబడ్డాయి. భారత్‌తో సహా ఆర్థికంగా అభివృద్ధిచెందుతున్న దేశాల్లో విక్రయిస్తున్న మందుల్లో పదిశాతానికిపైగా నకిలీవేనని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏనాడో హెచ్చరించింది. అంతేకాదు గత యేడాది దేశవ్యాప్తంగా మార్కెట్లోకి వచ్చిన వాటిల్లో మూడుశాతం పైగా ఔషధాలు నాసిరకమని, 0.29 పూర్తిగా నకిలీవని సాక్ష్యాత్తు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఇటీవలనే వెల్లడించింది. మందుల్లో నాణ్యత దెబ్బతినడం వల్ల ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. మరెందరో రోగాలబారినపడి శాశ్వతంగా మంచానికే పరిమితమై కృంగికృశించి అసువులు బాస్తున్నారు. గతంలో ముంబయిలో ఒక ప్రముఖ ఆస్పత్రిలో 'మానిటాల్' అనే మెదడువాపుకు వాడే మందులో 'డైఇథిలిన్ గ్లైకాల్' అనే ద్రావకం కల్తీ జరిగింది. దాంతో ఏకంగా పధ్నాలుగు మంది మరణించారు. తయారీలో నిర్లక్ష్యమే ఈ కల్తీకి కారణమని దేశవ్యాప్తంగా అప్పట్లో నిరసనలు పెల్లుబుకాయి. ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్ నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను ఎత్తిచూపుతూ లెంటిన్ నివేదిక సమర్పిస్తూ ఆ మరణాలకు ప్రభుత్వానిదే బాధ్యత అని తేల్చారు. కానీ ఆనాటి పాలకులు దానిని అంతగా పట్టించుకోలేదు. ఫలితంగా అదే 'డైఇథిలిన్ గ్లైకాల్' కలిసిన పారాసిటమాల్ అనే జ్వరం సిరప్, మరో దగ్గు మందుతో కలిపి వాడటం వల్ల ఢిల్లీలో ముప్పైమూడు మంది పిల్లలు మరణించారు. అమెరికాలో ఆ మందును అంతకు ముందు ఎప్పుడో ఎనిమిది దశాబ్దాల క్రితమే నిషేధించారు. కానీ మన దేశంలో కల్తీమందులపై చర్యలు తీసుకోవడానికి చట్టం ఉన్నా త్రికరణశుద్ధిగా అమలు చేయడం అధికారులకు సాధ్యం కావడం లేదు. నకిలీ మందుల వల్ల జరిగే దుష్పరిణామాలు అన్నీఇన్నీ కావు. జబ్బుతగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందుల వైఫల్యమా? అన్నది అర్థంకాదు. వైద్యుడు సరైన రోగనిర్ధారణ చేసినా, నాసిరకం మందులు వాడితే జబ్బుతగ్గక మరిన్ని పరీక్షలవైపు ఇతర మందులవైపు మొగ్గుచూపుతారు. దీంతో ఆర్థికభారంతోపాటు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. జ్వరం, దగ్గు మందుల్లో కల్తీ జరిగి ప్రాణం మీదకు తెచ్చిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వైద్యులు రోగుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఔషధనియంత్రణ అధికారులు తనిఖీలు చేసి నమూనాలు సేకరించి పరీక్షలకు పంపించినా చర్యలు మాత్రం నామమాత్రంగానే మిగిలిపోతున్నాయి. ఔషధాల తయారీ నుంచి మార్కెట్లోకి చేరే వరకు అన్ని దశల్లోనూ నిఘా పెట్టేందుకు పటిష్టమైన వ్యవస్థను అందుబాటులోకి తేవాలి. అన్నింటికంటే మించి నాణ్యతానిర్ధారణ పరీక్ష కేంద్రాలను మరింతగా పెంచాలి. ప్రస్తుతం దేశంలో కేవలం నలభైఏడు ఔషధ తనిఖీ కేంద్రాలు, ఆరు కేంద్ర స్థాయి ప్రయోగశాలలు ఉన్నాయి. వాటిలో యేటా ఎనిమిదివేల నమూనాలు మాత్రమే పరీక్షిస్తున్నారు. వాటికి అదనంగా మరో ముప్పై పరీక్షా కేంద్రాలున్నా అవి కేవలం ఔషధాలను నకిలీవని గుర్తించగలుగుతున్నాయి. దేశ అవసరాలకు అనుగుణంగా ఈపరీక్షా కేంద్రాలను పెంచాలి. నకిలీ, నాసిరకం ఔషధాలు తయారు చేసి, దిగుమతి చేసుకొని మనుషుల ప్రాణాలతో చెలగాటం ఆడేవారికి పదేళ్ల నుంచిగరిష్టంగా యావజ్జీవకారాగార శిక్ష విధించే ప్రతిపాదనకు చట్టబద్ధత కల్పించాలి. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమన్వయంతో కలిసికట్టుగా యుద్ధ ప్రాతిపదికపై ఈనకిలీ, నాసిరకం మందుల వ్యాపారానికి అడ్డుకట్టవేయకపోతే ఎందరో అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి.

బహిరంగంగా కనిపించే మురికి గుంటలకన్నా, మనసులో మాలిన్యంగల వక్తుల వల్లే జాతికి ప్రమాదం.



డా॥రాధాకృష్ణన్

పువ్వును కాని, సీతాకోక చిలుకను గాని రూపాన్ని బట్టి నిర్ణయించు. కానీ మనిషి విషయంలో మాత్రం అలా చేయకు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు

### కొత్త పంచాయతీలకు గూడు కరవు

పాలన సౌలభ్యం క్షేత్రస్థాయిలో గ్రామాల అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో 500 జనాభా ఉన్న తండాలు, గిరిజన ఆవాసాలను తెలంగాణ ప్రభుత్వం 2018లో కొత్త పంచాయతీలుగా ఏర్పాటుచేసింది. పంచాయతీల పునర్విభజనలో భాగంగా అన్ని జిల్లాల్లో పంచాయతీలుండగా వానికిగూడు లేదు. ఇందులో పంచాయతీలను కొత్తగా ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటు చేసిన పంచాయతీలకు దేనికి పక్కా భవనం లేకపో వడంతో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనే సర్పంచులకు మరో సీటుకేటాయించి పరిపాలన సాగిస్తున్నారు. ఇలా అంగన్‌వాడి సెంటర్‌లు, పాఠశాలల్లోనే పంచాయతీ నిర్వహించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికీ అయినా కొత్త పంచాయతీలకు శాశ్వత భవనాలు నిర్మించాలి.

-కామిడి సతీష్, భూపాలపల్లిజిల్లా

### ఇథనాల్ తయారీపై భయాందోళనలు

ఇథనాల్ తయారు చేయడం ద్వారా పెట్రోల్ ధరలు తగ్గించవచ్చని పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నారు. ఇథనాల్‌కు అవసరమైన ముడిసరుకు ఏమిటి, ఏయే పదార్థాల ద్వారా తయారు చేస్తారనే అనుమానం ప్రజల్లో వెంటాడుతుంది. మొక్కజొన్న, బియ్యం, చెరకు, పంటల వ్యర్థాల నుండి తయారవుతుందని, ఇథనాల్ నుండి లిక్కర్ కూడా తయారు చేస్తారని పుకార్లు, షికార్లు చేస్తున్నాయి. వినియోగించిన వ్యర్థాలను భూమిలోకి పంపించడం ద్వారా భూగర్భజలాలు కలుషితమవుతాయని, అనారోగ్యం పాలౌతామని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పరిశ్రమలను ఏర్పాటుచేయడానికి చూపించిన ఉత్సాహం, ప్రజలలో రేకెత్తుతున్న అనుమానాలను తీర్చడంలో శ్రద్ధ చూపడంలేదు. ప్రజల్లో నెలకొన్న అయోమయాన్ని పాలకులు, అధికారులుతొలగించిన అనంతరం పరిశ్రమఏర్పాటు చేయాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### గడపగడపకు కార్యక్రమాలు రద్దు చేయాలి!

రాష్ట్రంలో పాలకపక్షం తలపెట్టిన గడపగడపకు కార్యక్రమంలో ప్రజలు తమసమస్యలు పరిష్కరించాలని వేడుకుంటుంటే నేతలు పరుష పదజాలంతో దూషిస్తున్నారు. స్త్రీలను హేళనగా మాట్లాడుతూ కించపరుస్తున్నారు. ఈ పరిణామాలతో రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య వచ్చే ప్రమాదం ఉంది. ఏదైనా జరగరానిది జరిగితే పోలీసులు బాధ్యతవహించవలసి ఉంటుంది. అందువలన క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ కార్యక్రమాన్ని రద్దు చేయాలి. ఇందుకు పోలీసులు అవసరమైతే న్యాయస్థానం జోక్యం కోరాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బస్సుల్లేక విద్యార్థులు ఇబ్బందులు

గ్రామాల నుంచి మండల కేంద్రాలలోనికళాశాలలు, పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఉదయం,సాయంత్రం వేళల్లో సమయానికి ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ఫలితంగా గ్రామాల నుంచి విద్యార్థులు ఐదు నుంచి పది కిలోమీటర్లు ఆటోల్లో ప్రయాణం చేసి పాఠశాలకు హాజరు కావాల్సివస్తుంది. ఆటోల్లో పరిమితికి మించి ఎక్కించుకోవడం, రహదారులన్నీ గుంతలమయంగా ఉండడంతో పాఠశాలకు సరైన సమయంలో హాజరు కాలేకపోతున్నారు. దీంతో మొదటి పీరియడ్ తరగతులను కోల్పోతున్నారు. ఆటో ఛార్జి కింద నెలకు రూ.800నుంచి రూ.1000 వరకు చెల్లిస్తున్నారు. ఆర్థిక భారంమోయలేని విద్యార్థులు పుస్తకాల సంచులను మోసుకుంటూ రోడ్ల వెంట నడిచివెళ్లే దృశ్యాలు నిత్యం కనిపిస్తున్నాయి. ఆర్టీసీ అధికారులు స్పందించి పాఠశాల సమయవేళల్లో బస్సులు నడపాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### రోడ్ల మరమ్మతులు చేపట్టాలి

జూన్ రెండవ వారం నుంచి కురిసిన భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో అసలే అధ్వాన్నస్థితిలో ఉన్న రహదారులు శిధిలావస్థకు చేరుకొని ప్రజలకునరకాన్ని చూపిస్తున్నాయి. ముందస్తు మాట అటుంచితే గతమూడేళ్లలోరోడ్ల మరమ్మతులు చేపట్టకపోవడం వలన ప్రస్తుత వర్షాలకు మరమ్మతులు చేయలేని స్థితికి చేరుకున్నాయి. వాటిమీద మోస్తరు వర్షం నీరు పారినా నిల్వ ఉండి స్విమ్మింగ్‌పూల్స్‌ను తలపిస్తున్నాయి. అధికశాతం రోడ్లపై వాహనాలు నడపలేని స్థితి కారణంగా ప్రమాదాల సంఖ్య ఎక్కువ అవుతోంది. ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి రోడ్ల కడగండ్లు తప్పడం లేదు. నీరు నిల్వకారణంగా దోమలు, ఈగలు ఇతర క్రిమికీటకాదులు ప్రబలుతూ అనేక వ్యాధులు విజృంభించడానికి కారణమవుతోంది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జర భద్రం

నేడుకొందరు స్వామీజీల ముసుగులో అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని వాళ్లని భయపెట్టి ఏవో పూజలు, శాంతులు చేయాలంటూ కల్లబొల్లి మాటలు చెబుతూ, డబ్బులు గుంజుతున్నారు. ఇంకొందరు వాళ్లపైన ఆకృత్యాలకు పాల్పడుతున్నారు. కాబట్టి ప్రజలు అటువంటి వారు చెప్పే మాయ మాటల వలలో చిక్కుకోవద్దు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇవిఎంల చుట్టూ అంతరంగాలు!

**కౌంటింగ్ దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులే కాదు పార్టీ నేతలు,సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా మునుగోడు ఎన్నికల ముచ్చటే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. ఫలానా పార్టీ గెలిచే అవకాశం లేదని చెబితే అలాఎందుకని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదో ఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా! గెలుస్తాడనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తిచెందుతున్నారు; ఇక రాజకీయపరిశీలకులు, పత్రికా విలేకరులు, కేంద్ర,రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికి తోచిన అంచనాలు వారు వేసి జనం మీదకు వదులుతున్నారు.**

**దామెర్ల సాయిబాబ**

టెన్షన్..టెన్షన్. అందులోనూ మామూలు టెన్షన్ కాదు. కొందరు రాజకీయ నాయకులకు, బెట్టింగ్ రాయుళ్లకు నరాలు చిట్లిపోయే టెన్షన్. ఒకటి, రెండు గంటలు కాదు. ఏకంగా దాదాపు యాభై గంటలకుపైగా టెన్షన్ భరించడమనేది మామూలు విషయం కాదు. అది అనుభవించేవారికే తెలుస్తుంది. దేశమంతా ఒక ఎత్తు అయితే తెలంగాణలో మునుగోడుకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలపై పెరుగుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. గురువారం రాత్రి పోలింగ్ ముగిసినప్పటి నుండి కొందరు రాజకీయ నాయకులు పడిన,పడుతున్న మానసిక సంఘర్షణ మాటల్లో వర్ణించలేం. టెన్షన్ తగ్గించుకునేందుకు ఎన్నెన్నో ప్రయత్నాలు చేస్తున్నా, పుణ్యతీర్థాలకు వెళ్తున్నా మనస్సును మరల్చేందుకు ఎంత ప్రయత్నించినా వారి అంతరంగాలు మాత్రం ఇవిఎంల చుట్టే తిరుగుతున్నాయి. గురువారం రాత్రి నుంచే లెక్కల మీద లెక్కలు, అంచనాలమీద అంచనాలు కాగితాలపై వేయడం, చించడం, అటూఇటూ తిప్పి తమకు అనుకూలంగా తయారు చేసుకోవడం, గెలుపు మనదే అన్నట్లు తాత్కాలికంగా తృప్తిచెందడం, మరుక్షణంలోనే అనుమానం, ఇతరులు వేసిన లెక్కలపైనే కాదు తాము రాత్రింబవళ్లు వేసుకున్న లెక్కలపైనే సందేహం. ఇక సెల్‌ఫోన్లకు విరామం లేకుండాపోతున్నది. అనుచరులకు, అభిమానులకు, కార్యకర్తలకు నిర్విరామంగా ఫోన్ చేయడం, బూత్‌ల వారిగా ఓట్ల వివరాలు సేకరించడం, తమ పార్టీకి ఎన్ని ఓట్లు పడిఉంటాయో వివరాలు తెలుసుకోవడం, అడిగిందే అడగడం, వారు చెప్పేమాటలతో సంతృప్తి చెందడం. మళ్లీ అంతలోనే అనుమానం. ప్రత్యర్థిపార్టీ లెక్కలు ఎలా ఉన్నాయో ఆరాతీయడం. ఆదివారం మధ్యాహ్నం వరకు ఈ టెన్షన్ భరించాల్సిందే. అంతేకాదు కౌంటింగ్ దగ్గరకు వచ్చేకొద్దీ టెన్షన్ మరింత పెరుగుతుంది. పోటీలో ఉన్న అభ్యర్థులే కాదు పార్టీ నేతలు, సహచరులు, కుటుంబ సభ్యులు, అభిమానులు పడుతున్న టెన్షన్ వర్ణనాతీతం. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కదలించినా మునుగోడు ఎన్నికల ముచ్చటే తప్ప మరో ప్రశ్నకు తావులేకుండాపోతున్నది. ఏ పార్టీ గెలుస్తుందనే ప్రశ్నలే. ఫలానా పార్టీ గెలిచే అవకాశం లేదని చెబితే అలా ఎందుకని లెక్కలు వేసి, వాదనలు వినిపించి ఏదో ఒకటి, రెండు శాతం ఓట్ల మెజార్టీతోనైనా గెలవదా! గెలుస్తాడనే విధంగా మెప్పించి, ఒప్పించి సంతృప్తి చెందుతున్నారు. ఇక రాజకీయ పరిశీలకులు, పత్రికా విలేకరులు, కేంద్ర,రాష్ట్ర నిఘా విభాగం అధికారులు ఎవరికి తోచిన అంచనాలు వారు వేసి జనంమీదకు వదులుతున్నారు. వాట్సాప్‌లు అందుబాటులో ఉండడంతో అంచనాలకు అదుపు లేకుండాపోతున్నది. ఇక ఇవి చాలదన్నట్లు ఎవరికి వారు సొంత సర్వేలు చేయించుకొని లెక్కలు వేసుకొని సంతృప్తిచెందుతున్నారు. మరికొన్ని ఏజెన్సీలు సర్వేలు చేసి అంచనాలు ప్రకటిస్తున్నాయి. ఆదివారం ఫలితాలు వెలువడనున్న దశలో సర్వేలతో, అంచనాలతో ఆడుకోవడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఈదశలో వారు ప్రకటించిన అంచనాల ఫలితాలు తారుమారు అయితే వారి పరిస్థితి ఏంటి? బాధ్యతగల పదవుల్లో ఉన్న నేతలు సైతం ఈ సర్వేలపై మాట్లాడడం దురదృష్టకరం. ఎవరెన్ని సర్వేలు చేసినా అవన్నీ వాస్తవానికి ఏమేరకు దగ్గరగా ఉంటాయో చెప్పలేం. సాంకేతికంగా ఎంతో అభివృద్ధిచెందిన అమెరికా లాంటి దేశంలో మొదటిసారి డొనాల్డ్‌ట్రంప్ పోటీ చేసినప్పుడు ఆయన అధ్యక్షపీఠం అధిష్టిస్తారని ఒక్క సర్వే కూడా అంచనా వేయలేకపోయింది. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఒక రాజకీయ నాయకుడు ఒకటి,రెండు సర్వేలతో అంచనాలు దాదాపు ఫలితాలకు దగ్గరగా ఉండడంతో ఆయన సర్వేలకు ఎక్కడలేని ప్రాధాన్యత వచ్చింది. ఆ తర్వాత ఆయన జరిపిన సర్వేలు అన్నీ ఘోరంగా విఫలం కావడంతో జీవితంలో సర్వేలు చేయనని, రాజకీయాల నుంచే విరమించుకుంటున్నానని ప్రకటించిఅన్నమాట ప్రకారం నిష్క్రమించారు. గతంలో ఎన్నోసార్లు అంచనాలలో అపార అనుభవం ఉన్న కొమ్ములు తిరిగిన పండితులు సైతం బోర్లపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అలాని అన్ని సర్వేలు


## ఒక్క మాట

తప్పని చెప్పడం లేదు. కొన్నిసార్లు కరెక్ట్ అయిఉండవచ్చు. రకరకాల సర్వేలు వెల్లడయినప్పుడు ఏదో ఒక సర్వే నిజంకాక తప్పదు. ప్రస్తుతం మునుగోడులో ప్రధానంగా మూడుపార్టీలే పోటీపడుతున్నాయి. మూడింటిలో ఏదో ఒక పార్టీ గెలవక తప్పదు. ముఖ్యంగా టిఆర్ఎస్, బిజెపి మధ్యనే ప్రధానపోటీ ఉందని చెబుతున్నారు. కొన్ని సర్వేలు టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉంటే మరికొన్ని బిజెపికి అనుకూలంగా ఉన్నాయి. ఏదో ఒకటి కచ్చితంగా నిజం కాకతప్పదు. కరెక్ట్ అయిన వారు తమ సర్వేనే వాస్తవమని, పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటారు. అంచనాలు తప్పినవారు రకరకాల కారణాలు వెతికి సమర్థించుకునే ప్రయత్నం చేస్తారు. ప్రజలు కూడా పెద్దగా పట్టించుకోరు. గతరెండుమూడు దశాబ్దాలుగా జరుగుతున్న తంతు ఇదే. మొత్తం మీద కొందరి నేతలకు కలలో కూడా ఇవిఎంలే కన్పిస్తున్నాయి. మునుగోడు ఓటర్లు మాత్రం ఈసారి చాలా గుంభనంగా ఉన్నారు. ఎవరు మీటింగులు పెట్టినా తండోపతండాలుగా వెళ్లారు. ఎవరు అడిగినా నీకే మా ఓటు అన్నారు. ఎవరు ఎన్ని డబ్బులు ఇచ్చినా తీసుకున్నారు. మరికొందరు ఎందుకు ఇంత తక్కువ ఇస్తున్నారని నిలదీశారు. ఓటు మాత్రం ఎవరికి వేశారో ఆ పరమాత్ముడికే తెలియాలి. ఎన్ని నిబంధనలు ఉన్నా, మరెంత నిఘా ఉన్నా పెద్దఎత్తునే డబ్బు వెదజల్లారు. మద్యం పారించారు. కోట్లాది రూపాయలు గుమ్మరించినా, వేలాది లీటర్ల మద్యం పారించినా మరొకపక్క తమకు అంతో,ఇంతో ఓటుబ్యాంకు ఉందని చెప్పుకున్నా కచ్చితంగా గెలుస్తామనే నమ్మకం లేదు. ఇచ్చిన డబ్బు ఓటర్లకు చేరిందా? మధ్యలోవాళ్లు భోంచేశారా?.ఒకవేళ చేరినా డబ్బు తీసుకున్నవారు మనకే ఓటు వేశారా? ప్రత్యర్థుల దగ్గర కూడా డబ్బులు తీసుకున్నారనే వార్తలు అన్ని పార్టీలను కలవరపరుస్తున్నాయి. ఈసారి మునుగోడులో కులాల వారీగా ఓట్లు చీలిపోయినట్లు చెప్తున్నారు. ఇది అంతగా పైకి కన్పించకపోయినా ఓట్ల రూపంలో డబ్బాల్లో చేరుకున్నట్లు చెప్తున్నారు. గతంలో ఈ కులాభిమానాలు నేతల అంతరంగాల్లో ఉన్నా బయటకు అంతగా బయటపడనిచ్చేవారు కాదు. సమాజంలో నిర్లక్ష్యానికి గురవుతూ అణగదొక్కబడుతున్న వర్గాలన్నింటిని ఏకం చేయాలనే ప్రయత్నం ఈసారి కూడా సఫలీకృతం కాలేదనే చెప్పొచ్చు. పథకాలు,పాపాలు పక్కనపెట్టి కొన్ని ప్రాంతాల్లో కుల ప్రాతిపదికపైన ఓటు వేసినట్లు చెప్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఏ ఓటు ఎటో చెప్పలేని స్థితి. పైకి ఎంత గంభీరంగా కన్పించినా పత్రికావిలేకరుల సమావేశం పెట్టి తమపార్టీకే విజయం అని ఎవరికివారు చెప్పుకుంటున్నా ప్రతి నాయకుడిలో అనుమానం, భయం రాజ్యమేలుతున్నది. దీనికి తోడు ఇవిఎంల మీద కూడా అనుమానాలు పెరుగుతున్నాయి. ఇక ఈ ఉపఎన్నికపై కోట్ల రూపాయిలలో పందాలు పెడుతున్నారు. పొరుగునున్న ఇటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా వచ్చి కోట్లాది రూపాయలు బెట్టింగ్ కాస్తున్నారు. ఎపిలోని వైఎస్సార్ జిల్లాకు చెందిన దాదాపు యాభై మంది యువకులు పది, పన్నెండు కార్లల్లో వచ్చి మునుగోడు నియోజకవర్గంలో పలుప్రాంతాలను పర్యటించి ప్రజలతో మాట్లాడి అభిప్రాయాలను సేకరించారు. హైదరాబాద్ నుంచేకాక అటు విజయవాడ, కర్నూల్, తిరుపతి, నెల్లూరు ప్రాంతాలకు చెందిన వారు కూడా బెట్టింగ్‌లలో పాలుపంచుకుంటున్నారు. కొందరు క్రికెట్ బుక్కిలు రంగంలోకి దిగినట్లు చెప్తున్నారు. వాస్తవంగా ఈ ఉప ఎన్నికకు ఇంతటి ప్రాధాన్యత రాజకీయ పార్టీలే కల్పించాయని చెప్పొచ్చు. వారికున్న కారణాలు వారికి ఉండవచ్చు. దేశంలో ఆరు రాష్ట్రాల్లో ఏడు ఉప ఎన్నికలు జరుగుతున్నాయి. ఏ ఉప ఎన్నికకు కూడా ఇంతటి ప్రాముఖ్యత లేదు. అందులోనూ ఈ ఎన్నికలో గెలిచిన అభ్యర్థి పదవీకాలం యేడాదిలోపే. కాంగ్రెస్ అభ్యర్థి తప్ప బిజెపి, టిఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరూ ఎమ్మెల్యే పదవులు అనుభవించిన వారే. ఎన్నికలు వారికి కొత్తేమీకాదు. ఈఎన్నికల్లో ప్రచారం కోసం బిజెపి తరపున కేంద్రమంత్రులు, బడానేతలు, టిఆర్ఎస్ తరపున ముఖ్యమంత్రితోసహా మంత్రులు, శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ఒక్కరేమిటి పెద్దలందరూ రోజులతరబడి అక్కడే మకాం వేసి ప్రచారంచేశారు. ఎన్నికలు జరిగిన తీరు చూస్తే ప్రజాస్వామ్యం ఎలా వర్ధిల్లుతున్నదో మునుగోడు ఎన్నికను ఉదహరించవచ్చు. ●

# గ్రహణం మొర్రికి అవగాహనే మందు

**రావుశ్రీ**

రెండువేల పంతొమ్మిదిలో గుర్‌గావ్ హర్యానాలో ఒక ఆస్పత్రిలో గ్రహణం మొర్రితో పుట్టిన శిశువును, కన్న తల్లిదండ్రులే ఆస్పత్రిలో వదిలివేసిన సంఘటన నేటికీ చాలా మంది మదిలో మెదులుతూనే ఉండవచ్చు. ఇటువంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలు,వారి తల్లిదండ్రులు అనుభవిస్తున్న బాధ వర్ణనాతీతం. తాజా గణాంకాల ప్రకారం మనదేశంలో ప్రతీ సంవత్సరం 35వేల మందికిపైగా గ్రహణం మొర్రి (చీలిక పెదాలు, చీలిక అంగటి)తో పుడుతున్నారు అని నివేదికలు చెబుతున్నాయి. గత నెల అక్టోబర్ 2022 తాజా రిపోర్ట్ ప్రకారం గ్రహణం మొర్రితో పుట్టిన ఐదు సంవత్సరాలలోపు పిల్లలు,అదే వయస్సులో ఉన్న ఇతర పిల్లలతో పోలిస్తే సుమారు ఒకటిన్నర శాతం పోషకాహారం లోపంతో బాధపడుతున్నారు అని తెలిపింది. తల్లిపాలు తాగడానికి, ఇతర ఆహారం తీసుకోవడానికి గ్రహణం మొర్రి వలన వచ్చిన చీలిక పెద్ద ఆటంకంగా ఉంటూ పిల్లల పట్ల శాపంగామారింది. తద్వారా సరైన ఆహారం లేక వయస్సుకు తగ్గట్టు బరువు లేక, వయస్సుకు తగ్గట్టు ఎత్తులేక బాధపడుతున్నారు అని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యూషన్ వాషింగ్టన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, స్మైల్ ట్రైన్ సంస్థలు వెల్లడించాయి. గ్రహణ మొర్రి సమస్యలతో బాధపడుతున్న వారికి ఐదు సంవత్సరాల వయస్సులోపు సరైన సమయంలో వైద్యసహాయం అందిస్తే 3వ వంతు మరణాలు అరికట్టవచ్చు.గత జన్మలో చేసిన పాపాలు ఫలితం అని,గ్రహణ సమయంలో బయట తిరుగుటచే గ్రహణమొర్రి వచ్చింది అని



నేటికీ దేశవ్యాప్తంగా అపోహాలతో ప్రజలు ఉండుట శోచనీయం. అయితే నేడు 21వ శతాబ్దంలో ప్రపంచం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ఉన్నా ప్రస్తుత సమయంలో మూఢనమ్మకాలు విడనాడాలి. శాస్త్రీయ పద్ధతిలో ఆలోచన చేయాలి. ఆధునిక మానవుడు సమస్యల పరిష్కారానికి శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగాలి.గ్రహణ మొర్రి చీలిక ఏర్పడటానికి ప్రధాన కారణం గర్భిణీ సమయంలో సరైన పోషకాహారం తీసుకోకపోవడం, జన్యుపరమైన లోపాలు అని వైద్యులు చెపు తున్నారు. ధూమపానం, మద్యపానం, మానసిక ఒత్తిడి, ట్రూమా వంటి వలన కూడా గ్రహణ మొర్రి చీలిక ఏర్పడటానికి కారణం అని డాక్టర్లు చెబుతున్నారు. బాల్యవివాహాలు కారణం. చిన్నతనంలో పెళ్లిళ్ల చేయడం వలన, ఇంకా ఆ బాలిక శరీరం గర్భం ధరించుటకు అనుకూలంగా లేకపోవడంతో పుట్టే పిల్లలు రకరకాల లోపాలతో జన్మిస్తున్నారు అని వైద్యనిపుణులు చెబుతున్నారు. కనీసం వివాహ వయస్సు వచ్చేవరకు వివాహాలు చేయకుండా తల్లిదండ్రులు ఇకనైనా మేల్కొనాలి. రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజెబిలెటి చట్టం 2016 ప్రకారం వీరికి అన్నిరకాల హక్కులు, భద్రత ఇవ్వబడుతుంది. వివక్షత చూపరాదు. ఈవిధంగా ప్రస్తుతం ఉన్న శారీరక వైఫల్యాలు, గ్రహణ మొర్రి వంటి దోషాలు తొలగించాలంటే ముందుగా తల్లిదండ్రులు మూఢవిశ్వాసాలు, మూఢనమ్మకాలు విడనాడాలి. గర్భిణీ సమయంలో వైద్యుని సలహా సూచనలు పాటించాలి. పోషకాహారం తీసుకోవాలి. శారీరక మానసిక ఒత్తిడి లేకుండా ఉండాలి. ధూమపానం, మద్యపానం విడనాడాలి. మంచి ఆహారంతో మంచి ఆరోగ్యం అని గ్రహించి ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనిచ్చుట ద్వారా గ్రహణ మొర్రి, శారీరక మానసిక వైఫల్యాలకు స్వస్తి పలకాలి. ●

# పార్టీల భవిష్యత్తు ప్రతిబింబించే మండలి ఎన్నికలు

**కైలసాని శివప్రసాద్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడప-కర్నూలు - అనంతపురం, చిత్తూరు-నెల్లూరు, ప్రకాశం- విశాఖపట్నం- విజయనగరం- శ్రీకాకుళం జిల్లా గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయ నియోజకవర్గాలకు చెందిన ఐదుమంది ప్రస్తుత శాసనమండలి సభ్యుల పదవీకాలం 2023వ సంవత్సరం మార్చి 29న ముగియనుంది. గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల నుండి పశ్చిమరాయలసీమకుచెందిన వెన్నుపూస గోపాల్‌రెడ్డి, తూర్పురాయలసీమకు చెందిన యండపల్లి శ్రీనివాసరెడ్డి, ఉత్తరాంధ్ర నుంచి పి.వి.ఎన్. మాధవ్, ఉపాధ్యాయ నియోజకవర్గాల నుండి పశ్చిమరాయలసీమకు చెందిన కత్తి నరసింహా రెడ్డి, తూర్పు రాయలసీమకు చెందిన విఠపు బాలసుబ్రహ్మణ్యంలు పదవీ విరమణ చేయనున్నారు. వెన్నుపూస గోపల్ రెడ్డి వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ నుంచి,పి.వి.ఎస్ మాధవ్ బిజెపినుంచి, కత్తి నరసింహా రెడ్డి ఇండిపెండెంట్‌గా, యండవల్లి శ్రీనివాసరెడ్డి, విఠపు బాలసుబ్రహ్మణ్యంలు ప్రోగ్రెసివ్ డెమాక్రెటిక్ ఫ్రంట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ శాసనమండలి నియోజకవర్గాలలో ఎన్నికలప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలకు కేవలం 18 నెలల సమయం మాత్రమే ఉంది. అందువల్ల రాష్ట్రంలోని అన్నిపార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎన్నికలకు తొమ్మిదినెలల సమయం ఉండగానే అధికార వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, ప్రధాన ప్రతిపక్షమైనతెలుగుదేశం పార్టీలు ఇప్పటికే పట్టభద్రుల స్థానాలకు తమఅభ్యర్థులను ప్రకటించారు. ఈ ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిప్రజలతో తమ ప్రాభవం ఇంకా పెరిగిందని నిరూపించుకోవాలని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉవ్విళ్లూరుతుంది. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కూడా ఈ ఎన్నికలలో ఎలాగైనా గెలిచి పూర్వవైభవం పొందేందుకు సర్వశక్తులు ఉపయోగిస్తుండడం గమనార్హం. ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి సహజంగా వామపక్ష పార్టీల మద్దతు ఉన్న ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థులు లేదా ఇండిపెండెంట్ అభ్యర్థులు విజయం సాధిస్తుంటారు. ఈ ఎన్నికలలో మాత్రం ఉపాధ్యాయ నియోజకవర్గాలలో తాము మద్దతు ఇచ్చే అభ్యర్థులను గెలిపించుకోవాలని ప్రధాన రాజకీయ పార్టీలు పావులు కదుపుతున్నాయి. పట్టభద్రుల నియోజకవర్గాలలో పశ్చిమ రాయలసీమ నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరపున ప్రస్తుత శాసన మండలి సభ్యులైన వెన్నుపూస గోపాల్ రెడ్డి తనయుడు వెన్నుపూస రవీంద్రరెడ్డి, తెలుగుదేశం పార్టీ తరపున భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,తూర్పు రాయలసీమ నియోజకవర్గంనుంచి వై.యస్.ఆర్‌సిపి తరపున గూడూరు పట్టణానికి చెందిన శ్యామ్ ప్రసాద్ రెడ్డి,తెలుగుదేశంపార్టీ తరపున కంచర్ల శ్రీకాంత్, ఉత్తరాంధ్రజిల్లాల నియోజకవర్గం నుంచి వై.యస్.ఆర్.సి.పి తరపున బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ యస్.సుధాకర్, తెలుగుదేశం పార్టీ తరపున గాడు చిన్నికుమారి లక్ష్మిలు ఎన్నికల బరిలో నిల్వనున్నారు. తమ అభ్యర్థులను త్వరలోప్రకటిస్తామని భారతీయ జనతాపార్టీ ఇటీవల ప్రకటించింది. జనసేనపార్టీ మాత్రం స్తబ్దుగా ఉంది. ప్రచారంలో అన్నిపార్టీలకన్నా తెలుగుదేశం పార్టీ ముందంజలో ఉంది. ఎన్నికల సంఘం ఓటర్లనమోదు ప్రకియ చేపట్టకమునుపే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటనలు చేశారు. పశ్చిమ రాయలసీమ టి.డి.పి అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విన్నూతన ప్రచారానికి శ్రీకారంచుట్టారు. పశ్చిమ రాయలసీమ నియోజకవర్గంలో ఉన్న మూడు జిల్లాల్లోని టి.డి.పి ప్రజా ప్రతినిధులు, ఇంచార్జీల సహకారంతో అన్ని నియోజకవర్గాల్లో స్థానిక పట్టభద్రులతో సమావేశమైన నవంబర్ 7వ తేదీ లోపల ఓటర్లుగా నమోదు చేసుకొని తనను గెలిపించమని భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇదే పంథాను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు కూడా అనుసరిస్తుండడం గమనార్హం. వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి పాలనపై యువత, ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో తీవ్రమైన అసంతృప్తి నెలకొన్నుందువల్ల తమ విజయం నల్లేరు మీద నడకే అనే భావనతో టి.డి.పి అభ్యర్థులు ఉత్సాహంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. అదేవిధంగా 2024లో తమదే అధికారం అనేభావనతో టి.డి.పి ప్రజాప్రతినిధులు ఇంచార్జీలు ఆ అభ్యర్థులకు ఎటువంటి అమరికలులేకుండా సహకరిస్తున్నారు. అదే సమయంలో యువతను ఆకర్షించే నాయకత్వం లేకపోవడం, అధికార పార్టీ అభ్యర్థులను ఢీకొనే అర్థబలం లేకపోవడం తెలుగుదేశం పార్టీ బలహీన అంశాలు అని కచ్చితంగా చెప్పవచ్చు. దీని ప్రకారం తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం ప్రభుత్వ వ్యతిరేకత ఓటుపైనే ఆధారపడినట్లు సుస్పష్టంగా తెలుస్తుంది. భారతీయజనతాపార్టీ కూడా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టింది. ఎన్నికల్లో పోటీ చేసి అభ్యర్థులను ఇంతవరకు ప్రకటించలేదు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ ప్రభావం నామమాత్రంగాకూడా ఉండదు అనేది నిర్వివాదాంశం. జనసేన పార్టీతో పోటీచేస్తే ఈ ఎన్నికల్లో బిజెపి కొద్దిగా ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. ఈ శాసనమండలి ఎన్నికల్లో జనసేన పార్టీ వ్యూహం అంతుచిక్కని అంశంగా మారింది. ఓటర్ల నమోదు ప్రక్రియలు జనసేన పార్టీ చేపట్టిన దాఖలాలు ఇప్పటివరకు లేవు. అదే విధంగా జనసేన పార్టీ అధిష్టానం ఈ ఎన్నికల గురించి స్ఫూరించిన సందర్భం కూడా లేదు. జనసేన పార్టీ మూలస్తంభం యువతే అని నొక్కి ఒక్కాణించవచ్చు. సమర్థవంతమైన యువకులు జనసేన పార్టీలోఅనేక మంది ఉన్నారు అనేది జగమెరిగిన సత్యం. అయినా అటువంటి యువత ప్రాతినిధ్యం వహించే పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల పట్ల జనసేన పార్టీ అధిష్టానం నిర్లక్ష్య వైఖరి అవలంబించడం ఆశ్చర్యకరం. ఈ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీచేయకుంటే అది కచ్చితంగా రాజకీయ తప్పిదమే అవుతుంది. ఎన్నికల సమయంలో తమ ఓటు బ్యాంకు నిర్వీర్యంకాకుండా పటిష్టపరచుకోవలసిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉంటుంది. అదే సమయంలో కొందరిని దూరం చేసుకోవాల్సిన పరిస్థితి జనసేన స్వయంగా కల్పించినట్లు అవుతుంది. కనుక ఈ ఎన్నికల్లో పోటీ చేయకుండా లేక ఏదో ఒక పార్టీకి మద్దతు తెలుపవలసిన బాధ్యత కచ్చితంగా జనసేనానిపై ఉంది. ఉమ్మడి 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలో జరగబోయే ఈ శాసన మండలి ఎన్నికలు అధికార వైయస్.ఆర్.కాంగ్రెస్ పార్టీకి జీవన్మ రణ సమస్యతో కూడిన ఎన్నికలని చెప్పడంలో ఎటువంటి సందేహంలేదు. మూడున్నర సంవత్సరాల పరిపాలనకు, ముఖ్యమంత్రి తీసుకుంటున్న మూడు రాజధానులు లాంటి నిర్ణయాలకు ఈ ఎన్నికలు ఒకరకంగా రెఫరెండంగా భావించవచ్చు. అదే విధంగా పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు ఈఎన్నికల్లో సూచించే విజయమే 2024లో జరగబోయే సాధారణ ఎన్నికల్లో పునరావృతం అవుతుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ●

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
శనివారం 5 నవంబర్ 2022




# శారదాపీఠాన్ని సందర్శించిన ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి శుక్రవారం విశాఖలోని శారదాపీఠాన్ని సందర్శించారు. పీఠంలో వున్న రాజశ్యామలాదేవి అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరూపానంద సరస్వతి ఆశీస్సులను అందుకున్నారు.



## ప్రధానమంత్రి, సీఎం పర్యటనపై సమీక్ష



విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

నగరంలో ఈ నెల 11, 12 తేదీల్లో ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై పార్టీ నాయకులతో వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ నెల 12న ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరగనున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు. శుక్రవారం మద్దిలపాలెంలోని వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఎంపీ విజయసాయిరెడ్డితో పాటు ఉమ్మడి విశాఖ జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, ఎంపీ మాధవి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, అదీప్‌రాజ్, శెట్టి పాల్గుణ, తిప్పల నాగిరెడ్డి, ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, వంశీకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెలలోనే భోగాపురం, ఎయిర్‌పోర్ట్ పనులు

### -హైకోర్టు తీర్పును స్వాగతించిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సుబ్బారెడ్డి



అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ భోగాపురం ఎయిర్‌పోర్టుపై దాఖలైన అనిన పిటిషన్లు హైకోర్టు కొట్టివేస్తూ ఇచ్చిన తీర్పును టిటిడీ చైర్మన్ వైఎస్సాంర్ సీపీ విశాఖ ప్రాంతీయ సమన్వయకర్త వై.వి.సుబ్బారెడ్డి స్వాగతించారు. భోగాపురం, ఎయిర్‌పోర్టు నిర్మాణం విశాఖ అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తుందని ఆయన అన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం తనను కలిసిన విలేకరులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరగా ఎయిర్ పోర్టు పనులు ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉందన్నారు. ఈనెల నుంచే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలవుతుందని ఆకాంక్షించారు. ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను గౌరవిస్తూ విశాఖ పరిపాన రాజధాని చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రభుత్వ స్థలాలతను కబ్జా ప్రయత్నాలు ఎవరు చేసినా తప్పేనని, దానిని అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని టీడీపీ నాయకుడు అయ్యన్నపాత్రుడు ఉదంతాన్ని ప్రస్తావించారు. అంతకుముందు ప్రధాని మోదీ పర్యటన ఏర్పాట్లను ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులతో సుబ్బారెడ్డి సమీక్షించారు.

# నెరవేరిన విశాఖ వాసుల చిరకాల స్వప్నం

### బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం -విశాఖపై మరోమారు తన ప్రేమను చాటుకున్న రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి -సీఎం జగన్‌కు తోడుగా దేవుని ఆశీస్సులు -సింహాచలం కొండవాలు ప్రాంత రక్షణ గోడ నిర్మాణానికి శంకుస్థాపన : విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి





విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ వాసుల చిరకాల వాంఛ ఎట్టకేలకు నెరవేరింది. బృహత్తర కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విజయసాయిరెడ్డి శ్రీకారం చుట్టారు. విశాఖపై తన ప్రేమను మరోమారు 'సాయన్న' చాటుకున్నట్లయింది. సింహాద్రి అప్పన్న భక్తులు చిరకాల స్వప్నంను విజయసాయిరెడ్డి సాకారం చేశారు. సింహాచలం పరిధిలోని కొండవాలు ప్రాంతం వెంకోజీపాలెం సమీపంలోని చిన గదిలి నుంచి జ్ఞానానంద ఆశ్రమం వరకు రూ.5 కోట్ల ఎంపీ నిధులతో నిర్మిస్తున్న 4.15 కిలోమీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సింహాచలం భూముల పరిరక్షణకు, కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషిచేశారని పేర్కొన్నారు. సింహాద్రి అప్పన్న ఆశీస్సులు సీఎం జగన్‌కు తోడుగా వుంటాయన్నారు. ఇది భక్తుడి యొక్క విజయమని పేర్కొన్నారు. శంకుస్థాపనతో విశాఖ శ్రీశారదా పీఠం స్వప్నం కూడా పూర్తి కాబోతుందన్నారు. 575 ఎకరాలతో కూడిన సింహాచలం కొండవాలు ప్రాంతం ఆక్రమణలకు గురై పవిత్రత కోల్పోతుందని, పంచగ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్ష నాయుడిగా వున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పానని అన్నారు. ఆయన ఈ విషయం పరిష్కార బాధ్యత రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి అప్పగించారని అప్పగించారని వివరించారు. కొండచుట్టూ గోడ నిర్మించి, పంచగ్రామాల ప్రజల ప్రధాన సమస్య పరిష్కరించాలని భక్తులకు గిరిప్రదక్షిణ సౌకర్యం కల్పించాలని, దేవతా మూర్తుల విగ్రహాలు నెలకొల్పాలని విజయసాయిరెడ్డి సంకల్పించారన్నారు. ఈ కృషితో భాగమే ఈ రక్షణ గోడ నిర్మాణ శంకుస్థాపన అని వివరించారు.



### రక్షణ గోడ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేస్తాం : విజయసాయిరెడ్డి

రక్షణ గోడ నిర్మాణం త్వరతగతిన పూర్తిచేస్తామని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిఅన్నారు. సభను ఉద్దేశించి మాట్లాడుతూ, తన ఎంపీ నిధుల నుంచి రూ.5 కోట్లు కేటాయించానని, అనకాపల్లి ఎంపీ సత్యవతి రూ.3 కోట్లు ఆమె ఎంపీ నిధుల నుంచి మిగతా7లో



# 'గ్రేటర్' కౌన్సిల్లో రగడ..!

### అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తోపులాట.. వాగ్వివాదాలు -ఉద్రిక్త వాతావరణంలో అజెండాలోని అంశాలు ఆమోదం స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందామంటూ... కౌన్సిల్‌లో విస్తృత చర్చ -కోడి వ్యర్థాలపై రగడ -జీరో అవర్‌కు విపక్షాల పట్టు -సమస్యల ప్రస్తావనపై మేయర్ గొలగాని రూలింగ్ -తొలిసారిగా బీజేపీ కార్పొరేటర్‌తో పాటు మరో ఇద్దరు టీడీపీ సభ్యులు సస్పెన్షన్

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

అధికార వైఎస్సార్‌సీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం సభ్యులు అరుపులు, తోపులాటలు... వాగ్వివాదాలు.. అజెండా కాపీలను చించువేత నడుమ శుక్రవారం జీవీఎంసీలో జరిగిన సర్వసభ్య(కౌన్సిల్) సమావేశంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీరో అవర్ పూర్తయిన అనంతరం.. అజెండా అంశాల్లోకి వెళ్లారు. నాలుగైదు అంశాలను ఆమోదించిన అనంతరం 32వ వార్డులో రూ.1.5 కోట్లతో కళ్యాణమండపం నిర్మాణంపై ఆమోదం కోసం పెట్టిన అంశంపై చర్చ సమయంలో అధికార వైఎస్సార్‌సీపీ, ప్రతిపక్ష టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం సభ్యులు మధ్య రగడ ప్రారంభమైంది. ఒకే వార్డులో రూ.1.5 కోట్లతో





కళ్యాణమండపం నిర్మించాల్సిన అవసరం ఏముందని, మిగిలిన వార్డుల్లోనూ ఎందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిర్మాణాలను చేపట్టడం లేదని టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు సభ దృష్టికి తీసుకొనివచ్చారు. మేయర్.. ప్రతి వార్డుల్లోనూ పనులకు శంకుస్థాపనలు చేసుకుంటూ వెళ్లిపోతున్నారని, ఇప్పటివరకు ఎన్ని శంకుస్థాపనలు చేపట్టారు? నిర్మాణాలు ఎన్నిక ప్రారంభమయ్యాయి? నిర్మాణాల వారీగా ప్రగతిపై అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ పక్క అరుపులు, కేకలు జరుగుతుండగా.. అజెండాలోని అంశాలు మాత్రం ఒక్కొక్కటి చదువుకుంటూ.. ఆమోదించకుంటూ వెళ్లిపోతున్న సమయంలో.. టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం సభ్యులు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పోడియంను చుట్టుముట్టారు. నిరసన వ్యక్తంచేస్తూ, నినాదాలు చేశారు. అదే సమయంలో వైఎస్సార్‌సీపీ సభ్యులు కూడా ఎదురు నినాదాలు చేస్తూ.. అజెండాలో చదువుతున్న అంశాలకు సంబంధించి ఆమోదం తెలుపుతూ వచ్చారు. ఓ పక్క మేము అడిగిన వాటికి సమాధానం చెప్పకుండా.. అజెండాలో వున్న అంశాలను ఆమోదించుకుంటూ పోవడం ఏమిటంటూ.. టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ రాజశేఖర్ దూసుకొచ్చారు. అదే సమయంలో సెక్రటరీ నల్లనయ్య వద్దకు గంథం శ్రీను, రాజశేఖర్ తదితరులు ఆగ్రహంతో వెళ్లి.. చదువుతున్న అజెండాను లాక్కున్నారు. దీంతో రగడ మరింత ముదిరింది. ఇదే సమయంలో ... టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావుతో పాటు కార్పొరేటర్ రాజశేఖర్‌ను సస్పెండ్ చేయడంతో పాటు జీరో అవర్‌లో అడిగిన ప్రశ్నలకు మిగతా7లో



## 7వ తేదీ చివరి రోజు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం



అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

పట్ట భద్రుల ఓటర్ నమోదు కార్యక్రమం చివరి తేదీ నవంబర్ 7న మాత్రమే అని ప్రతి ఒక్కరు డిగ్రీ వున్న పట్ట భద్రులు ఈ విషయాన్ని అందరూ పరిగణలోకి తీసుకొని ఓటర్ నమోదు కార్యక్రమాన్ని విస్తృతం గా చేయవలసిందిగా వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర పట్టుభద్రుల అభ్యర్ది సీతంరాజు సుధాకర్ ఉత్తరాంధ్ర పట్టుభద్రులకు విన్నవించారు.

## మంచి మనసున్న మా అన్న.. జనాల గుండెల్లో బూడన్న

### -ది డైనమిక్ లీడర్ ది గ్రేట్ ఆఫ్ లీడర్ డిప్యూటీ సీఎం పంచాయితీ రాజ్ మినిస్టర్ బూడి ముత్యాలనాయుడు -లంకవానిపాలెం సర్పంచ్ వేచలపూ దొరబాబు



కె.కోటపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త

దిడైనమిక్ లీడర్ ది గ్రేట్ లీడర్ డిప్యూటీ సీఎం పంచాయితీ రాజ్ మినిస్టర్ బూడి ముత్యాలనాయుడు కి ముందుగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన లంకవానిపాలెం సర్పంచ్ వేచలపూ దొరబాబు అన్నారు. నిత్యం జనాలల్లో ఉంటూ, తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేస్తూ ముందుకు సాగుతున్నారు. బూడన్న ఒక పని చేస్తూనే ఉంటారు ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కాలేని పనులున్నో మన అన్న మన నియోజకవర్గానికి చేస్తూనే ఉన్నారు. ఒక సాధారణ స్థాయి నుండి అంటే రాష్ట్రము లో ఒక మారు మూల ప్రాంతం నుండి ఒక వార్డు నెంబర్ స్థాయి నుంచి ఈ రోజు రాష్ట్రనికే డిప్యూటీ మిగతా7లో

## తాగుబోతుల ఆగడాలకు చెక్...!

- బహిరంగ మద్యపానంపై పోలీసుల కొరడా -ఎస్ఈబి, టాస్క్ ఫోర్స్ సంయుక్త దాడులు
- అదుపులో తొమ్మిది మంది మందుబాబులు
- గంజాయి సేవిస్తున్న మరో ఇద్దరు స్టేషన్‌కు తరలింపు





వార్త 13లో

## అవినీతికి వ్యతిరేకంగా పని చేయాలి

ఏసీబి అడిషనల్ ఎస్పీ శ్రావణి వార్త 13లో



## విశాఖలో మరో పరువు హత్య

-కూతరిని హత్య చేసిన తండ్రి
-వన్ టౌన్, రెల్లి వీధిలో ఘటన
-ప్రేమ వ్యవహారమే కారణం
-వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వైనం
- పోలీసుల అదుపులో నిందితుడు





వార్త 13లో

## నేడు మంత్రి అమర్‌నాథ్‌చే పలు అభివృద్ధి పనులు ప్రారంభం

కశింకోట, నవంబరు 4, ప్రభాతవార్త



నేడు మండల కేంద్రమైన కశింకోటలో పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపనలు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాధ్ చేస్తారని ఎంపిడిఓ కొంకి అప్పారావు,జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు తెలిపారు. కశింకోట గ్రామపంచాయితీ పరిధిలో సుమారు 24 లక్షలతో మొత్తం 130 సిసి కెమెరాలు ఏర్పాటు, కంట్రోల్ రూమ్‌ను స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.కశింకోట సచివాలయం -1, 25 లక్షలతో ఎంఎన్ఆర్‌జిఈఎస్ నిధులతో నూతనంగా నిర్మాణం చేసిన భవనం ప్రారంభం, ఎంఎన్ఆర్ఈజీఎస్ నిధులు 40 లక్షలతో సచివాలయం -3,భవనం ప్రారంభం, బజారు వీధిలో రెల్లి కమ్యూనిటీ భవనం శంఖుస్థాపన,ఎస్సీ కోలనీలో 6 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభం, నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా స్థానిక డిపిఎన్ జిల్లా పరిషత్ 1.08 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం, అలాగే స్థానిక బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సుమారు 63 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంఖుస్థాపన,మరో 40 లక్షలతో అభివృద్ధి పనులు శంఖుస్థాపన, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 40 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ ప్రారంభం డిపిఎన్ హైస్కూల్‌లో 80 లక్షల నాబార్డు నిధులతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, నెంబర్ 1- పాఠశాలలో ఫేజ్ 1లో 23 లక్షలతో నిర్మణం చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం కశింకోట గ్రామ పంచాయితీ మార్కెట్‌యార్డులో సుమారు 16 లక్షలతో 9వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం నార్మణం చేపట్టుటకు శంఖుస్థాపన చేసారని తెలిపారు.

## డిపిఎన్ హైస్కూల్‌కు టెన్నీస్ బోర్డు వితరణ

కశింకోట, నవంబరు 4, ప్రభాతవార్త




జౌడిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982-83 బ్యాచ్‌కు చెంతిన పూర్వపు విద్యార్థి దాసరి శ్రీనివాసరావు పాఠశాలకు కకనరతో తయారు చేసిన టెన్నీస్ టెబుల్ టెన్నీస్ బోర్డును పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ.శ్రీధర్‌రెడ్డి అందజేసాడు.ఈ సంధర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇటాంటి క్రీడా పరికరాలువిద్యార్థులు ఉపయోగించుకొని జిల్లా రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానకి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. ఈ సంధర్భంగా పూర్వ విద్యార్థి దాసరి శ్రీనివాసరావును ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.ప్రభాకరరావు, ఆనంద్ పిడి ప్రభాకర్‌దేవానంద్, శేషకుమారి,పల్లా ముసిలి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి అయ్యన్న బెయిల్‌పై మండల తెలుగు తమ్ముళ్ళ సంబరాలు

కశింకోట, నవంబరు 4, ప్రభాతవార్త



మండలంలోని తాళ్ళపాలెం కూడలిలో గురువారం రాత్రి మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సిబిఐ అధికారులు అక్రమంగా అరెస్ట్ చేసిన వెంటన్ కోర్టు బెయిల్ మంజూరు చేయడంపై మండల తెలుగుదేశం పార్టీ నాయుకులు,కార్యకర్తలు మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళి ఆద్వర్యంలో భాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం మురళి మాట్లాడుతూ అయ్యన్నను తప్పుడు కేసులు పెట్టి వేధించారని న్యాయం ముందు అవేమి నిలవలేదని తెలిపారు.ఇది తుగ్లక్ ముఖ్యమంత్రికి చెంపపెట్టని అన్నారు.ప్రభుత్వానికి,సిఐడి అధికారులకు కోర్టు తీర్పు సిగ్గు చేటని అభివర్ణించారు.ప్రభుత్వం పరువు దిగజార్చుకుంటున్నారని ఎద్దేవ చేపారు.ఇది 2024లో వైసీపీకి చుక్కలు చూపించే ప్రజాతీర్పని అన్నారు. జిల్లా తెలుగు రైతు ప్రధానకార్యదర్శి ఉగ్గిన రమణమూర్తి, తెలుగుయువత అధ్యక్షుడు సిదిరెడ్డి సూర్యనారాయణ,నాయుకులు కలగా సోమేశ్వరరావు,నిరంజన్‌కుమార్,కరణం గోవింద, మేడిశెట్టి సన్యాసినాయుడు,నయనంశెట్టి రమణారావు,ఉల్లింగల రమేష్, ద్వారపురెడ్డి సత్తిబాబు పాల్గొన్నారు.

## 5 నుంచి కశింకోటలో ఉర్సు చందనోత్సవం

కశింకోట,నవంబరు 4, ప్రభాతవార్త

నేటి నుంచి 7వ తారీఖు వరకు మండల కేంద్రమైన కశింకోటలో గల జామీయా మసీదులో హాజరత్ సయ్యద్ అబ్దుల్ అజీజ్‌షా ఖాదరీబాబా వారి ఉర్సు షరీఫ్ (చందనోత్సవం) నిర్వహిస్తున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షులు చిక్కం గురుప్రసాద్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అబ్దుల్ హక్ శుక్రవారం తెలిపారు.ఈ నెల 5న గ్యార్వీ షరీఫ్,6న ఉర్సు షరీఫ్,7న ఫరిగా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

## దేవాలయాలలో ఏకాదశి వేడుకలు

కశింకోట, నవంబరు 4, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల శివాలయం,శ్రీవేంకటేశ్వర ధ్యాన మందిరం, గవరపేటలో గల రామాలయంలో ప్రమోదిని ఏకాదశి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.భక్తులు భజనలు, గీతాలు, పారాయణలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా ప్రేమసమాజం వ్యవస్థాపకుల జయంతి వేడుకలు

చోడవరం, నవంబరు 4, ప్రభాతవార్త



ఆది ఆంధ్ర పాఠశాల మరియు చోడవరం ప్రేమసమాజం వ్యవస్థాపకులు వేపా భీమశంకరం 155వ జయంతి ఉత్సవాలు అన్నవరం వీధి ఆది ఆంధ్ర పాఠశాలలో మరియు ప్రేమసమాజంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా చోడవరం ఎంపీడీవో శ్యాంసుందర్ విశిష్ఠ అతిథులుగా విశాఖ ప్రేమసమాజం సెక్రటరీ కన జగదీశ్వరరావు మరియు ఉపాధ్యాయులు శివాజీ. కమిటీ సభ్యులు మోహన్, ప్రసాద్‌రాజు, ఎఆర్‌జేర్స్ టీచర్ రామకృష్ణ, శంకర్, దేముడు, మాస్టర్ తిరుపతి రావు, వర్మ, సత్యం మాస్టర్, వరప్రసాద్, సజ్జల ప్రకాశరావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చోడవరంలో టీడీపీ సంబరాలు

చోడవరం, నవంబరు 4, ప్రభాతవార్త



టీడీపీ మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు సీఐడీ అధికారులు తెల్లవారుజామున నాలుగు గంటలకు సుమారు 200మంది పోలీసుల ప్రహరీగోడలు దూకి అరెస్టుచేసిన విషయం తెలిసిందే. అరెస్టు చేసిన 12 గంటలు గడవకముందే జిల్లా కోర్టులో అయ్యన్నపాత్రుడు తనయుడు రాజేష్ బెయిల్ మంజూరు కావడం తో రాష్ట్రమంతా టీడీపీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగా చోడవరంలో పార్టీ నాయకులు కార్యకర్తలు చోడవరం టీడీపీ కార్యాలయానికి భారీగా చేరుకుని స్వీట్లు పంచి కొత్త ఊరు సెంటర్‌లో భారీగా సంబరాలు జరుపుకున్నారు. భారీగా మందుగుండు సామాగ్రి కాల్చి ఉత్తరాంధ్ర టైగర్ అయ్యన్న నాయకత్వం వర్ధిల్లాలని కేఎస్ఎన్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గునూరు పెద అబ్బాయి, మచ్చి రాజు, బొడ్డేడ నాగగంగాధర్, దేవరపల్లి వెంకటఅప్పారావు, రూపాదేవిచిన్న, పట్నాల సంతోష్, సిరి పురం త్రినాథ్, దారా నూకరాజు, కండిపల్లి అప్పలరాజు, మురళి, బాలిబోయిన దేముళ్లు పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో లక్కవరం విద్యార్థుల ప్రతిభ

చోడవరం, నవంబరు 4, ప్రభాతవార్త



చోడవరం మండలం, నియోజకవర్గ స్థాయిలో ఇటీవల నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జిఎఫ్) క్రీడా పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్కవరం విద్యార్థులు విజయదుందుభి మోగించారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వాలీబాల్, కబడ్డీ, త్రోబాల్, రన్నింగ్, త్రోయింగ్, మరియు జంపింగ్ వంటి క్రీడల్లో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల పీడీ ఎస్.అప్పలనాయుడు తెలిపారు. విజేతలకు హెచ్‌ఎం సుందరసింగ్, గ్రామ సర్పంచ్ శ్రీరాంరెడ్డి దేమునుదు, రమణ, వైస్ ప్రెసిడెంట్ బంధారు నాయుడుబాబు, స్కూలు చైర్మన్ కర్రి సింహచలంనాయుడు పాఠశాల సిబ్బంది అభినందించారు.

## చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించిన కలెక్టర్

చోడవరం, నవంబరు 4, ప్రభాతవార్త



చోడవరం చిత్రకళా నిలయం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ చిత్రకళా ప్రదర్శనను అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి ప్రారంభించారు. ముందుగా ప్రేమసమాజంలో గాంధీ విగ్రహానికి కలెక్టర్ పూలమాల వేసి జాతీయ చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించారు. వ్యవస్థాపకులు బొడ్డేటి సూర్యనారాయణ నేతృత్వంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో శ్యాంసుందర్, ఆర్ట్ విమర్శలు వైజాగ్ చిత్రకళా పరిషత్ అసోసియేషన్ చలపతిరావు, అడ్వకేట్ డేవిడ్ డ్రాయింగ్ టీచర్ సూర్యనారాయణ ప్రేమసమాజం ప్రసాదరాజు, రిటైర్డ్ ఆర్‌జేడీ తిరుపతిరావులు ప్రసంగించారు. ఈ సందర్భంగా చలపతి కలెక్టర్ ను సన్మానించారు. వేదికమీద పెద్దలు ఫోరమ్ ఫర్ ది బెటర్ చోడవరం సభ్యులు కలెక్టర్‌ను సన్మానించారు. దేముడు మాస్టర్ విశ్వనాధ్ వేణుమాస్టర్, వజ్జుల ప్రకాశరావు, టీవీరమణ, కృష్ణ మాస్టారు. చెగోవెర గణేష్, గణేష్ డిఫెన్స్ అకాడమీ, విజ్ఞాన్ కాలేజీ విద్యార్థులు, ఫ్యాకల్టీ పాల్గొన్నారు. ప్రేసమాజంలో వున్న వయో వృద్ధులకు ప్రేమసమాజం పిల్లలకు స్వీట్స్ పండ్లు కలెక్టర్ చేతులు మీదుగా అందించారు.

## 'విధి'లో కర్కశత్వం..ఖాకీల'మది'లో 'మానవత్వం'..!

### 'సదరమ్ క్యాంపు'కు వికలాంగులను మోసుకొచ్చిన ఎస్ఐలు

కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త



విధినిర్వహణలో తప్పక కర్కశత్వంగా వ్యవహరించే ఖాకీలు కొన్నిసమయాల్లో తమ సేవాభావాన్ని ప్రదర్శిస్తుండటం వారిలో దాగిఉన్న మానవత్వానికి నిదర్శనం. శుక్రవారం చింతపల్లిలో వికలాంగులకై నిర్వహించిన సదరమ్‌క్యాంపుకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, కొయ్యూరు ఎస్ఐ రాజారావు, మంప ఎస్ఐ లోకేష్ కుమార్‌ల నేతృత్వంలోనూ, ఆధ్వర్యంలోనూ మండల నలుమూలలనుండి అధికసంఖ్యలో వికలాంగులు హాజవరడం జరిగింది. వికలాంగులకు ధృవీకరణపత్రాలు మంజూరుచేయనున్న ఈ సదరమ్‌క్యాంపుకు వికలాంగులను తరలించడానికి పోలీసుశాఖ చేసిన ప్రయత్నాలు అన్నీఇన్నీకావు. క్యాంపుగూర్చి వివిధ రూపాలలో ప్రచారం చేయడంతోపాటు, రవాణాఖర్చులకు ఇబ్బందిపడే వికలాంగులకొరకు ప్రత్యేకంగా వాహనాలు కూడా ఏర్పాటుచేయడానికి వెనకాడకపోవడం నిజంగా అభినందనీయం. అయితే తీరా క్యాంపు జరుగుతున్న సమయంలో కొంతమంది వికలాంగులు తాము వచ్చిన వాహనాలనుండి వైద్యనిపుణులవద్దకు నడిచివెళ్లలేక ఇబ్బందిపడుతుండటంతో ఇది గమనించిన కొయ్యూరు ఎస్ఐ రాజారావు, జికెవీధి ఎస్ఐతో కలిసి ఆ వికలాంగులను వైద్యపరీక్షలవద్దకు స్వయంగా మోసుకెళ్లడం వారిలో దాగిఉన్న మానవతాదృక్పధానికి నిదర్శనంగా కనిపించింది. మాటలకే పరిమితం కాకుండా తమ సేవాధృక్పధాన్ని చేతలతో చూపించిన ఇటువంటి సేవామూర్తులకు మనవంతుగా సెల్యూట్ చేద్దాం,అభినందించి ప్రోత్సహిద్దాం.

## రావణాపల్లి, నల్లగొండ జగనన్నకాలనీలకై భూమిపూజ


కొయ్యూరు, నవంబర్4, ప్రభాతవార్త



మండలంలోని రావణాపల్లి, నల్లగొండపంచాయితీల్లో శుక్రవారం జగనన్నకాలనీల నిర్మాణానికై ఎంపిపి బడుగురమేష్ భూమిపూజ నిర్వహించారు. త్వరితగతిన జగనన్నకాలనీల నిర్మాణానికి హౌసింగు అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాగే లబ్ధిదారులకు తగు సూచనలు, సలహాలు అందించాలని ఎంపిపి బడుగురమేష్ ఈ సంధర్భంగా సూచించారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక మండల వైసిపి నేతలు కొప్పురాజులమ్మ, ఎంపిటిసి ఇరువాడ సత్యవేణి, స్థానిక రావణాపల్లి సర్పంచ్ కాకూరులక్ష్మి, నల్లగొండసర్పంచ్ జంపారాజకుమారి, సర్పంచ్‌లఫోరం మండలాధ్యక్షుడు ముసిలినాయుడు, హౌసింగుశాఖ డిఇ,జెఇ, సచివాలయసిబ్బంది, వాలంటీర్లు, లబ్ధిదారులు, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అయ్యన్నపాత్రుడు నిజాయితీ వలనే దేవుడు కరుణించారు

మాకవరపాలెం నవంబరు 4 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ పోలెట్ బ్యూరో సభ్యులు తమ ప్రియతమ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు దేవుడు దయవల్ల బెయిల్‌పై వెంటనే వచ్చారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు అర్.వై.పాత్రుడు సీనియర్ నాయకులు అల్లురామునాయుడు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని తామరంలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గా అమ్మవారి గుడి వద్ద టిడిపి నాయకులు అయ్యన్న నిజాయితీని న్యాయస్థానం నమ్మినందుకు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు. ఇంటిస్థలం వివాదం సంబందించి గురువారం తెల్లవారు 3గంటలకే భారీ పోలీస్-బందోబస్తు నడుమ అయ్యన్నపాత్రుడు అతని కుమారుడు రాజేష్‌ను అరస్టుచేసి సిఐడి అధికారులు విశాఖపట్నం తీసుకు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే అధికారులు అలోచనకు భిన్నంగా కోర్టులో అయ్యన్న అతని కుమారుడు ఊరట కలగడంతో టిడిపి శ్రేణుల్లో అనంధం పెల్లు బిక్కింది. దీనిలో భాగంగా మాకవరపాలెం టిడిపి నాయకులు తామరంలో దుర్గాదేవి గుడివద్ద అయ్యన్న చల్లగా ఉండాలంటూ పూజలు చేసారు. టిడిపి నాయకులు వబ్బలరెడ్డి వెంకటరమణ(గోవింద)కోసూరు శ్రీను రుత్తల జోగిపాత్రుడు సిద్ధాబత్తుల శ్రీను రుత్తల శేషుకుమార్ తమనార నాయుడు పెద్దమ్మలు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు

## అయ్యన్నను పరామర్శించిన టిడిపి కార్యదర్శులు

పాడేరు,నవంబర్ 4,ప్రభాతవార్త



మాజీ మంత్రి,తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్న పాత్రుడుపై సిఐడి అధికారులు వ్యవహారించిన తిరుచాలా దారుణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగ రాజు తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు.నర్సీపట్నంలో తన నివాసం వద్ద ఉన్న మాజీ మంత్రి అయ్యన్న పాత్రుడును టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి,జిసిసి మాజీ చైర్మన్ ,టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్,మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి,టిడిపి సీనియర్ నాయకులు ఎస్.నరాగబ్బాయి శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిసి పరామర్శించారు.మాజీ మంత్రి అయ్యన్నపై సిఐడి అధికారులు వ్యవహారించిన తీరును తీవ్రంగా నిరసన వ్యక్తం చేసారు.అలాగే అయ్యన్నను పరామర్శించేందుకు వచ్చిన టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ,మాజీ మంత్రి యనమల రామకృష్ణ,పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మడి సంధ్యారాణిలను బొర్రా నాగరాజు,ఎంవివి ప్రసాద్,బొర్రా విజయరాణి మర్యాధపూర్వకంగా కలిసారు.మాజీ మంత్రి అయ్యన్నను పరామర్శించడానికి టిడిపి సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు, అభిమానులు,వివిద ప్రాంతాల నుంచి నర్సీపట్నం చేరుకోవడంతో కోలాహలంగా నర్సీపట్నం ఉందని వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు విసుకుచెందారని బొర్రా నాగరాజు,ఎంవివి ప్రసాద్ పేర్కోన్నారు.

## ఆర్యవైశ్య వనసమారాధన

పాయకరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త



పాయకరావుపేట వాసవీక్లబ్ వారి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఈసంధర్భంగా హరహరమహాదేవునికి ఏకవార రుద్రాభిషేకంనిర్వహించారు. పిల్లలు పెద్దలు ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. ఈకార్యక్రమానికి పాయకరావుపేట తుని అలాగే చుట్టుప్రక్కల గ్రామాలనుంచి సుమారు 3వేల మంది ఆర్యవైశ్యసోదర సోదరీమణులు పాల్గొనడం ఆనందదాయకమని ప్రోగ్రాం కమిటీచైర్మన్ దాసరి నూకయ్య శెట్టి తెలిపారు. ఈకార్యక్రమంలో దాసరిరాజ్‌కుమార్, కట్టమూరి నూకరాజు, పోలిశెట్టి వెంకటేష్, జయవరపుమురళీకృష్ణ, శ్రీకాకుళపు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## పవర్ గ్రిడ్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వారోత్సవాలు

పరవాడ,నవంబర్4, ప్రభాతవార్త



నిఘా అమలు తీరుపై నిర్వహిస్తున్న అవగాహనా వారోత్సవాల్లో భాగంగా కళాశాల విద్యార్ధులకు వ్యకృత్వ పోటీలు నిర్వహించినట్లు స్టీల్‌ప్లాంట్ పవర్‌గ్రిడ్ చీఫ్ మేనేజర్ ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజిలో విజిలెన్సు వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్బంగా కళాశాల విద్యార్ధులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్ధులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు లలితకుమారి, పవర్ గ్రిడ్ నుండి గౌరీశంఖర్, దేవి వరప్రసాద్,పైల అప్పారావు, ఉమా శంఖర్, తదితరలతో పాటు ప్రియాంక, అపూర్వ, విద్యార్ధునులు హర్షిత, నవీన్, ప్రవీణ, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త



మొక్కలు నాటుదాం పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు అవుదామని ఆగ్రోఫారెస్టు అధికారులు లకుపతిలాల్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కేంద్ర పర్యావరణ శాఖ ఆదేశాల మేరకు జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరు సంకటమోచన గణపతి ఆలయ ప్రాంగణంలో పర్యావరణానికి ఉపయోగపడే మొక్కలును గ్రామస్థులకు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆగ్రోఫారెస్టు అధికారులు లకుపతిలాల్‌తో పాటు ఇంటక్ యూనియన్ కార్మిక జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, 76వ వార్డు వైసీపీ ప్రధాన నాయకులు మంత్రి శంకర్‌నారాయణలు పాల్గొని వారి చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లాల్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటవల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర పర్యాటక శాఖ ఆదేశాల మేరకు సుమారు 75వేల మొక్కలు నాటడం జరుగుతుందని అందులో భాగంగా 50వేలకు పైగా మొక్కలు నాటడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో కోపరేటీవ్ డైరక్టర్ జగదీష్, ఆంజనేయులు, మంత్రి నరసింహామూర్తి, పీవీ నగేష్, మునగపాక బాబూరావు, కె.సుధాకర్, కె.కనకరావు, ఎంకె ఎన్ మూర్తి, డి.భాస్కర్, ఎండీ కృష్ణ, పి.సతీష్, కె.వేణు, ఎస్.అప్పలరాజు, వరలక్ష్మి, ఆర్.పి.పాత్రుడు, హరి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

### వుడా కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో

## ఏకాదశి ప్రత్యేక పూజలు

గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త



గాజువాక ఉడాకాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక ఏకాదశిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండే భక్తులు పెద్ద ఎత్తున దర్శనాల కోసం క్యూలు కట్టారు. ఈ సందర్భంగా స్వామి వారిని ప్రత్యేకమైన పూజలతో, తులసి మాలలతో సుందరంగా అలంకరించారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలను స్వీకరించారు.

## సెటెన్స్ ఎమెన్స్ కాలేజీలో స్పోర్ట్స్ మీట్

గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త




సెంటెన్స్ ఉమెన్స్ కాలేజీలో శుక్రవారం స్పోర్ట్స్ మీట్ జరిగింది. కార్యక్రమంలో 37కళాశాలల ఉత్తరాంధ్ర విద్యార్థులు క్రీడలలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా 61వ వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ క్రీడాస్పూర్తితో ఆడాలని సూచిం చారు. మానసిక వికాసానికి ఉత్సాహం క్రీడలు, ప్రతీ ఒక్క విద్యార్థి క్రీడలకు ఆసక్తి చూపాలని చెప్పారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు

గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త



శ్రీ గౌరీ సేవా సంఘం హైస్కూల్ రోడ్డు కొత్త గాజువాక శ్రీగౌరీ సేవా సంఘం నందు శుక్రవారం కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యన్నారాయణ వ్రతాలను గౌరీ సేవా సంఘం, మహిళ కమిటీ సంయుక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్ద ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు బొడ్డేటి అచ్చయ్యానాయుడు, ప్రధాన కార్యదర్శి పెంటకోట వెంకటఅప్పలనాయుడు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులు వేస్తున్న మొట్టికాయలతోనైనా వైసీపీ నాయకులు జ్ఞానోదయం తెచ్చుకోవాలి

గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త



జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం న్యాయస్ధానాలు వేస్తున్న మొట్టికాయలుతో జ్ఞానోదయం కలిగించుకోని ప్రతిపక్షాల పట్ల కక్ష సాధింపు చర్యలుకు స్వస్తి పలకాలని గాజువాక తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పాత గాజువాక టీడీపీ కార్యాలయంలో బీసీ నాయకులు పట్ల జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశమైన తీరును ఖండించారు. తెలుగుదేశం పార్టీలో ఉన్న బీసీ నాయకులు అచ్చంనాయుడు, కొల్లి రవీంద్ర, అయ్యన్నపాత్రుడు, పల్లా శ్రీనివాసరావులను అణిచివేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా, మానసికంగా దాడులు చేయిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శివప్రసాద్, నామాల పెంటయ్య, పెద్ద సోమునాయుడు, నమ్మి అప్పారావు, చెరుకూరి నాగేశ్వరరావు, రట్టివాసు, డీవీ జగదీష్, పోతున వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత



గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడిలో శానిటేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రేడే కార్యక్రమంలో భాగంగా ప్రజలకి దోమల నివారణకై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాథం మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దోమల నివారణ బాధ్యతగా వ్యవహరించాలని ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శానిటేషన్ సెక్రటరీలు రమణ, వరలక్ష్మి, నీలిమ, లలిత కుమారి, సంధ్య, సిబ్బంది, స్థానికులు కృష్ణ, రాజేష్, పైడిరాజు, సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# భెల్ గేటు ఎదుట యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో నిరసన


గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త



భెల్ హెచ్‌పీవీపీ విశాఖ యూనిట్ గేటు వద్ద శుక్రవారం యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో కార్మికులంతా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అలమండ వెంకటేశ్వరరరావు మాట్లాడుతూ గతంలో కూడా తమ సమస్యలపై వినతి పత్రం ఇచ్చినప్పటికీ యాజ మాన్యం స్పందించలేదని అందకు నిరసనకు దిగామని చెప్పారు. ఇతర యూనిట్లతో సమానంగా 8గంటల పనిదినంగా పరిగణించాలని, గత 3సం.లుగా పీపీపీ అండ్ ఎస్‌పీపీ వెంటనే చెల్లించాలని, అపోలో హాస్పటిల్ యంపానల్‌మెంట్ చెయ్యాలని, సంసిద్ది స్కూల్ ఫీజులో ఉద్యోగుల పిల్లలకు 50శాతం డిస్కౌంట్ ఇవ్వాలని, ఆర్వో త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని, ఇన్సెంటీవ్ స్కీంను వెంటనే పునరుద్దించాలని, ఆర్, డీ సీరిస్ కార్మికులకు బకాయి ఉన్న ఈఎల్‌ను వెంటనే ఇవ్వాలని, నాణ్యమైన పనిముట్లను కార్మికులకు అందుబాటులో ఉంచాలని, తుంగ్లాం రోడ్డు పూర్తిస్దాయిలో మరమ్మత్తులు చేపట్టాలని, క్వార్టర్స్‌ను వెంటనే రిపేరు చెయించాలని, టౌన్‌షిప్‌లో సీ షిప్టు ఎలక్ట్రిషియన్‌ను అందుబాటులో ఉంచాలని పిల్లలకు పార్కులు డవలప్‌మెంట్ చేయాలని ప్రొడక్షన్‌లో పనిని బట్టి కార్మికులను పెంచాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో ఎస్.సాహూ, నవీన్, ఎ.నర్సింగరావు, బొండా బాబూరావు, హెచ్‌పీవీ కార్మికులు పాల్గొన్నారు.

# గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద పారాణి కార్యక్రమం

గాజువాక, నవంబర్4, ప్రభాతవార్త



జీవీఎంసీ 60వ వార్డు పరిధి ఇందిరాకాలనీలో శ్రీగౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా గౌరీ పరమేశ్వరుల ఆలయంలో శుక్రవారం పారాణి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గౌరీ సేవా సంఘం అధ్యక్షులు, నగర వైకాపా ప్రధాన కార్యదర్శి శరగడం పత్నీరావు పాల్గొని పారాణి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఏటా గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు నెలరోజులు పాటు ఘనంగా నిర్వహిస్తామని ఈ మహోత్సవాలలో ప్రతీ రోజు గౌరీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని దీనిలో భాగంగానే ఈరోజు మహిళ భక్తులు అనేక మంది పాల్గొని పారాణి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసారని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి దొడ్డి సీతారాం, ఆళ్ల సన్యాసి అప్పారావు, కోయిలాడ అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ

ఆరిలోవ, నవంబర్ 4, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తులు స్థానిక 13వ వార్డు ఎఎస్ఆర్ నగర్, శ్రీకాంత్‌నగర్‌లో శుక్రవారం టీడీపీ వార్డు మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి ఆధ్వర్యంలో దరఖాస్తుల స్వీకరణ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే గ్రాడ్యుయేట్స్ యువతీ యువకులు ముందుకు వచ్చి శాసనమండలి ద్వారా ఎన్నుకోబడిన అభ్యర్థి ద్వారానే అభివృద్ధి చెందుతుందని పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ నెల 7వ తేది వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు యల్లమల్లి సురేష్, వడిసెలు శ్రీను, అద్దూరి రమణ, పంగా రధమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఓటరు నమోదు వేగవంతం చేయండి : మేడపాటి రవీంద్ర

గాజువాక నవంబర్4, ప్రభాతవార్త



గాజువాక 75వ వార్డు పెదగంట్యాడ హెచ్‌బీ కాలనీ, 65వ వార్డు వాం బేకాలనీలలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణం రెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర హాజరయి ఓటర్ల నుండి నింపిన ఓటరు నమోదు పత్రాలను సేకరించారు. మరో మూడు రోజుల సమయమే ఉంది కాబట్టి ఇచ్చిన అప్లికేషన్లు వెంటనే తీసుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో అందజేయాలని రవీంద్ర చెప్పారు. కార్యక్రమంలో కిలాని మునలయ్య, గూటూరు శంకర్‌రావు, నాగేశ్వరరావు, జిలకర భువనేశ్వరి, హనుమంతురావు, రామలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలపై పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్రచారం

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

విద్యుత్ ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కలిగించే లా పాలీక్యాబ్ గ్రీన్ వైర్ ప్రచారం ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. పాలీక్యాబ్ ఇండియా లిమిటెడ్ (పీఐఎల్) ఇప్పుడు దేశంలో కేబుల్స్ వైర్స్ ల్యాండ్‌స్కేప్‌ను సమూలంగా మార్చడానికి సిద్ధం కావడంతో పాటుగా తమ తాజా టీవీసీ ని విడుదల చేసిందన్నారు. దీనిద్వారా ప్రతి ఇళ్ళకి భద్రత సంక్షేమం కోసం తమ పాలీక్యాబ్ గ్రీన్ వైర్ వినియోగాన్ని ప్రచారం చేస్తుందని ఎక్స్‌ట్రా సేఫ్ వైర్ అంటే ఎక్స్‌ట్రా సేఫ్ డ్రీమ్స్ అంటూ దేశంలోన్స పాలీక్యాబ్ ప్రచారం వినూత్నంగా ఉండటంతోపాటుగా నేటి తరపు వినియోగదారులకు వైర్లు కేబుల్స్ యొక్క విలువ ప్రతిపాదనలను గురించి తెలుసుకుంటున్నారు. దీనితోపాటుగా ఈ ఉత్పత్తుల ప్రయోజనాలనూ వివరిస్తుందని ఈ ప్రచారం ద్వారా వైర్ల నాణ్యత పట్ల ప్రజలు మరింత అప్రమత్తతతో వ్యవహరించాల్సిందిగా చెబుతూనే అత్యంత శక్తివంతమైన మానవ కథలనువ ప్రదర్శిస్తోందన్నారు.

# ఘనంగా 'గురుస్థానం' గ్రాండ్ పేరెంట్స్ వేడుకలు


విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త



నగరంలోని సీబీఎం కాంపౌండ్‌లో వున్న గురుస్థానం ది ప్లే స్కూల్‌లో గురువారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. స్కూల్ డైరెక్టర్ ఎస్. ఖాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పేరెంట్స్ పాఠశాలలో నిర్వహించే ఆటల పోటీల్లో చురుగ్గా పాల్గొన్నారు. పిల్లల తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలు వారి మనుమలు, మనవరాళ్లతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. స్కూల్ డైరెక్టర్ ఖాన్ మాట్లాడుతూ, పిల్లలకు నైతిక విలువలు, నడవడిక తదితర వాటిని నేర్పించడంలో గ్రాండ్ పేరెంట్స్ కూడా చాలా కీలకపాత్ర పోషిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నిషా, ప్రిన్సిపల్ గౌసియా బేగం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పుస్తక ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త




ఈ నెల 13వ తేదీన టర్నర్ చౌట్రీలో విశాలాంధ్ర 21వ పుస్తక ప్రదర్శన ప్రారంభంకానున్న నేపధ్యంలో పుస్తక ప్రదర్శన పోస్టర్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. శుక్రవారం జీవీఎంసీలో జరిగిన కార్యక్రమంలో కమిషనర్ రాజాబాబు, ఎమ్మెల్సీ మాధవ్, సీపీఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్, విశాలాంధ్ర బ్యూరో చీఫ్ రామకృష్ణ, బుక్ హౌస్ మేనేజర్ పీఎ రాజు, అరసం రాష్ట్ర కార్యదర్శి ఉప్పల అప్పలరాజు, అభ్యుదయ గాయకుడు దేవీశ్రీ చేతులుమీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# మహిళలకు పసుపు, కుంకుమ పంపిణీ

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాస రాటోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయానికి వెళ్లే మార్గంలో కనకమహాలక్ష్మీ చిల్లర వర్తక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మహిళలకు పసుపు, కుంకుమ, వస్త్రాలను వైఎస్సార్‌సీపీ యువనేత ద్రోణంరాజు శ్రీవత్సవ్ చేతులుమీదుగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా శ్రీవత్సవ్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్ళగా ఈ కార్యక్రమానికి తన తండ్రి ద్రోణంరాజు శ్రీనివాసరావు ఏ విధంగా వచ్చేవారో అదే విధంగా తాను కూడా పాల్గొనడం ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షులు కొణతాల శ్రీనివాస్, సిటీమోటార్స్ వెంకటేశ్వరరావు, కోటా రమేష్, శ్యామలరావు, వెంకటప్పారావు, పోలవరపు సత్యనారాయణ, లక్ష్మీ, చిల్లర వర్తక సంఘం కస్తూరి, రాజ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు వ్యక్తులపై బైండోవర్ కేసులు



పాయకరావుపేట, నవంబర్ 4 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామ పరిధిలో నాటుసారాపై జరిపిన దాడుల్లో 300లీటర్లు పులుపు ధ్వంసంచేసి ఇద్దరు వ్యక్తుల పై బైండోవర్ కేసులు నమోదుచేసినట్లు ఎస్‌హెచ్ ఓ ఎస్ఇబి ఎన్‌ఫోర్సుమెంటు సిఐ తేజోవెంకట కుమార్ శుకృవారం సాయంత్రం తెలియచేసారు. వీరిద్దరిని 110సిఆర్‌పిసి క్రింద తహశీల్దార్‌కు నిబంధనల ప్రకారం తెలియ చెయ్యడం జరిగిందని తేజో వెంకటకుమార్ తెలియచేసారు.

# ఘనంగా శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిరమాస రాట మహోత్సవం

విశాఖపట్నం, నవంబర్ 4, ప్రభాతవార్త



వన్‌టౌన్‌లో వున్న శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఈ నెల 24 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో ఉత్సవాలకు సంబంధించిన పనులను ప్రారంభించేందుకు ముహూర్తం రాట మహోత్సవాన్ని శుక్రవారం ఉదయం దేవస్థానం ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్, శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం ఛైర్మన్ కొల్లి సింహాచలం, ఈఓ శిరీషా, ట్రస్టుబోర్డు సభ్యులు చేతులుమీదుగా ఈ రాట మహోత్సవంను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు బెహరా వెంకటరత్నం, బుద్ధల అనురాధ, మళ్ళ ధనలత, సతీష్, స్వరూపవాణి, అశోక్‌కుమార్, మారుతీప్రసాద్, సతీష్, సుబ్రహ్మణ్యం, సురేష్, దేవస్థానం ఈఈ వెంకటరమణ, ఎఈఓ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

చాటుకున్నట్లయింది. సింహాద్రి అప్పన్న భక్తులు చిరకాల స్వప్నంను విజయసాయిరెడ్డి సాకారం చేశారు. సింహాచలం పరిధిలోని కొండవాలు ప్రాంతం వెంకోజీపాలెం సమీపంలోని చిన గదిలి నుంచి జ్ఞానానంద ఆశ్రమం వరకు రూ.5 కోట్ల ఎంపీ నిధులతో నిర్మిస్తున్న 4.15 కిలోమీటర్ల మేర రక్షణ గోడ నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సింహాచలం భూముల పరిరక్షణకు, కొండవాలు ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణానికి శక్తి వంచన లేకుండా కృషిచేశారని పేర్కొన్నారు. సింహాద్రి అప్పన్న ఆశీస్సులు సీఎం జగన్‌కు తోడుగా వుంటాయన్నారు. ఇది భక్తుడి యొక్క విజయమని పేర్కొన్నారు. శంకుస్థాపనతో విశాఖ శ్రీశారదా పీఠం స్వప్నం కూడా పూర్తి కాబోతుందన్నారు. 575 ఎకరాలతో కూడిన సింహాచలం కొండవాలు ప్రాంతం ఆక్రమణలకు గురై పవిత్రత కోల్పోతుందని, పంచగ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతిపక్ష నాయుడిగా వున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పానని అన్నారు. ఆయన ఈ విషయం పరిష్కార బాధ్యత రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి అప్పగించారని వివరించారు. కొండచుట్టూ గోడ నిర్మించి, పంచగ్రామాల ప్రజల ప్రధాన సమస్య పరిష్కరించాలని భక్తులకు గిరిప్రదక్షిణ సౌకర్యం కల్పించాలని, దేవతా మూర్తుల విగ్రహాలు నెలకొల్పాలని విజయసాయిరెడ్డి సంకల్పించారన్నారు. ఈ కృషితో భాగమే ఈ రక్షణ గోడ నిర్మాణ శంకుస్థాపన అని వివరించారు.

## నెరవేరిన విశాఖ వాసుల చిరకాల స్వప్నంబృహత్తర కార్యక్రమానికి శ్రీకారం

5వపేజీ తరువాయి

కేటాయించారన్నారు. సింహాచలం కొండవాలు రక్షణ గోడ పూర్తిస్థాయిలో నిర్మించేందుకు రూ.25 కోట్లు అవసరం వుంటోందన్నారు. గతంలో నిర్మించిన రక్షణ గోడకు మరమ్మతులు చేపట్టాలని, ప్రస్తుతం 4.15 కిలోమీటర్ల మేర నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. రక్షణ గోడ పూర్తిస్థాయిలో నిర్మాణానికి 15 కిలోమీటర్ల మేర నిర్మించాల్సి వుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వీఎంఆర్డీఏ నిర్మాణ పనులు చేపడుతుందన్నారు. నిర్మాణం పూర్తిచేయడానికి సీఎస్సార్ నిధులు సమకూర్చడం జరుగుతుందని ఆయన వివరించారు. టీటీడీ ఛైర్మన్, ఉమ్మడి విశాఖ జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రక్షణ గోడ నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నుంచి నిధులు కేటాయించినందుకు విజయసాయిరెడ్డి, సత్యవతిలకు కృతజ్ఞతలు తెలిజేస్తున్నాని, దైవ కార్యక్రమంలో భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని వివరించారు. రక్షణ గోడ నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసేందుకు అవసరమైన నిధులు వివిధ కంపెనీల సీఎస్సార్ నిధుల నుంచి సమీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీలు సత్యవతి, మాధవి, వైఎస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు వంశీకృష్ణ, వరుదు కళ్యాణి, జెడ్పీ ఛైర్‌పర్సన్ జల్లపల్లి సుభద్ర, ఎమ్మెల్యేలు అదీప్‌రాజు, శెట్టి ఫాల్గుణ, భాగ్యలక్ష్మీ, జిల్లా కలెక్టర్ మల్లికార్జున, వీఎంఆర్‌డిఎ ఛైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కెకె రాజు, బీజేపీ నేత విష్ణుకుమార్‌రాజు, మాజీ మంత్రి బాలరాజు, సింహాచలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# మంచి మనసున్న మా అన్నా జనాల గుండెల్లో బూడన్న

5వపేజీ తరువాయి

సీఎం స్థాయి కి వెళ్ళగలిగారంటే నిజంగా బూడన్న నీతి, నిజాయితీ పాటు అన్న పట్టుదల నిత్యం ప్రజా సేవకే అతని జీవితం అంకితం చేయడం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు మన అన్నని ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా పార్టీ మారమని చెప్పిన మన అన్న మాత్రం నిండి కుండలా తోనక కుండా బెనకకుండా జగనన్నా పార్టీ లో వుండి ది గ్రేట్ ఆఫ్ లీడర్ గా ఉండిపోయారు. ఈరోజు ప్రతి గ్రామానికి అన్న చేయవల్సినంత సాయం చేస్తూనే ఉన్నారు. మాడుగుల నియోజకవర్గానికి ఎంతోమంది ఎమ్మెల్యే లు అయ్యారు. కానీ ఏ ఎమ్మెల్యే చేయలేని అభివృద్ధి పనులున్నో మన బూడన్న చేసి చూపిస్తూనే ఉన్నారు. ఈరోజు రాష్ట్ర రాజీకీయ నేతల్లో ది గ్రేట్ ఆఫ్ లీడర్ ఎవరైనా ఉన్నారంటే అది మన బూడన్న మాత్రమే అని నేను ఖచ్చితంగా చెప్పగలను ఈరోజు నా గ్రామం అయినటువంటి లంకవానిపాలెం గ్రామం నుంచి జోగన్నపాలెం వరకు రెండు కోట్ల నలభై లక్షలు రూపాయలు (2, 40,00,00) తారు రోడ్డు కొరకు శాంక్షన్ అయింది అంటేవ కేవలం బూడన్న వలనే సాధ్యం అయిందని నేను చెప్పగలను అలాగే మన బూడన్న కు సపోర్ట్‌గా నిలుస్తూ, బూడన్న కు సపోర్ట్‌గా నిలుస్తూ బూడన్న అడుగు జాడల్లోనే నడుస్తూ పార్టీ కార్యకర్తలతో కలిసిపోతూ బూడన్న నాయకత్వానికి రథశారుదులుగా పనిచేస్తున్నా మండల ఎంపీపీ రెడ్డి మోహన్ అలాగే జడ్పీటీసీ ఈర్వే అనురాధ కి కూడా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమం

ముంచంగిపుట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త



ఎన్నడూ లేని విధంగా ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైసీపీ మండల అధ్యక్షులు పాంగి మల్లికార్జున్ అన్నారు. మండలంలో గల అతిమారుమూల బుంగాపుట్టు పంచాయితీ కొండగబుల గ్రామంలో శుక్రవారం వైసీపీ నేతలు పర్యటించారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలపై గ్రామ గిరిజనులు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను నేతలకు గ్రామస్తులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న చొరవతో మన్యంతో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, గిరిజన గ్రామాలకు రహదారులు మంజూరు చేస్తూ గిరిజనుల రవాణా కష్టాలు తీరుస్తున్నారని ఏ ప్రభుత్వం చేయలేని పని కేవలం వైసీపీ ప్రభుత్వం హయాంలోనే జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు సౌకర్యం కలగడం, సమస్య తీరడం కొండగబుల గ్రామ గిరిజన రవాణా కష్టాలు తీరుస్తున్నారని, ఏ ప్రభుత్వం చేయలేని పని కేవలం వైసీపీ ప్రభుత్వ హయాంలోనే జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు సౌకర్యం కలగడం, సమస్య తీరడం కొండగబుల గ్రామ గిరిజన నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్రెల నోయిన, వైసీపీ నేత తిరుపతి, సుఖదేవ్, తదితరులు పాల్గొన్నారు.

# 'గ్రేటర్' కౌన్సిల్లో రగడ..!

5వపేజీ తరువాయి



సంబంధించి మేయర్ గొలగాని హరి వెంకటకుమారి రూలింగ్ సైతం ఇచ్చి.. సభ ముగిసినట్లు సభ నుంచి నిష్క్రమించారు. అయినప్పటికీ.. టీడీపీ, జనసేన, సీపీఐ, సీపీఎం సభ్యులు పోడియం వద్ద భైఠాయించి నిరసన తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుందామంటూ... కౌన్సిల్‌లో విస్తృత చర్చ

స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ కాకుండా కాపాడుకుందామంటూ.. జీవీఎంసీ కౌన్సిల్‌లో విస్తృత చర్చ జరిగింది. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు అంటూ జీవీఎంసీ కౌన్సిల్‌లో నినదించాయి. జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు బాధ్యతలు చేపట్టాక తొలిసారిగా శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో.... ప్రధాని మోదీ విశాఖ విచ్చేస్తున్న నేపధ్యంలో స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగకుండా ఆపాలని కోరుతూ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి సారధ్యంలో అఖిలపక్ష ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వాలని విపక్ష కార్పొరేటర్లు కోరారు. ప్లాంట్‌ను కాపాడుకుందామని అందరూ పట్టుబడుతున్న నేపధ్యంలో బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడారు. దేశ వ్యాప్తంగా నష్టాల్లో ఉన్న బ్యాంకులను విలీనం చేసి ప్రధాని మోదీ చరిత్ర సృష్టించారని, స్టీల్‌ప్లాంట్ విషయంలో కూడా పలుమార్లు ఆదుకున్నది బీజేపీయేనని చెప్పుకొచ్చారు. దీంతో విపక్ష టీడీపీ, సీపీఎం, సీపీఐ సభ్యులు అడ్డుతగిలారు. స్టీల్‌ప్లాంట్ త్యాగాలతో సాధించుకున్నదని, తక్షణమే ప్రధాని స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని టీడీపీ, జనసేన, సీపీఎం, సీపీఎంతో సహా అధికార పార్టీలోని కొంతమంది సభ్యులు కూడా మాట్లాడారు. దీనిపై మాధవ్ మాట్లాడతుండగా... ఆయన అసత్యాలు మాట్లాడుతున్నారని సీపీఎం, సీపీఐ, టీడీపీ కార్పొరేటర్లు మాధవ్‌ను చుట్టుముట్టారు. పదేపదే ఆయన ప్రసంగాన్ని అడ్డుకున్నారు. దీంతో మేయర్ జోక్యం చేసుకుని అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో కలిసి ప్రధానిని కలిసేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. మొత్తానికి స్టీల్‌ప్లాంట్ అంశంపైనే చాలాసేపు చర్చ జరిగింది. అంతకుముందు స్టీల్‌ప్లాంట్‌పై తీర్మాణం చేయాలని, విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు సంబంధించి ప్రధాని మోదీ విశాఖ విచ్చేస్తున్న నేపధ్యంలో మేయర్ గొలగాని ఆధ్వర్యంలో అదే అంశంపై ప్రధానికి విజ్ఞప్తి చేయాలని సీపీఐ, సీపీఎం సభ్యులు ముందుగా మేయర్‌కు విజ్ఞప్తిచేశారు. వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు కూడా ఇదే విషయంపై మాట్లాడారు. సీపీఎం ఫ్లోర్ లీడర్ గంగారాం స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకిస్తూ మాట్లాడారు. ప్రభుత్వ రంగంలో కొనసాగించేలా ప్రధాని మోదీతో చెప్పించాలని డిమాండ్ చేశారు. సీపీఐ ఫ్లోర్‌లీడర్ స్టాలిన్ స్టీల్‌ప్లాంట్ గొప్పతనాన్ని వివరించారు.

## కోడి వ్యర్థాలపై రగడ

కోడివ్యర్థాల టెండర్లకు సంబంధించి జీవీఎంసీకి నష్టం కలుగుతున్నా.. ఎందుకు పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ రాపర్తి కన్నా ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండేళ్ళ పాటు టెండర్లలో అక్రమాలు జరగడం, కాపులుప్పాడ కాకుండా ఇతర ప్రాంతాలకు వ్యర్థాలు తరలిస్తున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బ తింటోందని కార్పొరేటర్ పీవీ సురేష్ అసహనం వ్యక్తంచేశారు. ఇదే సమయంలో కౌన్సిల్‌లో కొన్ని మైక్‌లు పనిచేయకపోవడంతో మేయర్ గొలగాని హరివెంకటకుమారి అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. కమిషనర్ రాజాబాబు, అదనపు కమిషనర్ సన్యాసిరావు మాట్లాడుతూ, కచ్చితంగా చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు. సాంకేతిక పరిజ్ఞానం, మానవ వనరుల విభాగం ఆధారంగా మరింత పారదర్శకంగా వ్యవహరిస్తామన్నారు. రాపర్తి కన్నా మాత్రం ఈ విషయంలో ఊరుకోలేదు. మరోపక్క టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, లక్షలాది రూపాయల కుంభకోణాన్ని సహించేది లేదని డిమాండ్ చేశారు.

## జీరో అవర్‌కు విపక్షాల పట్టు

జీవీఎంసీ కౌన్సిల్‌లో అజెండా కంటే ముందు విపక్ష టీడీపీ సభ్యులు శుక్రవారం జీరో అవర్‌కు పట్టుపట్టారు. సభ ప్రారంభం తర్వాత అజెండా అనంతరం జీరో అవర్‌కు వెళ్దామని మేయర్ గొలగాని హరి వెంకటకుమారి చెప్పినప్పటికీ సభ్యులు ఒప్పుకోలేదు. అదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు సభ్యులు మేయర్ పోడియంను చుట్టుముట్టారు. జీవీఎంసీ 56వ వార్డులో ప్రథమ పౌరుడికి సైతం అన్యాయం జరుగుతుందని కార్పొరేటర్ శరగడం రాజశేఖర్ వాపోయారు. వార్డుల్లో ప్రొటోకాల్ పాటించడం లేదని, చాలా ప్రాంతాల్లో అవినీతి చోటుచేసుకుందని ఇతర పార్టీల సభ్యులు ఆరోపించారు. టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు సారధ్యంలో అందరూ ఇదే విషయాన్ని డిమాండ్ చేశారు. అనంతరం పలువురు కార్పొరేటర్లు తమ తమ వార్డుల్లోని సమస్యలు లేవనెత్తారు.

## అధికారులు కుళ్లి కుళ్లి చస్తారు.... జీవీఎంసీ సిబ్బందిపై బీజేపీ కార్పొరేటర్ కవిత శాపనార్థాలు

'ప్రజల సొమ్ము తింటున్న అధికారులు బాగుపడరు... ప్రోటోకాల్ పాటించకుండా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు.. లంచాలు తింటున్న అధికారులు కుళ్లి కుళ్లి చస్తారు' అంటూ బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత జీవీఎంసీ కౌన్సిల్‌లో వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. జీరో అవర్‌లో మాట్లాడిన 48వ వార్డు బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత తన వార్డులో జరుగుతున్న అవకతవకలపై మాట్లాడుతూ, అధికారులను తీవ్ర పదజాలంతో దూషించారు. ఆమె వ్యాఖ్యలతో అధికారపక్ష సభ్యులు, అధికారులు ఖిన్నులయ్యారు. కవిత వ్యాఖ్యలను నిరసిస్తూ అధికారులు కౌన్సిల్ సమావేశం నుంచి వెళ్లిపోవడానికి సిద్ధమయ్యారు. దీంతో బీజేపీ కార్పొరేటర్ గంకల కవిత కౌన్సిల్‌కి, అధికారులకు క్షమాపణ చెప్పాలని మేయర్ ఆదేశించారు. దీనికి ఆమె అంగీకరించలేదు. పలువురు మహిళా కార్పొరేటర్లు ఆమెకు నచ్చచెప్పినా.. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొనేందుకు... క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు.

## సస్పెన్షన్‌కు ఆదేశం

మునిసిపల్ యాక్ట్ 89 ప్రకారం కవితను సస్పెండ్ చేస్తున్నట్టు మేయర్ గొలగాని ప్రకటించారు. అయితే.. కవిత స్పందించి మేయర్ డౌన్ డౌన్ అంటూ పోడియం ఎదుట భైఠాయించి, ఆందోళనకు దిగారు. అనంతరం మార్షల్స్‌ను పిలిచి ఆమెను బయటకు తీసుకువెళ్లాలని ఆదేశించారు. కవిత మాత్రం అక్కడ నుంచి కదలకపోవడంతో.. మార్షల్స్ ఆమెను ఈడ్చుకుపోయేందుకు ప్రయత్నించారు. ఆ



సమయంలో జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్, టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. మహిళా మార్షల్స్ వ్యవహరించిన తీరు సబబుకాదన్నారు. దీంతో కొద్దిసేపు తోపులాట చోసుకుంది. అనంతరం మార్షల్స్ దూకుడుగా వ్యవహరించి.. కవితను బయటకు తీసుకొనివెళ్లిపోయారు.

# ఆరుగురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్



ముంచంగిపుట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండలం దోడిపుట్టు పంచాయితీ కేంద్ర సమీపంలో అక్రమంగా ఒడిశాకు తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. ఆరుగురు గంజాయి స్మగ్లర్లు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి ప్యాకెట్లు, కారు, ఆటో, ఆరు సెల్‌ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఎస్ఐ కె. రవీంద్ర కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారని పక్కా సమాచారం రావడంతో పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించి వారి ఆదేశాలతో మండలంలో గల దోడిపుట్టు పంచాయితీ కేంద్రం సమీపంలో శుక్రవారం ఉదయం స్థానిక ఎస్ఐ కె.రవీంద్ర ఆధ్వర్యంలో పోలీసులు వెళ్లగా అప్పటికే గంజాయి 2 కేజీల చొప్పున ప్యాకింగ్ చేసిన 25 ప్యాకెట్లను కారు, ఆటోలలో ఎక్కించి ఒడిశాకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నారు. దీనిని గమనించిన పోలీసు వారు ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారు. ఆరుగురు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసి, గంజాయి ప్యాకెట్లను కారు, ఆటో ఆరు సెల్‌ఫోన్లను సీజ్ చేసిముంచంగిపుట్టు పోలీసు స్టేషన్‌కు తరలించారు. పట్టుబడిన గంజాయి 50 కిలోలు ఉందని దీని విలువ ఒక లక్ష రూపాయలు ఉంటుందని, పట్టుబడిన వారిలో పెదబయలు మండలం లింగేటి పంచాయితీ బురుగువీధి గ్రామానికి చెందని పల్లంగి బన్నీ కాగా, ఒడిశా రాష్ట్రం కోరాపుట్టు జిల్లా లంతాపుట్టు గ్రామానికి చెందిన గుప్తా దార్తి, బ్రహ్మమణిపుట్టు, గ్రామానికి చెందిన కైలాస్ చంద్ర నాయక్, పాంగి సురేష్, కొలాబ్ నగర్‌కు చెందిన చిత్రసేన కిల్లో, మున్నా సగరియాలుగా గుర్తించామని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్ఐ రవీంద్ర తెలిపారు. ఈ తనిఖీలో ముంచంగిపుట్టు పోలీసులు, హోంగార్డులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుడికి సంస్మరణ సభ

మాధవధార, నవంబర్ 4 (ప్రభాతవార్త)



ఇటీవల మృతి చెందిన సంఘ సేవకుడు, బిజెపి నాయకుడు చౌదరి కళ్యాణ్ కుమార్‌కు పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్‌ఆర్ లిమిటెడ్ కార్యాలయం వద్ద సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కమిటీ చైర్మన్ నడపల బంగారురాజు, పెన్షన్ సంఘం అధ్యక్షుడు చౌదరి అప్పారావు, కె.వి.శ్రీని వాస్, వర్రప్రసాద్, ఎం.రమణ, పి.రాము, పి.గోపాల్, ఎస్.మాధవ, పి.గౌరి, బి.చంటి, పలువురు పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

## దార్లపూడిలో ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం

ఎస్.రాయవరం, నవంబర్ 4 (ప్రభాతవార్త)

మండలంలోని మేజర్ పంచాయితీ దార్లపూడిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించినట్లు పెనుగొల్లు వైద్యాధికారి జి.చైతన్య తెలిపారు. శుక్రవారం ఉదయం దార్లపూడి రామాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్యశిబిరంలో గర్భిణులకు, బాలింతలకు, వృద్ధులకు వికలాంగులకు, మహిళలకు బిపి షుగర్ తనిఖీలను నిర్వ



హించి మందులను పంపిణీ చేశారు. ఇంటి వద్ద కదలలేని స్థితిలో వున్న రోగులను పరీక్షించినట్లు వైద్యాధికారి చైతన్య తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ దేవరాజ్ ఏఎన్ఎమ్ కుమారి, సిహెచ్ ఓ రేవతి, ఆశావర్కర్లు 104 సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామస్తుల ఆందోళన బాట

ఎస్.రాయవరం, నవంబర్ 4 (ప్రభాతవార్త)



నేవెల్ బేస్ నిర్మాణంతో తమకు ఇవ్వాల్సిన ప్యాకేజీ సమస్యలు తక్షణం స్పందించాలని వాకపాడు గ్రామస్తులు ఆందోళన బాట పట్టారు. శుక్రవారం ఉదయం అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, వాకపాడు గ్రామంలో సర్పంచ్ మైలపల్లి శ్రీను నేతృత్వంలో ఆందోళన బాట పట్టారు. నేవెల్ బేస్ నిర్మాణంతో వాకపాడు, బంగారమ్మపాలెం తదితర గ్రామాలలోని ప్రజలు ఉపాధి కోల్పోయారని బాధితులు ఆరోపిస్తున్నారు. నిర్మాణానికి ముందు తమకు ఇచ్చిన హామీలు అమలు నేవెల్ బేస్ అధికారులు జిల్లా యంత్రాంగం ఉదాసీనత చూపడం దారుణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వాకపాడు, బంగారమ్మపాలెం తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## వేగవంతంగా షెడ్ పనులు పూర్తి చేయండి : బిడిఎల్‌పిఓ మూర్తి

నక్కపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త)

నక్కపల్లి చెత్త సంపద కేంద్రం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నర్సీపట్నం డివిజనల్ పంచాయితీ అధికారి ఎస్ఎస్ఎస్ఎస్ మూర్తి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని వివిధ పంచాయితీలను, ఎండిఓ దొండుకూరు సీతారామరాజు ఈఓపిఆర్డి వెంకట నారాయణలతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామా



ల్లో సచివాలయ సిబ్బందికి సచివాలయ నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇదిలా ఉండగా నక్కపల్లి చెత్త సంపద కేంద్రం మరమ్మత్తు పనులను పరిశీలించారు. వేగవంతంగా పనులు పూర్తి చేయాలని కార్యదర్శి పిపిపి రాజశేఖర్‌కు సూచించారు. వారితోపాటు ఉప సర్పంచ్ వీసం రాజు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

## కామాక్షి ఆలయం వద్ద గుప్తకు సత్కారం



నక్కపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త)

నక్కపల్లికి చెందిన ఆర్యవైశ్యసంఘం ప్రతినిధి నున్న గుప్తను శుక్రవారం ఉపమాక కామాక్షి అమ్మవారి ఆలయం వద్ద అయ్యప్ప స్వామి దీక్షాపరులు ఘనంగా సత్కరించారు. శుక్రవారం పలువురు అయ్యప్ప, భవాని దీక్షాపరులకు గుప్త - కుటుంబసభ్యులు ఉచిత భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని అయ్యప్ప దీక్షాపరులు దుశ్శాలువాతో సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఇందులో గురుస్వామి మత్తుర్తి మన్మిధాచారి, కొప్పిశెట్టి వెంకటరమణ, గురుభవాని రాంబాబు పాల్గొన్నారు.

## టీడీపీ నేతలకు సత్కారం

నక్కపల్లి, నవంబరు 4 (ప్రభాతవార్త)

మండలంలోని ఉపమాక దుర్గాభవానీ పీఠాన్ని శుక్రవారం ఎస్.రాయవరం మండలం టీడీపీ నాయకులు దర్శించుకున్నారు. ఎస్. రాయవరం మండలం టీడీపీ అధ్యక్షుడు అమలకంటి అబద్దం, తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రం రామకృష్ణ ఉపమాక గ్రామంలో వున్న



దుర్గామాత పీఠాన్ని దర్శించుకున్నారు. కార్తీక శుద్ద ఏకాదశి పర్వదినం సందర్భంగా పీఠంలో గురుభవాని దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నేతలు అమలకంటి అబద్దం, గుర్రం రామకృష్ణలను గురుభవాని రాంబాబు అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి, అమ్మవారి చిత్ర పటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలం నుంచి దుర్గాభవానీ పీఠాన్ని దర్శించుకోవాలనుకున్నామని కార్తీక శుద్ద ఏకాదశి రోజు దర్శించుకోవడం చాలా ఆనందంగా వుందన్నారు. పీఠంలో అమ్మవారి అలంకరణ అద్భుతంగా వుందని, హిందూ ధర్మ ప్రచారం కోసం గురుభవాని నిరంతరం కృషి చేస్తుండటం గొప్పవిషయమన్నారు.

## కళాశాల విద్యార్థుల శ్రమదానం



నక్కపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త)

శుభ్రత పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా నక్కపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు కలిసి కళాశాల చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. మన పరిసరాలను మనమే బాగు చేసుకోవాలి అనే నినాదంతో ప్రిన్సిపాల్ శైలజ ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి అప్పారావు అధ్యాపకులు కలిసి శుక్రవారం శుభ్రంగా కళాశాలలో తయారు చేశారు. కళాశాల చుట్టూ పేరుకుపోయిన చెత్త తొలగించి పారిశుధ్య నిర్వహణ చేపట్టారు.

## ఓటరుగా నమోదుకు 6097 దరఖాస్తులు

పాడేరు, నవంబర్4 (ప్రభాతవార్త)

శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి నియోజకవర్గంలో ఓటరుగా 6097 దరఖాస్తులు అందాయని అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ తెలిపారు. ఆన్ లైన్‌లో 5038, ఆఫ్‌లైన్‌లో 1059 దరఖాస్తులు అందాయని, వాటిని పరిశీలించి ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారికి పంపించటం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అక్టోబర్ ఒకటి నుండి పట్టభద్రులు ఓటరు నమోదు జరుగుతున్న విషయం విదితమే. ఈ నెల 7 వరకు ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చిందని, అయితే ఇటీవల ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, ఏడవ తేదీ లోగా కొత్తగా ఎన్‌రోల్ చేసుకోలేక పోయినవారికి నవంబర్ 23 నుండి డిసెంబర్ 09 వరకు అభ్యంతరాల స్వీకరణ సమయంలో కూడా ఫారం 18-19 ద్వారా ఓటరుగా నమోదుకు అవకాశం కల్పించారని కలెక్టర్ వివరించారు. ఈ అవకాశాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## ఆందోళనకారులకు సిపిఎం నాయకుల మద్దతు

నక్కపల్లి, నవంబర్ 4 (ప్రభాతవార్త)



నక్కపల్లిలో ఔషధ పరిశ్రమ వ్యర్థ జలాలను విడిచి పెట్టేందుకు సముద్రంలోకి నూతనంగా నెలకొల్పే మూడు అంగుళాల పైపులైన్ల నిర్మాణాలను నిలుపుదల చేయాలని మత్స్యకార జేఏసీ చేపట్టిన శాంతియుత ధర్నా 340 రోజుకు చేరింది. ఈ సందర్భంగా మత్స్యకారులకు సిపిఎం జిల్లా నాయకులు ఎం.అప్పలరాజు. ఎం.రాజేష్‌లు కలిసి న్యాయం జరిగేంత వరకు మీకు అండగా ఉంటామని చెప్పారు. రాంబిల్లి ఎన్.రాయవరం మండలాల్లో ఎన్ఏఓబి నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా ఉంటామని ఈ మేరకు అప్పలరాజు తెలిపారు. ఎన్ఏఓబి నిర్వాసితులకు న్యాయం చేయకపోతే ఈనెల 11 12 తేదీల్లో విశాఖపట్నం వచ్చే భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్యాకేజీని ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సముద్రతీరంలో కాలుష్య పరిశ్రమల వల్ల మత్స్య సంపద దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ నాయకులు వాసుపల్లి నూకరాజు, గోసలస్వామి, మైలపల్లి జాన్, చాపల సోమేష్, పిక్కి రాజు, బొంద నూకరాజు, చొక్కా గోపి, పిక్కి స్వామి ఉన్నారు.

### మానవత్వం చాటుకున్న జెన్‌కో ఇంజనీర్ దంపతులు

## పేద గిరిజన విద్యార్థులకు దుస్తుల పంపిణీ

గూడెంకొత్తవీధి నవంబర్ 4 (ప్రభాతవార్త)

గూడెంకొత్తవీధి మండలంలో ఏపీ జెన్‌కో సీలేరు జలవిద్యుత్ కేంద్రంలో ఏఈఈగా విధులు నిర్వహిస్తున్న ఇంజనీర్ ఏ పవన్ ప్రియురాల్ భార్య చంద్రిక తల్లిదండ్రులకు దూరంగా ఉండి చదువుకుంటున్న చిన్న పిల్లల గుర్తించి వారికి ఒక పూట అన్నం



పెట్టి వారికి అవసరమైన బట్టలను అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా యుసిఏఎం చర్చ్ ఆధ్వర్యంలో హాస్టల్లో చదువుతున్న పేద గిరిజన విద్యార్థులకు భోజనాలు విద్యార్థులకు అందజేశారు. అలాగే వారికి స్వీట్లు పంపిణీ చేసి ప్రస్తుతం చలికాలం కావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా వారికి ఉన్ని దుస్తులను కూడా పంపిణీ చేపట్టారు. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. వారితో కాసేపు సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో యుసిఏఎం చర్చ్ పాస్టర్ మనస్ వార్డెన్ సాని పాల్గొన్నారు.

## అయ్యన విడుదలతో సంబరాలు జరుపుకున్న టీడీపీ నేతలు

రావికమతం (ప్రభాతవార్త)

మండలంలో టి.అర్జాపురం గ్రామంలో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నారు. మాజీ మంత్రి చింతకాయల అయ్యన పాత్రుడు మీద కేసు పెట్టి ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేసినా కోర్ట్ న్యాయం చెప్పిందని టీడీపీ మండల అధ్యక్షులు రాజన కొండ నాయుడు, రావికమతం సర్పంచ్ మోదినాయుడు, ఎంపీటీసీ సంది తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద కార్యకర్తలు కొవ్వొత్తులు వెలిగించి, బాణ సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు.

## బహిరంగంగా మద్యం సేవించిన వారిపై కేస్లు తప్పవు : ఎస్ఐ ఉమామహేశ్వరావు



రావికమతం, నవంబర్ 4 (ప్రభాతవార్త)

మండలంలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న ఏడుగురు మీద కేసులు నమోదు చేసినట్టు రావికమతం సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వరావు తెలిపారు. బహిరంగంగా మద్యం సేవించిన వారి మీద కఠినమైన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. గుట్కా, ఖైని, లాంటి ప్రజలకి హాని కలిగించే మత్తు పదార్థాలు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు.

## అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం

### ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం : జిల్లా అధ్యక్షులు ముఖిశేషాద్రి

పాడేరు, నవంబర్4, (ప్రభాతవార్త)

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం, అల్లూరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమం కోసం ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి అన్నారు. గిరిజన భవన్, పాడేరు లో ఉదయం 9గంటల నుండి రాత్రి 9



గంటల వరకు ఉచితంగా ఓటరు నమోదు ఆన్‌లైన్‌లో చేయడం జరుగుతుందని అధ్యక్షులు శేషాద్రి చెప్పారు. అన్ని మండలాల గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ద్వారా గ్రాడ్యుయేట్లు ఈ నెల 7వ తేదీ వరకు ఓటరు నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. ఓటరు నమోదు చేయించుకోదలచిన గ్రాడ్యుయేట్‌లు తమ డిగ్రీ ప్రొవిజనల్ లేదా ఓ.డి., ఆధార్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఫోటో తీసుకుని వచ్చి ఓటరు నమోదు చేయించుకోవాలని శేషాద్రి కోరారు. గ్రాడ్యుయేట్ ఓటరు నమోదుకు గిరిజన ఉద్యోగుల సంఘం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. కావున ఆదివాసీ గ్రాడ్యుయేట్ అభ్యర్థులు, ఉద్యోగులు ఈ సదుపాయం ను ఉపయోగించుకోవాలని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి పిలుపు నిచ్చారు.

## జనసేన పార్టీలోకి చేరిన సీపీఎం నాయకులు

పాడేరు, నవంబర్4, (ప్రభాతవార్త)



అల్లూరిసీతారామరాజు జిల్లా పాడేరు జనసేనపార్టీ ప్రధాన కార్యాలయంలో జనసేనపార్టీ పాడేరు ఇన్‌ఛార్జ్ డా.వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీలో జి.మాడుగుల మండలంలో గల సీపీఎం మాజీ జెడ్పీ అభ్యర్థి కొర్ర భానుప్రసాద్ తమ అనుచరులు సుమారు 100మందితో కలిసి జనసేన పార్టీలో కలిశారు. వీరికి పార్టీ కండువా కప్పి గంగులయ్య ఆహ్వానించారు. ఈ సందర్భంగా డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయపరిణామాలు మారిపోతున్న తరుణంలో అధికార పక్షానికి వివరీతంగా ఒత్తిడి ఉందన్నారు. మెజారిటీ యువత జనసేనపార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు. ముఖ్యంగా ఇంకా ఈ చేరికలు పెరిగే అవకాశాలు ఉందన్నారు. మార్పుకోసం మీ ఆలోచన నచ్చిందన్నారు. మీరు జనసేనపార్టీలో కలిసి ప్రయాణానికి సిద్ధపడడం మనమందరు కలిసి అధినేత పవన్ కళ్యాణ్‌కి అండగా ఉండి జనసేన పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయాలన్నారు. జనసేన పార్టీలో చేరిన కొర్ర భాను ప్రసాద్ మాట్లాడుతూ జనసేనపార్టీకి నేను ఎందుకు చేరానంటే.. అధినేత పవన్ కళ్యాణ్ మాత్రమే ఈ రాష్ట్రాన్ని సక్రమ రాజకీయాలతో నడిపించగలరని బలంగా విశ్వసిస్తున్నామన్నారు. సిద్ధాంతాలు ఆశయాలతో, భగత్ సింగ్, చేగువేరా వంటి పోరాట పటిమ ఉన్న ఈ తరం నాయకుల్లో ఒకే ఒక్కరు కేవలం పవన్ కళ్యాణ్ మాత్రమేనని, అందుకే జనసేన పార్టీలో చేరుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. ఈ చేరికలకు తమవంతు పాత్ర పోషించిన సమాచేశ అధ్యక్షత బాధ్యతలు నిర్వర్తించిన మసాడి భీమన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జనసేనపార్టీలో చేరికతో నూతన ఉత్తేజంతో మరింత ఉత్సాహంగా పనిచేద్దామని పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ అన్నారు. పాడేరు జనసేనపార్టీ మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, మండల నాయకులు తరడ రమేష్ నాయుడు, మజ్జి సత్యనారాయణ, సాలేబు అశోక్, కిల్లో అశోక్ కుమార్, జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాడ భీమన్న, ప్రధాన కార్యదర్శి గొంది మురళి, తాడిపాలెం, కొత్తూరుబంద గ్రామాల నుంచి సుమారు 100మంది జనసైనికులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి క్రీడా పోటీలకు 11 మంది ఎంపిక

ఆనందపురం నవంబర్ 4 (ప్రభాతవార్త)

జిల్లాస్థాయి క్రీడా పోటీలకు 11 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు తెలిపారు. ఇటీవల మండల స్థాయి, నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలలో తమ పాఠశాల నుండి వివిధ క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా



స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. బాలికల విభాగంలో 100 మీటర్ల పరుగుపందెంలో బి.శైలజ, వాలీబాల్ సీనియర్ బాలుర విభాగంలో బి.ప్రకాష్, షటిల్ బ్యాడ్మింటన్ జూనియర్ భాగంలో ఎం.ఉపేంద్ర క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచా న్నారు. ఈ మేరకు పాఠశాలల్లో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను పాఠశాల విభాగాని పాఠ్యా యులు బి.శ్రీనివాసరావు సీనియర్ ఉపాధ్యాయులు కెజియా, పి.శాంతి మాలతి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ చందక అప్పలనాయుడు విద్యార్థులను అభినందించారు.

## డిమాండ్ డే పాటించిన ప్రభుత్వ పింఛన్‌దార్లు

పాడేరు, నవంబర్4, (ప్రభాతవార్త)



ఆల్ ఇండియా పెన్షనర్స్ డిమాండ్ డే సందర్భంగా పాడేరు ప్రభుత్వ పింఛన్ దార్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పాడేరు అంబేద్కర్ జంక్షన్ వద్ద డిమాండ్ డేను పాటించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ భారతదేశ స్థాయిలో ఆల్ ఇండియా స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ ఫెడరేషన్ (ఎఐఎస్‌జిపిఎఫ్) పిలుపుమేరకు రాష్ట్రంలో అందరు పెన్షనర్లు ఎదుర్కొంటున్న పలు అపరిష్కృత సమస్యల సాధన కొరకు ఆల్ ఇండియా పెన్షనర్స్ డిమాండ్ డేను నిర్వహిస్తున్నామన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలి. పాత పెన్షన్, కుటుంబ పెన్షన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ పథకం ప్రవేశపెట్టి పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లందరికి వర్తింపచేయాలి. హెల్త్ కార్డులవల్ల ఉపయోగం ఉండటంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు డిఏ విడుదల చేసినప్పుడే దానితో బాటే అలస్యం చేయకుండా పెన్షనర్లకు డిఆర్ ఉత్తర్వులు కూడా ఇవ్వాలి. సంవత్సరాల తరబడి డిఏ/డిఆర్‌లు పెండింగ్‌లో ఉంచడం సమంజసంగా లేదన్నారు. అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్ 65సం.ల నుండి 20% ఇవ్వాలన్నారు. మినిమం పెన్షన్ కనీసం 12000/లు ఉండాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కు కోవిడ్-19 సందర్భంగా నిలిపి వేయబడిన రైల్వే కన్సెషన్స్ పునరుద్దరించాలన్నారు. ప్రభుత్వం చాలాకాలంగా చెల్లింపులు చేయకుండా నిలిపి ఉంచిన మెడికల్ రియంబర్స్‌మెంట్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని 1/7/18 నుండి బకాయి ఉన్న రెండు డిఆర్ అరియర్లు వెంటనే చెల్లించాలన్నారు. పిఆర్సీ అరియర్ల చెల్లింపులు చేపట్టాలన్నారు. ప్రతినెల 1వతేదీకి ఖచ్చితంగా పెన్షన్ చెల్లింపులు జరపాలని, పిఆర్‌సి అనామలీస్‌పై స్పందించాలన్నారు. యూనియన్ అధ్యక్షులు టి.అప్పారావు, ఉపాధ్యక్షుడు రొబ్బా నాగభూషణం రాజు, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు, కోశాధికారి జి.మోహనరావు, ఉపాధ్యక్షులు చిన్నయ్య, బంగారాజు, బి.శ్రీనాథరావు, సంయుక్త కార్యదర్శులు దేముళ్ళు, మచ్చయ్య, శివప్రసాద్, ఎస్.గంగరాజు, శ్రీహరి, బురా దేముళ్లు, సిలకరం తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన

భీమునిపట్నం, నవంబర్ 4 (ప్రభాతవార్త)

కమీషనర్ ఆఫ్ పోలీసులు, వైజాగ్ సిటీ, జాయింట్ డైరెక్టర్ స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, విశాఖపట్నం జిల్లా ఆదేశాల ననుసరించి భీమునిపట్నంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు మాదకద్రవ్యాల సేవించడం వల్ల కలిగే అనర్థాలపై, వాటిని కలిగి ఉంటే పడేశిక్షలపై అవగాహన కార్యక్రమాన్ని భీమునిపట్నం



ఎస్.ఇ.బి. స్టేషన్ ఇన్స్పెక్టర్ వి.రామకృష్ణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు ఎస్.ఇ.బి. స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి, ఇ.సి.లు కె.వి.రావు, ఎన్.నాయుడు, మహేందర్, దేవి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు సంబంధించిన, ఇసుక అక్రమ రవాణా, నాటుసారాయికి సంబంధించిన ఎలాంటి సమాచారమైనా టోల్ ఫ్రీ నెంబర్ 14500కి తెలియచేయవచ్చని, ఫిర్యాదుదారుని వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఇన్స్పెక్టర్ వి.రామకృష్ణ తెలియచేశారు.

## డయాలసిస్ పేషెంట్‌కు 10 వేలు అందజేత

భీమునిపట్నం, నవంబర్ 4, (ప్రభాతవార్త)



జీవిఎంసీ 2వ వార్డు సంతపేట, కుమ్మరి వీధిలోవున్న డయాలసిస్ పేషెంట్‌కు రూ.10,000 2వ వార్డు ఇన్‌ఛార్జ్ శిల్లా కరుణాకర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వార్డు పర్యటనలో భాగంగా రెండు కిడ్నీలు పాడైన డయాలసిస్ పేషెంట్‌ని కలిశారని, వెంటనే ఆయన అధికారులని పిలిచి ఈ పేషెంట్‌కు ప్రభుత్వం తరుపు నుంచి ఎటువంటి బెనిఫిట్స్ ఉన్న తక్షణమే అందించాలని, అవసరమైతే ముఖ్యమంత్రి సహాయనిధి అందించాలని చెప్పారని అన్నారు. ఆయన కృషి ఫలితంగా శుక్రవారం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చిప్పాడ వెంకటేష్, సత్యనారాయణ టెంపుల్ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సరగడ నాగిరెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటరావు, బీసీసెల్ సెక్రటరీ తెడ్డు అప్పలరాజు, జగన్నాథ ఎల్లాజీ, నాగిరెడ్డి, గ్రామ పెద్దలు చేట్ల ఎర్రయ్యరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం

పద్మనాభం, నవంబర్ 4, (ప్రభాతవార్త)

మండలంలో శుక్రవారం మండల కేంద్రమైన మండల పరిషత్తు సమావేశం మందిరంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తం శెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి పంచాయితీ నుంచి నాయకులు



అధికారులు మండల స్థాయి అధికారులు నాయకులు ఇతర సభ్యులు హాజరైనారు. కొంత మంది అధికారులు, నాయకులు హాజరు కాకపోవడం పట్ల ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్య సమయానికి రాకపోవడం వల్ల వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల ఆరోగ్యశాఖ అధికారి సమయానికి హాజరు కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని రెండవ ఆరోగ్య కేంద్రం మంజూరై ఇప్పటివరకు వాటి పనులు ముందుకు సాగకపోవడంపై మండల వైద్యాధికారిపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. 20 రోజుల్లోగా రెండవ ఆరోగ్య కేంద్రం ఏర్పాటు అయ్యేలాగా మాడాలని దానికి కావలసిన సిబ్బందిని వెంటనే నియమించాలని మండల అధికారికి ఆదేశించారు. మండలంలోని పలు పంచాయితీల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువ ఉన్నాయని ప్రతి పంచాయితీ నుంచి కొంత మంది నాయకులు ఎమ్మెల్యేకు వివరించారు. మండల విద్యుత్ శాఖ వి.ఈ.ని పిలిచి ఆయా సమస్యలపైన తొందరగా పూర్తయ్యేలాగా చొరవ తీసుకోవాలని చెప్పారు. పాత స్తంభాల మార్పు కొన్నిచోట్లకి అవసరమైన చోట కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు, వీధిలైట్లు తరగతిన పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఎమ్మెల్యే ఆదేశాలు ఇచ్చారు. తాగునీరు డ్రైనేజీ తాగునీరు కొరత కొన్నిచోట్ల ఉన్నందువల్ల తొందరగా సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని చెప్పారు. కొన్నిచోట్ల కాలం చెల్లిన కోళ్లులు ఉండడం వల్ల అవి ప్రతిసారి మరమ్మతులకి గురికావడం వల్ల వాటి స్థానంలో మరల కొత్తవి ఏర్పాటు చేయాలని అన్నారు. గంధవరం నుండి విశాఖపట్నంకి ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయాలని నాయకుడు అడగగా ఎమ్మెల్యే అది త్వరలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులు అభివృద్ధికి తోడ్పాటు కావాలని ఎమ్మెల్యే అన్నారు. రెడ్డిపల్లిలో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడీ కేంద్రం స్థలం మార్పుపై అది సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కె.రాంబాబు, జెడ్పిటిసి ఎస్. గిరిబాబు, వైస్సార్ సి.పి.పార్టీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, పంచాయితీ సర్పంచులు కో-ఆపరేటివ్ చైర్మన్లు అధికారులు పాల్గొన్నారు.

## 5వ వార్డు పరిధిలో కొండవాలు ప్రాంతాలలో నీటి కష్టాలు తీర్చండి

### జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లి హేమలత -వార్డు అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందజేత

పీఎం పాలెం, నవంబర్ 4 (ప్రభాతవార్త)



5వ వార్డు పరిధిలో కొండవాలు ప్రాంతాలలో నీటి కష్టాలను వెంటనే తీర్చాలని, వార్డులో మౌలిక సదుపాయాలు కల్పించాలని శుక్రవారం జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ మొల్లి హేమలత కోరారు. ఈ సమస్యపై పలుమార్లు కౌన్సిల్ సమావేశంలో మాట్లాడానని కానీ ఇంత వరకు ఎలాంటి స్పందన లేదని, వార్డులో శంకుస్థాపనలు అవుతున్నాయి కానీ నెలలు గడుస్తున్న పనులు మాత్రం ప్రారంభించడం లేదని కావున ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించి 5వ వార్డులో మౌలిక సదుపాయాలైన (రాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, స్మశాన వాటికల అభివృద్ధి చేయాలని, సాయిరాం కాలనీ, శారదానగర్, మంచినీటి స్టోరేజ్ ట్యాంకులు నిర్మాణం, జె.ఎన్.ఎన్. యు.ఆర్.ఎం, వైఎస్సార్ కాలనీ, సాయిరాం కాలనీ, స్వతంత్రనగర్- ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీల లో మంచినీరు, భూగర్భ డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ మొల్లిహేమలత కౌన్సిల్ సమావేశంలో వివరించి, స్థానిక ప్రజల కష్టాలను తీర్చేందుకు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన జీవీఎంసీ కమిషనర్ పి.రాజాబాబు త్వరలోనే వార్డులో పర్యటించి పరిష్కార మార్గం చూపుతామని హామీఇచ్చారు.

# వైభవంగా కార్తీక ఏకాదశి పూజలు



**ఇచ్ఛాపురం, నవంబర్ 4 ప్రభాతవార్త :** కార్తీక ఏకాదశి పర్వదినం సందర్భంగా వైభవంగా పూజలునిర్వహించారు. గిలాయి వీధి వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సామూహిక సత్యన్నారాయణ వ్రతములు నిర్వహించారు. తెన్నేటి తేజేశ్వరశర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు జరిగాయి. 5 విడతలుగా 103 మంది జంటలతో పూజలు నిర్వహించారు. ఒడిశా కృష్ణ యజుర్వేద పండితులు హరిమోహన్ శర్మ, గుడి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా వ్రతం నిర్వహించారు. జగన్నాథస్వామి ఆలయంలో వైభవంగా ఏకాదశి పూజలు జరిగాయి. 21వ వార్డు గొల్లవీధిలో దివంగత దక్కత అప్పన్న కుమారులు కార్తీక ఏకాదశి సందర్భంగా తులసీ బృందావతి కళ్యాణం నిర్వహించారు. పండితులు సన్యాసిపాడి ఆధ్వర్యంలో పందెరాట నిర్వహించారు. అనంతరం కళ్యాణ వేడుక వైభవంగా జరిగింది. దక్కత లోకనాథరెడ్డి, దక్కతకృష్ణమూర్తిరెడ్డి, దక్కత విశ్వనాథరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు.

# పట్టభద్రుల ఓటర్ల నమెదు ప్రక్రియ వేగవంతం చేయాలి



**– జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు**

**కవిటి,నవంబరు4ప్రభాతవార్త :** పట్టబద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు అన్నారు. ఈమేరకు శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ ఆర్ అప్పలరాజుతో ఆమె మాట్లాడుతూ మండలంలోగల పట్టబద్రులందరికీ ఎంఎల్‌సి ఎంపికలో ఓటు హక్కు కల్పించేందుకుగాను ఓటర్లుగా నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి పట్టబద్రుడుకు ఓటుహక్కు కల్పించే దిశగా ప్రయత్నాలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్,ఎంపిటిసి దుద్ది హేమలత ధర్మారావు, వైసిపి నేతలు పిన్నింటి జైరామ్‌లతోపాటు పలువురు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తూరు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన కాశీబుగ్గ డిఎస్పీ



**కొత్తూరు, నవంబర్ 4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన కొత్తూరులోని పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం కాశీబుగ్గ డిఎస్పీ టెక్కలి డివిజన్ ఇన్‌చార్జ్ ఎం.శివరాంరెడ్డి సందర్శించి తనిఖీ చేపట్టారు. ఈ మేరకు ఆయన స్టేషన్ పరిధిలో గల పలు రికార్డులను పరిశీలించి క్రైం పరిస్థితులను అడిగి తెలుసుకునానరని కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణుగోపాల్, ఎస్సై ఎం.గోవిందలు సంయుక్తంగా విలేకర్లకు వెల్లడించారు. డిఎస్పీ తనిఖీల్లో స్టేషన్ పరిధిలో అమలు చేస్తున్న రికార్డుల తీరుపై అలాగే స్టేషన్ పరిధిలో క్రైం అదుపులో ఉండడం పట్ల సిబ్బంది పనితీరును అభినందిస్తూ ఆయన సంతృప్తిని వ్యక్తం చేసినట్లు స్థానిక పోలీస్ వర్గాల ద్వారా తెలిసింది. దీంతో పాటు సిబ్బందికి ఆయన పలు సూచనలు అందించినట్లు తెలిసింది. కార్యక్రమంలో కొత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.వేణు గోపాల్, కొత్తూరు, హిరమండలం ఎస్సైలు మురపాక గోవిందనారాయణస్వామిలతో పాటు ఎఎస్సై బి.సింహాద్రి, శివాజీరెడ్డి, పలువురు కానిస్టేబుళ్లు ఉన్నారు.

# గాయత్రీదేవి ఆలయంలో సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు



**రాజాం, నవంబర్ 4 ప్రభాతవార్త :** రాజాం పట్టణ పరిధిలో గల గాయత్రీ కాలనీలో వెలసిన గాయత్రీమాతా ఆలయంలో కార్తీక ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని సామూహిక సత్యన్నారాయణ వ్రతములు, విష్ణు సహస్రనామార్చన, పూజా కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు వాసా జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచి విశేష పూజా కార్యక్రమాలు మొదలుకుని గాయత్రీదేవికి సహస్ర కుంకుమార్చన, పంచవర్ణ పుష్పాలతో అలంకరించి అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సుమారుగా 100 మందికి పైగా సామూహిక సత్యన్నారాయణ వ్రతంలు చేసినట్లు తెలిపారు. సాయంత్రం సహస్ర దీపాలంకరణ చేపడుతున్నట్లు ఆలయ ధర్మకర్త కొండవీటి వివేకానందరావు పేర్కొన్నారు.

# ఆలయాల వద్ద పోటెత్తిన భక్తులు



**సంతకవిటి, నవంబర్ 4 ప్రభాతవార్త :** కార్తీక మాసం పాడ్యం సందర్భంగా శుక్రవారం మండలంలో పలు ఆలయాల వద్ద భక్తులు పోటెత్తారు. ఎంఆర్ అగ్రహారం, ఎస్ఆర్ అగ్రహరం, వాల్తేరు, సిరుపురం, రంగరాయపురం ఆలయాల వద్ద రాత్రి 1 గంట నుంచి భక్తులు పోటేత్తారు. పురాతన ఆలయాలు అయిన ఎంఆర్ అగ్రహారం, కాకరాపల్లి గ్రామాల్లో భక్తులు శనీశ్వర ఆలయంలో అభిషేకాలు చేయడం జరిగింది. ఎంఆర్ అగ్రహారంలో ఏకాదశి సందర్భంగా సత్యన్నారాయణ వ్రతాలు చేయడానికి భక్తులు ఆలయం నుంచి 500మీటర్ల వరకు బారులు తీరారు.

# 'అంధవరపు' సేవలకు వరం ప్రసాదం









**ప్రభాతవార్త–శ్రీకాకుళం :** దివంగత శ్రీకాకుళం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అంధవరపు వరం తనయుడు అంధవరపు ప్రసాద్ తండ్రికి తగ్గ తనయుడిగా పేరు గాంచారు. వరం చారిటబుల్ ట్రస్టు పేరుతో ఆయన అందించిన సేవలకు గాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున ప్రత్యేక పురస్కారాన్ని అందుకున్నారు. రెడ్‌క్రాస్ సొసైటీకి అంబులెన్స్‌ను డొనేట్ చేసినందుకు గాను రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ చేతుల మీదుగా పురస్కారానికి అందుకున్నారు. పలు సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు కోవిడ్ సమయంలో విశిష్ట సేవలందించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి అత్యాధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్స్‌ను అందించినందుకు గాను ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్రశాఖ వార్షిక అవార్డుల ప్రధానోత్సవంలో భాగంగా ఈ ప్రత్యేక అవార్డును అందుకున్నారు.

# నేడు శ్రీ కూర్మనాధుని తెప్పోత్సవం

**గార, నవంబర్ 4 ప్రభాతవార్త :** దశావతారాలలో రెండవ అవతార మైన శ్రీకూర్మనాధుని తెప్పోత్సవం ఘనంగా శనివారం కార్తీక శుద్ధ ఏకాదశినాడు జరుగునని ఆలయ ప్రధానార్చకులు సి.హెచ్.సీతారామ నృశింహ ఆచారి తెలిపారు. శ్రీకూర్మనాధ ఆలయంలో గల శ్వేత పుష్కరిణిలో శ్రీదేవి, భూదేవి సమేత కూర్మనాధుని ఉత్సవమూర్తులను నావలపై విహారింపజేసి అక్కడ పవిత్ర స్నానాలు చేయిస్తారు. పై కార్యక్రమం భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఇఓ జి.గునాధరావు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు.

# సంపూర్ణ పారిశుద్య నివారణే లక్ష్యం : కమీషనర్ ప్రసాదరావు



**పాలకొండ,నవంబర్ 4 ప్రభాతవార్త :** పాలకొండ పట్టణంలో సంపూర్ణ పారిశుద్య నివారణే లక్ష్యంగా పని చేస్తున్నట్లు నగర పంచాయతీ కమీషనర్ పివివిడి ప్రసాదరావు అన్నారు. శుక్రవారం పట్టణంలో లుంబూరు వారి వీధి,కస్పావీధి, దేవరపేట, పెదకాపువీధి ప్రాంతాలతో పాటు పలు వీధుల్లో జరుగుతున్న శానిటేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు.ప్రతీ రోజు చెత్త సేకరించేందుకు పారిశుద్య సిబ్బంది వస్తున్నారా?లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా మెరుగైన శానిటేషన్ ప్రక్రియ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.చెత్త పేరుకుపోయిన ప్రదేశాల్లో గుర్తించి క్లియర్ చేయాలన్నారు.సచివాలయాల తనిఖీల్లో భాగంగా ఇందిరానగర్ కాలనీ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేపట్టారు.అన్ని విభాగాల కార్యదర్శులు,వార్డు వాలంటీర్‌లతో సమావేశం నిర్వహించారు.

# రామాలయాల్లో ఘనంగా ఏకాదశ పూజలు



**వీరఘట్టం, నవంబర్ 4 ప్రభాతవార్త :** ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. శుక్రవారం మండల కేంద్రం వీరఘట్టంలోని రామాలయంలో భక్తులు పూజలు నిర్వహించేందుకు బారులు తీరారు. వీరఘట్టంతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో రావడంతో తాకిడి ఎక్కువైంది. ఇందు కోసం ఆలయ నిర్వాహకులు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అదే విధంగా గ్రామాల్లో కొట్టుగుమడ, రేగులపాడు, యు.వెంకంపేట, కంబర, తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కుల నిర్మూణ పోరాట సమితి**

# జిల్లా మహాసభలు విజయవంతం చేయండి



**మెళియాపుట్టి, నవంబర్ 4 ప్రభాతవార్త :** కుల నిర్మూణ పోరాట సమితి శ్రీకాకుళం జిల్లా ఆవర మహాసభలు విజయవంతం చేయాలని శుక్రవారం మెళియాపుట్టి మండలంలోని సుర్జిని, శేఖరాపురం, గొప్పిలి గ్రామాల్లో సమితి జిల్లా అధ్యక్షులు బెలమర ప్రభాకర్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్పోరేటీకరణ, దళితులకు జరుగుతున్న పలు సమస్యలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈనెల 12వ తేదీన పలాసలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా దళిత పీడిత కులాల్లోని ప్రజల స్థితిగతులు చర్చించడం జరుగుతుందని అన్నారు. కుల నిర్మూణపోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దొడ్డ ప్రభాకర్ పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళితులు, అంబేద్కర్ వాదులు, ప్రగతిశీల వాదులు, ప్రగతిశీల విద్యార్థులు, విద్యావంతులు, యువకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కోత ధర్మారావు, మిస్క కృష్ణయ్య, శారద, కృష్ణ రామారావు, కామయ్య, బాబూరావు, నిర్మల తదితర యువకులు పాల్గొన్నారు.

# కొత్తమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కోటబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త :** ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పుట్టిన రోజు జన్మదినం పురస్కరించుకుని పిఎసిఎస్ అధ్యక్షుడు బాడాన మురళి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కొత్తమ్మతల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేక్‌ను కోసి అందరికీ పంచిపెట్టారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాళ్ల సంజీవరావు, మండల ఉపాధ్యక్షుడు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నూక సత్యరాజు, బోయిన కృష్ణారావు, గడ్డవలస నాగభూషణరావు, మండల విప్ బొడ్డు అప్పన్న, కవిటి రామరాజు, వివిధ పంచాయతీల నుంచి వచ్చిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

**దువ్వాడకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోఆప్షన్ సభ్యులు :**

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు కోటబొమ్మాళి మండల కోఆప్షన్ సభ్యులు షేక్ రంజాన్ రాజుభాయ్ దువ్వాడ ఇంటి వద్ద జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈయనతో పలువురు ముస్లిం సోదరులు దువ్వాడ దంపతులకు పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా కార్తీక మాసం ఏకాదశి పూజలు



**సారవకోట, నవంబర్ 4 ప్రభాతవార్త :** కార్తీకమాసం ఏకాదశి పురస్కరించుకుని సారవకోట మండలంలో పెద్దఎత్తున భక్తులు ఏకాదశి కార్యక్రమాన్ని నిర్వహించారు. వేకువ జాము నుంచి శివ ఆలయాలకు విష్ణు ఆలయాలకు భక్తులు వెళ్లి బార్లు తీరి దర్శనము చేసుకుని పూజలు చేశారు. మండలం వడ్డినివలస త్రినాథస్వామి ఆలయం వద్ద ఆర్య అర్చకులు మనోజ్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలను నిర్వహించారు. అలాగే బుడితి చౌడప్ప రామలింగేశ్వర ఆలయం వద్ద ఏకాహం కార్యక్రమాన్ని నిర్వాహకులు జరిపించారు. చీడిపూడి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై బారులు తీరి శ్రీవెంకటేశ్వరస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. మండలంలో గల శివాలయాలు, విష్ణు ఆలయాలు భక్తులతో కళకళలాడాయి.

# జనసేన అధినేతకు భద్రత కల్పించాలి



**ఆమదాలవలస, నవంబర్ 4 ప్రభాతవార్త :** ప్రస్తుతం జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణపై జరుగుతున్న కుట్రలను ఖండిస్తూ శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ జంక్షన్‌వద్ద జిల్లా నాయకులు పేడాడ రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టం జరిగింది. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ మా పార్టీ అధినేతపై జరుగుతున్న ఈ కుట్రలు తమను తీవ్రంగా ఆందోళనకు గురి చేశాయని వాపోయారు. అలాగే ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని పవన్‌కళ్యాణ్‌కు భద్రత కల్పించాలని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పవన్‌కళ్యాణ్‌పై ఎవరైనా హాని తలపెట్టినట్లయితే జనసైనికులు, నాయకులు సహించేది లేదన్నారు. పవన్‌కళ్యాణ్‌ను కాపాడుకునేందుకు అభిమానులు ఎంతకైనా తెగించడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్‌రావుతో పాటు టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కనితి కిరణ్, ఎచ్చెర్ల నియోజకవర్గ నాయకులు భూపతి అర్జున్, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు ఐటిడిఎలో న్యాయ అవగాహన సదస్సు : ఐటిడిఎ పీవో నవ్య

**సీతంపేట,నవంబర్ 4 ప్రభాతవార్త :** స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో గిరిజన యువతకు న్యాయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఐటిడిఎ పీవో బి నవ్య తెలిపారు.శుక్రవారం దీనికి సంబంధించి వివరాలను వెల్లడించారు.శనివారం ఉదయం 9గంటలకు ప్రారంభకానున్న ఈ సదస్సుకు జిల్లా న్యాయమూర్తి అధ్యక్షత వహిస్తారన్నారు.ఈ సదస్సుకు గిరిజన యువత,అధికారులు హాజరుకావాలన్నారు.

శ్రీకాకుళం విజయనగరం పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 05 నవంబర్ 2022

# భావనపాడు పోర్టు కల సాకారమైన వేళ

**-ఎట్టకేలకు అంగీకారం తెలిపిన మూలపేట, విష్ణుచక్రం ప్రజలు**
**-ఫలించిన మంత్రి, ఎమ్మెల్సీ అధికారులు ప్రయత్నాలు**
**-ఎమ్మెల్సీ చొరవతో నిర్వాసితులకు మెరుగైన పరిహారం**





**సంతబొమ్మాళి, నవంబర్ 4 ప్రభాతవార్త :** గత కొన్నేళ్ల నుంచి ఊరిస్తూ వస్తున్న భావనపాడు పోర్టు నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయి. గత రాత్రి మంత్రి ధర్మాన ప్రసాదరావు సమక్షంలో నిర్వాసి తులు కోరిన మేరకు ఎకరాకు 25 లక్షలు పరిహారం ప్రకటించడంతో పోర్టు ప్రభావిత గ్రామాలైన మూలపేట, విష్ణుచక్రం గ్రామస్తులు అంగీకారం తెలిపారు. మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాట్కర్, రెవెన్యూ అధికారులు మీ త్యాగాలతోనే పోర్టు నిర్మాణం జరుగు తుందని పదే పదే నిర్వాసితులకు అవగాహన కల్పించి, వారికి ఇంత కంటేమెరుగైన పునరావాసం అందిస్తామని చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇచ్చాయి. దీనితో ఇక్కడ ప్రజలు మొదటలో ససేమిరా అని వ్యతిరేకించినా చివరకు అంగీకరించారు.

**ఫలించిన మంత్రి, ఎమ్మెల్సీ వ్యూహం :**

పోర్టు నిర్మాణం వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది, మన బతుకులు మారుతాయని పలుమార్లు మంత్రి సీదిరి అప్పలరాజు, ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌లు మూలపేట వచ్చి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేసినప్పటికి గ్రామస్తుల నుంచి పెద్దఎత్తున వ్యతిరేకత ఎదురయ్యేది. అన్నింటిని ఓపికతో విని మీరు ఆలోచించండి మీ త్యాగాలతోనే పోర్టు నిర్మిస్తాం తప్ప మీరు కాదంటే మేమెలా ముందుకు వెళతామని పదే పదే చెప్పుకొచ్చారు. పలుమార్లు నిర్వాసిత గ్రామల ప్రజలతో చర్చలు జరిపి ఒక కొలిక్కి తెచ్చారు. అలాగే అధికారులు సైతం ప్రజలు వ్యతిరేకం ఉన్నప్పటికీ, సర్వేలకు ఆటంకం కల్పించినప్పటికీ అక్కడ ప్రజలకు నచ్చజెబుతూ భూసేకరణ సర్వే ఇంటి కొలతలు చేశారు. ఇలా ఇటు ప్రజాప్రతినిధులు, అధికారులు, రెవెన్యూ సిబ్బంది కృషి ఫలితంగా పోర్టు నిర్మాణం కోసం అడ్డంకులు తొలగిపోయి సుకాంతం అయ్యింది.

**పారిశ్రామికవాడగా సంతబొమ్మాళి :**


సంతబొమ్మాళి మండలంలో దశాబ్దాల కాలంలగా పరిశ్రమలు వస్తాయని ఊరిస్తూ వచ్చాయి. కొన్ని ఆదిలోనే వెనుదిరిగి వెళ్లిపోగా, మరికొన్ని మధ్యలో ఆగిపోయాయి. భావనపాడు ఫిషింగ్ హార్బర్‌తో మొదలైన పరిశ్రమలు, మెగ్నిషియం ఫ్యాక్టరీ, ఈస్ట్‌కోస్ట్ సాల్ట్ ఫ్యాక్టరీ ఇవన్నీ ఊరించి పోగా, థర్మల్ పవర్‌ప్లాంట్ నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. ఇలా ఒకటి కూడా ఈ మండల ప్రజలకు ఉపాధి చూపలేకపోయాయి. ఈతరుణంలో గత ప్రభుత్వం హయాంలో భావనపాడు పోర్టు వెలుగులోకి వచ్చింది. అప్పట్లో సర్వేలు, ప్రజాబి.ప్రాయ సేకరణ తదితర అంశాలు కొన్ని నెలలు హల్‌చల్ చేసి యువతను నిరాశ పరిచాయి. చివరకు భావనపాడు పేరుతో మూలపేట పరిసరాల్లో నిర్మించనున్న పోర్టు మండలంలో పారిశ్రామిక వాడకు నాంది పలికే దిశగా మారనుందని యువత ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# మూడు రాజధానుల ఆవశ్యకత ఎంతైనా ఉంది



**జలుమూరు, నవంబర్ 4 ప్రభాతవార్త :** స్థానిక మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు మాట్లాడుతూ మూడు రాజధానుల ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు సూచించారు. శుక్రవారం ఎంపిపి వాన గోపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వికేంద్రీకరణకు మూడు రాజధానులకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.సమావేశంలో 24 శాఖలపై చర్చ జరిపారు. వ్యవసాయ శాఖపై ఎఓ కె.సురేష్ ఈక్రాప్ గురించి వివరణ ఇస్తూ సుడిదోమ నివారణకు తగు సూచనలు ఇచ్చారు. పశుసంవర్ధకశాఖ వైద్యాధికారి పిట్ట సోమేష్ మండలంలో ఆవులు 13,300, గేదెలు 450 ఉన్నాయని తెలిపారు. వైద్యాధికారి కొయ్యాన అప్పారావు మాట్లాడుతూ లబ్ధిదారులకు 3,233 వ్యాధులకు ఆరోగ్యశ్రీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని సభాముఖంగా తెలిపారు. విద్యాశాఖపై ఎంఇఓ బమ్మిడి మాధవరావు నాడు నేడు పనులపై సిమ్మెంట్ కొరత వలన పాఠశాలలు పనులు జరగడం లేదని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ జెఇ శివాజీ రహదారులు, భవనాలు శాఖపై షేక్‌మి, రెవెన్యూశాఖపై డిటి శ్రీనివాసరావు పద్దులపై వివరణ ఇచ్చారు. డిసెంబర్ 21 జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా లింగాలవలసలో 104, తిమడాంలో 22 గృహ ప్రవేశాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని గృహనిర్మాణశాఖ ఎఇ గోపాలకృష్ణ తెలిపారు. మండల సమావేశంకు ముందుగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం ప్రత్యేక మరమ్మతులు అంచనా విలువ రూ.24.10 లక్షల నిధులు ఎంపిజిఎఫ్ 15 ఫైనాన్స్ నిధులతో నిర్మాణం జరిపి శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాసు, జెడ్పీటిసి మెండ విజయశాంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు తంగి మురళీకృష్ణ, డోల నాగరత్నం, సర్పంచ్ ఇప్పిలి దుర్గ, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, పొన్నాన రాజప్పలనాయుడు, ఎంపిడిఓ రవికుమార్, మండల ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్‌రావు, ఎంపిటిసిలు చందనబాబు, ప్రసాదరావు, సర్పంచ్‌లు, దామ మన్మథరావు, బుద్దాల శ్రీనువాసరావు, పంచిరెడ్డి రామచంద్రరావు, బగ్గు గోవిందరావు, మొయ్య సుజాత, ఎంపిటిసి లు మెండ పార్వతి, ఎస్.శకుంతల సుందరరావు, సర్పంచ్‌లు వాన సింహాచలం, కూన రమణ, తమ్మన్నగారి సతీష్; తాడేల త్రినాధరావు, జుత్తు నేతాజీ, వైద్యాధికారి గురునాధరావు, కూర్మనాధరావు, పోలయ్య, ఎలక్ట్రికల్ ఎఇ వెంకటేశ్వరరావు, ఆర్‌డబ్ల్యు జెఇ చైతన్య, ఇఓపిఆర్‌డి ఉమా మహేశ్వరరావు, ఎఓ దామోదరరావు, గురుబిల్లి వెంకటరమణమ్మ, జోనంకి సర్పంచ్, సవిరిగాం సర్పంచ్ రమణమూర్తి, వైసిపి మండల కన్వీనర్ మొజ్జాడ శ్యామలరావు, ఎంపిటిసి ప్రతినిధి పొన్నాన విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు



**టెక్కలి, నవంబర్ 4 ప్రభాతవార్త :** టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పుట్టిన రోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నాలుగు మండలాలు ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దువ్వాడ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కోటబొమ్మాళి మండల కోఆప్షన్ మెంబర్ ఎస్.కె.రంజన్, రాజుభాయ్, సంతబొమ్మాళి మండలం జగన్నాథపురం సర్పంచ్ జోగి రాములమ్మ, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పిల్లల చదువులు కోసం సీఎం జగన్ కృషి



**శృంగవరపుకోట, నవంబర్ 4 ప్రభాతవార్త :** పిల్లల చదువులు కోసం ముఖ్యమంత్రి జగన్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని వీరనారాయణం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకం కింద మంజూరైన 68 లక్షలతో నిర్మాణం చేపట్టనున్న వివిధ పనులకు సంబందించి ఎమ్మెల్సీ రఘురాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధి కోసం సిఎం జగన్ వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. విద్యాభివృద్ధిలో భాగంగా విద్యాదీవెన, విధ్యాకానుక, అమ్మఒడి తదితర పథకాలను సిఎం జగన్ అమలు చేశారన్నారు. నాడు-నేడు పథకం కింద రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధికి నోచుకున్నాయన్నారు. అలాగే కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యలో అనేక సంస్కరణలు సిఎం జగన్ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలను ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. పిల్లల చదువులపై ఆయన ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, జడ్పీటీసీ వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి సుధారాజు, సర్పంచ్ సరోజని, ఎంపిటిసి బి.లక్ష్మి, మాజీ ఎంపిటిసి గోవిందరావు, వైసిపి నాయకులు స్వామినాయుడు, రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రం పరిశీలించిన అధికారులు



**గరుగుబిల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారిణి కె.హేమలత శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గతంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి నిర్వహించిన పోలింగ్ కేంద్రం భవనంను ఆర్డీవో పరిశీలించారు. అయితే ఈ భవనం మరమ్మతులకు గురవ్వడంతో పక్కనే ఉన్న భవనానికి పోలింగ్ కేంద్రమును మార్పు చేసేందుకు ప్రతిపాదనలు పంపించాలని తహశీల్దార్ అజూరఫీజాన్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఆర్డీఒ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇక సంబంధించి ఓటర్ల నమోదుకు గడువు సమీపిస్తున్నందున త్వరితగతిన దరఖాస్తులు స్వీకరించాలన్నారు. మండల రెవెన్యూ పరిశీలకులు మండంగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో ఊపొచ్చినా... కానిరాని బలమైన నాయకత్వం

**గరివిడి, నవంబర్ 4 ప్రభాతవార్త :** చీపురుపల్లి నియోజకవర్గ జనసేనలో కదలిక మొదలైంది. గత కొంత కాలంగా స్తబ్దుగా ఉన్న ఆ పార్టీలో ఒక్కసారిగా నూతనోత్తేజం కనిపిస్తోంది. నాయకత్వ లోపం ఉన్నప్పటికీ ఇటీవల పార్టీలో చేరిన నాయకత్వంలో పార్టీలో కొం ఊపు వచ్చింది. పార్టీ జవసత్వాలు నింపే ప్రయత్నం జరుగుతున్నా బలమైన నాయకత్వం నియోజకవర్గానికి అవసరమైంది. ఆది నుంచి తెలుగుదేశంపార్టీకి కంచుకోటగా నిలిచే చీపురుపల్లిలో బొత్స సత్యనారాయణ ఆగమనంతో చీపురుపల్లి నియోజకవర్గంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. మంత్రి బొత్స కాంగ్రెస్‌లో రెండుసార్లు, వైకాపాలో ఒకసారి నియోజకవర్గంలో గెలుపొందారు. అయితే తెలుగుదేశం లేదా, వైకాపా గెలుపొందే చీపురుపల్లిలో జనసేన నెగ్గుకు రావాలంటే ఇప్పుడున్న నాయకత్వం బలం సరిపోదన్న అభిప్రాయం రాజకీయ విశ్లేషకుల్లో వ్యక్తమవుతోంది. జనసేనకు ఉన్న బలమంతా అబిమానులే. అబిమానుల బలంతోనే పార్టీని బలోపేతం చేయాల్సి ఉంది. ఆ దిశగా అడుగులు వేసే బలమైన నాయకత్వం ఇక్కడ కరువైంది. గ్రామస్థాయిలో క్యాడర్ బలోపేతం చేయడం, పార్టీ కార్యవర్గం ఏర్పాటు చేయడం వంటి ప్రక్రియ చేపట్టే పరిస్థితి కానరాకపోవడంతో పార్టీ కేవలం అబిమానులపైనే ఆదారపడాల్సిన స్థితి కనిపిస్తోంది. తటస్థ ఓటర్లను, ప్రత్యర్థి పార్టీయులను తమవైపు తిప్పుకునే బలమైన నాయకత్వం మాత్రం కనిపించకపోవడంతో పార్టీకి జవసత్వాలు నిండే స్థితి మృగ్యమైందనే చెప్పాలి. ఇటీవల జనసేనలోకి ముగ్గురు నాయకులు చేరి చీపురుపల్లి జనసేన బాద్యతలను తమ భుజస్కందాలపై వేసుకున్నారు. ఆది నుంచి జనసేనలో ఉన్న మరోనాయకుడు ముగ్గురిలో ఒక నాయకుడ్ని వ్యతిరేకిస్తూ ఉన్నారు. వేరే పార్టీ నుంచి జనసేన లో చేరిన ఆ నేత ఆది నుంచి ఉన్న జనసైనికుల్ని పట్టించుకోకపోవడంతో పాటు ఒక వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు కొందరు జనసైనికులు బాహాటంగా ఆరోపణలు చేస్తున్నారు. పార్టీ బలోపేతమే దిశగా ఐక్యతతో ముందుకు వెళ్ళాలిస ఉండగా ఆదిలోనే జనసనేనలో గ్రూపులు, వర్గాలు కొనసాగడంతో పార్టీపై ప్రజల్లో చులకన బావం ఏర్పడే స్థితి ఎదురయ్యే అకాశాలున్నాయి. చీపురుపల్లి జనసేన పార్టీ పటిష్టానికి, ప్రత్యర్థి పార్టీలను ఎదుర్కొవాలంటే ఇక్కడకు బలమైన నాయకుడు అవసరం కనిపిస్తోంది. అలాగే జనసైనికుల్ని నిలుపుకుని పార్టీ కార్యవర్గాలు ఏర్పాటు చేయాలి. ఇప్పుడున్న అసంతృప్తుతో ఏక తాటిపైకి తేవాలి. అప్పుడే పార్టీకి ప్రజల్లో ఆదరణ ఉంటుంది.

## మహిళా సమాఖ్యను పరిశీలించిన డిఆర్‌డిఎ పిడి



**కురుపాం, నవంబర్ 4 ప్రభాతవార్త :** కురుపాం మండల మహిళా సమాఖ్యను పార్వతీపురం మన్యం జిల్లా డిఆర్‌డిఎ ప్రాజెక్టు అధికారి పి.కిరణ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. డిఆర్‌డిఎ వైఎస్సార్ క్రాంతి పథంలో జరుగుతున్న పనులపై పరిశీలించడం జరిగింది. సిబ్బందితో ప్రాజెక్టు కార్యక్రమాలపై జగనన్న తోడు వైఎస్సార్ చేయూత, స్త్రీనిది రికవరీ ఎమ్మెల్సీ ఓటరు నమోదుపై సమీక్షా సమావేశం జరిగింది. ఎపిఎంఇ వెంకట కిశోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చాలి



### – నాబార్డు డిడిఎం నాగార్జున

**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 4 ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతో పాటు వివిధ రంగాల్లో ప్రతిభ సాధించాలని నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ నాగార్జున అన్నారు. నాబార్డు విజిలెన్స్ అవేర్‌నెస్ -2022 భాగంగా విజయనగరంలో ఉన్న కేంద్రీయ విశ్వవిద్యాలయం విద్యార్థులకు క్విజ్‌పోటీలు, ఖోఖోగేమ్స్ తదితర పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభను కనబరుచుకుని అంతర్గత సామర్థ్యాలపైన కూడా దృష్టిసారించాలన్నారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రిలికి ఉమెన్ వెల్ఫేర్ అసోసయేషన్ కార్యదర్శి మాధవి కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇక్రాప్ చేసుకున్న రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు



**రామభద్రపురం, నవంబర్ 4 ప్రభాతవార్త :** ఇ-క్రాప్ చేసుకున్న రైతుల వద్ద నుంచి దాన్యం కొనుగోలు చేస్తామని జిల్లా సివిల్ సప్లయి మేనేజర్ కె.మీనాకుమారి చెప్పారు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆరు పంచాయతీలకు చెందిన 18 మంది వలంటీర్లకు, సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు, కోపరేటివ్ బ్యాంకు సిఇఒలకు ఖరీఫ్ సీజన్ దాన్యం కొనుగోలు ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రైతు కల్లాల వద్ద దాన్యం కొనుగోలు చేపడతామని, సాధారణ రకం క్వింటాకు 2040 రూపాయలు ఎ.గ్రేడ రకం 2060 రూపాయలు చొప్పున చెల్లిస్తామన్నారు. తూనికయంత్ర పరికరంపై దాన్యం ఏవిధంగా ఉన్నాయో తెలుసుకోవడానికి వీడియో ద్వారా తెలియజేశారు. ఎంపిడిఒ రమామణి, 18 మంది వలంటీర్లు, సచివాలయ అగ్రికల్చర అసిస్టెంట్లు, కోపరేటివ్ బ్యాంకు సిఇఒలు తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి భక్తి పరవశంలో భక్తజనం



**సాలూరు, నవంబర్ 4 ప్రభాతవార్త :** సాలూరు పట్టణం వేణుగోపాల స్వామి వారి వీధిలో ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయం ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనం కోసం శుక్రవారం వేకువ జాము నుంచి భక్తులు పోటెత్తారు. ఆలయ పూజారి శ్రీనివాసాచార్య విరవాలు ప్రకారం 1893 సంవత్సరంలో వేణుగోపాలస్వామి దేవాలయాన్ని నిర్మించి పూర్వికులు స్వామివారి విగ్రహాన్ని ప్రతిష్టించారని, వైష్ణవ సంప్రదాయ ప్రకారం ముందుగా శ్రీ వెంకటేశ్వరస్వామి లక్ష్మీ అమ్మవారిని దర్శించుకున్న తరువాత వేణుగోపాలస్వామి వారిని భక్తులు దర్శనం చేసుకుంటారని తెలిపారు. అలాగే ఆషాడ స్థితి ఏకాదశి, కార్తీక ఏకాదశి ముక్కోటి ఏకాదశి, బీష్మ ఏకాదశితో పాటుగా శ్రీకృష్ణ జన్మాష్టమి శ్రావణమాసం ధనుర్మామాసం స్వామి వారికి విశేష పూజలు జరుగుతాయన్నారు. ముక్కోటి ఏకాదశి రోజున సుమారు 20 వేల మంది భక్తుల వరకు స్వామివారి దర్శనం చేసుకుంటారని, తమని చల్లగా చూడాలని మహిళలు దీపారాధన చేసి పూజలు నిర్వహిస్తారని తెలియజేశారు.

## మైనర్లుకు వాహనాలు ఇస్తే యజమానులపై కఠిన చర్యలు



**బొండపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త :** మైనర్లకు ద్విచక్ర వాహనాలతో పాటు నాలుగు చక్రాలు నడపడానికి ఇస్తే అటు వంటి వాహన యజమానులపై కఠిన చర్యలు ఒక నుంచి తీసుకోవడం జరుగు తుందని జిల్లా ఎస్పీ ఎం.దీపికాపాటిల్ పేర్కొన్నారు. స్థానిక బొండపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పది పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. అలాంటి పరిధిల్లో నివారణ కోసం ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే ఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడపటంతో పాటు మైనర్లు వాహనాలు నడపటం వలన ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. వీటి నివారణకు గాను మైనర్లకు వాహనాలు ఇస్తే యజమాను లపై ఇక నుంచి చర్యలు తీసుకోవడంతో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టు బడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారి పైన కూడా ప్రత్యేకంగా నిఘా పెట్టడం జరుగుతుందన్నారు. స్టేషన్ పరిధిలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన సూచించడం జరిగిందని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులతో పాటు ప్రజల్లో కూడా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. రౌడీషీట్ ఉన్న వారిపై నిరంతరం నిఘా పెట్టాలని సూచించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి డిఎస్పీ మోహనరావు, గజపతినగరం సిఐ ఎస్.అప్పలనాయుడు, ఎస్ఐ రవితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అద్యక్షులుగా మంచుపల్లి



**పార్వతీపురం, నవంబర్ 4 ప్రభాతవార్త :** రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అద్యక్షులుగా మంచుపల్లి శ్రీరాములు బాద్యతలు చేపట్టిన సందర్భంగా శుక్రవారం ఎ.పి టిట్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ అబినందిస్తూ దుశ్శాలువాతో ఘన పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పేదల నుంచి సంపన్న వర్గాల వరకు అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడి వారికి వారి కుటుంబాలకు అండగా నిలిచే అత్యున్నత సంస్థ అయినటువంటి రెడ్‌క్రాస్ సంస్థకు సుపరిచితులు, అజాత శత్రువు, మంచి స్నేహశీలి, ఎందరో విద్యార్థులకు గురువు అయినటువంటి శ్రీరాములు మాస్టారు రెడ్‌క్రాస్ సంస్థకు పార్వతీపురం మన్యం జిల్లా అద్యక్షులుగా ఎన్నిక కావడం చాలా హర్షించదగ్గ విషయం అని మన జిల్లాకు అది ఎంతో గర్వకారణమని కొనియాడారు. అలాగేవారు చేసినటువంటి పలు సామాజిక కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. అలాగే పార్వతీపురంలో నిర్మించదలచిన బ్లడ్‌బ్యాంకు నాకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుంచి రెడ్‌క్రాస్ సంస్థ కావాల్సిన ఎటువంటి సహకరమైన అందించేందుకు ఈ జిల్లా వాసిగా తనవంతు తపపక కృషి చేసి చేదోడు వాదోడుగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం జమ్మానకు మంచుపల్లి శ్రీరాములు మాస్టార్ ఆత్మీయంగా తన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.బి.రావు, పెంటపాటి ముత్యాలు చుక్క లక్ష్మునాయుడు, తాడ్డి రమేష్, పలు స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద ఎత్తున వారి అబిమానులు పాల్గొనడం జరిగింది.

## రైతుభరోసా కోసం రైతులకు మరొక అవకాశం



**పాచిపెంట, నవంబర్ 4 ప్రభాతవార్త :** అర్హత కలిగి ఉండి ఇప్పటిదాకా రైతు భరోసా పొందని రైతులకు ప్రభుత్వం మరోక అవకాశాన్ని కల్పించిందని వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. అర్హులైన రైతులు అందరూ కూడా రైతు భరోసా పొందాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని ఆయన అన్నారు. పి.కొనవలస రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం రైతులతో మాట్లాడుతూ అర్హత కలిగిన రైతులు ఇప్పటి దాకా రైతుభరోసా పొందనట్లయితే రైతుభరోసా కేంద్రాలలో సరికొత్త 1బి, ఆదార్ తీసుకుని గ్రామ వ్యవసాయ సహయకులను సంప్రదించాలని కోరారు. మొదటి శుక్రవారం సందర్భంగా అని రైతుభరోసా కేంద్రాలలో గ్రామసభలను నిర్వహించడం జరిగిందని ఈ పంట నమోదులో తప్పులను పూర్తిగా సరిదిద్దడం జరిగిందని ఈ పంట జాబితాలను అన్ని రైతుభరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందన్నారు. ప్రస్తుతం వరి పంటలో దోమపోటు ఉధృతంగా ఉందని ప్రకృతి చర్య పద్దతుల ద్వారా ఎలాంటి ఖర్చు లేకుండా తూటికాడ కషాయం ఎకరానికి ఎనిమిది లీటర్లు పిచికారి చేయడం ద్వారా దోమపోటు అరికట్టవచ్చని అన్నారు. రసాయన పద్దతులలో అప్లోడ్ లేదా చెస్ మందులను పిచికారి చేయడం ద్వారా దోమపోటు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై ఇతర రైతులకు 50 శాతం రాయితీపై విత్తనాలను అందిస్తుందని కావాల్సిన రైతులు రైతుభరోసా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.నాగమణి రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ నుంచి వైఎస్ఆర్ పార్టీలో చేరికలు



**బొబ్బిలి నవంబర్4 ప్రభాతవార్త :** బాడంగి మండలం గజరాయినివలస నుంచి 12కుటుంభాలు ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు సమక్షంలో వైఎస్ఆర్ పార్టీలో చేరారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో బాడంగిమండలం గజరాయినివలసగ్రామంకు చెందిన మాజీ సర్పంచి మూడడ్లసత్యంనాయుడు ఆద్వర్యంలో తెలుగుదేశంకు కంచుకోటగా నిలిచిన కుటుంబాలు ముఖ్యమంత్రి వైఎస్ జగనన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్న సంక్షేమపథకాలు కు ఆకర్షితులై వైఎస్ఆర్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యేకు తెలియజేసారు. వీరిలో పూడి చినఅప్పలనాయుడు, పూరిడి పాపారావు, అప్పలనాయుడు.సింహచలం శ్రీనివాసరావు, తదితరులు 12 కుటుంభాల పెద్దలువచ్చి ఎమ్మెల్యే సమంక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకటమురళీకృష్ణరావు, మండల పార్టీ అద్యక్షులు శంబంగి వేణుగోపాలనాయుడు, మూడడ్ల బాస్కరరావు, పూడి జగధీష్ తదితరులు ఉన్నారు.

శ్రీకాకుళం విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త
శనివారం, 05 నవంబర్ 2022

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీగానే కొనసాగించాలి

### – సంతకాల ఫ్లక్సీని కలెక్టర్‌కు అందజేసిన టీడీపీ



**విజయనగరం (ప్రభాత వార్త) :** విజయవాడలోని డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును యధాతదంగా కొనసాగించా లని కోరుతూ విజయనగరం నియోజకవర్గ టీడీపీ ఆధ్వర్యంలో సేకరించిన సంతకాల ఫ్లక్సీని శుక్రవారం నియోజకవర్గ టీడీపీ నేతలు జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారికి అందజేశారు. ప్రముఖులను గౌరవించుకోవడం ఏనాటినుంచో వస్తున్న సాంప్రదాయమని, విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడి ఉన్న హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని ఈ సందర్భంగా కలెక్టర్‌కు టీడీపీ నేతలు విన్నవించారు. కొత్తగా కట్టిన ఇనిస్టిట్యూట్‌లకు పేర్లు పెట్టుకుంటే ఎటువంటి అభ్యంతరం ఉండబోదని అయితే డాక్టర్ ఎన్టీఆర్ పేరిట హెల్త్ యూనివర్సిటీకి ఉన్న పేరును మార్పు చేయడం సమంజసం కాదన్నారు. సరైన నిర్ణం అంతకన్నా కాదన్నారు. ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని అన్నారు. అనంతరం జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, టీడీపీ నగర పార్టీ అధ్యక్షులు కర్రోతు నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ప్రసాదుల ప్రసాద్, పార్లమెంటరీ పార్టీ మీడియా కోఆర్డినేటర్ బొద్దుల నర్సింగరావు, పార్టీ నాయకులు కంది మురళీనాయుడు తదితరులు మాట్లాడుతూ ప్రముఖులను గౌరవించుకోవడం బాధ్యత పాలకులపై ఉంద న్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చడంతో పాటు విజయనగరంలోని మహా రాజా జిల్లా కేంద్ర ఆసుపత్రిని ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిగా పేరు మార్చడం ప్రజల మనో భావాలకు ముడిపడిఉన్న అంశాలుగా పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం భేషజాలకు పోకుండా గతంలో ఏవైతే పేర్లు ఉన్నాయో వాటిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు విజ్జపు ప్రసాద్, గంటా పోలినాయుడు, కోండ్రు శ్రీనివాసరావు, మైలపల్లి పైడిరాజు, వేచలపు శ్రీనివాసరావు, పొగిరి పైడిరాజు మండల టీడీపీ నాయకులు, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ విక్రయాలపై అధికారులు ఆకస్మిక తనిఖీలు

### – సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ స్వాధీనం



**విజయనగరం కార్పొరేషన్, నవంబర్ 4 ప్రభాతవార్త :** నగరంలోని ప్లాస్టిక్ విక్రయాలను నియంత్రించేందుకు నగరపాలక సంస్థ అధికారులు నడుం బిగించారు. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం వివిధ దుకాణాలపై దాడులు నిర్వహించి విక్రయిస్తున్న సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఆదేశాలు మేరకు నగరపాలక సంస్థ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.వి.ఎస్. సత్యనారాయణ నేతృత్వంలో హెల్త్‌ఇన్‌స్పెక్టర్ లావేటి బాలకృష్ణ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ విక్రయాలపై దాడులు నిర్వహించారు. పాట్‌పాత్‌లపై నిర్వహిస్తున్న కూరగాయలు, పండ్ల దుకాణాలపైన, క్రిపాయింట్లపైన దాడులు నిర్వహించి సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికే హోల్‌సేల్ ప్లాస్టిక్ విక్రయాలను నిలిపివేసేందుకు చర్యలు చేపట్టిన నగరపాలక సంస్థ అధికారులు తాజాగా రిటైల్ దుకాణాలపైన కూడా దాడులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ప్లాస్టిక్‌ను వినియోగించడం వలన క్యాన్సర్ వంటి భయాంకరమైన రోగాల బారిన చాలామంది పడుతున్నారు. కేవలం ప్లాస్టిక్ వినియోగం వలనే ఎక్కువమంది ఈ రోగాల బారిన పడి ఎక్కువ మంది మృత్యువాత కూడా పడుతున్నారు.

## శ్రామిక సంఘం కొత్త కార్యవర్గాన్ని గుర్తించండి

### జెసిఎల్‌కు సంఘం నాయకుల వినతి



**నెల్లిమర్ల,నవంబరు 4 ప్రభాతవార్త :** నెల్లిమర్ల జూట్‌మిల్లు సమస్యలపై ఇకపై శ్రామిక సంఘం కొత్త కార్యవర్గాన్ని అధికారికంగా గుర్తించాలని,అలాగే సంప్రదింపులు జరపాలని ఆ సంఘం అద్యక్ష, కార్యదర్శిలు చిక్కాల వెంకటగోవిందరావు, మద్దిల వెంకటరమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సముద్రపు సత్యనారాయణ తదితరులు కార్మిక శాఖ విశాఖపట్నం జాయింట్ కమీషనర్ మాత రామారావుకు సూచించారు.శ్రామిక సంఘం కొత్త కార్యవర్గం ఇటీవల ఎన్నికయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్త కార్యవర్గం శుక్రవారం విశాఖలోని జెసిఎల్ రామారావును మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్త కార్యవర్గ కమిటిని, మద్దతునిచ్చిన కార్మికుల సంతకాల పత్రాలను ఆయనకు అందజేశారు.కార్మిక సమస్యల పరిష్కారానికి తమ కొత్త కార్యవర్గాన్ని అధికారికంగా గుర్తించాలని వారు కోరారు. ఇందుకు జెసిఎల్ ఆమోదం తెలిపినట్లు అధ్యక్షుడు గోవిందరావు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, సత్యనారాయణ ఇక్కడి విలేకర్లకు వివరించారు.అలాగే వీరు విజయనగరం లోని కార్మిక శాఖ అసిస్టెంట్ కమిషనర్‌ను కూడా కలిసి ఈ పత్రాలను అందజేసినట్లు తెలిపారు. జెసిఎల్ రామారావును కలిసిన వారిలో గోవిందరావు, సత్యనారాయణ, వెంకటరమణలతో పాటు సంఘం ప్రతినిధులు వరహాలరెడ్డి, అప్పారావు,రామారావు, ప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

## భూదేవిపేట గ్రామస్తుల నిజాయితీ

### దొరికిన సొమ్మును అందజేసి ప్రశంసలు అందుకున్నారు



**గజపతినగరం, నవంబరు 4 ప్రభాతవార్త :** స్థానిక పెట్రోలు బంక్ వద్ద తమకు దొరికిన 60 వేల రూపాయిల నగదును పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నారు మండలంలోని భూదేవిపేట గ్రామానికి చెందిన పడాల గజపతి, మొకర అప్పారావు. పోలీసుల ద్వారా బాధితునికి అందించి ప్రశంసలు అందుకున్నారు. ఈ సంఘటన గజపతినగరంలో శుక్రవారం జరిగింది.తమ బండికి పెట్రోలు వేయించేందుకు గజపతి,అప్పారావు కలిసి గజపతినగరంలోని పెట్రోల్ బంకు వెళ్లారు. అక్కడ వారికి 60 వేల రూపాయిల తో ఉన్న బ్యాగు దొరికింది. వెంటనే ఆ సొమ్మును వారు కాజేయకుండా తమ గ్రామ సర్పంచ్ కనకల సుబ్రహ్మణ్యంకు తెలియజేసి ఆయన ద్వారా గజపతినగరం సర్కిల్ ఇనస్పెక్టర్ లెంక అప్పలనాయుడుకు సమాచారం అందించారు. అలాగే సర్పంచ్ సుబ్రహ్మణ్యం సూచనల మేరకు ఆ సొమ్మును సిఐకు అప్పగించారు. వెంటనే పోలీసులు విచారణ చేసి డబ్బు పోగొట్టుకున్న వ్యక్తిని గుర్తించారు. ఆయనను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి గజపతి, అప్పారావుల సమక్షంలో సొమ్మును బాధితునికి అప్పగించారు. దీనితో బాధితులతో పాటు సిఐ అప్పలనాయుడు, ఎస్ఐ గంగరాజు, పోలీసు సిబ్బంది గజపతి, అప్పారావులను అభినందించారు.

## ఈర్లే అనురాధకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొరబాబు

కె కోటపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త





జిల్లా పరిషత్ స్త్రీ శిశుసంక్షేమ శాఖ చైర్మన్ కోటపాడు జడ్ పీటీసీ ఈర్లే అనురాధ జన్మదినోత్సవం సందర్భంగా లంకవాని పాలెం సర్పంచ్ వేచలపు దొరబాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదినోత్సవం శుభాకాంక్షలు తెలిపినట్లు స్థానిక విలేకరులకు తెలిపారు. శుక్రవారం ఆమె నివాసంలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు కుమార్తె కోటపాడు జడ్పిటిసి అనురాధ జన్మదినోత్సవ పురస్కరించుకొని కె కోటపాడు నుండే కాకుండా మాడుగుల నియోజకవర్గం నుంచి వైసీపీ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపినట్లు లంకవానిపాలెం సర్పంచ్ దొరబాబు తెలిపారు.

## పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న రొంగలి జగన్నాధం

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం శృంగవరపు కోట నియోజకవర్గంలో శృంగవరపుకోట సర్పంచ్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో చురుకుగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాధం పాల్గొని పట్టభద్రులకు అవగాహన కల్పించి ఓటర్ నమోదు చేయుటకు డిగ్రీ ఉత్తీర్ణత పొందిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేయించు కోవాలని అలాగే ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

## అగనంపూడి పరిధిలో ఉన్న స్కూలు విశాఖ జిల్లాలో విలీనం చేయండి

అగనంపూడి, ప్రభాతవార్త



అగనంపూడి రెవెన్యూ పరిధిలో ఉన్న అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఉన్న జడ్పీ,ఎంపీపీ పాఠశాలలో విశాఖ జిల్లాలో విలీనం చేయాలి అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి బి లింగేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన అగనంపూడి అఖిలపక్ష నాయకులు అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి బి లింగేశ్వర్‌రెడ్డిని అగనంపూడి అఖిలపక్ష నాయకులు కలిసి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ శాఖామాత్యులు గుడివాడ అమర్నాథ్ అగనంపూడి రెవెన్యూ పరిధిలో ఉన్న లేమర్తి పినమడక జిల్లా పరిషత్ హై స్కూల్ లను దిబ్బపాలెం పెదమడక దొంకాడ లేమర్తి అప్పవానిపాలెం ఎంపీపీ పాఠశాలలను అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో ఉన్నటువంటి పై స్కూలును విశాఖ జిల్లా గాజువాక మండలంలో విలీనం చేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఇచ్చిన లేఖను అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారికి అందజేయడం జరిగింది. ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ పరవాడ మండల పరిధిలో ఉన్న ఈ పాఠశాలలపై పర్యవేక్షణ లోపం అభివృద్ధి మరియు అక్షయ పాత్ర మిడ్ డే మీల్స్ కూడా విద్యార్థులకు లేక ఇబ్బంది పడుతున్నారు. పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం చేపట్టి సుమారు నాలుగు దశాబ్దలు అవుతున్నందున శిథిలావస్థలం అయి నవంబర్ రెండో తారీఖున సాయంత్రం విద్యార్థులు లేని సమయంలో కూలిపోవడం జరిగింది. అదే విధంగా సుమారు 5సంవత్సరాల క్రితం పునాదులు తీసిన రెండో భవనాలు పనులు నిర్వహించకపోవడంతో స్లాబ్ పూర్తిగా పాడైపోయినది కావున పాఠశాలను పూర్తి స్థాయిలో డిస్మెంటలు చేసి నూతన తరగతి గదులు నిర్మించాలని కోరడమైనది అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి బి లింగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో బైఫ్రికేషన్ అయినప్పటికీ పైన ఉదాహరించిన పాఠశాలలో పరవాడ మండలం అనకాపల్లి జిల్లాలోని కొనసాగుతున్నాయని పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరవాడ మండలం అనకాపల్లి జిల్లాలోని కొనసాగుతున్నాయని పినమడక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నాడు నేడు అభివృద్ధి కార్యక్రమాల్లో 86లక్షలు విడుదల చేయడం జరిగిందని పరవాడ మండలానికి పూర్తిస్థాయిలో మండలం విద్యాశాఖ అధికారిని నియమించడం జరిగిందని అనకాపల్లి జిల్లాలో 1152ఎంపీపీ పాఠశాలలు 341 అప్పర్ ప్రైమరీ స్కూల్స్ 431 జిల్లా పరిషత్ పాఠశాలలో కలిగి ఉన్నాయని పరవాడ మండలం పరిధిలో ఉన్న అగనంపూడి రెవెన్యూలో ఉన్న పాఠశాలలను విశాఖ జిల్లాలో విలీనం చేయుటకు మంత్రి గుడివాడ అమర్నాథ్ ఇచ్చిన లేఖను రాష్ట్ర విద్యాశాఖ పంపడం జరుగుతుందని అన్నారు. పినమడక పాఠశాల కూలడం నా దృష్టికి వచ్చిందని దానిపై తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బొబ్బరి అర్జున తెలుగుదేశం పార్టీ నాయకులు అండబోయిన మంగరాజు జనసేన పార్టీ నాయకులు బుదిరెడ్డి అప్పారావు, విశాఖ అనకాపల్లి ఉమ్మడి జిల్లాల ఓబిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తోకడ రాము తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక

### -విశాఖ జిల్లా అధ్యక్షుడిగా అభిషేక్

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



తెలుగు క్రైస్తవ పరిరక్షణ వేదిక విశాఖ జిల్లా అధ్యకునిగా నగరానికి చెందిన దైవ సేవకుడు అభిషేక్ నియమితులయ్యారు. గురువారం క్రైస్తచర్చిలో 7వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రైస్తవ పరిరక్షణ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వేము మాణిక్యరావు రెవరెండ్ ఎంఎ పాల్, చేతుల మీదుగా ఈ నియామక పత్రాన్ని అందజేశారు. ఎమేజింగ్ లవ్ మినిస్ట్రీస్ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ అభిషేక్ తన నియమాకం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. రెవరెండ్ ఎం ఎ పాల్ దైవ సందేశాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మురళీమోజెస్, జాతీయ అధ్యక్షుడు పిడుగు విజయ్‌కుమార్, అధిక సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అభిషేక్ ఆలపించిన క్రైస్తవ భక్తి గీతాలు అందరిని అలరించాయి.

## టీడీపీ నాయకులను అక్రమంగా అరెస్టును ఖండిస్తూ నిరసన కార్యక్రమం

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడుని వారి కుమారుడని అన్యాయంగా అక్రమంగా అరెస్టును విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు అధ్యక్షులు మోర్త రాజారావు ఆధ్వర్యంలో కంచరపాలెం శ్రీ ఆంజనేయస్వామి ఎన్‌హెచ్-5 రోడ్ వద్ద అక్రమ అరెస్టును ఖండిస్తు అయ్యన్నపాత్రడు, వారి కుమారుడిని విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ నిరసన కార్యక్రమం జరిగింది. అంబేద్కర్ ఎస్టేట్ సంగ అధ్యక్షులు సీనియర్ నాయకులు వేగి శేషగిరిరావు, అంబేద్కర్ ఎస్టేట్‌సంగ కార్యదర్శి, బూత్ కన్వీనర్ తమద వెంకటేశ్, వార్డు ఉప అధ్యక్షులు ఏఎస్ మణి, వార్డు జాయింట్ కార్యదర్శి పిల్లి బాబీ, వార్డు బీసీ సెల్ అధ్యక్షులు కొరిబిల్లి రాజేశ్వరరావు, దేవుపల్లి, నాగరాజు, దిగుమర్తిరాజు, బండరాజు తదితరులు పాల్గొన్నారు.

## జైలు సిబ్బంది ఆర్థిక సాయం

ఆరిలోవ, నవంబర్ 4, ప్రభాతవార్త



విశాఖ కేంద్ర కారాగారంలో వార్డర్‌గా పనిచేస్తున్న లక్ష్మణ్‌రావు కుమారుడైన అదిత్యారాంకు గుండెకు సంబంధించిన వ్యాధి (బ్రాంకో న్యుమోనియా)తో బాధపడుతుండడంతో జైల్‌శాఖ సిబ్బంది గార్డింగ్ ఫోర్స్ యూనియన్ తరుపున రోగి వైద్యానికి రూ.1,89,000 ఆర్థిక సాయం అందజేసి చేయుతగా నిలిచారు. పర్యవేక్షణాధికారి ఎస్. రాహుల్ చేతులు మీదుగా ఈ నగదుని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సెక్రటరీ సతీష్, ట్రెజరర్ నూరాడ రాజు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈర్లే అనురాధ జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు








కె.కోటపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ చైర్మన్ కోటపాడు జడ్పిటీసీ, రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు తనయు ఈర్లే అనురాధ జన్మదినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టిన రోజు సందర్భంగా ఆమె పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అన్నసమారాధన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆమె గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొని ప్రతి ఇంటికి వెళ్ళి స్వయంగా వెళ్లి వైసీపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సరిగా అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరికి జగనన్న సంక్షేమ ఫలాలు అందజేయటం తన లక్ష్యంగా ఆమె తెలిపారు. కె కోటపాడు నుండే కాకుండా మాడుగుల నియోజకవర్గం నుండి వైసీపీ శ్రేణులు, మహిళలు పెద్ద సంఖ్యలో జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# 45వ వార్డులో ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కె కె రాజు





అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

త్వరలో జరగబోయే ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గం లో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో చురుకుగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం 45వ వార్డు నరసింహనగర్ రైతు బజార్ దగ్గర జరుగుతున్న శిబిరాల వద్దకు కె కె రాజు వెళ్ళి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్ వార్డు ప్రెసిడెంట్ పైడి రమణ, కొరుపోలు నాయుడు, దుర్గ భరత్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా విజిలెన్స్ వారోత్సవాలు

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త




విజిలెన్స్ అవినీతి నిఘా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం స్థానిక డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వ్యాసరచన, వకృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ప్రిన్సిపాల్ డా.ఐ. విజయబాబు మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడమే యువత కర్తవ్యమని దేశము అత్యున్నత స్థానానికి వెళ్లాలంటే అవినీతిని నిర్మూలించడం ఒకటే మార్గం అని, విద్యార్థులు ఈ వయస్సు నుంచే అవినీతిపై ప్రశ్నించే ధోరణిని నేర్చుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విజిలెన్స్ విభాగంకు చెందిన డిప్యూటీ మేనేజర్ పి సుధాకర్ మాట్లాడుతూ విజిలెన్స్ వారోత్సవాలలో అవినీతి అంటే ఒక డబ్బుతో మాత్రమే కాదని వ్యక్తులు, వ్యవస్థలోని సమూల మార్పుల కోసం లంచగొండిలకు వ్యతిరేకంగా పనిచేయాలని అన్నారు. సందర్భంగావిద్యార్థులకు వివిధ పోటీలలో పాల్గొనే విధంగా ప్రోత్సహం కల్పించారు ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.పి ఉమామహేశ్వరరావు, డా.వి సుదీర్, కామర్స్ విభాగానికి చెందిన డా.జి.రాజకుమార్, డా. డి మురళీధర్, ఉన్నత భారత అభియాన్ సమన్వయకర్త డా.ఎస్ వి రామారావు, జెకెసి కోఆర్డినేటర్ డాక్టర్ జి రాజశేఖర్, ఐ క్యూ ఏ సి సమన్వయకర్త డా.సిహెచ్ లలిత, వివిధ విబాగాలకు చెందిన అధ్యాపకులు విద్యార్థులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## పిఎం, సీఎం పర్యటనను విజయవంతం చేయండి

### రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పిలుపు

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



ఈనెల 11, 12 తేదీల్లో విశాఖపట్నం విచ్చేయుచున్న భారతప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పిలుపు నిచ్చారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోగల కార్పొరేటర్లతో కలిసి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా మనుక్, అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్స్ సార్ పిల్లి గోవింద్, బర్కత్ ఆలీ, కార్పొరేటర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వైభవ సన్నిధిలో కార్తిక శుద్ధ ఏకాదశి మహోత్సవాలు





అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త

విశాఖ జిల్లా, నగరం కప్పరాడ యెన్ జి జి ఓ ఎస్ కాలనీ లో వేంచేసియున్న శ్రీ వైభవ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం శుద్ధ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం 9గంటల నుంచి శ్రీవారి కి తులసి దళములతో అర్చన మంగళాశాసములు, త్రిర్ధ ప్రసాద్ గోష్టి జరిగింది. సాయంత్రం ఆకాశదీపారాధన ప్రారంబించారు. అనంతరం శ్రీ స్వామి వారి సన్నిధిలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు పవిత్రోత్సవాలు భాగంగా నిర్వహించునున్న అధ్యాత్మిక ప్రవచనాలు, శివపార్వతి కళ్యాణం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి ప్రసాద్, ఆలయ అర్చకులు వాసుదేవాచార్యులు శేషాచార్యులు, నిర్మాణ కమిటీ వారు భక్తులు సమక్షంలో ప్రసాదం అందించారు.అనంతరం ఆధిక సంఖ్యలో కార్యక్రమాలు పాల్గొన్న భక్తులకు మంచి నీటి సౌకర్యాలు, పెండల్స్ ఏర్పాటు చేశారు.

## అఖిల భారత సాంకేతిక సమాఖ్య ఆర్థిక సాయంతో అంతర్జాతీయ సదస్సు

అల్లిపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



స్థానిక అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీస్ పురోగతి అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల అంతర్జాతీయ సాంకేతిక సదస్సును ప్రఖ్యాత ప్రభుత్వ రంగసంస్థ బిఎస్ఎన్ఎల్ ఉన్నాతాధికారి ఎం సత్యప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన ప్రోరంబోత్సవంనకు కళాశాల ప్రధానా ఆచార్యులు కాల్వ రామకృష్ణ అధ్యక్షత వహించారు. కళాశాల అకాడమిక్ హెడ్ ఈసీఈ విభాగపు ఆచార్యులు డాక్టర్ వి రాజ్యలక్ష్మీ ఈసదస్సుకు సమన్వయకర్త గా వ్యవహరించారు. ముఖ్య అతిధిగా సత్యప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ కమ్యూనికేషన్ టెక్నిక్స్ ఆధునిక యుగంలో ఏ విధంగా అభివృద్ధి చెందిందో బిఎస్ఎన్ఎల్ సంస్థ మారుమూల ప్రాంతాలుకు కూడా తమ డిజిటల్ సేవలను ఏ విధంగా అందుబాటులో తీసుకొచ్చిందో వివరించారు. ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ పురోగతిని వివరించారు. బిఎస్ఎన్ఎల్ లో వాడే ఆధునిక టెక్నాలజీని విద్యార్థులకు అందుబాటులో ఉంచి శిక్షణ ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ కాల్వ రామకృష్ణ మాట్లాడుతూ సరికొత్త సాంకేతిక అంశం 4నానో మీటర్స్ టెక్నాలజీ గురించి వివరించారు. అనంతరం విద్యార్థులుర, అధ్యాపకులు రాబోయే 10సంవత్సరాలు భవిష్యత్తు అవసరాలు గుర్తుపెట్టుకొని కమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ రంగంలో పరిశోధన సాగించాలని తెలిపారు. డా.రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రెండు రోజుల్లో కార్యరక్రమం యొక్క ప్రణాళికను సభ వివరించారు. ఈకార్యక్రమంనకు ఆర్థిక సహాయం అందించిన ఏఐసిటిఈ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసీఈ విభాగపు అదిపతి బండి జగదీష్ మాట్లాడుతూ ఈసదస్సు ను అధ్యాపకులందరూ ఉపయోగించుకొని వారి మేదస్సును సాంకేతికంగా, విభాగంలో జరుగుతున్న అభివృద్ధి ని అవగామన కల్పించుకోవాని తెలియజేశారు. ఈసదస్సులో వివిధ దేశాలకు చెందిన అధ్యాపకులు ఆన్లైన్లో పాల్గొంటారని తెలిపారు. ఈసదస్సులో వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు ఆఫ్లైన్ మరియు ఆన్లైన్లో సుమారు గా 135మంది పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, **ADIBHATLA VENKATA RAMANAMMA** S/o Adibhatla Venkata Cheyanulu, R/o Fno.404, Kanderi Residency, Gollala Yendada, Vizag Changing My Name From Adibhatla Venkata Ramanamma To Adibhatla Venkata Ram Mohan Henceforth Being Called As **ADIBHATLA VENKATA RAM MOHAN** For All Purposes.

(Ro.No.37450)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

అమృతమూర్తికి అశ్రునివాళి



మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, కల్మషం ఎరుగని మంచి మనస్సుతో మాకు ప్రేమానురాగాలు పంచి, ఎదుటివారి మోహంలో చిరునవ్వులు పూయిస్తూ... అందరి హృదయాలలో సుస్థిరస్థానం సంపాదించిన మీరు మానుండి భౌతికంగా దూరమైనా మీ మధుర స్మృతులు మా మదిలో సదా పదిలం. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

ఇట్లు...

కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది. 06-11-2022 ఆదివారం సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్, మాధవ కార్ డెకార్స్ ప్రక్కన, మాధవధార, విశాఖపట్నంలో జరుపబడును.

కీ.శే. చౌదరి కళ్యాణ్ కుమార్ గారు

MD, మాధవ కార్ డెకార్స్, మాధవధార

జననం: 26-01-1972 మరణం: 22-10-2022

## కలగా మిగిలిన రైతు బజార్ ఏర్పాటు

**వైసిపి మండల ప్రధాన కార్యదర్శి కోన శ్రీనివాసరావు**

ఆనందపురం నవంబర్ 4, ప్రభాతవార్త



ఆనందపురం కూడలి సమీపంలో రైతు బజార్ ఏర్పాటు చేసి కాయగూరలు నిత్యావసర సరుకులు అమ్మే విధంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు భీమిలి శాసన సభ్యులు అనేకసార్లు మొరపెట్టుకున్నా నేటికి కలగానే మిగిలిపోయిందని వైఎస్ఆర్సిపి మండల ప్రధాన కార్యదర్శి కోన శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం జరిగిన మండల సర్వసభ సమావేశంలో శాసనసభ్యులు దృష్టికి ఈ విషయంపై తీసుకువెళ్లిన దరఖాస్తు ఇచ్చి వెళ్ళిందని చెప్పడంతో అధికార పార్టీ నాయ కులు ఆయనతో వాగ్వాదం చేయకుండా ఉండిపోయారు. ఆనందపురం పూల మార్కెట్ కాయ గూరల మార్కెట్ కు ఉత్తరాంధ్రలోనే మంచి పేరు ఉంది. అయితే నిత్యావసర సరుకులు, కాయ గూరలు మాత్రం సిటీలో నెట్టు కున్నా దారుణంగా ఉన్నాయి. ఇక్కడ పంటలు పండిస్తున్న రైతుల కు కూడా కాయగూరలు కొనుక్కోవడానికి భయపడవలసిన పరిస్థితి నెలకొంది. గ్రామాల్లో కాయ గూరలు పండిస్తారనే మాటే గాని కొనుక్కుంటేనే గాని ధరలు మాత్రం అధికంగా ఉంటున్నాయి. ఈ ప్రాంతంలో రైతు బజార్లు ఏర్పాటు చేసి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కాయగూరలు నిత్యావసర సరుకులు అందించినట్లయితే సామాన్య ప్రజానీకానికి ఎంతో ఉపయోగంగా ఉం టుందని వారు పేర్కొన్నారు. రైతుబజార్లు ఏర్పాటు చేయడానికి శాసనసభ్యులు చొరవ చూపి ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆనందపురం నవంబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగునని విద్యుత్ శాఖ ఏఇ సురేష్‌కుమార్ తెలిపారు. గొట్టిపల్లి, కుసులవాడ, చందక గ్రామాలన మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గం.ల నుండి మధ్యాహ్నం రెండు గం.ల వరకు విద్యుత్తుకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

## వైకాపా ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి ఏం చేశారు

**జిల్లా కాపు సంక్షేమ అధ్యక్షులు దూనబోయిన రమణ**



చింతపల్లి నవంబరు 4 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం కాపు సామాజిక వర్గానికి ఇప్పటివరకు ఏం చేశారో చెప్పాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కాపు సంక్షేమ అధ్యక్షులు, వినియోగదారుల హక్కుల సంస్థ కన్వీనర్ దూనబోయిన రమణ అన్నారు. శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ కాపుల కోటలో మంత్రి పదవులు పొందిన వారు కాపుల సంక్షేమానికి ఏం చేశారో చెప్పాలన్నారు. గత కొన్ని రోజుల క్రితం కర్ణాటక ప్రభుత్వం 56 శాతానికి రిజర్వేషన్ పెంచిందన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఇంతవరకు అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం కాపులకు ఇచ్చిన ఐదు సంవత్సరాల రిజర్వేషన్లు మీరు ఎందుకు రద్దు చేశారని ఆయన ప్రశ్నించారు. కాపు కార్పొరేషన్‌కు ఏడాదికి రెండు వేల కోట్లు ఇస్తానన్న సీఎం ఎందుకు ఇంతవరకు విడుదల చేయ్యలేదన్నారు. ముఖ్యమంత్రి హామీ మేరకు నాలుగేళ్లకు బాకీ పడిన 8 వేల కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారో కాపుమంత్రులు చెప్పాలని అని తెలిపారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన 540 కాపు సామాజిక భవనాలు నిర్మాణాన్ని ఎందుకు రద్దు చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. 2019లో మెజార్టీ కాపులు వైకాపాకు మద్దతు తెలిపినందుకు కాపు నేస్తం లబ్ధిదారులను సుమారు 40 వేల మందిని ఆ పథకానికి దూరం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో కాపు యువకులపై వైకాపా ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని ఆయన తెలిపారు. కాపులు అంటే ఆవేశపరులే కాని అవినీతిపరులు కాదన్నారు.

## ఐసిడిఎస్ సేవలు సద్వినియోగం చేసుకోండి

**ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సూర్యలక్ష్మి**

చింతపల్లి నవంబరు 4 ప్రభాతవార్త



చిన్నారులు మొదలు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకునే పోషకాహారం పెంపొందించుకోవాలని ఆ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి అన్నారు. స్థానిక ఐసిడిఎస్ ఇన్‌చార్జ్ సిడిపిఓ రమ్యతో కలిసి మండలంలోని అన్నవరం పంచాయితీలో శుక్రవారం ఆమె సుడిగాలి పర్యటన చేశారు. ఈ క్రమంలో ముందుగా కొత్తూరు బయలు, కుమ్మరి వంచుల గ్రామాలలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. అనంతరం అదే కుమ్మరి వంచుల, చౌడు రాయి, కుర్మన్నపాకల, అన్నవరం అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన ఆమె ఆయా అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ద్వారా ప్రీ స్కూల్ చిన్నారులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో చిన్నారుల హాజరు, అదేవిధంగా గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సరుకుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐసిడిఎస్ ద్వారా చిన్నారులకే గాక, గర్భిణులు, బాలింతలకు తద్వారా నవజాత శిశువులకు పోష్టిక ఆహారాన్ని అందిస్తున్న ఏకైక సంస్థ ఐసిడిఎస్ అన్నారు. గ్రామ గ్రామాన అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేసి చిన్నారులకు ప్రాథమిక విద్యతో పాటు, పోష్టిక ఆహారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. అదే క్రమంలో నాడు నేడు ద్వారా అవసరమైన చోటల్లా అంగన్వాడీలకు పక్కాభవనాల నిర్మాణాలను చేపడుతున్నామని, ఇందులో భాగంగానే కొత్తూరు బయలు, కుమ్మరి వంచుల గ్రామాలలో అంగన్వాడీ పక్కా భవన నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## మెగా సదరం క్యాంప్



చింతపల్లి నవంబరు 4 ప్రభాతవార్త

చింతపల్లి మండల కేంద్రంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ మరియు గ్రామ వార్డు సచివాలయ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో చింతపల్లి జికె వీధి కొయ్యూరు మండలాల దివ్యాంగుల గుర్తింపు నిమిత్తం మెగా సదరం క్యాంప్ జరిగింది. గ్రామ వార్డు సచివాలయం కమిషనర్ వికాస్ మర్మత్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలామంది దివ్యాంగులకు సదరన్ సర్టిఫికెట్లు అవసరం ఉంది. వారు విశాఖపట్నం వెళ్లాలంటే చాలా కష్టం కనుక ఇక్కడ పెట్టడం జరిగింది. తక్కువ టైంలో ఇక్కడ సదరు క్యాంపు నిర్వహించడం జరిగింది. దివ్యాంగులందరు ఈ సదరన్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. దివ్యాంగులకు సదరన్ క్యాంప్ ఏర్పాటు చేసి దాదాపు 800 మంది దివ్యాంగులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. డాక్టర్లను కూడా ఏర్పాటు చేశారు. అన్ని సౌకర్యాలు దివ్యాంగులకు కల్పించామన్నారు. రెండు మూడు గంటల్లో డాక్టర్ చెక్ చేసి సర్టిఫికెట్లు ఇస్తారు. ఇంకా రెండు రోజులు ఉంటుంది కావున అందరూ దివ్యాంగులు ఉపయోగించుకోవాలన్నారు. చింతపల్లి ఎఎస్పి మాట్లాడుతూ చింతపల్లి మండలం బలహీనమైంది నడవలేని స్థితిలో ఉన్న దివ్యాంగులను చూశానని అప్పటి నుండి సదరన్ క్యాంప్ పెట్టాలని ఆలోచనతో అధికారులను సంప్రదించామని ఇంతకు ముందు విశాఖపట్నం వెళ్ళి సదరన్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని ఆ పరిస్థితి లేకుండా డాక్టర్లను ఇక్కడికేసుకు వచ్చిన కొద్ది సేపటికి సర్టిఫికెట్ అందచేయడం జరుగుతుందని చింతపల్లి ఎఎస్పి ప్రతాప్ శివకిషోర్ అన్నారు. సబ్ కలెక్టర్ అభిషేక్ మాట్లాడుతూ సదరన్ సర్టిఫికెట్ పొందలేని వారు ఉంటే త్వరలో పాడేరు కేంద్రంలో క్యాంప్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈకార్యక్రమములో డి.ఎల్.పి.ఒ.కుమార్, తహశీల్దారు ఎస్.వి.ఎల్ ప్రసాద్, ఎంపిడిఒ రమేష్, సి.ఐలు కె.రమేష్, అశోక్ కుమార్, ఎస్ఐలు చింతపల్లి, అన్నవరం, జికె వీధి, సాయికుమార్, ఆడిషనల్ డీఎంహెచ్ఓ లీలా ప్రసాద్, ఎంపీపీ అనూషదేవి జెడ్పిటిసి బాలయ్య సర్పంచ్ దురియా పుష్పలత పలువురు ఎంపిటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంకులో రిటైల్ ఋణమేళా

పీఎం పాలెం, నవంబర్ 4 ప్రభాతవార్త




యూనియన్ బ్యాంక్, పీఎం పాలెం శాఖలో రిటైల్ ఋణమేళాను శుక్ర వారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి డిప్యూటీ రీజనల్ అధికారి ఎస్ఎస్ మూర్తి ముఖ్య అతిథిగా విచ్చేసి యూనియన్ బ్యాంకులో అతి తక్కువ వడ్డీ రేట్లతో ప్రాసెసింగ్ ఛార్జీలు లేకుండా సొంతయే గృహ, వాహన ఋణాలను మం జూరు చేస్తున్నామని, వ్యక్తి గత ఋణాలను డిజిటలైజేషన్ ద్వారా అర్హత కలిగిన వారి యస్ఎస్ఎక్సిట్ ద్వారా పొందవచ్చని తెలిపారు. విదేశీ విద్యకు సెక్యూరిటీ లేకుండా ఋణాలను పొందవచ్చని తెలిపారు. ఈ రోజు 18 మందికి సుమారు 10 కోట్ల వరకు మంజూరు పత్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ జి.సుందర మేనేజర్ బి.రవికుమార్, అధికారులు, ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## వట్టిచెరివిలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

జి.మాడుగుల, నవంబర్ 4 ప్రభాతవార్త



జై మాడుగుల మండలం జి మాడు గుల గ్రామపంచాయితీ పరిధిలో వట్టిచెరివి గ్రామంలో శంకుస్థాపన సిసి రోడ్డుకు సర్పంచ్ మూడు రాం బాబు ఎంపిటిసి విజయ్ కుమార్ అలాగే అడప బాబురావు కే రాజు ప్రవీణ్ సాయి ఇంజనీరింగ్ అసిస్టెంట్ సతీష్ పిఎస్ఎస్ చైర్మన్ మచ్చ కొండల నాయుడు తదితరులు చేశారు.

## రైల్వేగేట్ వద్ద ప్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు పునఃప్రారంభం

**రూ.8 కోట్ల 10లక్షలతో చేపట్టనున్న నిర్మాణ పనులు**

యలమంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త



యలమంచిలి-అనకాపల్లి రైల్వే గేటు వద్ద గత కొన్ని సం.లుగా ఆగిపోయిన ప్లై ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను శుక్రవారం నాడు యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమాకుమారి, ఎంపిపి గోవింద్‌లు కొబ్బరికాయ కొట్టి పునఃప్రారంభించారు. సుమారు రూ.35 కోట్ల వ్యయంతో ప్లై ఓవర్ వంతెన నిర్మాణ పనులను 2009 ఫిబ్రవరి 15న అప్పటి రాష్ట్ర మంత్రి కొణతాల రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత ఎన్నికలు రావడం, భూసేకరణ పనులలో జాప్యం తదితర కారణాలతో నిర్మాణ పనులు మందగించాయి. ఆ తర్వాత 2014లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు చొరవ తీసుకుని మరలా నిర్మాణ పనులు పునఃప్రారంభం అయ్యేలా చర్యలు చేపట్టారు. అనంతరం రైల్వే ట్రాక్ వద్ద వంతెనపై సిమెంట్ కాంక్రీట్ బ్లాకుల ఏర్పాటు పనులను రైల్వే అధికారులు పూర్తి చేయగా ఆర్ అండ్ బి అధికారులు 2019 జూన్ నాటికి ప్లై ఓవర్ నిర్మాణ పనులు పూర్తవుతాయన్నారు. తర్వాత 2019లో ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే కన్నబాబు రైల్వే ప్లై ఓవర్ వంతెన నిర్మాణ సమస్యని యలమంచిలి పట్టణ ముఖ్య సమస్యగా తీసుకుని అనేక సార్లు ప్రభుత్వంతో, అలాగే ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో చర్చించారు. ఆర్ అండ్ బి అధికారుల సమాచారం ప్రకారం బ్రిడ్జ్ పూర్తి చేయడానికి సంవత్సరం గడువు ఉన్నప్పటికీ తాము 2023 జూన్ నాటికి పూర్తి చేశామన్నారు. ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే కృషితో తిరిగి రైల్వే బ్రిడ్జ్ పనులను పునఃప్రారంభించినందుకు యలమంచిలి, పరిసర ప్రాంతాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ త్వరగా పనులు పూర్తి చేసి బ్రిడ్జ్‌ను అందుబాటులోకి తేవాలని కోరారు. వర్ధమాన్ నిర్మాణ సంస్థ రాజు మాట్లాడుతూ సాధ్యమైనంత త్వరలో ప్లైఓవర్ నిర్మాణ పనులను పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎర్రయ్య దొర, కౌన్సిలర్ పి.సత్తిబాబు, మరినీశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, కర్రి శివ, దాసరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రేగుపాలెం పిహెచ్‌సీలో కానరాని ఆయుష్ సేవలు

యలమంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు విద్య, వైద్యం, వ్యవసాయాలపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. అయితే ముఖ్యమంత్రి ఆశించినంత స్థాయిలో పలు ప్రభుత్వ వైద్య విభాగం పనిచేయడం లేదన్న విషయానికి ఉదాహరణగా యలమంచిలి మండలం రేగుపాలెం పి.హెచ్.సిలో ఆయుష్ విభాగం ఒకటి. రేగుపాలెం పరిసర గ్రామాలన్నింటికి రేగుపాలెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమే పెద్దది కాబట్టి ఆ ప్రభుత్వ ఆసుపత్రికే పరిసర గ్రామ పేద ప్రజలు వైద్యం కోసం వస్తుంటారు. ప్రస్తుతం సమాజంలో ప్రజలు ఆయుర్వేదం, హోమియోపతిని అత్యధికంగా విశ్వసిస్తూ ఆ విభాగ వైద్యుల సిఫార్సు మేరకు పలు దీర్ఘకాలిక వ్యాధులకు మందులను కూడా ఎక్కువగా వాడుతున్నారు. రేగుపాలెం పి.హెచ్.సిలో ఆ విభాగ వైద్యులు శుక్రవారం ఉదయం సమయం 10:45 అయినా కానరాలేదు. ఆ విభాగానికి సంబంధించి మందులు ఇచ్చేది ఆయుష్ విభాగ ఫార్మసిస్ట్ మాత్రమే. ఈ విషయమై ఇదివరకు జరిగిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ బి.గోవింద్ ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయగా అప్పుడు ఆసుపత్రి వైద్యాధికారిని ప్రస్తుతం సమయానికి వస్తున్నట్టు సమర్థించారు. ప్రస్తుతం వైద్యాధికారిణి డా.సుగుణ ఇదే విషయంపై కొంతమంది ప్రింట్ మీడియా ప్రతినిధులు వివరణ కోరగా 9గం.కు ఆయుష్ విభాగ వైద్యులు రావాల్సిఉందని బదులి చ్చారు. దీనిపై ఆయుష్ విభాగ ఉన్నత వైద్యాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, పలు గ్రామాల ప్రజలకు సక్రమమైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సమస్యలను పట్టించుకోని మున్సిపల్ అధికారులు.. ఇబ్బందుల్లో ప్రజలు

యలమంచిలి, నవంబర్ 4 ప్రభాతవార్త

ఎమ్మెల్యే యూ.వి. రమణమూర్తి రాజు(కన్నబాబు) యలమంచిలి మున్సిపాలిటీని అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో పంచాయితీగా ఉన్న యలమంచిలిలో కొన్ని చుట్టుపక్క గ్రామాలను కలిపి మున్సిపాలిటీగా రూపొందించారు. ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు ఓ పక్కన అభివృద్ధి పదంలో ముందుకు సాగాలంటూ మున్సిపాలిటీ పరిధిలో పట్టణంలో ఏ సమస్య ఉన్నా ప్రజలు ఇబ్బందులు పడకుండా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతూ, వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దగ్గర నుంచి నిధులను సమకూరుస్తున్నారు. పట్టణ ప్రజల ప్రధాన సమస్యల్లో ఒకటైన ప్లైఓవర్ నిర్మాణం కూడా ఎమ్మెల్యే రమణమూర్తి రాజు కృషి ఫలితంగానే త్వరలోనే పూర్తవుతుంది. కానీ పట్టణంలో మునిసిపాలిటీలో ప్రత్యేకంగా కొంత మంది అధికారులు అలసత్వం, నిర్లక్ష్యం వల్ల ప్రజల్లోకి పట్టణ అభివృద్ధిపై తప్పుడు సంకేతం వెళ్తుందని దీనివల్ల స్థానిక ఎమ్మెల్యే యూ.వి. రమణమూర్తి రాజుకి చేస్తున్న కృషికి ఫలితం రాకపోగా చెడ్డ పేరు వస్తుందని భావన కూడా లేకుండా మున్సిపల్ అధికారులు ఎవరిని పట్టించుకునే స్థితిలో లేని విధంగా తయారయ్యారు. ప్రధానంగా మున్సిపాలిటీలో అసలు ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. ప్రతినెల నిర్వహించే కౌన్సిల్ సర్వసభ్య సమావేశంలో సాక్షాత్తు మున్సిపల్ వైస్ చైర్మన్లు కొన్ని సమస్యలను, మున్సిపల్ అధికారులు చేస్తున్న తప్పులను వేలెత్తి చూపుతున్నారు. కానీ తప్పు చేస్తున్న అధికారులపై కానీ, వారికి సహకరిస్తున్న వారిపై గాని మున్సిపల్ శాఖ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అసలు మున్సిపల్ అధికారులకు గాని మున్సిపల్ కౌన్సిలర్లకు గాని యలమంచిలి పట్టణాన్ని అభివృద్ధి చేద్దామనే ఉద్దేశం ఉందా... లేదా అనేది తెలియని పరిస్థితి నెలకొంది. ప్రధానంగా యలమంచిలి మున్సిపాలిటీలో గత మూడు సర్వసభ్య సమావేశాల్లో మున్సిపల్ వైస్‌చైర్మన్లు పలు సమస్యలకు అధికారులకు సంబంధించిన కొన్ని అవకతవకలపై సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు కానీ సర్వసభ్య సమావేశం ప్రతిసారి అలా జరుగుతూ పోతుందే తప్ప ఆయా అధికారులపై కానీ, ఆయా కాంట్రాక్టర్లపై కానీ చర్యలు తీసుకున్నట్లు ఏ సమావేశంలోనూ అటు అధికారులు కానీ మున్సిపల్ చైర్‌పర్సన్ గాని తెలపడం లేదు. మరి ఇటు అధికారులకు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్‌లకు ఒకరికి ఒకరు సంబంధం లేకుండా ఉన్నట్లు వ్యవహరిస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే యూ.వి. రమణమూర్తి రాజు ప్రధానంగా దృష్టి సారించి మున్సిపాలిటీ అధికారుల పనితీరు, సమయపాలన, మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలపై దృష్టి సారించి ఎవరైనా తప్పులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఎవరికైనా చర్యలు తీసుకోకపోవడంతో మున్సిపల్ కార్యాలయంలో అధికారుల పనితీరుపై సందేహాలు వ్యక్తమవుతున్నాయని స్థానికులు అనుకుంటున్నారు.

## అయ్యన్న అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన: టీడీపీ నాయకులు

ముంచంగిపుట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో అరకు పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుని అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా రాస్తారోకో కార్యక్రమం భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ఖండించడం జరిగింది. పాంగి శాస్త్రీబాబు మాట్లాడుతూ టీడీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు కాలరస్తున్నారని రాబోయే రోజుల్లో వైస్సార్సీపీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని రాష్ట్రంలో అన్యాయంగా తెలుగుదేశం పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురిచేసే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారని ఎక్కడ చూసినా అరచకపాలన తప్ప రాష్ట్రంలో అభివృద్ధి మీద దృష్టి లేదని ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ గెలవటం ఖాయమని జగన్ ప్రభుత్వానికి స్వస్తిపలికే రోజులు దగ్గర పడ్డాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ ఆర్గనైజషన్ సెక్రటరీ పాంగి శాస్త్రీబాబు, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు సివేరి దోన్ను దొర, రాంగబయలు సర్పంచ్ దయానిధి, పార్టీ సీనియర్ నాయకులు నీలకంఠం పాత్రో ఐటీడీపి మండల ప్రతినిధి చిరంజీవి సిహెచ్.గోపాల్, ఎం.సదానందం గురుమూర్తి టిఎన్ఎస్ఎఫ్ నాయకులు ప్రభాకర్ కె.రామదాసు భగత్ రాం నగేష్ అనిల్ కుమార్ ప్రవీణ్ కుమార్ కామేష్ ఆనంద్ బి.గోపాల్ ధనుంజయ మహేశ్వరావు లక్ష్మి పేట సర్పంచ్ అశోక్ కుమార్ పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యాచకురాలు మృతి


ఆనందపురం, నవంబర్ 4, ప్రభాతవార్త



ఆనందపురం బ్రిడ్జి సమీపంలోని జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యాచకురాలు మృతి చెందింది. పోలీసులు కథనం ప్రకారం వేములవలస, ఆనందపురం వెల్లంకి, బోయపాలెం పరిసర ప్రాంతంలో గత 15 ఏళ్లుగా భిక్షాటన చేసుకుంటూ బస్టాప్ వద్ద పడుకుంటున్న యాచకురాలు(50) శుక్రవారం ఉదయం 7.30 గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని మృతి చెందింది. వేములవలస జాతీయ రహదారి అనుకుని ఉన్న చర్చ్ దగ్గరలో రోడ్డు దాటుతున్న యాచకురాలిని తగరపువలస నుండి విశాఖపట్నం వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి బలంగా ఢీకొంది ఈ ఘటనలో యాచకురాలు అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి ఆనందపురం ఎస్సై శ్యాంసుందర్ దర్యాప్తు చేస్తున్నారు.

## తెదేపా సీనియర్ మహిళా కార్యకర్త వంతల మృతి

ముంచంగిపుట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త



అల్లూరి సీతరామరాజు జిల్లా ముంచింగిపుట్ మండలం కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా కార్యకర్త వంతల సువర్ణ (75) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు శివేరి దున్ను దొరతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి మండల కేంద్రానికి చేరుకొని సువర్ణ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బాధిత కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బలరాం, వనభసింగి పంచాయితీ సర్పంచ్ వి. లక్ష్మణ్ లక్ష్మిపెట సర్పంచ్ లకే అశోక్, కిలగడ సర్పంచ్ కొడ శంకర్ మాజీ ఎంపీటీసీలు కొండలరావు, నిలంబర్ అరకు పార్లమెంట్ యూత్ ప్రెసిడెంట్ సీకారి వెంకట్ మజ్జీ చిన్ని కొర్రా భీమన్న దొర బాలు దొర తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## అర్హులందరికీ పి.ఎం.ఏ.వై. ఇల్లులు మంజూరు చేయాలి

ముంచంగిపుట్టు, నవంబర్ 4 ప్రభాతవార్త



పి.ఎం.ఏ.వై. ఇల్లులు రాజకీయ జోక్యం లేకుండా పారదర్శకంగా అర్హులందరికీ ఇవ్వాలని లక్ష్మీపురం సిపిఎం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న ఒక్క ఇల్లు ఇచ్చింది లేదని.. కేవలం ఇళ్ల పట్టాలు ఇచ్చి జిపిఎస్ సర్వేలు ఈ కేవైసీలు పేరు చెప్పి కాలయాపన చేస్తుందని గతంలో వచ్చిన లబ్ధిదారుల లిస్టులను తారుమారు చేశారన్నారు. కేంద్రం నుండి మంజూరు అయిన సుమారు 400పై ఇల్లులను వివక్షతతో 5 పంచాయితీలో లక్ష్మీపురం, బరాడ, బుంగపుట్, బుసిపుట్టు, కిలగాడా, సుజానుకోట పంచాయితీలలో ఒక్క ఇల్లు కేటాయించకపోవడం దారుణమని ప్రతి ఏడది 5 లక్షల ఇల్లులు ఇస్తామని చెప్పిన వైసిపి పార్టీ అధికారంలో వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి అవుతున్న ప్రచారం తప్పఒక్క ఇల్లు ఇవ్వలేదని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఎన్నికలలో ఇ చిన్న హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. అర్హులు ఉన్న లబ్ధిదారులను పారదర్శకంగా గుర్తించి ఇల్లులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నానని లేదంటే లబ్ధిదారులతో పోరాటం చేయక తప్పదని హెచ్చరిస్తున్నామన్నారు.

## నాడు నేడులో కస్తూర్బా పాఠశాల అభివృద్ధి

మాడుగుల, నవంబర్ 4 ప్రభాతవార్త



మాడుగుల మండలం సాగరం పంచాయతీ డి సురవరం గ్రామంలో గల కస్తూర్బా పాఠశాలలో సుమారు రూ.49 లక్షలతో నాడు నేడు కార్యక్రమంలో నిర్మాణానికి ఎంపీపీ వి.రామ ధర్మజ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి ప్రశంసనీయమని చెప్పారు. దానిలో భాగంగానే ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో మాడుగుల మండలంలో పాఠశాల లు అభివృద్ధి జరుగుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కే రమణమ్మ, స్థానిక నాయకులు పాము వెంకటరావు డి నారాయణరావు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గవరవీధి కాలువలకు మోక్షం



మాడుగుల నవంబర్ 4 ప్రభాతవార్త

మాడుగుల పంచాయితీ పరిధిలో గల ఒకటో వార్డు గవరవీధిలో గత కొంత కాలంగా నెలకొన్న కాలువ సమస్యలు ఎట్టకేలకు పరిష్కారం అయ్యాయి. ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అవార్డులో పర్యటించినప్పుడు స్థానికులు కాలువల సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఉపముఖ్యమంత్రి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో సుమారు రూ.20 లక్షలతో గౌరవవీధి కాలువ పనులు చేపట్టేందుకు శుక్రవారం ఎంపీపీ వి.రామధర్మజ శంకుస్థాపన చేశారు. దీంతో గవర వీధిలో కాలువ సమస్య పరిష్కారం కాగలదని ఆయన చెప్పారు. వెంటనే పనులు ప్రారంభించాలని కాంటాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉపసర్పంచ్ ఎస్ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పి.విజయలక్ష్మి, వాటి సభ్యులు సత్తిబాబు జగన్, హేమంతు పట్టణ వైసిపి అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 350 లీటర్లు సారా పులుపు ధ్వంసం

మాడుగుల నవంబర్ 4 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా వి.మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలంలోని, తురువోలు సచివాలయం మహిళ పోలీస్ గొటివాడ సుజాత ఆకస్మిక దాడులు జరపగా తంగుడు బల్లి గ్రామంలో 350 లీటర్ల బెల్లపు పలుపును ధ్వంసం చేశారు. ఆకస్మిక తనిఖీలలో భాగంగా, వాలంటీర్ల సహాయంతో గ్రామంలో పలుచోట్ల దాడి జరపగా 350 లీటర్ల బెల్లం పులుసు ధ్వంసం చేశామని మహిళా పోలీస్ జి.సుజాత తెలిపారు. ఈ దాడుల్లో ఆమెతోపాటు వాలంటీర్లు కూడా పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో ఎన్‌సీసీ అవగాహన సదస్సు

నర్సీపట్నం నవంబర్ 4 ప్రభాతవార్త

మాకవరపాలెం అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో ఈ సంవత్సరం ఎన్‌సీసీ ఆర్మీ వింగ్ యూనిట్ స్థాపించడం జరిగింది. మొదటి సంవత్సరంలో చేరిన 400 మంది విద్యార్థులకు శుక్రవారం ఎన్‌సీసీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ప్రాముఖ్యత, వాటి విశిష్టత, విద్యార్థి, విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ మోహన్‌రావు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ పర్మినెంట్ ఇన్‌స్ట్రక్టర్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, కేరటేకర్ ఆఫీసర్ డాక్టర్ హరికిరణ్, ఫస్ట్ యేర్ హెచ్ఓడి డాక్టర్ శ్రీనివాస్ అధ్యాపకులు పాల్గొన్నారు.



## ప్రమాద భరితంగా విద్యుత్ వైర్లు.. పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది

### ప్రధాన కూడలి వద్ద పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం..

### విద్యుత్ శాఖ అధికారులు స్పందించకుంటే ప్రాణనష్టం తప్పదు

ముంచంగిపుట్టు నవంబర్ 4 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని జిసిసి గోడౌను జిసిసి డిజిల్ డిపోల కు వెళ్లే ప్రధాన రహదారి వద్ద విద్యుత్ స్తంభం ఒరిగిపోయి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ స్తంభం ఏ విధంగా ప్రమాద భరితంగా ఉన్నప్పటికీ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు గాని సిబ్బంది గాని కనీసం స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దురదృష్టం వెంటాడి విద్యుత్ స్తంభం పడిపోతే విద్యుత్ వైర్లు తెగి ప్రధాన రహదారితో పాటు చుట్టుపక్కల ఉన్న ఇళ్లపై కూడా పడితే భారీ స్థాయిలో ప్రాణ నష్టం సంభవిస్తుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన రహదారి గుండా రూడకోట ఇతర పరిసర ప్రాంతాలకు నిత్యం వాహనాల రద్దీ పాదచారులు ఎక్కువగా ఉంటుందని నిత్యం ప్రజలతో ఈ ప్రధాన రహదారి రద్దీగా ఉండడంతో పాటు జిసిసి గోడౌన్ నిత్యం వివిధ రకాల నిత్యవసర సరుకులతో వాహనా రాకపోకలతో పాటు డిఆర్డిపో కూడా ఉండడంతో నిత్యవసర సరుకులు తీసుకునేందుకు ప్రజలు నిత్యం డిఆర్ డిపో చుట్టూ ఉంటారని ఈ సమయంలో గాని విద్యుత్ వైర్లు తెగిపడితే పెను ప్రాణనష్టం సంభవిస్తుందని స్థానిక ప్రజలు భయంతో గురవుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి విద్యుత్ స్తంభాన్ని మరమ్మత్తులు చేసి దాని స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేకుంటే విద్యుత్ ప్రమాద రూపంలో భారీ ప్రాణనష్టం సంభవించే ప్రమాదం ఉందని స్థానిక ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు.

## పోటెత్తిన భక్తులు.. గోవింద నామస్మరణతో మారుమ్రోగిన వెంకన్న ఆలయం

నక్కపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త



కార్తీక ఏకాదశి మొదటి రోజు సందర్భంగా తెల్లవారుజాము నుంచే భక్తులు అటు శివాలయానికి ఇటు ఉపమాక వెంకన్న ఆలయానికి భక్తులు తాకిడి ఎక్కువైంది మండల నలుమూలల నుంచి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఒకసారిగా గోవింద నామస్మరణతో మారుమోగింది. ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు పూజ కార్యక్రమంలో నిర్వహించారు.

## నక్కపల్లిలో పుట్టినరోజు వేడుకలు

నక్కపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త



నక్కపల్లి పట్టణ టిడిపి అధ్యక్షులు అద్దూరు లోవ రాజు పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ శ్రేణులు శుక్రవారం రాత్రి ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. లోవరాజుకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో టిడిపి నాయకులు మీగడ సత్య నారాయణమూర్తి, అల్లాడి తాతారావు, సన్యాసిరావు, రాము మీసాల బాబులు, పెద్దిరెడ్డి రమేష్, కొప్పిశెట్టి వీరబాబు, కోసూరు శీను, డాక్టర్ గణేష్, సకురు దుర్గ, నాగిరెడ్డి వెంకట రమణ, దేశెట్టి బ్రదర్ ఉన్నారు.

## నాదెండ్ల మనోహర్ దృష్టికి మత్స్యకారుల సమస్యలు

నక్కపల్లి, నవంబర్ 4 ప్రభాతవార్త



జనసేన రాష్ట్ర పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ లో మత్స్యకార జేఏసీ నాయకులు శుక్రవారం రాజమండ్రిలో కలిశారు. ఆ సందర్భంలో ఔషధ పరిశ్రమ పైపులను విషయమై 340 రోజులుగా చేస్తున్న శాంతియుత ధర్నా విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మత్స్యకారుల సమస్యలను జిల్లా నాయ కులు పిక్కి స్వామి తీసుకువెళ్లారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మత్స్యకార సమస్యలపై స్పందించి రాజయ్యపేట ప్రాంతంలో పర్యటించాలని కోరారు. త్వరలో పవన్ కళ్యాణని తీసుకొస్తామని వారికి తెలిపారు. ఔషధ పరిశ్రమల మత్స్యకారులకు జరుగుతున్న నష్టాన్ని ఆయన దృష్టి తీసుకెళ్లారు. స్వామి తో పాటు జేఏసీ నాయకులు ఉన్నారు.

## సంపూర్ణ పోషకాహారంతో బాలింతలు, గర్భిణుల ఆరోగ్య పరిరక్షణ

### -ఐసిడిఎస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి

పాడేరు,నవంబర్4,ప్రభాతవార్త



వైఎస్సార్ సంపూర్ణ పోషకాహారంతో బాలింతలు, గర్భిణులు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సూర్యలక్ష్మి సిడిపిఓను, సూపర్ వైజర్లను ఆదేశించారు. శుక్రవారం చింతపల్లి మండలం కుమారవంచుల, కొత్తూరు బయలు, కురమానపాకలు, అన్నవరం తదితర అంగన్వాడి కేంద్రాలను సందర్శించిన పిడి మాట్లాడుతూ, రక్త హీనతతో భాద పడుచున్న గర్భిణులపై, తక్కువ బరువున్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని ఆదేశించారు. అదేవిధంగా నాణ్యమైన సరుకులు సరఫరా చేయకపోతే వెంటనే తెలియచెయ్యాలని ఆదేశించారు. నాడు-నేడు క్రింద చేపట్టిన పనుల ప్రగతిని పరిశీలించి త్వరితగతిన భావన నిర్మాణాలు పూర్తి చేయించాలని, నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయా అంగన్వాడి కేంద్రాలలో హాజరు పట్టి, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించి భౌతికంగా రికార్డు పరంగా సరిపోల్చారు. అదేవిధంగా ఆయా ప్రాంతాలలో గర్భిణులు, బాలింతలతో చర్చించి తగు ఆరోగ్య సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. ఆయా కేంద్రాలలో అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. ప్రతి నెలా25గుడ్లు, ఐదు లీటర్ల పాలు, మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, ఆయిల్ ఇస్తున్నదీ లేనిదీ ఆరా తీసారు. క్రమం తప్పకుండా ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్న ప్రీ-స్కూల్ యాక్టివిటీస్ పరిశీలించారు. ఈ సందర్శనలో చింతపల్లి సిడిపిఓ రమ్య, సూపర్వైజర్ చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో ఏకాదశి పూజలు

పాడేరు, నవంబర్4, ప్రభాతవార్త



పాడేరు శ్రీ ఉమా నీలకంటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం ఏకాదశి పురస్కరించుకొని 11వ రోజు కోటి దీపార్చన ఆకాశదీపాలు కార్యక్రమం ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పాడేరు మండల తహశీల్దార్ వంజంగి త్రినాధ నాయుడు దంపతులు, ఆలయ ధర్మకర్త సింహాచలం నాయుడు రమాదేవి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాదశీ కావడంతో భక్తులు అధిక సంఖ్యలో శ్రీ ఉమానీలకంటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు.

## తాగుబోతుల ఆగడాలకు చెక్..!

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాలుగా చెప్పుకొనే ఆరిలోవ, మధురవాడ ప్రాంతాలు తాగుబోతులకు అడ్డాగా మారిపోయాయి. విచ్చలవిడిగా ఎక్కడపడితే అక్కడ బహిరంగ మద్యపానం చేస్తూ తమను ఎవరూ ఏమి చేయలేరు అన్న ధీమాతో మందుబాబులు విర్రవీగిపోతున్నారు. ఈ నేపథ్యంలో విశాఖ నగరంలో బహిరంగంగా మద్యపానంతో పాటుగా గంజాయి సేవిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వారిపై పోలీసులు కొరడా ఝుళిపించారు. నగర పోలీస్ కమీషనర్ సి.హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు శుక్రవారం ఎస్-ఈబి బృందాలతో పాటు సిటీ టాస్క్ ఫోర్స్ బృందాలు ఆరిలోవ పీఎస్ పరిధిలో ముడసర్లోవ, తోట గరువు హైస్కూల్ ప్రాంతాలలో బహి రంగంగా గంజాయి, మద్యం సేవించే నేరస్తుల కోసం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ నేపథ్యంలో సుందర్ నగర్, రవీంద్ర నగర్ వద్ద గంజాయి సేవిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొన్నారు. అదే విధంగా పెదగదిలి, అపోలో హాస్పటిల్ బ్యాంకుల సైడ్ బహిరంగంగా మద్యం సేవిస్తున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకొన్నారు. అనంతరం వారందరిని తదుపరి విచారణ నిమిత్తం ఆరిలోవ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

### మత్తు పదార్థాలు వినియోగించినా, సరఫరా చేసినా ఉపేక్షించేది లేదు : పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్

నగరంలో ఎటువంటి గంజాయి, డ్రగ్స్ తదితర అసాంఘిక మత్తు పదార్థాలు వినియోగించినా, సరఫరా చేసినా ఉపేక్షించేది లేదని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అలాగే బహిరంగంగా మద్యపానం చేయడం చట్ట వ్యతిరేకమని దీనిని నివారించి చర్యలు చేపట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు.

## అవినీతికి వ్యతిరేకంగా పనిచేయాలి : ఏసీబీ అడిషనల్ ఎస్పీ శ్రావణి

విశాఖక్రైమ్ - ప్రభాతవార్త

అవినీతిరహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) అడిషనల్ ఎస్పీ శ్రావణి పిలుపునిచ్చారు. గత నెల 26 నుంచి ఈ నెల 6వ తేదీ వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం విశాఖలోని రూరల్ తహసిల్దార్, కార్మిక శాఖ, ఉప ఇన్‌స్పెక్టర్ జనరల్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, కర్మాగారముల సంయుక్త ముఖ్య తనిఖీ అధికారి కార్యాలయాల సిబ్బందితో ఏసీబీ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ శ్రావణి మాట్లాడుతూ అవినీతిని నిరోధించేందుకు రూపొందించిన చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నా రు. అలాగే ఉద్యోగులు అవినీతికి పాల్పడకుండా ఉద్యోగులు ప్రతిన పూనాలని కోరారు. అనంతరం ఉద్యోగులతో సెంట్రల్ విజిలెన్సు వెబ్ పోర్టల్ నందు ఈ - ప్రతిజ్ఞ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీబీ అధికారులు, ఇతర శాఖా అధికారులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలో మరో పరువు హత్య

విశాఖ క్రైమ్ -(ప్రభాతవార్త)

పరువు హత్యలు కలవరపెడుతున్నాయి. తాజాగా విశాఖ నగరంలో దారుణం జరిగింది. కన్నతండ్రే కూతురిని హతమార్చాడు. ప్రేమ పేరిట కూతురు దూరమవుతుంటే తట్టుకోలేక తానే హత్య చేసినట్టు సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. ఈ సంఘటన వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి రెల్లివీధిలో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. రెల్లి వీధికి చెందిన వడ్డాది ప్రసాద్(42) మహా ప్రస్థానం అంబులెన్స్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. పదమూడేళ్ల క్రితం అతని భార్య హేమలత వదిలేసి వెళ్ళిపోయింది. అప్పటి నుండి ప్రసాద్ తన ఇద్దరి కూతుర్లను కంటికి రెప్పలా కాపాడుకొంటూ పెంచుకొచ్చాడు. ఈ నేపథ్యంలో పెద్ద కుమార్తె ప్రేమ పెళ్లి చేసుకొని వేరే వ్యక్తితో వెళ్ళిపోయింది. ఇదిలా ఉండగా చిన్న కూతురు లిఖిత శ్రీ(16) పదవ తరగతి చదువుతుంది. ఈ నేపథ్యంలో చిన్న కూతురు కూడా ప్రేమలో పడినట్టు తెలుసుకొన్న తండ్రి ప్రసాద్ పలు విధాలుగా మందలించాడు. రెండు రోజుల క్రితం లిఖితశ్రీ రెల్లి వీధికి చెందిన అరవింద్ అనే యువకునితో వెళ్ళిపోయింది. దీంతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో తన కుమార్తె కనపడడం లేదని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు తెలుస్తుంది. కట్టుకొన్న భార్య వదిలేయడం పెద్ద కూతురు వేరే వ్యక్తిని ప్రేమ వివాహం చేసుకొని వెళ్లిపోవడం తర్వాత చిన్న కూతురు కూడా ప్రేమ పేరిట దూరమౌతుండడంతో మనసు విసుగుచెందిన ప్రసాద్ చిన్న కూతురు లిఖితశ్రీని హత్య చేశాడు. అనంతరం తానే కూతుర్ని హత్య చేసినట్టు వీడియో రిలీజ్ చేసాడు. సమాచారం అందుకొన్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకొన్నారు. అయితే కొన్ని రోజుల క్రితం తండ్రి ప్రసాద్ చిన్న కూతురు ప్రేమ వివాహంపై బంధువులతో చర్చించినట్టు తెలుస్తుంది. తన పరువు తీస్తున్న కూతురిని తానే చంపేస్తానని బంధువుల వద్ద హెచ్చరించినట్టు సమాచారం. ఈలోగా అనుకొన్నట్టే కూతుర్ని హత్య చేసి వీడియో ద్వారా వివరాలను అందరికి తెలియజేసిన తీరు కలకలం సృష్టిస్తుంది.

### నేనే చంపేశాను..!

కన్న కూతుర్ని కడతేర్చిన తర్వాత సెల్ఫీ వీడియో ద్వారా తానే తన కూతుర్ని హత్య చేశానని తండ్రి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. భార్య దూరమైన ఇద్దరు ఆడపిల్లలను చాలా బాగా చదివించాను. పెద్ద అమ్మాయి ప్రేమించిన వాడితో వెళ్ళిపోయింది. రెండో అమ్మాయిని పదవ తరగతి చదివిస్తున్నాను. బాక్సింగ్ కూడా నేర్పిస్తున్నాను. ఏమి కావాలంటే అవి కొనే వాడిని. బాగా చదువుకోవాలి అనుకున్నాను. కానీ ప్రేమ అంటూ రెండో కూతురు దూరమవడం నేను భరించలేక పోతూ ఈ దారుణంకి ఒడిగట్టాను అంటూ వీడియో ద్వారా వివరాలను తెలియజేశాడు.

## ఆకట్టుకున్న ఫెయిర్

పియంపాలెం నవంబర్ 04 ప్రభాతవార్త



పీయంపాలెంలోని వైజాగ్ కన్వెన్షన్‌లో ఇండియా జ్యూయలరీ ఫెయిర్2002 పేరిట బంగారం, వజ్రాలు, రత్నాల ఆభరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు విచ్చేసిన డాక్టర్ ఆది నారాయణ, శశిప్రభలను నిర్వాహకులు సత్కరించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శన ఆదితి మేనేజ్‌మెంట్ నిర్వహించింది. దేశ నలుమూలల నుంచి విచ్చేసిన ప్రఖ్యాత జూయలర్స్ తమ స్టాల్స్‌ను అద్భుతమైన డిజైన్స్‌తో రూపొందిన ఆభరణాలు ప్రదర్శించారు.

## ఐవిఎఫ్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

పియంపాలెం నవంబర్ 04 ప్రభాతవార్త



జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా॥ కె.వి.విజయలక్ష్మి అధ్యక్షతన ఏఆర్‌టీ. సరోగసి బృందంతో కలిసి శ్రీకృష్ణహెల్త్ సెంటర్ (ఏఆర్‌టీ లెవల్ 1), శ్రీసత్య ఐ.వి.ఎఫ్ సెంటర్ (ఏఆర్‌టీ లెవల్ 2)లను తనిఖీ చేసారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిడా॥ కె.వి.విజయలక్ష్మి ఐ.వి.ఎఫ్ కేంద్రాల వారికి పలు సూచలను చేసారు. ఓటీ, వార్డు, స్కానింగ్ మెషీన్ తనిఖీ చేసారు. పై ఆసపత్రుల ఏఆర్‌టీ కేంద్రముల నిర్వహణకు అర్హతలు కలవో లేవో అని, డాక్టర్స్ యొక్క విద్యార్హతలు, పరికరములు, ల్యాబ్ పరికరములు పరిశీలించి తగు సలహాలు ఇచ్చారు. ఈ కేంద్రములలో పేదవారిక కూడా రుసుములలో మినహాయింపు ఇచ్చి సేవలు అందించాలని కోరారు. ఈ తనిఖీ బృందంలో సోషియాలజిస్ట్ ప్రొఫెసర్ శోభశ్రీ, ఎన్‌జిఓ ఎల్‌వి.రమణి, మహిళా ఆరోగ్య అధికారి డా। బి.ఉమావతి, డెమో బి.నాగేశ్వరరావు, మానటరింగ్ కన్సల్టెంట కె.శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే -డ్రైడేలో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

పియంపాలెం నవంబర్ 04 ప్రభాతవార్త



ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా॥ కె.వి.విజయలక్ష్మి జీవీ యంసీ పరిదిలో గల మనోరమ దియోటర్ దగ్గర జబ్బవారితోటలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా డా॥ కె.వి.విజయలక్ష్మి స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటి చుట్టు ప్రక్కల, రోడ్డు మీద నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, అదేవిధంగా డెంగ్యూ నిర్మూలన, మలేరియా నివారణ పద్ధతులు తెలియజేస్తూ దోమల లార్వా పెరగకుండా ఏపెన్ డ్రైనేజ్‌లు శుభ్రంగా ఉంచుకోవాలని అవగాభన కల్పించారు. అదేవిదంగా స్థానిక ఆరోగ్య సిబ్బందికి, ఆశాకార్య కర్తలకు చుట్టు ప్రక్కల ప్రజలందరికీ అవగాహన కలుగజేయాలని ప్రతీ శుక్రవారం ఫ్రైడే-డ్రైడే పాటించాలని ఆదేశించారు. ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక శుద్ధ ఏకాదశి పూజలు.. జనసంద్రంగా దేవాలయాలు

విశాఖపట్నం, ప్రభాతవార్త



పలు శివ ఆలయాలు భక్తులతో కిట కిటలాడాయి. కార్తీక శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని రావికమతం, మెడివాడ, దొండపూడి, కొత్తకోటలో గల శివాలయల లో భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పలు ఆలయాలు దర్శించుకొన్నారు. కొత్తకోట గ్రామ శివ కేశవ ఆలయంలో గ్రామ ఎంపీటీసీ లక్ష్మి శంక రావు శ్రీ రాజ రాజేశ్వరి సమేత రాజలింగేశ్వర స్వామి వారికీ పూజలు నిర్వహించడం జరిగింది.

## ఘనంగా మొదలైనా ఏకాహం

విశాఖపట్నం, ప్రభాతవార్త



ఘనంగా కార్తీక శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని గుమ్మడు వీధి రామాలయంలో ఏకాహం నిర్వహించడం జరిగింది. భక్తులు ఎక్కువ మొత్తంలో శుక్రవారం వేకువ జాము నుండి తమ మొక్కులు తీర్చుకున్నారు. శుక్రవారం ఉదయం నుండి శనివారం ఉదయం 6గంటల వరకు శివ నామ సంకీర్తనలుతో ఆలయ ప్రాంగణం అంత మారుమోగింది. ఏకాదశి పురస్కరించుకొని 24గంటల పాటు శివ సంకీర్తన జరుగుతుందని కమిటీ వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ డైరెక్టర్ గుమ్మడు సత్య దేవా, కొత్తకోట గ్రామ సర్పంచ్ కోన లోవరాజు, వైస్సార్సీపీ మండల ఉప అధ్యక్షులు శీలం శంకరావు, శివాలయం చైర్మన్ గుమ్మడు దొరబాబు, ఎంపీటీసీ పూడి దేవా, మళ్ళీ చిరంజీవి, భీమరాతి వెంకట్, సూరీప్రకాష్, వార్డ్ మెంబర్స్, గ్రామ నాయకులు పాల్గొన్నారు. శీలం శంకరావు ఆధ్వర్యంలో జరుగుతుంది.

## ఘనంగా అయ్యప్ప స్వామి వారి భారీ అంబల పూజ..

విశాఖపట్నం, ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామంలో అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్ద భారీ అంబల పూజ నిర్వహించడం జరిగింది. గురు స్వామి భవాని ఆధ్వర్యంలో అంబల పూజ నిర్వహించారు. కార్తీక ఏకాదశి పురస్కరించుకొని అంబల పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ అర్చకులు, వేపా ప్రసాద్, గురు స్వామి భవాని తెలిపారు. సాయంత్రం 7గంటల ప్రాంతం నుండి పూజ కార్యక్రమం ప్రారంభం చేశారు.పూజ కార్యక్రమానికి ఆలయ ధర్మ కర్త దంగేటి రామకృష్ణ, పైల సన్యాసమ్మ, పచ్చిగోల్ల సంతోష్ కుమార్ పూజ కావలిసి సామాగ్రి, వచ్చిన భక్తులకి ప్రసాదం ఏర్పాటు చేశారు. అయ్యప్ప మాల దారులు, స్వామి భక్తులు ప్రతి ఒక్కరు కి స్వామి వారి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## అనుమానస్పదంలో రైతు కూలీ మృతి

విశాఖపట్నం, ప్రభాతవార్త

జెడ్.కొత్తపట్నం గ్రామానికి చెందిన గాలి రాజిబాబు అనే రైతు కూలి అనుమానాస్పదంగా మృతి చెందారు. వివరాలలోకి వెళితే జెడ్. కొత్తపట్నం కి చెందిన గాలి రాజిబాబు అనే వ్యక్తి కూలి పనులు నిమిత్తం రోలుగుంట మండలం తుటిపాల గ్రామం కి చెందిన కూలీల కాంట్రాక్టర్ నాయుడు ఈ ప్రాంతం నుండి కొంత మంది రైతు కూలీలని ఒరిస్సా లోని రాయగడ ప్రాంతంకి కూలి పనులు నిమ్మితం తీసుకొని వెళ్లారు. అక్కడ నీలగిరి తోటలు నరికి లోడింగ్ వేస్తున్న సమయంలో రాజిబాబు ఇంటికి ఫోన్ చేసి మొదట మీఆయనకి దెబ్బలు తగిలాయని ఇప్పుడు బాగానే ఉన్నారని సమాచారం అందించారు. ఉదయం ఫోన్ చేసి చనిపోయారు అని మృతుడు భార్య రాముకి సమాచారం ఇచ్చారు. మృతుడు భార్య అనుమానంతో పోలీస్ వారికీ ఫిర్యాదు చేయగా కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి మృత దేహాన్ని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. పోస్ట్ మార్టం రేపు జరుగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించారు. మృతుడుకి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు

## విశాఖ సిగలో అందాల సిరి.. కైలాసగిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట న్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరఎరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### తెలుగు చరిత్ర తెలిపే తెలుగు మ్యూజియం

కైలాస గిరిపై పర్యాటకును ఆకర్షించే ప్రదేశాల్లో తెలుగు మ్యూజియం ఒకటి. తెలుగు జాతి చరిత్ర. సంస్కృతి సాంప్రదాయాల గురించి ఇక్కడ ప్రదర్శిస్తారు. కొండపై 6 ఎకరాల స్థలంలో ప్రపంచ తెలుగు సూఖ్య వారు విశాఖ నగర అభివృద్ధి సంస్థ సహకారంతో 2016 నవంబర్ 19న తెలుగు సాంస్కృతిక నికేతనం (తెలుగు మ్యూజియం)ను ఏర్పాటు చేశారు. భావి తరాలకు తెలుగు భాష, సంస్కృతిని పదిల పరిచే వేదికగా దీనిని చెబుతారు. ఈ సౌండ్ మరియు లైట్ మ్యూజియంలో సినీ నటుడు సాయి కుమార్ గొంతుతో కూడిన తెలుగు చరిత్ర ఆడియోను, చరిత్రలోని వివిధ ఘట్టాలను ప్రదర్శిస్తారు. తెలుగు, ఆంగ్ల భాషల్లోనూ ఈ ప్రదర్శన ఉంటుంది. మ్యూజియంలోకి ప్రవేశించిన వెంటనే దివంగత మాజీ ముఖ్యమంత్రి, సినీ నటుడు ఎన్టీఆర్ విగ్రహం కనిపిస్తుంది. అక్కడి గోడలపై తెలుగు జాతి ఔన్నత్యాన్ని ఇనుమడింప జేసిన ప్రముఖుల జనన, మరణ తేదీలతోకూడిన చిత్రాలనుకూడా ఏర్పాటు చేశారు. తెలుగు వైభవాన్ని కళ్లకు కట్టే ఓ అద్భుత ప్రదేశంగా తెలుగు మ్యూజియం పర్యాటకులను ఆకట్టుకుంది.

### వినోదానికి కేరాఫ్

విశాఖ క్రైలాసరిని వినోదానికి కేరాఫ్‌గా చెబుతారు. సముద్ర మట్టానికి 360 అడుగుల ఎత్తులో 380 ఎకరాల విస్తీర్ణంలో విసరించి ఉన్న ఈ ప్రదేశంలో పర్యాటకులు ఎంతో అమూల్యమైన సమయాన్ని గడుపుతారు. ఎత్తైన తెల్లని శివపార్వతుల విగ్రహ రూపాలు టరిస్టులను విపరీతంగా ఆకట్టుకుంటాయి. ఇక్కడ ఫొటోలు దిగేందుకు సందర్శకులు ఆసక్తి చూపిస్తారు. 2014లో వచ్చిన హుద్ హుద్ తూఫాన్‌లో కైలాసరిలో అనేక ప్రదేశాలు దెబ్బతిన్నా ఈ శివ పార్వతుల విగ్రహాలు మాత్రం చెక్కు చెదరకపోవడం విశేషం. కైలాసరిలో వివిధ పర్యాటక ఆకర్షణలను వీక్షించేందుకు టాయ్ ట్రైన్ అందుబాటులో ఉంటుంది. ఇందులో ఏసీ, నాన్ ఏసీ అనే రెండు విభాగాలు ఉంటాయి. ఏసీ బోగీల్లో పెద్లకు రూ.110, పిల్లలకు (4 నుంచి 8 సంవత్సరాల లోపు) రూ.80, నాన్ ఏసీ బోగీల్లో పెద్దలకు రూ.80, పిల్లలకు రూ.50లు, రుసుము వసూలు చేస్తారు. కుటుంబ సభ్యులు, పిల్లలు, స్నేహితులతో కలిసి ఇందులో సరదాగా షికారు చేయడం ఎంతో బాగుంటుంది. కైలాస గిరిలో పిల్లలకోసం ప్రత్యేక పార్కులు, ఆట ఎరికరాలు అందుబాటులో ఉంటాయి. గుర్రపు స్వారీను కూడా ఇక్కడ ఎంజాయ్ చేయవచ్చు. పిల్లల నుంచి పెద్దల వరకూ అందరినీ ఆకర్షించే అమ్యూజ్‌మెంట్ పార్క్ మరో అదనపు ఆకర్షణ. ఇందులో పెద్దలకురూ.40, పిల్లలకు రూ. 20 (3 ఏళ్ల లోపు) ప్రవేశ రుసుము వసూలు చేస్తారు. వాతావరణ విషయాలను తెలుసుకునే డాప్లర్ వెదర్ రాడార్ స్టేషన్‌నుకూడా కైలాసరిలో పర్యాటకులు వీక్షించవచ్చు. పార్క్ ముందు భాగంలో ఉండే టైటానిక్ వ్యూ పాయింట్ నుంచి సాగర తీర అందాలను చూడడం ఎంతో ప్రత్యేకంగా ఉంటుంది.

# 250 థియేటర్లలో ఎఎన్నార్ మూవీ 'ప్రతిబింబాలు'

రాజేశ్వర్ రాచర్ల సమర్పణలో విష్ణుప్రియ సినీ కంబైన్స్ పతాకంపై అక్కినేని నాగేశ్వరరావు, జయసుధ జంటగా కీ.శే కెఎస్ ప్రకాశ రావు దర్శకత్వంలోజాగర్లమూడిరాధాకృష్ణమూర్తి నిర్మించిన చిత్రం ప్రతిబింబాలు.. ఈసినిమా 40 సంవత్సరాల తర్వాత నిర్మాత జాగర్ల మూడి రాధాకృష్ణమూర్తి ఈచిత్రాన్ని మొదటిసారిగా 250 థియేటర్లలోవిడుదల చేస్తున్నారు.. ఈసందర భంగా మీడియా సమావేశం నిర్వహించారు.. నిర్మాత జాగర్లమూడి రాధాకృష్ణ మూర్తిమాట్లాడుతూ, ఇంతకుముందు నేను తీసిన సినిమాలు అన్నీ విజయం సాధించాయని, ఆ సినిమాలను చూసి నాగేశ్వరరావుగారు నన్ను పిలిచి నాతో సినిమా చెయ్యమని కాల్‌షీట్స్ ఇచ్చారన్నారు. 1982లో ఈసినిమాస్టార్ట్‌చేసి ఏకధాటిగా షూట్‌చేశామన్నారు. ఇందులో ఆయన డ్యూయల్ రోల్ పోషించారని, ఈ సినిమా కొంత షూట్‌ఉందనగా, వారికి హార్ట్ ఎటాక్ రావటంతో ఆయన అమెరికా వెళ్లారన్నారు.. దీంతోఆరోగ్యం బాగుండాలని షూటింగ్‌ను ఆపేశామన్నారు.. రెండేళ్ల తర్వాత వచ్చిన ఎఎన్ఆర్‌గారు షూటింగ్ పెట్టుకోమన్నారని,ఇంతా రెడీ చేసుకున్నాక ప్రెగ్నెంట్‌తో ఉన్న జయసుధగారు నేను డెలివరీ అయ్యేవరకు షూటింగ్ చేయనని అన్నారని , కాగా తను డెలివరీ అయిన తర్వాత ఇద్దరూ డేట్స్



ఇస్తే డైరెక్టర్ రాలేకపోయారన్నారు. ఆ తర్వాత నాగేశ్వరరావుగారే కల్పించుకుని కెఎస్‌ప్రకాష్‌గారి మిగిలిన సినిమాను డైరెక్టు చేయ మని చెప్పటంతో తన సపోర్ట్‌తో సినిమాను పూర్తిచేశా మ న్నారు.. ఆ తర్వాత ఫైనాన్స్ పరమైన ఇబ్బందితో ఆగి పోయిందన్నారు. అయితే ఈసినిమా రిలీజ్ కోసం 40 ఏళ్ల గా పడుతున్న ఆరాటం ఇంతా ఇంతా కాదన్నారు. ఈ టైంలో రాచర్ల రాజేశ్వర్‌రావు రిలీజ్ చేయటానికి ముందుకు వచ్చారని, వారికి ధన్యవాదాలు అన్నారు. కార్యక్రమం లో ఫిల్మ్‌ఛాంబర్ అధ్యక్షుడు బసిరెడ్డి , నిర్మాత రాచర్ల రాజేశ్వర్‌ర రావు, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ ప్రసం గించారు. ఈనెల 5న ఈచిత్రం విడుదల కానుంది.

## సెలబ్రిటీస్...జాలీగా వెకేషన్ ట్రిప్



### మెగాపవర్‌స్టార్ దంపతులు సరదాగా ఎంజాయ్

మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్ తాజాగా శంకర్ దర్శకత్వంలో ఆర్‌సి 15 మూవీచేస్తున్న విషయం తెలిసిందే.. చరణ్ సరసన ఈ చిత్రంలో కియారా ఆద్వానీ నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు ఈ మూవీని భారీ పాన్ ఇండియా మూవీగా తీర్చిదిద్దుతున్నారు.. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈమూవీ ఇప్పటికే చాలా వరకు షూటింగ్ పూర్తిచేసుకుంది.. రామ్ చరణ్, ఎన్టీఆర్ కలిసి తాజాగా ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్‌లో విడుదలైన సంగతి తెలిసిందే.. ఈసంద ర్భంగా అక్కడ ప్రమోషన్స్ కోసం భార్య ఉపాసన తో కలిసి జపాన్ వెళ్లిన చరణ్ అనంతరం సౌత్ ఆఫ్రికాకు వెకేషన్ కోసం వెళ్లారు. అక్కడే భార్య ఉపాసనతో కలిసి సరదాగా ఎంజాయ్ చేసి ఇండియాకు విచ్చేశారు. కాగా చరణ్ అక్కడ పలు అందమైన ప్రదేశాలు చుట్టిన ఈ జంట కొన్ని ఫొటోలు దిగారు. అందులో రెండు బ్యూటిఫుల్ ఫొటోలను తన సోషల్‌మీడియా అకౌంట్స్‌లో పోస్ట్‌చేశారు.. ఈ జంట స్టైలిష్ దుస్తుల్లో కన్పించిన లుక్స్ ఆకట్టుకున్నాయి.. ప్రస్తుతం ఈ ఫొటోలు అంతర్జాలంలో వైరల్ అవుతున్నాయి.



### లండన్‌లో సూపర్‌స్టార్ ఫ్యామిలీ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ చిత్రం ఎస్‌ఎస్‌ఎంబి 28 చేస్తున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే తొలి షెడ్యూల్‌ను పూర్తిచేశారు.. కొద్దిరోజులు క్రితం తన ఫ్యామిలీతో కలిసి మహేష్ లండన్ వెకేషన్‌కు వెళ్లారు.. మూడు రోజుల క్రితం వెకేషన్ పూర్తిచేసుకున్న మహేష్ కుటుంబం తిరిగి ఇండియాకు చేరుకున్నారు. కాగా అతి త్వరలో త్రివిక్రమ్ సినిమా రెండోషెడ్యూల్ కూడ ప్రారంభం కానుంది.. మరోవైపు మహేష్‌కూడ రెడీ అవుతున్నారు. కాగా మహేష్‌తోపాటు ఆయన సతీమణి నమ్రత కూడ సోషల్‌మీడియాలో చాలా యాక్టివ్ అనే విషయం తెలిసిందే.. తన పర్సనల్, ఫ్యామిలీ లైఫ్ గురించి పలు సంగతులను ఫ్యాన్స్‌తో పంచుకుంటూ ఉంటారామె.. తాజాగా వారి ఫ్యామిలీ లండన్ ట్రిప్‌కు సంబంధించిన మెమొరబుల్ ఫొటోలను కలిపి ఒక పిక్‌గా తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలోపోస్ట్ చేశారు.. ఆ ఫొటోల్లో మహేష్, నమ్రత, గౌతమ్, సితారతోపాటుఫ్యామిలీ ఫ్రెండ్స్ కూడా ఉన్నారు.. ప్రస్తుతం ఈఫొటోలను సూపర్‌స్టార్ ఫ్యాన్స్ సోషల్‌మీడియాలో లైక్ చేస్తూ షేర్ చేస్తున్నారు.

## ఓటిటి ముచ్చట్లు

### స్టార్ కపుల్ మూవీ వచ్చేసింది...



బాలీవుడ్‌లో భారీ అంచనాల మధ్య విడుదలైన భారీ చిత్రాల్లో బ్రహ్మాస్త్ర కూడ ఉంది.. స్టార్ కపుల్ రణబీర్, ఆలియా జంటగా నటిం చారు.. ఈచిత్రానికి ఆయాన్ ముఖర్జీ దర్శ కత్వం వహించారు..ఈచిత్రంలో కింగ్ నాగార్జున, షారూక్ ఖాన్, అమితాబ్ వంటి స్టార్లు కన్పించారు. ఈచిత్రం ఇండియా వద్ద మంచి విఎఫ్ ఎక్స్ ఉన్న సినిమాగా పేరొం దింది.. ఈచిత్రం సుమారు రూ.560 కోట్లు వసూళ్లు రాబట్టుకుందనే విషయం విదితమే.. కాగా ఈచిత్రం ఇపుడు ఓటిటిలో స్ట్రీమింగ్‌కు వచ్చేసింది.. ఈసినిమాను డిస్నీప్లస్ హాట్‌స్టార్ కొనుగోలుచేసింది.. శుక్రవారం నుంచి ఈ భారీ చిత్రం హిందీ, తెలుగుతోపాటు ఇతర పాన్‌ఇండియా భాషల్లో అందుబాటులోకి వచ్చింది..

### ఫ్రీగా పొన్నియిన్ సెల్వన్




తమిళ పరిశ్రమ నుంచి చాలా కాలం తర్వాత వచ్చిన తాజా భారీ చిత్రం పొన్నియిన్ సెల్వన్.. లెజెం డరీ ఫిల్మ్‌మేకర్ మణిరత్నం తెర కెక్కించారు.. ఈచిత్రంలో విక్రమ్, కార్తీ, జయం రవి, ఐశ్వర్యరాయ్, త్రిష వంటి నటులతో భారీ మల్టీస్టారర్‌గా తెరకెక్కించారు.. మరి భారీ వసూళ్లతో తమిళనాట ఇండస్ట్రీ హిట్‌గా నిలిచింది. ఈచిత్రం ఇపుడుఓటిటిలోకి వచ్చింది.. ఈ చిత్రాన్ని ప్రముఖ ఓటిటి స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది.. ఈచిత్రం తమిళ, తెలుగు సహా ఇతర భాషల్లో గత కొన్ని రోజులు క్రితం రెంటల్‌గా స్ట్రీమింగ్‌కు రాగా, శుక్రవారం నుంచి ఫ్రీగా స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి వచ్చింది..

## గ్రేట్ కాంబినేషన్‌తో సెన్సేషనల్ ప్రాజెక్టు

ముగ్గురుప్రముఖ దర్శక నిర్మాతల కలయికలోకొత్త సినిమా రూపుదిద్దుకోనుంది.. పుష్పతోపాన్ ఇండియా స్థాయిలో ఖ్యాతి గడించిన తెలుగు దర్శకుడు సుకుమార్, సంచలనమైన చిత్రాలను రూపొందించటంలో పేరు తెచ్చుకుని కాశ్మీరీ ఫైల్స్‌తో దేశవ్యాప్తంగా పాపులర్ అయిన దర్శకుడు వివేక్ రంజన్‌అగ్నిహోత్రి, కాశ్మీర్ ఫైల్స్ కార్తికేయ2 వంటి సౌత్ బ్రేకింగ్ సినిమాలు నిర్మించిన



అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ నిర్మాత అభిషేక్ అగర్వాల్ ..ఈముగ్గురు కలిసి పని చేయబోతున్నారు.. ముగ్గు రూ సమావేశమై ప్రాజెక్టు చర్చించారు. అయితే ఈసినిమాకు సంబం ధించిన ఎలాంటి వివరాల ను వారు వెల్లడించలేదు.. అయితే అత్యద్భుతమైన ఈ ముగ్గురు సహకారంతో రాబోతున్న చిత్రం ఎక్సయిటింగ్ ప్రాజెక్టు కానుంది.. అభిషేక్ అగర్వాల్, వివేక్ అగ్నిహోత్రితో కలిసి భారీ బ్లాక్ బస్టర్ ది కాశ్మీర్ ఫైల్స్ అందించారు. వీరిద్దరూ మరోరెండు ప్రాజెక్టుల్లో పనిచేయనున్నారు.ఈలోగా ఈ క్రేజీ ప్రాజెక్టును ప్రకటించారు.. సినిమాతో ఇండియాను ఏకం చేయటం వివరాలు త్వరలో ఊహించండి..సుకుమార్ ప్లస్ అభిషేక్ అగర్వాల్ ప్లస్ యువర్స్ ట్రూలీ అని ట్వీట్ చేసిన వివేక్ వారి సమావేశానికి సంబంధించిన ఫొటోలను పంచుకున్నారు. ఈసినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తారనేది తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.



## 'శబరి' విశాఖ షెడ్యూల్ కంప్లీట్

టాలీవుడ్ హ్యాపెనింగ్ లేడీ వరలక్ష్మీశరత్‌కుమార్ ప్రధానపాత్రలోతెరకెక్కుతున్న చిత్రం శబరి.. తాజాగా మూడో షెడ్యూల్‌ను పూర్తిచేసుకుంది.. విశాఖలోని ఆర్కే బీచ్, సిరిపుర్ జ ంక్షన్‌తో పాటు అరకు లాంటి అందమైన లొకేషన్లలో షూటింగ్ చేశారు. అక్కడ ప్రధాన తారాగణంపై యాక్షన్ సీక్వెన్సులను, ఒక పాటను, కొన్ని కీలకమైన సన్నివేశాలను చిత్రీకరించారు. నాలుగో షెడ్యూల్ ఈనెలలో హైదరాబాద్‌లో మొదలుకానుందని మేకర్స్ తెలిపారు. దీంతో చిత్రీ కరణ పూర్తవు తుందని, నవంబర్ చివరి వారంలో పోస్ట్‌ప్రొడక్షన్ పనులు మొదలవుతాయని తెలిపారు. దర్శ కుడు అనిల్‌కాట్జ్ మాట్లాడుతూ,వరలక్ష్మీశరత్‌కుమార్ గారు ఎంపిక చేసుకునే చిత్రాలు భిన్నంగా ఉంటాయని, మా శబరి కూడ అటువంటి భిన్నమైన చిత్రమే అన్నారు.. శబరి పాత్రను నిజ జీవితంలో కూడ ధైర్యంగా ఉండే వ్యక్తిచేస్తే బాగుంటుందని అనుకుంటున్న తరుణంలో వరలక్ష్మీ శరత్‌కుమార్‌గారుఈ కథ ను వినటం, సినిమా చేయటానికి ఒప్పుకోవటం జరిగింద న్నారు.. స్వతంత్ర భావాలనున్న వ్యక్తిగా ఆమె నటించారన్నారు.. అన్నిహం గులు పూర్తిచేసుకుని ఈచిత్రాన్ని ప్రేక్షకుల వద్దకు తీసుకురాబోతున్నామని తెలిపారు.



## వివి వినాయక్‌చే 'హలో మీరా' ట్రైలర్ రిలీజ్

సింగిల్ క్యారెక్టర్‌లో ఓ డిఫరెంట్‌మూవీ రూపొందించి తెలుగుప్రేక్షకులను, ఎంటర్‌టైన్ చేయాలనే సంకల్పంతో హలోమీరా.. సినిమాను దర్శకుడు కాకర్ల శ్రీనివాసు రూపొందిస్తున్నారు.. ప్రముఖ దర్శకుడు బాపుగారితో పలు సినిమాలకు సహదర్శకుడిగా పనిచేసిన అనుభవంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు వివి వినాయక్ విడుదలచేశారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఎలాంటి భారీ తారాగణాన్ని ఎంచుకోకుండా ప్రయోగాత్మక కథతో ఈ మూవీని ప్లాన్‌చేశారని ట్రైలర్ ను చూస్తే తెలుస్తోంది.. పెళ్లి చేసుకోవాల్సిన అమ్మాయి రాత్రికి రాత్రి ఆ పెళ్లి కాదనుకుని కారులోహైదరాబాద్‌కు బయలు దేరటం, ఆ తర్వాత మీరా పరిస్థితి ఏంటి.. అనే కాన్సెప్ట్ ఈసినిమాకు మేజర్ అసెట్ కానుందని తెలి పారు. లూమియర్ సినిమా బ్యానర్‌పై జీవన్‌కాకర్ల సమర్పణలో రూపొందుతున్న మీరాగా గార్గేయి యల్లాప్రగడ నటించారు. త్వరలో ఈచిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## యశోద కమర్షియల్ ప్యాకేజ్ స్క్రిప్టు

**స్టార్ హీరోయిన్ సమంత టైటిల్ పాత్రలోనటించిన తాజా చిత్రం 'యశోద'..శ్రీదేవి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మించారు.. హరి, హరీష్ దర్శకత్వం వహించారు. ఇందులో ఉన్నిముకుందన్ ఓ ప్రధానపాత్రలో నటించారు.. నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు,తమిళ,కన్నడ,మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈసందర్భంగా ఉన్నిముకుందన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**





తెలుగులో మూడు సినిమాలు చేశాను.. ప్రతి సినిమాలో మంచిక్యారెక్టర్ ప్లేచేశా.. ఆ సినిమాలు కూడ హిట్ అయ్యాయి. ఇపుడు యశోదలో సమంతతో కలిసి నటించా.. ఆమె చాలా టాలెంటెడ్ యాక్టర్.. నటుడిగా నా విషయానికొస్తే. కథ ఎలా ఉంది..అందులో నా పాత్ర ఎంటి.. అని చూస్తాను.. ఆ పాత్రలో నేను ఎంత చేయగలను.. అనేది ఆలోచిస్తా... నటుడిగా కొత్తదనం చూపించటం కూడ ముఖ్యమే కదా.. యశోద షూటింగ్ వెరీ వెరీ ఎంగేజింగ్ ప్రాసెస్... మంచి సినిమా తీశాం.. ప్రేక్షకుల స్పందన తెలుసుకోవటం కోసం ఎదురుచూస్తున్నాను.. దర్శకులు ఈ కథ చెప్పినపుడు వెంటనే ఒకే చెప్పేశా.. ఈచిత్రంలో నా క్యారెక్టర్ గురించి ప్రస్తుతానికి చెప్ప లేను.. ఎందుకంటే మీరు సినిమా చూస్తేనే తెలుస్తుంది.. నేను వెంటనే ఒకే చెప్పటానికి కారణం కూడ కథే.. నా రోల్ గురించి ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండని వ్వండి.. సమంత చాలా డెడికేటెడ్ అండ్ హార్డ్ వర్కింగ్ యాక్ట్రెస్... తన పాత్ర కోసం ఆవిడ చాలా ప్రిపేర్ అయ్యారు.. ఫైట్స్ బాగా చేశారు.. యాంటన్, ఎమోషనల్ సీన్స్ చేశారు. సెట్‌లో ఇతర ఆర్టిస్టులతో చక్కగామాట్లాడతారు.. ఒక సన్నివేశం చేసేటపుడు ఎలా చేస్తేబాగుంటుందని ఐడియాస్ డిస్కస్ చేసుకున్నాం.. మల యాళంలో వర్కింగ్ స్టైల్ కొంచెం డిఫరెంట్‌గా ఉంటుంది. నటుడిగా రిహార్సల్స్ ఇవ్వటానికి నేను కొంచెం ఆలోచిస్తా.. మలయాళ సినిమా సెట్‌లో ఇతర ఆర్టిస్టులకు సర్‌ప్రైజ్ ఇవ్వాలని చూస్తా.. ముందు ఏం చేస్తానో చెప్పను.. డైరెక్టు కెమెరా ముందు చేసి చూపిస్తా.. అపుడు వాళ్ల ఎక్స్‌ప్రెషన్స నాచురల్‌గా ఉంటాయి. మలయాళంలో కూడ మంచి స్పందన వచ్చింది.అన్ని భాషల ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది.. అందరినీ ఆకట్టుకునే కమర్షియల్ ప్యాకేజ్డ్ స్క్రిప్టు ఇది.. థియే టర్లలో చూసి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నాను.. సరోగసీ..వ్యక్తిగత పరమైన అంశం... అది చట్ట ప్రకారం సరోగసీని ఆశ్రయించినపుడు ఎవరికీ ఎటువంటి సమస్య ఉండదు.. సరోగసీ అనేదిచెప్పటం సులభమే.. కానీ అదొక ఎమోషనల్ జర్నీ. ఈజీగా దానిపై కామెంట్ చేయకూడదు.. సైంటిఫిక్‌గా చూస్తే.. మిరాకిల్.. పురాణాల్లో మనం అటువంటి వాటిగురించి విన్నాం.. ప్రస్తుతం మలయాళంలో రెండు మూడు చేస్తున్నాను.. మాలికాపురం సినిమా పాన్‌ఇండియా కాన్సెప్ట్‌తో చేస్తున్నాం.. తెలుగులో కూడ దాన్ని విడుదల చేస్తున్నాం.

## 'సీతారామపురంలో ఒక ప్రేమ జంట'

శ్రీ ధనలక్ష్మీ మూవీస్ పతాకంపై బీసు చందర్‌గౌడ్ నిర్మిస్తున్న ప్రేమకథా చిత్రం సీతా రామ పురంలో ఒక ప్రేమ జంట.. ప్రపంచ వ్యాప్తంగా నవంబర్ 18న అత్యధిక థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఎం.విజయ్ బాబు దర్శకత్వంలో రణధీర్, నందినీ హీరో యిన్లుగా నటించిన ఈ భారీ బడ్జెట్ చిత్రం అన్ని కార్యక్రమా లను పూర్తి చేసుకుని ఈనెల 18న విడుదల కానుంది.. ఈసం దర్భంగా నిర్మాత మాట్లాడారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో జరిగే భిన్నమైన ప్రేమకథ అన్నారు.. ఇప్పటి వరకు గ్రామీణ నేపథ్యం లో ఎన్నోప్రేమకథా చిత్రాలు వచ్చాయని, కానీ వాటికి మా చిత్రానికి ఎంతోడిఫరెన్స్ ఉందన్నారు.దర్శకుడు అద్భుతమైన ట్విస్టులతో సినిమాను ఇంట్రెస్టింగ్‌గా తెరకెక్కించారని అన్నారు.



## ఆలీ, పోసాని నియామకాల పట్ల తెలుగు చలనచిత్ర మండలి హర్షం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చలనచిత్ర, టీవీ మరియు థియేటర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చైర్మన్‌గా ప్రముఖ సినీనటుడు, నిర్మాత పోసాని కృష్ణమురళి మరియు ప్రముఖ సినీనటుడు, ఎలక్ట్రానిక్ మీడియా చైర్మన్‌గా డాక్టర్ ఆలీ నియమితులైనందుకు తెలుగు చలనచిత్ర మండలి హర్షం వ్యక్తంచేసింది.. ఆంధ్రప్రదేశ్‌లో వారి సమర్థ నాయకత్వం, పరిపాలనలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ, ఎలక్ట్రానిక్ మీడియా ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి చెందుతాయని మరియు ఆయా రంగాల్లో తమ పదవుల్లో ఉన్నకాలంలో విజయం సాధించాలని కోరుకుంటున్నామని తెలుగు చలనచిత్ర మండలి పేర్కొంది. ఈ మేరకు తెలుగు చలన చిత్ర మండలి గౌరవ కార్యదర్శులు టి.ప్రసన్నకుమార్, మోహన్ వడ్లపట్ల ఒక పకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## మాస్ అండ్ యాక్షన్ ...'గాలోడు'

సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న పక్కామాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గాలోడు.. గెహ్నా సిప్పి హీరోయిన్‌గా నటి స్తున్న ఈ చిత్రానికి రాజ శేఖర్‌రెడ్డి పులిచర్ల దర్శకత్వం వహించారు.. ప్రకృతి సమ ర్పణలో సంస్కృతి ఫిలింస్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి.. ఇప్పటికే విడుదలైన టీజర్, సాంగ్స్‌కు మంచి ఆదరణ వచ్చింది. తాజాగా గాలోడు ట్రైలర్‌ను విడుదల చేశారు. ఫస్ట్‌టైం సుధీర్ మాస్‌లుక్‌లోకన్పించారు. ఆయన చేసే యాక్షన్, ఎపి సోడ్స్ అదిరిపోయేలా ఉన్నాయి. ప్రముఖ సినిమాటోగ్రాఫర్ సి.రాంప్రసాద్ విజువల్స్ ఆకట్టు కున్నాయి.. ఈచిత్రం నవంబర్ 18న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది..



05-11Pg5:Layout 1 11/5/22 12:34 AM Page 1



# ఉద్యోగుల పింఛన్ సవరణలకు సుప్రీం సమర్థన




**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఉద్యోగులు పింఛన్ సవరణ పథకం 2014ను చట్టపరంగాను చెల్లుబాటయ్యేదిగా సుప్రీంకోర్టు సమర్థించింది. ప్రస్తుత సభ్యులకు సంబంధించిన పథకంలో కొన్ని నిబంధనలను కూడా వెల్లడించింది. పింఛన్‌జీతం నిర్ణయంపై 2014 సవరణలను రద్దుచేస్తూ కేరళ, రాజస్థాన్, ఢిల్లీ హైకోర్టులు తీసుకున్న నిర్ణయాలను సవాల్‌చేస్తూ ఇపిఎఫ్ఒ దాఖలుచేసిన అప్పీలుపై భారత ప్రధాన న్యాయమూర్తి యుయులలిత్‌నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం తరీఉ్పను వెలువరించింది. 1995నాటి ఉద్యోగుల పింఛన్‌పథకం అనుసరించి ఈ సవరణ స్కీం చెల్లుబాటయ్యేదేనని సమర్థించింది. 2014 ఆగస్టు 22న ధృవీకరించిన ఈ పింఛన్‌స్కీమ్‌కు 1300 కంపెనీలు, సంస్థలతోకూడిన భవిష్యనిధిసంస్థ జాబితాలోనిమినహాయింపుపొందిన సంస్థల ఉద్యోగులకుసైతం వర్తిస్తాయని కోర్టు వెల్లడించింది. సాధారణసంస్థల సిబ్బందిక ఇసంబంధించిన పద్ధతిని కూడా అన్వయింపచేస్తామని వివరించింది. 1995 నవంబరు 16 నాటికి 1952 ఉద్యోగుల ప్రావిడెంట్‌ఫండ్ స్కీంలో సభ్యత్వం పొందిన ప్రతి ఉద్యోగి ఇపిఎస్‌ని పొందవచ్చుని సూచించింది. ఇపిఎస్ 1995యొక్క ముందుగా సవరించిన సంస్కరణలో గరిష్ట పింఛన్‌జీతం గరిష్టంగా రూ.6500. ఏది ఏమయినా ఈపరిమితిన ఇమించి జీతాలున్న సభ్యులు తమ యజమానులతోపాటు వారి జీతాల్లో 8.33శాతంవరకూ ఇవ్వవచ్చని సూచించింది. ఆ తర్వాత సవరణలతో 6500 నుంచి 15వేలకు పెంచారు. ప్రస్తుత ఇపిఎస్ సభ్యులుగా ఉన్న ఉద్యోగులు మాత్రమే పింఛన్‌ఫండ్‌కు కొనసాగించవచ్చని కొత్తసవరణ తెచ్చారు. అలాగే కొత్తపింఛన్‌విదానం ఎంచుకోడానికి వారికి ఆరునెలలు వ్యవధినిచ్చారు. తర్వాత 15వేల పరిమితికి మించి జీతాలున్న సభ్యులకు వారు జీతంలో 1.16 శాతంచొప్పున విరాళంగా చెల్లించాల్సి వచ్చింది. ఉద్యోగి నిష్క్రమించే తేదీకి ముందు పింఛన్‌జీతం సగటున 12 నెలల జీతం. సవరణలు సగటు పింఛన్ గణన వ్యవధిని 12నెలలనుంచి 60నెలలకు పొడిగించాయి. పింఛన్ జీతం గణించడంలో ఎలాంటి తప్పులున్నాయని తాము భావించడంలేదని కోర్టు అభిప్రాయపడింది.

రాజ్యాంగంలోని 142వ అధికరణం ప్రకారం కోర్టు 2014 సెప్టెంబరు ఒకటవ తేదీ కటాఫ్‌తేదీని తొలగించింది. కోర్టు ఈ విషయంలో ఆర్‌సి గుప్తాకేసును సూచించింది.

ప్రయోజనకర పథకం ఇపిఎస్ 1995 వంటి దానిని కటాఫ్‌తేదీని ఉపయోగించి అనుమతించలేమని కూడా వ్యక్తంచేసింది. బెంచ్‌లో న్యాయమూర్తి జస్టిస్ అనిరుద్ధబోస్ తన తీర్పులో పింఛన్‌లోకి రావాల నుకునేవారు అదనంగా 1.16శాతం చెల్లింపులుచేయాల్సి ఉంటుందని వంఇ వరించారు. అంటే 15వేలకు జీతం మించి ఉన్నవారు మాత్రమే చేయాలని సూచించారు.

# శివసేన తక్సాలి నేత సుధీర్‌సూరి హత్య

## నిరసన ప్రదర్శనలో ఉన్న సూరిపై దుండగుడి కాల్పులు



**అమృత్‌సర్, నవంబరు 4:** పంజాబ్‌లోని హిందూత్వ అతివాద నాయకుడిని అత్యంత రద్దీ ప్రాంతంలోనే దుండగులు కాల్చి చంపేసారు. శుక్రవారంమధ్యాహ్నం జరిగిన ఈసంఘటన ప్రజల్లో భయాందోళనలను పెంచింది. సుధీర్‌సూరి చుట్టు డజనుమందికిపైగా పోలీసులు ఉన్నప్పటికీ సుధీర్ కాల్పులకు గురయ్యాడు. స్థానిక శివసేన తక్సాలి స్థానిక నేతగా ఉన్న సుధీర్ ఒక దేవాలయ నిర్వహణపై నిరసన వ్యక్తంచేస్తూ మందిరం ఎదుట ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈకార్యక్రమంలో ఉన్నపుడే గుంపులోనుండి ఒక వ్యక్తి పిస్టల్‌తో ఐదుషాట్లు జరిపినట్లు తేలింది. సూరికి 12 మందిపోలీసుల రక్షణ కూడా ఉంది. దాడిచేసిన ఆగంతకుడిని సందీప్‌సింగ్‌గా గుర్తించారు. ఆసుపత్రికి చేర్చేలోగానే మృతిచెందాడు. దుండగుడినుంచి ఆయుధాన్ని కూడాస్వాధీనంచేసుకున్నారు. తదుపరి దర్యాప్తుకొనసాగిస్తున్నట్లు నగర పోలీస్ చీఫ్ కమిషనర్ అరున్‌పాల్‌సింగ్ తెలిపారు. ఆగంతకుడు మరో ముగ్గురుతోకలిసి ఒక ఎస్‌యువిలో ఈప్రాంతానికి వచ్చాడని, ఆతడు మినహా ఇతరులు తప్పించుకున్నట్లు కమిషనర్ తెలిపారు. సూరి రాజకీయనాయకుడు కాకపోయినా ఆతడి ఉద్రేకపూరితమైన ప్రసంగాలు, మతపరమైన సదస్సులు సోషల్ మీడియాలో కొన్ని సిక్ సంస్థలు, ఖలిస్తాన్ మద్దతుదారులకు వ్యతిరేకంగా ఉంటాయి. ఈ హత్యను మతపరమైన హత్యగా ముడిపెట్టవద్దని అందరూ శాంతియుతంగా ఉండాలని కమిషనర్ సూచించారు. మజిథారోడ్డులోని గోపాల్ మందిరం వద్ద సూరి కొందరితో వాగ్వాదానికి దిగారు. పవిత్ర విగ్రహాలను అపవిత్రంచేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేసారు. దాడికి గంటముందే ఆయన ఫేస్‌బుక్‌లైవ్‌లో కనిపించారు. ప్రాచీన విగ్రహాలను సిగ్గులేకుండా చెత్తలోపడేసారని, ఇలాంటి అపవిత్ర పనులను ఎంతమాత్రం సహించబోమని హిందువులు ఈ ఘాతుకానికి పాల్పడినా ఉపేక్షించేదిలేదని ఆయన అన్నారు. ధర్నాలో ఆయన కూర్చున్న ప్రాంతంవైపునకే ఆగంతకుడు కాల్పులుజరిపాడు. గతమేనెలలోనే మరో ప్రముఖ వ్యక్తి పోలీస్ భద్రతలో ఉండగానే చనిపోయాడు. గాయకుడు సిద్ధుమూసేవాలా ను కూడా ఇదేపంథాలో హతమార్చారు. అతివాత మతనాయకులే సుధిసూరిని హతమార్చారని ఆయన సన్నిహితులు చెపుతున్నాఉ. 2016నుంచి 2017 మధ్యకాలంలో అకాలిదళ్ బిజెపి, కాంగ్రెస్ పాలనలో ఉన్న కాలంలో ఈ హత్యలు మరింతపెరిగాయని ఆరోపించారు. 2017లో లూథియానాకు చెందిన ఆరెస్సెస్ నేత రవీందర్ గోసైన్‌ను కాల్చింపారు. 2017 జూన్‌లోక్రిస్టియన్‌పాస్టర్ సుల్తాన్ మాసీని కూడా కాల్పులు జరిపి హత్యచేసారు. లూథియానా ఆర్ఎస్ఎస్ నేడ బ్రిగేడియర్ జగదీష్ గాగ్నేజాను కూడా జలంధర్‌లో కాల్చిచంపారు. కాగా హతుడు సుధీర్‌సూరిపై ఐదు విద్వేషపూరిత ప్రసంగాలుచేసారని కేసులునమోదయి ఉన్నాయి.

# గుజరాత్ ఆప్ సిఎం అభ్యర్థి ఇసుదాస్ గాధ్వి



**అహ్మదాబాద్, నవంబరు 4:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకోసం ఆమ్ ఆద్మీపార్టీ తన దూకుడును పెంచింది. పంజాబ్‌తరహాలోనే ప్రజల నుంచే అభిప్రాయసేకరణ జరిపి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించింది. టివి జర్నలిస్టుగా జీవి తంప్రారంభించి రాజకీయా ల్లోకి వచ్చిన జర్నలిస్టు ఇసుదాస్ గాధ్విని ఎంపికచేసింది. ఆప్ జాతీయ జాయింట్ జనరల్ సెక్ర టరీగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలో ఆప్‌కు ప్రధాన ప్రతి నిధిగా ఉన్నారు. ఢిల్లీముఖ్య మం త్రి ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ గధావి పేరును ప్రకటించారు. గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్య ర్థిగా ఆయనే అవుతారని ప్రకటిం చారు. బిజెపికి అత్యంత పటిష్టమైన పట్టు ఉన్న రాష్ట్రం కావడం, ప్రధానిమోడీ, హోంమంత్రి అమిత్ షాల స్వరాష్ట్రం కావడంతో ఇపుడు గుజరాత్‌పైనే ఫోకస్‌పెంచి ఒక విదంగా కేజ్రీవాల్ బిజెపికి సవాల్ విసురుగుతున్నారు. గాధ్వి ఆప్‌లో గత ఏడాదే చేరారు. స్థానిక గుజరాత్ న్యూస్ ఛానల్ విటివి ఎడిటర్‌గా పనిచేసారు. మహామంతన్ అనే సాయంకాలపు షోద్వారా ఆయన బహుళ ప్రాచుర్యంలోకి వచ్చారు.

# ఐకెపి నాలెడ్జ్ పార్క్, ఫ్లూరల్ టెక్నాలజీతో వి.ఐ.టి, ఎపి ఒప్పందం

**చెన్నై, నవంబరు 4 ప్రభాతవార్త:** హెచ్ఐసిసిలో గురువారం జరిగిన ఇంటర్నేషనల్ నాలెడ్జ్ మిలీనియం కాన్ఫరెన్స్ (ఐకెఎంసి) 2022లో వి.ఐ.టి–ఏపి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మరియు ఐకెపి ప్రైమ్ చైర్మన్ దీపన్విత చటోపాధ్యాయ ఎంఒయుపై సంతకం చేశారు. ఈ అవగాహన ఒప్పందం స్టార్టప్ ప్రమోషన్, మేధో సంపత్తి వాణిజ్యీకరణ మరియు ఇంక్యుబేషన్ నిధులపై దృష్టి సారిస్తుంది. అదే విధంగా సంయుక్తంగా ఈవెంట్‌లు, సమావేశాలు మరియు శిక్షణా వర్క్‌షాప్‌లను నిర్వహించడానికి అంగీకరించాయి. వి.ఐ.టి–ఏపి విశ్వవిద్యాలయం మరియు ప్రొడక్ట్ లైఫ్‌సైకిల్ మేనేజ్‌మెంట్ మరియు ఎంటర్‌ప్రైజ్ సాఫ్ట్‌వేర్ సర్వీస్‌లో ఎమర్జింగ్ లీడర్ అయిన ఫ్లూరల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవగాహనా ఒప్పందం ద్వారా మెకానికల్ స్కూల్ విద్యార్థులకు శిక్షణ మరియు ప్లేస్‌మెంట్ కల్పించడం, సాంకేతిక అభివృద్ధి, అధ్యాపకులు మరియు విద్యార్థుల కోసం ప్రాజెక్టులు మరియు ఆవిష్కరణ మరియు ఉత్పత్తి అభివృద్ధిని ప్రోత్సహించడానికి సంయుక్తంగా ఈవెంట్‌లను నిర్వహించడానికి దోహదపడుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ ఐకెపికి బలమైన నెట్‌వర్క్‌తో, ఉత్పత్తి మరియు అభివృద్ధి మరియు ప్రచారంలో అపారమైన అనుభవం ఉన్నందున, విఐటి–ఏపి విశ్వవిదా ్యలయం యొక్క ఆవిష్కరణ మరియు ఇంక్యుబేషన్లకు సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. ఫ్లూరల్ టెక్నాలజీ సీఈఓ సునీల్ వర్మ మాట్లాడుతూ పరిశ్రమ ప్రక్రియలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం మరియు పరిశ్రమకు సిద్ధంగా ఉన్న శిక్షణ పొందిన సిబ్బందిని రూపొందించడం ఈ అవగాహనా ఒప్పంద లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సునీల్ సవరం, భానుప్రకాష్ వర్ల, డాక్టర్ అమీత్ చవాన్ పాల్గొన్నారు.

# నెతన్యాహూ విజయంతో ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు

**జెరూసలేమ్, నవంబరు 4:** ప్రధానిగా బెంజిమన్ నెతన్యాహూ మరోసారి అధికారం చేపట్టడం ఖాయమైన వెంటనే ఇజ్రాయెల్‌పై రాకెట్ దాడులు మొదలయ్యాయి. గురువారం ఈ దాడులు జరిగినట్లు సమాచారం. గాజాపట్టీ నుంచి నాలుగు రాకెట్లను ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించారు. వీటిల్లో ఒక్కదానిని ఐరన్‌డోమ్ వ్యవస్థ అడ్డుకొంది. ఈ దాడులకు ఇస్లామిక్ జిహాద్ సంస్థ బాధ్యతను తీసుకొంది. త్–బద్ర్ గ్రూప్ కమాండర్‌ను ఇజ్రాయెల్ దళాలు మట్టుబెట్టాయి. దీనికి ప్రతీకారంగా ఈ దాడి చేసినట్లు పేర్కొంది. ఈ దాడికి ఇజ్రాయెల్ కూడా గట్టిగానే జవాబిచ్చింది. శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ దళాలు గాజాపట్టీలోని ఓ రాకెట్ ఫ్యాక్టరీపై దాడిచేశాయి. ఇజ్రాయెల్‌కు చెందిన యుద్ధ విమానాలు హమాస్ గ్రూప్ నిర్వహిస్తున్న అండర్‌గ్రౌండ్ రాకెట్ ఫ్యాక్టరీని ధ్వంసం చేశాయి. మధ్య గాజాలోని అల్ మఘాజీ శరణార్థి శిబిరం సమీపంలో ఈ దాడి జరిగింది. ఏప్రిల్ నుంచి ఇజ్రాయెల్ ధ్వంసం చేసిన మూడో ఆయుధ ఫ్యాక్టరీ ఇది. ఈ దాడిలో ఎంత ప్రాణనష్టం జరిగిందో సమాచారం తెలియలేదు. ఇజ్రాయెల్‌లో 2019 నుంచి కొనసాగుతున్న రాజకీయ ప్రతిష్టంభనకు ఎట్టకేలకు గురువారం తెరపడింది. సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహూకు చెందిన లికడ్ పార్టీ నేతృత్వంలోని మితవాద కూటమి స్పష్టమైన మెజార్టీ సాధించింది. గురువారం 99 శాతం ఓట్ల లెక్కింపు పూర్తయ్యేసరికి ఆ కూటమి 64సీట్లను తన ఖాతాలో వేసుకుంది. ఇజ్రాయెల్ పార్లమెంటులోని మొత్తం స్థానాల సంఖ్య 120. ఈ నేపథ్యంలో నెతన్యాహూ మళ్లీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఇక లాంఛనప్రాయమే.



# మేఘాలయ ఉమైమ్‌సరస్సులో జాతీయ రెగెట్టాపోటీలు

**గువాహతి, నవంబరు 4:** మేఘాలయలోని పర్వతశ్రేణుల్లో ఉన్న సరస్సులో రెగెట్టాపోటీల్లో పాల్గొనేందుకు సుమారు మూడువేలకుపైగా పడవలు అక్కడకు చేరుకున్నాయి.దేశంలోని 22 రెగెట్టా క్లబ్‌లు మైసూరు, వైజాగ్ ఇతరప్రాంతాలనుంచి పక్షంరోజులపాటు రోడ్డుమార్గంలోప్రయాణించి మేఘాలయలోని ఉమైంమ్ సరస్సుకు చేరాయి. 1900 కిలోమీటర్లనుంచి 3100 కిలోమీటర్ల దూరం కూడాప్రయాణించి ఈప్రాంతానికి చేరడం ఈ క్రీడకు ఉన్న ప్రాచుర్యాన్ని స్పష్టంచేస్తోంది. ఉదయించే సూర్యుడు ఉన్న ప్రాంతంలో జలక్రీడల ఛాంపియన్‌షిప్‌పోటీల్లో పాల్గొంటున్నాయి. కోల్‌కత్తా కేంద్రంగా ఉన్న ఆర్మీ తూర్పు కమాండ్ సౌజన్యంతోను మేఘాలయ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల మూడునుంచి ఐదువరకూ ఉమయిమ్ సరస్సులో ఈ రెగెట్టాపోటీలునిర్వహిస్తున్నారు. అతిపెద్దట్రక్కుల్లో ఈ పడవలను మయిమ్ సరస్సుకు తీసుకువచ్చారు.

మోనోహల్ నావికా పడవలు పొడవు 30 అడుగులవరకూ ఉంటుంది. 25 అడుగుల లోతువరకూ ఉన్న నీటిలో ఈ పడవ తేలియాడుతుంది. ఈ పడవల్లో రాబోట్ పొడవు కనిష్టంగా 14 అడుగులు ఉంటుంది. దేశంలోని 22 ప్రైవేటు, ప్రభుత్వ క్లబ్బులు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. మేఘాల జలమక్రీడల కేంద్రంగా మార్చేందుకు ఈ రెగెట్టా పోటీలు వీలుకల్పిస్తున్నాయని మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా అన్నారు.




ఈ పోటీల రంగంలోని నిపుణుల అంచనాలప్రకారం మణిపూర్‌లోని లోక్‌తక్ సదరస్సు, దక్షిణ అస్సాంలోని సోన్‌బీల్ సరస్సులు కూడా రానున్న కాలంలో జలక్రీడలకు కేంద్రాలుగా మారే అవకాశం ఉందని వెల్లడించారు.

# బస్సు, కారు ఢీ 11 మంది మృతి



**భోపాల్, నవంబరు 4:** మధ్యప్రదేశ్‌లోని బేతుల్‌జిల్లాలోని ఝల్లార్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో 11 మంది మృతిచెందారు. మృతులంతా కారులో ప్రయా ణిస్తున్న వారేకావడం గమనార్హం. వీరిలో ఆరు గురు పురుషులు, ముగ్గురు మహిళలు, ఇద్దరు చిన్నారులున్నారు. చనిపోయినవారంతాకూడా కూలీలేనని, వీరంతా మహారాష్ట్రనుంచి వస్తు న్నట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి గురైన బస్సు సిఎం శివరాజ్‌సింగ్‌కార్యక్రమానికి హాజరై తిరిగివస్తోంది. అందులోప్రయాణీకులు ఎవ్వరూ లేరు. బస్సును ఢీకొట్టిన తర్వాత కారు నుజ్జునుజ్జయింది. ముందుభాగం పూర్తిగా దెబ్బ తిన్నది. బస్సు మాత్రం స్వల్పంగా ధ్వంసమైంది. ప్రమాదసమయంలో కారులో 12 మంది ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఇందులో 11 మంది అక్కడికక్కడే మరణించారు. మరొకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కారుడ్రైవర్ నిద్రమత్తులో ఉండటంవల్లే ప్రమాదం జరిగి నట్లుగా ప్రాథమిక సమాచారం. ఘటనపై దర్యాప్తుచేస్తున్నట్లు బేతుల్ ఎస్పీ సిమ్లాప్రసాద్ తెలిపారు. గతనెలలోకూడా మధ్యప్రదేశ్‌లో ఘోరప్రమాదంజరిగింది. దీపావళికి రెండురోజుల ముందు అక్టోబరు 21వ తేదీ రాత్రి రేవాలో బస్సు ట్రక్కుఢీకొన్నాయి. రేవాజిల్లాలోని సోహాగి పోలీస్‌స్టేషన్ పరిధిలో సోహాగి పర్వతం సమీ పంలో బస్సు ట్రక్కు ఢీకొనడంతో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయా లయ్యాయి. హైదరాబాద్‌నుంచి యూపి రాజధా ని లక్నోకు వెళుతుండగా ఈప్రమాదం జరిగింది.

# 11యేళ్లకే తొమ్మిదో తరగతికి ప్రవేశం



**లక్నో, నవంబరు 4:** కాన్పూరుకు చెందిన 11 ఏళ్ల చిన్నారి యశ్వర్ధన్‌సింగ్ తొమ్మిదవ తరగతిలోప్రవేశానికి ఉత్తరప్రదేశ్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శుక్రవారం ప్రత్యేక అనుమతి జారీచేసింది. యష్ ప్రస్తుతం ఏడో తరగతి చదువుతున్నాడు. ఆతని అధిక మేధోసంపత్తిని పరిగణనలోనికి తీసుకుంటే ప్రస్తుత విద్యాసంవత్సరంలో యశ్వర్ధన్‌కు తొమ్మిదవ తరగతికినేరుగాప్రవేశం కల్పించాలని యుపిబోర్డు నిర్ణయించింది. ఆతని తండ్రి తన కుమారుడిని తొమ్మిదోతరగతికి నేరుగా చేర్చాలని కోరుతూ యుపని ప్రాథమిక విద్యా అధికారులకు దరఖాస్తు అందచేసారు. యశ్వర్ధన్ తన ఐక్యూ స్కోరును అంచనావేయడానికి మేథోస్థాయిని పరిశీలించేందుకు అనేక పరీక్షలు ఎదుర్కొన్నాడు. అన్నింటిలోను ఆతడు ఉత్తీర్ణుడయ్యాడు. యశ్వర్ధన్ ఐక్యూ 129గా తేలింది. యుపిబోర్డు ఆతని మానసిక సామర్థ్యం, సాధారణ జ్ఞానం ఉన్నతస్థాయి జ్ఞాపకశక్తి సామర్థ్యాన్ని కూడా పరీక్షించింది. రాజనీతి, చరిత్ర తదితర అంశాల్లో మంచి ప్రావీణ్యం సాధించాడు. లండన్‌కు చెందిన హార్వర్డ్ రికార్డ్స్ సంస్థ ద్వారా యశ్వర్ధన్ ప్రపంచంలోనే అతిపిన్న వయస్కుడైన చరిత్రకారుడికగా స్థానం సాధించాడు. గత సెప్టెంబులోనే యుపి సిఎం యోగిని కలిసారు. చిన్నారికి తెలివితేటలు మెండుగా ఉన్నాయని సిఎం కొనియాడారు. చిన్నవయసులోనే సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధమవుతున్నవారికి కోచింగ్ తరగతులు అందిస్తున్నారని, ఇందుకు కనీస వయసు 21 సంవత్సరాలయితే తనకుమారుడు ఇప్పటి నుంచే కోచింగ్ ఇస్తున్నట్లు తండ్రి అన్నమాన్ షింగ్ సంతోషం వ్యక్తంచేసాడు. ఆతడిపేరిట ఒక పోస్టల్ స్టాంపును కూడా విడుదలచేసారు. అలాగే యశ్వర్ధన్2024 నాటికి 13 ఏళ్లవయసులో ఉంటాడు. కావాలనుకుంటే పదోతరగతి పరీక్షలకు కూడా హాజరుకావచ్చని అదికారులు చెప్పారు. అయితే యుపి బోర్డు నిబంధనలప్రకారం పదోతరగతిపరీక్షలకు కనీసం 14 ఏళ్ల వయసు ఉండాలి.

# ప్రపంచదేశాల్లో 63.69 కోట్లకుపెరిగిన వైరస్ బాధితులు

## 66.02 లక్షలకు చేరుకున్న కరోనా మృతులు

**జెనీవా, నవంబరు 4:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయి. చిన్నదేశాల్లో పెరుగుతున్న కేసులు ప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 63.69 కోట్లకుపైగా కేసులు నమోదు కాగా 66.02 లక్షలమంది చనిపోయారు. మరో 36,202 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.63కోట్లకుపైగా ఉంటే మరో 1.40 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోపియన్ దేశాల్లో మొత్తం 23.48 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 19.44 లక్షలమంది చనిపోయారు. మరో 7689 మంది పరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 22.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.70 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.80 కోట్లమందికికరోనా సోకి వారిలో 15.55 లక్షలమంది చనిపోయారు. మరో 7790 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.02 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.43కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.90 లక్షలమంది చనిపోయారు. మరో 9580 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 18.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.44 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.33 లక్షలమంది చనిపోయారు. మరో 10,152 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,20,288 మందిపరిస్థితి ఇప్పటికీ ఆందోళన గానే ఉంది. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా నమోదుకాగా 2,57,880 మంది చని పోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,14,483 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా బాధితులుంటే వారి లో 21,697 మందిచనిపోయారు. రిక వరీలు 1.23 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2,89, న912 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1201, మృతులు 3

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,58,365

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1201 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,58,365కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,12,181మంది కోలుకోగా 15,705మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,479కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,32,724కి చేరగా,79,82,629మంది వరకు కోలుకున్నారు.1,48,390మంది ప్రాణాలు కోల్పోయారు.

కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,22,649కి చేరింది.అందులో 67,48,185మంది కోలుకున్నారు.71,408మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,69,313కి చేరింది.అందులో 40,27,098మంది కోలుకున్నారు.

40,299మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,92,454కి చేరింది.అందులో 35,53,097మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.


# ఎస్ఆర్ఎస్ గ్రూప్ చైర్మన్‌పై ఇడి కేసు

**న్యూఢిల్లీ, నవంబరు 4:** పలు స్థిరాస్తి మోసాలకు పాల్పడిన కేసులో ఎస్ఎఆర్ఎస్ గ్రూప్ చైర్మన్ అనిల్ జిందాల్‌తోపాటు 19 మంది వ్యక్తులు, కంపెనీలపై ఇడి ఛార్జిషీట్ దాఖలు చేసింది. వీరిపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదైంది. గురుగామ్‌లోని న్యాయస్థానం ఇడి చార్జిసీట్‌ను పరిగణనలోకి తీసుకొంది. గతంలో ఈ నిందితులపై ఫరీదాబాద్, ఢిల్లీలో నమోదైన 81 ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఇడి మనీలాం డరిం గ్‌పై దర్యాప్తు చేపట్టింది. బాధితులకు ఇళ్లు, ప్లాట్లు, వాణిజ్య సముదాయాలు కేటా యిసా ్తమని నిందితులు మోం చేసినట్లు ఇడి ఆరోపిం చింది. వారు ఆ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులను బ్యాంకులు, ఫైనాన్సింగ్ సంస్థల్లో మార్టిగేజ్ చేసి రుణాలు తీసుకొన్నట్లు వెల్లడించింది. ఆ సొమ్మును సరైన మార్గంలో వినియోగించలేదని తెలిపింది. ఫలితంగా ప్రాజెక్టులు దివాలా తీసినట్లు వివరించింది. భారీ ఆదాయాన్ని ఎరగా వేసి పెట్టుబడిదారుల నుంచి ఎస్ఆర్ఎస్ సంస్థకు చెందిన వ్యక్తులు సొమ్మును సేకరించారు. ముఖ్యంగా భారీ మొత్తం సొమ్ము లేదా బంగారం ఇస్తామని ఈ సంస్థ ఆశచూపింది. కొన్నాళ్లు చెల్లింపులు కూడా చేసింది. ఆ తర్వాత పెట్టుబడిదారులకు పోస్టుడేటెడ్ చెక్కులు ఇచ్చింది. కానీ ఆ చెక్కులు బ్యాం కుల్లో చెల్లకపోవడంతో మోసపోయినట్లు బాధి తులు తెలుసుకొన్నారు. అప్పటికే ఎస్ఆర్ఎస్ గ్రూప్ పలు షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి సొమ్మును వాటిల్లోకి మళ్లించినట్లు ఇడి వెల్లడించింది.

# జీతాలు చెల్లించలేదని రష్యా సైనికుల తిరుగుబాటు

## మరోవైపు కొత్త బడ్జెట్‌ను ఆమోదింపచేసుకున్న ఉక్రెయిన్

**క్యీవ్, నవంబరు 4:** ఉక్రెయిన్ రష్యా మధ్య గడచిన ఎనిమిదినెలలనుంచి భీకరపోరు కొనసాగుతున్న తరుణంలో రష్యాలో నియమితులైన సైనిక వలండీర్లు తమకు వేతనాలు చెల్లించాలని ఉన్నతాధికారులను డిమాండ్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. రష్యా మిలిటరీ హైకమాండ్ ఇచ్చిన హామీ మేరకు వారి కుటుం బాలకు ఇంకా వేతనాలు అందలేదని, వాటిని ఇచ్చేంతవరకూ ఉక్రెయిన్‌లో పోరాడేదిలేదని వారు చెపుతున్నారు. ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్ ఉన్న ఈ విడియోను దిమిత్రి అనే నెటిజన్ తన ట్విట్టర్‌లోషేర్‌చేసారు. రష్య సైన్యంలో చేరేందుకు తమ కుటుంబాలకు మూడు లక్షల రూబుళ్ల అంటే ఐదువేల డాలర్లు నెలసరి ఇప్పటికీ ఇవ్వలేదని సైనికులు ధ్వజమెత్తుతున్నారు. ఇన్‌స్టిట్యూట్ ఫర్‌ది స్టడీ ఆఫ్ వార్‌ప్రకటనప్రకారం ఉక్రెయిన్‌యుద్ధంకోసం సైన్యంలోకి తీసుకున్న వలంటీర్లకు జాతీయ సగటుకంటే రెండురెట్ల ఎక్కువ వేతనం చెల్లిస్తామని రష్యా ఆర్మీ హామీ ఇచ్చారు. రష్యా ఆర్థిక ప్రోత్సాహాలు కూడా ప్రకటించింది. యుద్ధానికి పంపించిన యువతకు చెల్లింపులకోసం క్రెమ్లిన్ తదుపరి ఆరునెలల్లో 14.6 బిలియన్లనుంచి 32 బిలియన్ డాలర్లు వ్యయంచేయాల్సి ఉంటుంది. ఇదిలా ఉంటే ఉక్రెయిన్ పార్లమెంటు 2023 ముసాయిదా బడ్జెట్‌ను 38 బిలియన్ డాలర్ల లోటుతో ఆమోదించింది. రష్యాపై విజయానికి చేరువచేయడంలో సహాయపడేందుకు ఉద్దేశించిన ఒక వ్యయప్రణాళిక అని ప్రధాని డెనిష్ ష్మిహాల్ అన్నారు. చ ట్ట స బ ్లో సీ ని య ం ం ్ల మాట్లాడుతూ బడ్జెట్‌మెజార్టీ ఆమోదం పొందిందని, 295 మంది పార్లమెంటు సభ్యులు అనుకూలంగా ఓటువేసారని, ఎవరూ వ్యతిరేకించలేదన్నారు. 35 మంది మాత్రమే ఓటింగ్‌కు దూరంగా ఉన్నారని ఆయన చెప్పారు.



# పదమూడున్నరేళ్ల తర్వాత ఇస్రో రిశాట్-2 ఉపగ్రహం

**న్యూఢిల్లీ, నవంబరు 4:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో 2009లో ప్రయోగించిన రిశాట్–2 ఉపగ్రహం భూవాతావరణంలోకి ప్రవేశించింది. ఇది నాలుగేళ్ల పాటు సేవలు అందించేలా దీన్ని ఇస్రో రూపొందించింది. అయితే కక్ష్యలో ప్రవేశించినప్పటి నుంచి సరైన ప్రణాళికతో వ్యవహరించడం, ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటుండడం వల్ల రిశాట్–2 ఉపగ్రహం పదమూడున్నరేళ్ల పాటు నిరాటంకంగా పనిచేసింది. ఎంతో విలువైన డేటాను ఇస్రోకు పంపింది. దీని బరువు 300 కిలోలు కాగా, ప్రయోగించిన సమయంలో ఇందులో 30 కేజీల ఇంధనం ఉంది. కాగా దీనిలోని ఇంధనం పూర్తిగా అయిపోవడంతో గత నెల 30వ తేదీన భూవాతావరణంలోకి ప్రవేశించింది. ఇది హిందూ మహాసముద్రంలో జకార్తా వద్ద భూవాతావరణంలోకి అడుగుపెట్టి ఉంటుందని ఇస్రో అంచనా వేసింది. దీని శకలాలేవీ భూమిని తాకకపోవడంతో, భూ వాతావరణంలోకి ప్రవేశించగానే దగ్ధమైపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఈ మేరకు ఇస్రో ఓ ప్రకటన చేసింది. అంతర్జాతీయ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఎలాంటి శకలాలు భూమిని తాకని రీతిలో రిశాట్–2ను భూవాతావరణానికి మరలించామని వెల్లడించింది. ఇస్రో సామర్థ్యాలకు ఈ ప్రక్రియ గీటురాయిలా నిలుస్తుందని పేర్కొంది. అంతరిక్షంలో శకలాలు పేరుకు పో కుండా, ఇస్రో తన వంతు కృషి చేస్తోందన్నారు.



05-11Pg10exHMNWJQEC:Layout 1 11/5/22 12:33 AM Page 1



# ఐర్లాండ్‌పై న్యూజిలాండ్ విజయం



పెర్త్: టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌చేరిన తొలిజట్టుగా న్యూజిలాండ్ రికార్డు సృష్టించింది. ఐర్లాండ్‌పై 35 పరుగుల తేడాతో గెలిచిన కివీస్ ఖాతాలో ఏడు పాయింట్లుచేరగా మెరుగైన రన్‌రేట్‌సాయంతో ఆజట్టు టాప్‌ఫోర్‌లోకిఎంట్రీ ఇచ్చింది. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 185 పరుగులుచేసింది. బదులుగా ఐరిష్ జట్టు 150


## 35 పరుగుల తేడాతో ఐరిష్‌జట్టు ఓటమి

పరుగులకే పరిమితమైంది. ఐర్లాండ్ బౌలర్లలో జాషువా లిటిల్ హ్యాట్రిక్ సాధించాడు. ఇక సెమీస్‌కు న్యూజిలాండ్‌తోపాటు ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలు కూడా ఏడుపాయింట్లు సాధించే వీలుంది.

మెరుగైన రన్‌రేట్ ఉన్న కివీస్ సెమీస్ బెర్త్‌ను ఖరారుచేసింది. ఐర్లాండ్‌తోజరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి ముందు బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 185 పరుగులుచేస్తే ఐర్లాండ్ 170 పరుగులుమాత్రమేచేసింది. లక్ష్య ఛేదనను ఐర్లాండ్ ధాటిగా ఆరంభించింది. ఓపెనర్లు పాల్ స్టిర్లింగ్ 27 బంతుల్లో 37 పరుగులుచేస్తే ఆండ్రూ బాల్బిర్నీ 25 బంతుల్లో 30 పరుగులుచేసి తొలివికెట్‌కు 8.1 ఓవర్లలోనే 68 పరుగులు సాధించారు. ఆరుపరుగుల వ్యవధిలోనే మూడు వికెట్లు నష్టపోయిన ఐరిష్ టీమ్ లక్ష్యఛేదనలో వెనుకబడింది. న్యూజిలాండ్‌బౌలర్లు క్రమం తప్పకుండా వికెట్లు తీయడంతో ఐర్లాండ్ 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 150 పరుగులుచేసింది. కివీస్ బౌలర్లలో ఫెర్గ్యుసన్ మూడు వికెట్లు తీయగా టిమ్‌సౌథీ, మిచెల్ శాంట్నర్, ఐష్‌సోధీ తలో రెండు వికెట్లుతీసారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన కివీస్‌కు ఓపెనర్లు శుభారంభం ఇచ్చారు. ఫిన్ అలెన్ 18 బంతుల్లో 32, కాన్వే 33 బంతుల్లో 28 పరుగులుచేసి తొలి వికెట్‌కు 5.5 ఓవర్లలో 52పరుగులు జోడించారు. మూడో స్థానంలో బరిలోకి దిగిన కేన్‌విలియమ్సన్ 35 బంతుల్లో 61 పరుగులతో అర్ధశతకం సాధించగా డారెల్‌మిచెల్ 21 బంతుల్లో 31గా రాణించాడు. ఐరిస్ బౌలర్ జాషువా జూనియర్ హ్యాట్రిక్ వికెట్లు తీసాడు.

వరుసబంతుల్లో విలియమ్సన్ నీషమ్, శాంట్నర్‌ను పెవిలియన్‌కు పంపించాడు. చివరి రెండు ఓవర్లలో 12పరుగులుమాత్రమేచేసినప్పటికీ కివీస్‌జట్టు 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 185 పరుగులు చేసింది. అర్ధసెంచరీతో న్యూజిలాండ్ విజయంలో కీలకపాత్రపోషించిన కెప్టెన్ కేన్ విలియమ్సన్‌కు ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ అవార్డు లభించింది. గ్రూప్2నుంచి రెండో సెమీస్ బెర్త్‌కోసం ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలు పోటీపడుతున్నాయి. ఇంగ్లండ్ తన చివరిమ్యాచ్‌లో శ్రీలంకతో తలపడనుండగా ఆస్ట్రేలియా ఆఫ్ఘనిస్తాన్‌ను ఢీకొడుతుంది. మెరుగైన రన్‌రేట్ ఉండటంతో శ్రీలంకపై విజయంసాధిస్తే ఇంగ్లండ్ సెమీస్‌చేరే ఛాన్స్ ఎక్కువ ఉంది.





## కంగారూలకు వణుకుపుట్టించిన అఫ్ఘాన్

### చివరికి నాలుగు పరుగులతో తప్పని ఓటమి

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో మరో ఆసక్తికరమైన పోరు నమోదయింది. పసికూన ఆఫ్ఘనిస్థాన్ పటిష్టజట్టు ఆస్ట్రేలియాకుచెమటలు పట్టించింది. చివరి బంతివరకూ మ్యాచ్ ఉత్కంఠగా కొనసాగింది. చివరికి నాలుగుపరుగుల తేడాతో అఫ్ఘాన్ ఓటమి పాలయింది. అయితే ఆ జట్టు పోరాటస్ఫూర్తికి క్రికెట్‌ఫ్యాన్స్ ఫిదా అయింది. రషీద్‌ఖాన్ కంగారూలకు మ్యాచ్‌చివరిలో కంగారుపుట్టించాడు. ఆస్ట్రేలియా ఓడిపోయి ఉంటే సెమీస్ అవకాశాలుకూడా కష్టం అయ్యేది. గ్రూప్‌వన్‌లో ఏడుపాయింట్లతో కివీస్‌జట్టు టాప్‌లో ఉంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌లు వరుసగా రెండుమూడుప్లేస్‌లలో ఉన్నాయి. సెమీస్‌బెర్త్‌కోసం ఇంగ్లండ్, ఆసీస్‌మధ్యనే గట్టిపోటీ ఉంది. ఈమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ బ్యాటింగ్, బౌలింగ్‌లలో రాణించింది. బంతులు సంధించి ఆసీస్‌ను 168 పరుగులకే కట్టడిచేసింది. క్రమం తప్పకుండా వికెట్లు తీసింది. ఆదిలోనే కీలకవికెట్లు కోల్పోయిన ఆసీస్ చివరిలో మాక్స్‌వెల్ దూకుడుగా ఆడటంతో 54పరుగులుచేసాడు. కీలక సమయంలోరాణించి ఆసీస్‌కు విజయం అందించిన మాక్స్‌వెల్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. మాక్స్‌వెల్‌తోపాటు మిచెల్‌మార్ష్ 45 పరుగులుచేసాడు. వార్నర్ 25 పరుగులు, స్టాయినిస్ 25పరుగులు చేసాడు. దీనితోఆసీస్‌జట్టు 20 ఓవర్లకు ఎనిమిది వికెట్ల నష్టానికి 168 పరుగులు చేసింది. ఆఫ్ఘన్ బౌలర్లలో నవీన్ ఉల్‌హక్ మూడు వికెట్లు ఫారూఖీ రెండు వికెట్లు ముజీబ్ రషీద్‌ఖాన్‌లు తలో వికెట్‌తీసారు. 169 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్ఘాన్ దూకుడు చూపించింది. స్పిన్నర్ ఆడమ్ జంపా ఒకేఓవర్లలో రెండు వికెట్లుతీసి అఫ్ఘాన్ పతనం శాసించాడు. అక్కడినుంచి మలుపులుతిరిగింది. ఆశలువదిలేసిన దశలో రషీద్‌ఖాన్ రెచ్చిపోయి మలుపు తిప్పాడు. చివరిలో సిక్సర్లతో విరుచుకుపడి కంగారూలకు వణుకుపుట్టించాడు. చివరి ఓవర్‌లో ఆరు బంతులకు 21 పరుగులు కావాల్సినదశలోనూ తొలి బంతికే సిక్స్ మరొక ఫోర్‌బాది ఆసీస్‌కు చెమటలు పట్టించాడు. చివరికి ఆ ఓవర్‌లో 16 పరుగులేరావడంతో నాలుగుపరుగుల తేడాతో అఫ్ఘాన్ ఓటమి పాలైంది. నాలుగు సిక్సర్లు మూడుఫోర్లతో 23 బంతుల్లోనే 48 పరుగులుచేసాడు. టి20ల్లో ఇదే రషీద్‌కు అత్యధిక స్కోరు. గుల్బదిన్ నయీబ్ 39 పరుగులుచేసాడు. గుర్బాజ్ 30 పరుగులు, జద్రాన్ 26 పరుగులుచేసారు. ఆసీస్ బౌలర్లలో జంపా రెండు, హేజిల్‌వుడ్ రెండు, కేన్‌రిచర్డ్‌సన్ ఒక వికెట్‌తీసారు.

## ఐసిసి రూల్స్ తెలుసుకోని పాక్ బ్యాటర్ నవాజ్



**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ బ్యాటర్ మహ్మద్‌నవాజ్ ఐసిసి నిబంధనలు తెలియకపోవడంతో ఔట్ అయి పెవిలియన్‌చేరాడు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌వేసిన సంసీ చివరి బంతికి నవాజ్ వికెట్లముందు దొరకబుచ్చుకున్నాడు. ఎల్బీకోసం అప్పీల్‌చేయగా అంపైర్ ఔటిచ్చాడు. బంతి బ్యాట్ ఎడ్జ్‌ను తాకిన తర్వాత ప్యాడ్లను తాకింది. క్రీజ్‌వదిలి రన్‌కోసం ప్రయత్నించిన నవాజ్‌ను అదేబంతికి సఫారీ ఫీల్డర్లు రనౌట్‌చేసారు. దీనితో తాను రనౌట్ అయ్యానని భావించిన నవాజ్ బ్యాట్ ఎడ్జ్‌తాకినా కూడా రివ్యూకోరకుండానే మైదానాన్ని వీడాడు. ఐసిసి రూల్స్‌ప్రకారం అంపైర్ ఔట్ ఇచ్చాక బంతి డెడ్‌బాల్ అవుతుంది. అప్పుడే పరుగుతీయడం, రనౌట్‌చేయడం లాంటివి కుదరదు. కానీ నిబంధనలు తెలియకపోవడంతో నవాజ్‌మాత్రం పెవిలియన్‌చేరాడు. దీనితో పాకిస్థాన్ 95 పరుగులవద్ద ఐదో వికెట్ కోల్పోయింది. తర్వాత వచ్చిన షాదాబ్‌ఖాన్ దూకుడుగా ఆడి 20 బంతుల్లో అర్ధసెంచరీ చేయబట్టి సరిపోయింది. ఆతడు కూడా త్వరగా ఔట్ అయి ఉండుంటే పాక్‌పరిస్థితిమరోలా ఉండేది. గతంలోకూడా ఇలాగేజరిగింది. 2015 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మధ్యజరిగిన మ్యాచ్‌లో ఇంగ్లీష్ బ్యాటర్ జేమ్స్ టేలర్ ఎల్బీగా ఔటయినట్లు అంపైర్ అలీమ్‌దార్‌ప్రకటించాడు. అంపైర్ నిర్ణయం ప్రకటిచేలోపే టేలర్ ఆండర్సన్‌రన్‌కోసం ప్రయత్నించగా ఆండర్సన్‌ను మ్యాక్స్‌వెల్ రనౌట్‌చేసాడు. కానీ బంతిని వికెట్లను తాకేలోపే అంపైర్ వేలుపైకెత్తాడు. టేలర్ డిఆర్ఎస్‌కోరగా నాటౌట్ అని తేలింది. అయితే అంపైర్లు ఆండర్సన్ రనౌట్ ప్రకటించారు. ఆతర్వాత రనౌట్ తప్పిదమేనని ఐసిసి అంగీకరించింది.

## ఓటమికి బాధ్యత వహిస్తూ కెప్టెన్సీ వదిలేస్తున్నా

### అఫ్ఘానిస్థాన్ కెప్టెన్ మహ్మాద్ నబీ

**అడిలైడ్:** టి20 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్తాన్ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ ఆజట్టు కెప్టెన్సీపదవినుంచి మహ్మాద్‌నబీ తప్పుకున్నాడు. శుక్రవారం తన ట్విట్టర్‌ఖాతాలో నబీ స్వయంగా ప్రకటించాడు. మా టి20 ప్రపంచకప్ ప్రయాణం నేటితోముగిసింది. ప్రపంచకప్‌లో మాకు వచ్చిన ఫలితాలు మాకుకానీ, మా మద్దతుదారులకుకానీ నచ్చలేదు. ఓటమికి బాధ్యత వహిస్తూ కెప్టెన్సీ బాధ్యతలనుంచి తప్పుకుంటున్నానని ప్రకటించాడు. ఏడాదికాలంగా మా జట్టు సన్నద్ధత కెప్టెన్ కోరుకునేస్థాయి లేదా పెద్ద టోర్నమెంట్‌కు అవసరమైన స్థాయిలో లేదు. కొన్ని పర్యటనల్లో జట్టుమేనేజ్‌మెంట్, సెలక్షన్‌కమిటీ నేను ఒకే ట్రాక్‌లో లేమని, ఇది జట్టు సమన్వయంపై ప్రభావంచూపించిందని, అందుకే కెప్టెన్ పదవినుంచి తప్పుకోడంలో ఇదే సరైన సమయమని భావించినట్లు చెప్పాడు. ఇదే విషయం మేనేజ్‌మెంట్‌కు చెప్పానన్నాడు. కెప్టెన్‌గా తప్పుకున్నా ఒక క్రికెటర్‌గా కొనసాగుతానని, ఇన్నాళ్లు కెప్టెన్‌గా మద్దతిచ్చిన జట్టు సహచరులతోపాటుప్రతి ఒక్కరికి ధన్యవాదాలని నబీ తెలిపాడు. నబీ కెప్టెన్‌గా ఎంపికయ్యాక ఆఫ్ఘనిస్థాన్ గోల్డెన్‌డేస్‌చూసింది.

## తుదితీర్పు వచ్చేవరకూ సందీప్‌కు తప్పని నిషేధం



**ఖాట్మండు:** నేపాల్‌స్టార్‌క్రికెటర్ సందీప్ లమిచానే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపణలు వచ్చినసంగతి తెలిసిందే. విదేశాల్లో ఉన్న సందీప్ లమిచానేను ఇంటర్‌పోల్ సహాయంతో స్వదేశానికి రప్పించిన నేపాల్‌పోలీసులు ఆతడిని అదుపులోకి తీసుకున్నారు. అప్పటినుంచి పోలీసులు అదుపులో ఉన్న సందీప్‌పై విచారణ కొనసాగుతోంది. తాజాగా ఈకేసులో తుదితీర్పు వచ్చే వరకూ లమిచానే జ్యుడిషియల్‌కస్టడీ కొనసాగుతుందని ఖాట్మండు జిల్లాకోర్టు స్పష్టంచేసింది. సందీప్ తనపై అత్యాచారానికి పాల్పడినట్లు గత ఆగస్టులో 17 ఏళ్ల బాలిక పోలీసులకు ఫిర్యాదుచేసింది. కేసునమోదుచేసిన పోలీసులు దర్యాప్తుచేసారు. విచారణచేసిన న్యాయస్థానం సెప్టెంబరు 8న సందీప్‌కు అరెస్టువారంట్‌జారీచేసింది. సందీప్ కరీబియన్లఈగ్‌లో ఆడుతూ జమైకాలో ఉన్నాడు. దాంతోపోలీసులు లీగ్‌నిర్వాహకులకు సమాచారం ఇవ్వడంతో ఆతడిని టోర్నీనుంచి తప్పించారు.

# ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ నో రిటర్నులు

**ముంబై, నవంబరు 4:** అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఈ రెండూ దేశంలోనే రెండు అగ్రగామి ఇ-కామర్స్ సంస్థలుగా నిలిచాయి. అంతేకాకుండా మరో బలమైన సంస్థ అన్నదే లేకుండా, ఈ రెండూ పోటాపోటీగా భారత్ వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. వీటిల్లో ఏదైనా ఉత్పత్తి కొనుగోలు చేసి, డెలివరీ అయిన తర్వాత నచ్చకపోతే రిటర్న్ చేస్తాం. చెల్లించిన డబ్బు వాపసు వస్తుంది. డెలివరీ అయిన ఉత్పత్తి నాణ్యత నాసిరకంగా ఉంటే, డ్యామేజ్ అయితే చెప్పిందొకటి, పంపింది మరొకటి అయితే ఇలా ఎన్నో కారణాలతో కస్ట మర్లు వాటిని రిటర్న్ చేయవచ్చు. ఈ సౌకర్యం వల్లే కోట్లాది మంది భారతీయులు ఈ ప్లాట్‌ఫామ్‌లలో షాపింగ్‌కు అలవాటుపడ్డారు. కానీ ఇకపై ఈ సౌలభ్యం ఉండదని గుర్తుపెట్టుకోవాలి. సరైన కారణం లేకుండా రిటర్న్ చేస్తే మీ అకౌంట్ బ్లాక్ అయిపోతుంది. సరైన కారణాలున్నా, ఎక్కువ రిటర్నులు వచ్చినా అంతే. దీనికి ఈ సంస్థలు చెబుతున్న కారణం ఒక్కటే. రిటర్నుల కారణంగా తాము భారీగా నష్టపోతున్నామని. ఈ సంస్థలు గతంలో మాదిరి భారీ డిస్కౌంట్స్ ఏమీ ఇవ్వడం లేదు. అయినా కానీ, నష్టాలను సాకుగా చూపిస్తూ




భారత్‌మార్కెట్లో పరోక్ష లాభాలు పెంచుకునేందుకు స్ట్రాటజీ 2.0 లేదా తదుపరి వ్యాపార వ్యూహానికి తెరతీశాయని చెప్పుకోవాల్సి ఉంటుంది.

## సెలూన్ బిజినెస్‌లోకి రిలయన్స్ రిటైల్!

**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఇప్పటికే అనేక రంగాల్లో విస్తరించిన రిలయన్స్ రిటైల్ సంస్థ తాజాగా సెలూన్ వ్యాపారంలోకి అడుగుపెట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ప్రముఖ సెలూన్ అండ్ స్పా బ్రాండ్ నేచురల్స్ 49శాతం వాటాను కొనేందుకు కంపెనీ చర్చలు జరుపుతోంది. నేచురల్స్ సెలూన్ మాతృ సంస్థ గ్రూప్ ఇండియాలో 49శాతం వాటాను కొనుగోలు చేయడం ద్వారా ఈ రంగంలోకి ప్రవేశించాలని కంపెనీ ఆశిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఒకరు తెలిపారు. దీనివల్ల ఇప్పటికే ఈ విభాగంలో ఉన్న హిందుస్థాన్ యూనిలీవర్‌కు చెందిన లాక్మేతో పాటు గీతాంజలి వంటి ఇతర బ్రాండ్లతో రిలయన్స్ రిటైల్ పోటీ పడనుంది. కరోనా మహమ్మారి సమయంలో స్పా వ్యాపారం అత్యంత దారుణంగా దెబ్బతిన్నదని గ్రూమ్స్ ఇండియా సెలూన్ అండ్



స్పా సిఇఒ ఆర్థిక సాయం కోసం ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతానికి చర్చలు ప్రారంభదశలో ఉన్నాయి. కరోనా వల్ల అనేక వ్యాపారులు ఎక్కువ ప్రభావితమయ్యాయి. సెలూన్ పరిశ్రమ అత్యంత దారుణంగా దెబ్బ తిన్నది. గత ఏడు నెలల్లో వ్యాపారాలు పుంజుకుంది. అయితే వాటా విక్రయానికి కరోనా ప్రభావం కారణం కాదని నేచురల్స్ సిఇఒ సికె కుమార్‌వేల్ అన్నారు. ప్రస్తుతం నేచురల్స్‌కు దేశవ్యాప్తంగా 700 ఔట్‌లెట్లు ఉన్నాయి.

## వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ప్రారంభమైన సూచీలుచివరి అరగంట వరకు నష్టాల్లో ట్రేడయ్యాయి. కనిష్టాల వద్ద ఆఖర్లో లభించిన కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లోకి మళ్లాయి. ఉదయం సెన్సెక్స్ 60,698.27 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 113.95 పాయింట్లు లాభపడి 60,950.36 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 64.45 పాయింట్ల లాభంతో 18,117.15 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.44 వద్ద నిలిచింది. బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటా స్టీల్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఏసియన్‌పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు పుంజుకున్నాయి. డాక్టర్ రెడ్డీస్, ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# ట్విట్టర్ సేవలకు బ్రేక్

## వాణిజ్యం

**వాషింగ్టన్, నవంబరు 4:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చేతికి వచ్చిన తర్వాత ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ రోజూ వార్తల్లో నిలుస్తోంది. మస్క్ అనూహ్య నిర్ణయాలు ఆ సంస్థ ఉద్యోగులను ఉక్కిరిబిక్కిరి చేస్తుండగా, ఇప్పుడు ట్విట్టర్ యూజర్లు కూడా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. తాజాగా ట్విట్టర్ సర్వర్ డౌన్ అయింది. తమ ట్విట్టర్ ఖాతాలను ఓపెన్ చేయడంలో సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వినియోగదారులు చెబుతున్నారు. మొబైల్ యాప్ వాడే వినియోగదారులకు పెద్దగా ఇబ్బందిలేకున్నా, వెబ్ వినియోగదారులు మాత్రం సమస్యలు ఎదుర్కొన్నారు. వెబ్‌లో మాత్రం సర్వర్ డౌన్ అయింది. ఎర్రర్ మేసేజ్ వచ్చింది. డౌన్‌డిటెక్టర్ ప్రకారం, 94 శాతం మంది వినియోగదారులు ట్విట్టర్ వెబ్‌తో సమస్యలను నివేదించారు. 6శాతం మంది మొబైల్ యాప్‌తో కొన్ని సమస్యలను ఎదుర్కొన్నారు. సమస్యను గుర్తించిన వెంటనే ట్విట్టర్ దాన్ని పరిష్కరించింది. అయితే ట్విట్టర్ సాంకేతిక సమస్యకు కారణాలు తెలియాల్సి ఉంది. ఇటీవల వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ సేవలకు కూడా




ఇలానే అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు ఇబ్బందిపడ్డారు. ఇక టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన తర్వాత ఆ సంస్థలో కీలక మార్పులు జరుగుతున్నాయి. ఇప్పుడు ట్విట్టర్ సేవలకు అంతరాయం ఏర్పడడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే కీలక అధికారులను తొలగించిన మస్క్, ఇంకో 3700 మంది సిబ్బందిని తొలగిస్తారన్న వార్తలు వస్తున్నాయి. ఉద్యోగుల తొలగింపుతో పాటు, వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని పూర్తిగా ఎత్తివేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది.

## మేదాంతా ఐపిఒ అదుర్స్

**ముంబై, నవంబరు 4:** మేదాంతా బ్రాండ్‌తో ఆసుపత్రులను నడుపుతున్న గ్లోబల్ హెల్త్ కంపెనీ భారత్ స్టాక్ మార్కెట్లోకి ఐపిఒ ద్వారా ఎంట్రీ ఇచ్చింది. దీనికి ఇన్వెస్టర్ల నుంచి భారీగాస్పందన లభిస్తోంది. మొదటి రోజే షేర్ల కోసం పెట్టుబడిదారులు ఎక్కువగా ఆసక్తి చూపారు. ఇష్యూ మొదటిరోజే ఈ ఆసుపత్రి చైన్ ఐపిఒ షేర్లు ఏకంగా 26శాతం ఓవర్‌సబ్‌స్క్రిప్షన్‌తో మంచి స్పందనను అందుకుంది. ఈ ఇష్యూ ఇన్వెస్టర్ల కోసం ఈ నెల 7 వరకు తెరచి ఉంటుంది. తాజాగా ఇష్యూ ద్వారా కంపెనీ 500 కోట్ల రూపాయలను సమీకరిస్తోంది. 5,07,61,000 ఈక్విటీ షేర్లు విక్రయానికి ఆఫర్ చేయబడుతోంది.




మేదాంతా ఐపిఒ షేర్ ధర రూ.319-336గా నిర్ణయించబడింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.662 కోట్లు సమీకరించినట్లు కంపెనీ తెలిపింది. ఐపిఒ ద్వారా కంపెనీ మొత్తం రూ.2,206 కోట్లను ఆర్జిస్తుందని తెలుస్తోంది. అయితే దీని ద్వారా వచ్చేఆదాయాన్ని కంపెనీ రుణాల చెల్లింపుల కోసం వినియోగించనున్నట్లు తెలుస్తోంది.

## భారత్‌లోనే మరిన్ని ఐఫోన్‌ల తయారీ

**బెంగళూరు, నవంబరు 4:** భారత్‌లో ఐఫోన్-14 తయారీని మరో కంపెనీ కూడా చేపట్టింది. తైవాన్‌కు చెందిన పెగాట్రాన్‌కు కూడా తాజాగా ఆపిల్ ఈ కాంట్రాక్టును అప్పగించింది. ఫాక్స్‌కాన్ కంపెనీ తమ అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే చెన్నైలోని యూనిట్‌లో ఐఫోన్-14ను అసెంబుల్ చేస్తున్న విషయం విదితమే. ప్రపంచంలోనే అతిపెద్ద ఐఫోన్ తయారీ కేంద్రం చైనాలో ఉంది. దీన్ని ఫాక్స్‌కాన్ నిర్వహిస్తోంది. అయితే కరోనా కట్టడి నిమిత్తం అక్కడి ప్రభుత్వం ఈ యూనిట్ చుట్టూ కఠిన ఆంక్షలు విధించింది. దీంతో ఐఫోన్ల సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఐఫోన్ విక్రయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని ఆపిల్ ఆందోళన చెందుతోంది. గతంలోనూ చైనాలో లాక్‌డౌన్ల వల్ల ఐఫోన్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తిన ఘటనలు ఉన్నాయి. మరోవైపు ఇప్పటికే అమెరికా-చైనా మధ్య నెలకొన్న వాణిజ్య యుద్ధమూ ఆపిల్‌కు ఇబ్బందికర పరిణామాల్ని తెచ్చిపెట్టింది. దీంతో ఆపిల్ తమ తయారీని ఇతర దేశాలకూ మళ్లించే యోచనలో ఉంది. అందులో భాగంగా భారత్‌లో తయారీని పెంచింది. తాజా లాక్‌డౌన్‌తో దాన్ని మరింత విస్తృతం చేసింది.



## కర్ణాటకతో ఎబిసి క్లీన్‌టెక్ ఒప్పందం

**ముంబై, నవంబరు 4:** దేశంలో సుప్రసిద్ధ పునరుత్పాదక విద్యుత్ సంస్థలలో ఒకటైన యాక్సిస్ ఎనర్జీ గ్రూప్‌లో భాగమైన ఎబిసి క్లీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ శుక్రవారం తాము కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో ఓ అవగాహన ఒప్పందం చేసుకున్నామని వెల్లడించింది. ఇన్వెస్ట్ కర్ణాటక 2022లో భాగంగా చేసుకున్న ఈ ఎంఒయులో భాగంగా సంవత్సరానికి 0.2 మిలియన్ టన్నుల హైడ్రోజన్ ఉత్పత్తి కేంద్రంతో పాటుగా 5 గిగావాట్ పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులతో మిళితమై సంవత్సరానికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేయబోతున్న ప్రాజెక్ట్ నిర్మాణం కోసం దాదాపు 50వేల కోట్ల రూపాయలను పెట్టుబడి పెట్టనున్నట్లు తెలిపింది. ఈ తయారీ కేంద్రాల ద్వారా రాబోయే పదేళ్లలో 5వేల మందికి ఉపాధి లభించనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.